సత్యమేవ జయతే
సాక్షి
WWW.SAKSHI.COM
పేజీలు: 16 వెల: ₹ 6.50
సంపుటి: 18
సంచిక: 280
బుధవారం 31-12-2025
SIMULTANEOUSLY PRINTED AT GUNTUR | MANGALAGIRI | VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

'స్వచ్ఛమైన రక్షిత జలాలను అందిస్తేనే గోండు, చెంచు, ఆదివాసి గిరిజనులు ఆరోగ్యంగా ఉంటారు.'

ఏఐ జోష్.. ఎలా బాస్!

కాలంతోపాటు ఉద్యోగుల పనితీరూ మారుతుంటుంది. ఆ పనితీరు ఎలా ఉండబోతుందనేదే అసలు సిసలు ప్రశ్న! ఇంతకీ 2026లో ఎలా ఉండబోతోంది? 'కంపెనీ అంటే ఏ.ఐ. మాత్రమే... ఉద్యోగులు నామమాత్రమే!' అన్నట్లుగా ఉండబోతుందా? 'ఏ.ఐ. తాతలు దిగివచ్చినా ఉద్యోగి ఉద్యోగే' అన్నట్లుగా ఉండబోతుందా? 'కొత్త సంవత్సరంలో వచ్చే మార్పులు చేర్పులు ఎలా ఉండబోతున్నాయో తెలుసుకుందాం...

– 11లో

MARUTI SUZUKI ARENA
VICTORIS
HYBRID
VICTORIS
VICTORIS
GOT IT ALL
SCAN AND CONNECT TO
A SHOWROOM NEAR YOU
E-BOOK TODAY AT
WWW.MARUTISUZUKI.COM
CONTACT US AT 1800-102-1800
Applicable T&C available at your nearest dealership. Creative visualization. Car colour may vary due to printing on paper. Images used are for illustration purposes only. Features may vary by model/conditions.
VICTORIS

బుధవారం 31-12-2025

సత్యమేవ జయతే
సాక్షి
WWW.SAKSHI.COM
పేజీలు: 16 వెల: ₹ 6.50
సంపుటి: 18 సంచిక: 280

'సంపద పంపిణీ సక్రమంగా జరిగితే అట్టడుగు వర్గాలకు చేరుతుంది. అప్పుడే వారి కొనుగోలు శక్తి పెరుగుతుంది'

భారత్ క్లీన్ స్వీప్
శ్రీలంకపై చివరి టి20లోనూ నెగ్గిన భారత్ 5-0తో సిరీస్ గెలుచుకుంది -12లో

అర్జున్‌కు కాంస్య పతకం
వరల్డ్ చెస్ బ్లిట్జ్ చాంపియన్‌షిప్ సెమీస్‌లో ఓడిన అర్జున్‌కి కాంస్యం దక్కింది -12లో

SIMULTANEOUSLY PRINTED AT GUNTUR | MANGALAGIRI | VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

ఖలీదా జియా అస్తమయం
బంగ్లాదేశ్ దిగ్గజ నాయకురాలు, మూడు సార్లు ప్రధానిగా పనిచేసిన బీఎన్‌పీ అధినేత్రి ఖలీదా జియా కన్నుమూశారు.
వివరాలు 6లో ▸

కాటేసిన కలుషిత నీరు
మధ్యప్రదేశ్‌లోని భగీరథ్‌పురాలో నల్లా కనెక్షన్ ద్వారా సరఫరా అయిన కలుషిత నీటిని తాగి ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు.
వివరాలు 6లో ▸

2025: ఏ టు జెడ్
2025 తీపి, చేదుల మిశ్రమంగానే గడిచింది. మోదం పంచిన ఘటనలు కొన్నే కాగా చాలావరకు ఖేదమే మిగిలించాయి.
వివరాలు 6లో ▸

నేడు గిగ్ వర్కర్ల సమ్మె
నేడు దేశవ్యాప్తంగా సమ్మెకు దిగనున్నట్లు జొమాటో, స్విగ్గీ, బ్లింకిట్, జెప్టో, అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ డెలివరీ సిబ్బంది ప్రకటించారు.
వివరాలు 5లో ▸

వెంటిలేటర్‌పై.. సంజీవని!

'ఆరోగ్యశ్రీ' పథకాన్ని పూర్తిగా నీరుగార్చేసిన చంద్రబాబు ప్రభుత్వం

ఆరోగ్య భరోసా కొరవడి పేద, మధ్య తరగతి ఆందోళన

- బడుగుల ఆరోగ్యంతో బాబు సర్కారు చెలగాటం
- నెట్‌వర్క్ ఆస్పత్రులకు రూ.3 వేల కోట్లకు పైగా బకాయి
- సేవలను తిరస్కరిస్తున్న ఆస్పత్రులు... ఉచిత వైద్యం అందని ద్రాక్ష.. రోగుల నుంచి అందినంత దండుకుంటున్న యాజమాన్యాలు
- బాబు ఏలుబడిలో పేదల రక్తాన్ని జలగల్లా పీల్చేస్తున్నారని స్వయంగా టీడీపీ నాయకుల ఒప్పుకోలు
- కాలు విరిగిన వారి నుంచి రూ.లక్షల్లో వసూలు చేస్తున్నారంటూ టీడీపీ నేత, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ సంచలన వ్యాఖ్యలు
- ఆరోగ్యశ్రీ పథకాన్ని విస్తరించిన వైఎస్ జగన్
- వైఎస్సార్‌సీపీ సర్కార్‌లో 3,257 వైద్య ప్రక్రియలు ఆరోగ్యశ్రీలో చేర్పు.. చికిత్స పరిమితి రూ.25 లక్షలకు పెంపు.. ఆరోగ్య ఆసరాతో పేద రోగులకు ఆర్థిక భరోసా
- 'ఫ్యామిలీ డాక్టర్'తో గ్రామీణుల చెంతకు ఉచిత వైద్యం

2 లో

ఇప్పుడు ఉచిత వైద్యం కాదు.. రూ.లక్షన్నర వరకు బాదుడు

ఇప్పుడు ఆరోగ్యశ్రీ కింద ఉచిత వైద్యం కోసం ప్రైవేట్ నెట్‌వర్క్ ఆస్పత్రులకు వెళ్తే రోగులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. పిఠాపురం నియోజకవర్గం నుంచి కాలు విరిగిన బాధితులు కాకినాడలోని ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్తే రూ.50 వేల నుంచి రూ.1.50 లక్షల వరకు వసూలు చేశారు. ఈ దోపిడీకి గురైనవారు సింహాద్రిపురం వారు. ఇలాంటి కేసులు ఒకటి రెండు వైద్యాధికారుల దృష్టికి తీసుకెళ్లాను.
– పిఠాపురం మాజీ ఎమ్మెల్యే, టీడీపీ నేత ఎస్‌వీఎస్ఎన్ వర్మ

డబ్బు కడితేనే గుండె ఆపరేషన్ చేస్తారట

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా కె.గంగవరం మండలానికి చెందిన స్వామి(65) ఆర్నెల్ల కిందట అనారోగ్యం పాలవడంతో కుటుంబ సభ్యులు కాకినాడలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. గుండె రక్త నాళాలు పూడుకుపోయాయని.. బైపాస్ సర్జరీ చేయాలని వైద్యులు చెప్పారు. కొద్ది రోజులు మందులు వాడాక సర్జరీ చేస్తామని సూచించారు. అక్టోబర్‌లో ఆరోగ్యశ్రీ కార్డుతో స్వామి, కుటుంబ సభ్యులు మళ్లీ అదే ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లారు. ఆరోగ్యశ్రీ కార్డు కింద అడ్మిట్ చేసుకోవాలని కోరారు. 'ప్రభుత్వం బిల్లులివ్వడం లేదు. డబ్బు కడితేనే వైద్యం చేస్తాం. బైపాస్ సర్జరీకి రూ.మూడు లక్షలకు పైగా ఖర్చవుతుంది. అంత భరించే స్తోమత లేకుంటే వెళ్లిపోండి' అని తేల్చిచెప్పారు. ఉసూరుమంటూ వెనుదిరిగిన స్వామి.. గతంలో వైద్యులు రాసిచ్చిన మందులు వేసుకుంటూ నెట్టుకొస్తున్నారు.

అప్పులు రూ.2.93 లక్షల కోట్లు!

ఏడాదిన్నరలోనే చంద్రబాబు సర్కారు నిర్వాకం

తాజాగా 7.54 శాతం వడ్డీతో రూ.4 వేల కోట్ల రుణం

- అలాగే మార్క్‌ఫెడ్ ద్వారా మరో రూ.1,200 కోట్ల అప్పు
- బడ్జెట్ బయట, లోపల అప్పులు చేయడంలో రికార్డు
- బడ్జెట్ అప్పులే రూ.1,65,637 కోట్లకు చేరిక
- బడ్జెట్ బయట అప్పులు మరో రూ.1,27,632 కోట్లు
- ఇన్ని చేసినా ఆడబిడ్డ నిధి, నిరుద్యోగ భృతి ఎగనామం
- సంపద సృష్టి దేవుడెరుగు.. ప్రజలపై భారీగా రుణ భారం
- ప్రభుత్వ ఆస్తులు ప్రైవేట్‌పరం చేయడమే లక్ష్యంగా బాబు పాలన

సాక్షి, అమరావతి: బడ్జెట్ లోపల, బడ్జెట్ బయట ఎడాపెడా అప్పు...! భారీగా రుణాలు తీసుకుంటూ ప్రజలపై పెనుభారం..! సంపద సృష్టించడం దేవుడెరుగు... ఉన్న ఆస్తులు ప్రైవేటుపరం...! ఇదీ చంద్రబాబు ప్రభుత్వ పనితీరు..! ఏడాదిన్నరలో ఏకంగా రూ.2.93 లక్షల కోట్లు అప్పులు చేసి ఆయన రికార్డుల మీద రికార్డు సృష్టిస్తున్నారు. రాష్ట్ర సర్కారు మంగళవారం బడ్జెట్ లోపల 7.54 శాతం వడ్డీతో రూ.4 వేల కోట్ల రుణం తీసుకుంది. ప్రభుత్వ సెక్యూరిటీలను వేలం వేయడం ద్వారా ఈ మొత్తాన్ని ఆర్బీఐ సమకూర్చింది. దీంతో బడ్జెట్ లోపలే బాబు సర్కారు రూ.1,65,637 కోట్లు అప్పు చేసినట్లయింది. ఇక బడ్జెట్ బయట వివిధ కార్పొరేషన్లు, రాజధాని పేరుతో మరో రూ.1,27,632 కోట్లు అప్పు చేశారు. ఇందులో కార్పొరేషన్ల పేరుతో ప్రభుత్వ గ్యారెంటీతో రూ.80,245 కోట్లు

మిగతా 3వ పేజీలో ▶

5న ఐదు ఎంపీపీలు, ఒక ఉపాధ్యక్ష పదవికి
ఎన్నికలు

3 లో

- రాష్ట్రంలోని 5 జిల్లాల పరిధిలోని 5 మండలాల్లో ఎంపీపీ పదవులతో పాటు ఒక చోట ఉపాధ్యక్ష పదవికి జనవరి 5న ఎన్నికలు నిర్వహించడానికి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నోటిఫికేషన్ జారీ చేశారు. జనవరి 5 ఉదయం 11 గంటలకు ఎన్నిక నిర్వహించేందుకు మండల పరిషత్ సమావేశాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్లకు సూచించారు.

పోలవరం.. హాత'నిధి'

ప్రాజెక్టు నిధుల్లో భారీగా కోత!

- నిధుల సద్వినియోగంలో చంద్రబాబు సర్కారు ఘోర వైఫల్యం
- పోలవరానికి 2025-26 బడ్జెట్లో రూ.5,936 కోట్లు కేటాయించిన కేంద్రం
- ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.3,034 కోట్లే కేటాయించాలని పీపీఏ ప్రతిపాదన
- మిగతా మొత్తాన్ని 2026-27లో కేటాయించాలని కేంద్ర జల్ శక్తి శాఖకు సూచన
- 2024-25లో రాష్ట్ర ప్రభుత్వానికి అడ్వాన్సుగా 2 విడతలుగా రూ.5,052.71 కోట్లు విడుదల
- అందులో ఇప్పటివరకు రూ.4,352.71 కోట్లు వ్యయం.. ఇప్పటికీ మిగతా రూ.700 కోట్లను పోలవరం ఎస్ఎన్ఏ ఖాతాలో జమ చేయని రాష్ట్ర ప్రభుత్వం
- నిధులను వినియోగించుకుని ప్రాజెక్టు పనులను పరుగులెత్తించడంలో చంద్రబాబు సర్కారు తాత్సారం
- ఫలితంగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటికీ నిధులు విడుదల చేయని కేంద్రం

13 లో

తిరుమలలో స్వర్ణ రథంపై ఊరేగుతున్న శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామి

వైకుంఠ వాసా.. శ్రీవేంకటేశా

- తిరుమలలో వైభవంగా వైకుంఠ ద్వార దర్శనాలు
- నేత్రపర్వంగా శ్రీవారి స్వర్ణ రథోత్సవం
- నేడు స్వామి వారికి చక్రస్నానం

5 లో

నేటి గుడ్లు & చికెన్ గుంటూరు జోన్ ధరలు

12 గుడ్ల రిటైల్ ధర ₹96	ఫారం దగ్గర లైవ్ బర్డ్ 145 కిలో	డ్రెస్డ్ స్కిన్‌తో 249 కిలో
	రిటైల్ లైవ్ బర్డ్ 172 కిలో	స్కిన్ లెస్ 284 కిలో

వినియోగదారుల శ్రేయస్సు దృష్ట్యా జారీచేయడమైనది

విప్లవాత్మకమైన మార్పులు తీసుకొస్తుంటే.. ఇంకా ఏమీ చేయడం లేదని అంటారేంటయ్యా!

నేటి నుంచి అమల్లోకి జిల్లాల పునర్వ్యవస్థీకరణ

- తుది నోటిఫికేషన్లు జారీ.. 28కి పెరిగిన జిల్లాల సంఖ్య
- ఇకపై కొత్తగా పోలవరం, మార్కాపురం జిల్లాలు
- అస్తవ్యస్తంగా జిల్లాలను పునర్వ్యవస్థీకరించిన చంద్రబాబు
- అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి నుంచి మదనపల్లెకి మార్పు
- అన్నమయ్య జన్మించిన ప్రాంతం లేని జిల్లాకు ఆయన పేరు.. పోలవరం ప్రాంతం లేకుండానే పోలవరం జిల్లా

14 లో

సచివాలయాల ఉద్యోగులపై
సర్కారు కక్ష

- 'వాట్సాప్ గవర్నెన్స్' సేవల్ని ప్రజలు వాడకపోవడంతో ఉద్యోగులపై కత్తిగట్టిన ప్రభుత్వం
- ఒకేసారి 27,820 మంది ఉద్యోగుల నుంచి వివరణ కోరాలని నిర్ణయం
- వాట్సాప్ గవర్నెన్స్ అంటే ఏమిటో 68 శాతం మందికి తెలియదని సర్కారు సర్వేలో బహిర్గతం
- గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులు ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేయకపోవడమే ఇందుకు కారణమని భావిస్తున్న ప్రభుత్వం

14 లో

క్లుప్తంగా...

వైకుంఠ వాసుడి ఆశీస్సులు అందరిపై ఉండాలి

వైఎస్ జగన్ వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు

సాక్షి, అమరావతి: వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ రాష్ట్ర ప్రజలకు వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు తెలిపారు. 'ఆ వైకుంఠ వాసుడి ఆశీస్సులు అందరిపై ఉండాలి. తెలుగు ప్రజలందరికీ వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు' అని మంగళవారం 'ఎక్స్'లో పోస్టు చేశారు.

రాష్ట్ర ప్రభుత్వ తీరుతో సర్పంచ్‌లకు ఇబ్బందులు

15వ ఆర్థిక సంఘం నిధుల ఖర్చుపై ఆంక్షలు సడలించాలని వినతి

సాక్షి, అమరావతి: పంచాయతీలకు కేంద్రం విడుదల చేసిన 15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగంపై రాష్ట్ర ప్రభుత్వం ఆంక్షలు పెట్టకుండా ఖర్చు చేసే వెసులుబాటు కల్పించాలని అఖిల భారత పంచాయతీ పరిషత్ డిమాండ్ చేసింది. ఈ మేరకు కేంద్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశి భూషణ్ కుమార్‌ను పరిషత్ (ఢిల్లీ) జాతీయ ఉపాధ్యక్షుడు, రాష్ట్ర సర్పంచుల సంక్షేమ సంఘం ముఖ్య సలహాదారు డాక్టర్ జాస్తి వీరాంజనేయులు మంగళవారం కలిసి వినతిపత్రం అందజేశారు. చాలా మంది సర్పంచ్‌లు ఇది వరకే చేసిన పనులకు బిల్లులు మంజూరుకాక ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల వల్ల సర్పంచ్‌లు అందరూ ఇబ్బంది పడుతున్నారని, ఆ ఆదేశాలను సడలించాలని కోరారు. గత 25 రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీల్లో సాధారణ బిల్లులు కూడా పాస్ కావడం లేదని తెలియజేశారు.

సతీసమేతంగా విదేశీ యాత్రకు చంద్రబాబు

సాక్షి, అమరావతి: సీఎం చంద్రబాబు తన సతీమణితో కలిసి మంగళవారం విదేశీ యాత్రకు వెళ్లారు. ఆయన పర్యటన వివరాలను ప్రభుత్వం గోప్యంగా ఉంచింది. మంగళవారం ఉదయం ఉండవల్లి నుంచి హైదరాబాద్ వెళ్లిన చంద్రబాబు అక్కడి నుంచి లండన్ వెళ్లినట్లు తెలుస్తోంది. మళ్లీ జనవరి 4న ఆయన తిరిగి రాష్ట్రానికి వస్తారని అధికారవర్గాలు తెలిపాయి. కొత్త సంవత్సర వేడుకల్ని ఆయన విదేశాల్లో నిర్వహించుకునేందుకు వెళ్లినట్లు ప్రచారం జరుగుతోంది. సాధారణంగా సీఎం విదేశీ పర్యటనలకు సంబంధించి అధికారికంగా ముందే ఉత్తర్వులు వెలువడతాయి. కానీ చంద్రబాబు తన పర్యటనలను రహస్యంగా ఉంచడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆయన తనయుడు, మంత్రి లోకేశ్ 4 రోజుల క్రితమే రహస్యంగా విదేశాలకు వెళ్లిపోయారు. ఆయన వెళ్లిన తర్వాత కూడా వివరాలు బయటకు వెల్లడించలేదు.

కాకాణికి హైకోర్టులో ఊరట

వెంకటాచలం సత్రం పోలీసులు తదుపరి చర్యలన్నీ నిలిపేయాలని మధ్యంతర ఉత్తర్వులు

సాక్షి, అమరావతి: మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత కాకాణి గోవర్ధన్‌రెడ్డికి హైకోర్టు ఊరటనిచ్చింది. మాజీ మంత్రి, ప్రస్తుత టీడీపీ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిని అసభ్యంగా దూషించారంటూ వెంకటాచలం సత్రం పోలీసులు కాకాణిపై నమోదు చేసిన కేసులో హైకోర్టు మంగళవారం తదుపరి చర్యలన్నీ నిలుపుదల చేసింది. ఈ మేరకు న్యాయమూర్తి డాక్టర్ జస్టిస్ యడవల్లి లక్ష్మణరావు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేస్తూవిచారణను 8 వారాలకు వాయిదా వేశారు. వెంకటాచలం మండలం, కాకుటూరు శివాలయ భూముల విషయమై ప్రెస్‌మీట్‌లో కాకాణి మాట్లాడుతూ ప్రస్తుత ఎమ్మెల్యే సోమిరెడ్డి గురించి అవమానకరంగా, అసభ్యకరంగా మాట్లాడారంటూ నిడిగుంటపాలెం గ్రామానికి చెందిన రాధాకృష్ణమ నాయుడు ఈ నెల 6న పోలీసులకు తప్పుడు ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదు ఆధారంగా వెంకటాచల సత్రం పోలీసులు కాకాణిపై పలు సెక్షన్ల కింద అక్రమ కేసు నమోదు చేశారు. ఈ కేసు కొట్టేయాలని కోరుతూ కాకాణి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. కాకాణి తరఫున బి.శశిభూషణ్‌రావు వాదనలు వినిపించారు. వాదనలు విన్న న్యాయమూర్తి ఈ కేసులో తదుపరి చర్యలన్నీ నిలిపేస్తూ మధ్యంతర ఉత్తర్వులిచ్చారు. ఫిర్యాదుదారుడికి నోటీసులు జారీ చేశారు.

ప్రైవేటు స్కూళ్లల్లోనూ వ్యాయామ విద్య

సాక్షి, అమరావతి: రాష్ట్రంలోని అన్ని ప్రైవేటు యాజమాన్య పాఠశాలల్లో 1–10వ తరగతి విద్యార్థులకు యోగా, ఆరోగ్య విద్య, సామూహిక డ్రిల్, క్రీడల్లో శిక్షణ ఇవ్వాలని పాఠశాల విద్య డైరెక్టర్ విజయ్ రామరాజు మంగళవారం ఆదేశించారు. ప్రతి తరగతికి వారానికి ఆరు(6) పీరియడ్స్‌ను ప్రత్యేకంగా శారీరక విద్యకు కేటాయించాలని, ప్రతి విద్యార్థికి రోజుకు గంట శారీరక శ్రమ ఉండేలా చూడాలన్నారు. స్కూల్ అసెంబ్లీలో విద్యార్థులతో 10 నిమిషాలు ధ్యానం చేయించాలని, వారానికి ఒక పీరియడ్ ఆరోగ్య విద్యకు కేటాయించాలని పేర్కొన్నారు.

వెంటిలేటర్‌పై... సంజీవని!

'ఆరోగ్యశ్రీ' పథకాన్ని నీరుగార్చేసిన చంద్రబాబు ప్రభుత్వం

ఆరోగ్య భరోసా కొరవడి పేద, మధ్య తరగతి ఆందోళన

ఆరోగ్యశ్రీ కార్డు చేతిలో ఉంటే వైద్యం చెంతనున్నట్లే.. ఎంత పెద్ద జబ్బొచ్చినా చింత లేనట్లే. పేదలకు అదో సంజీవనే. భారీ కార్పొరేట్ ఆస్పత్రికైనా ధైర్యంగా వెళ్లి చికిత్స పొందే వెసులుబాటు... ఆ తర్వాత కోలుకునేవరకు ఆర్థిక ఆసరా..
– ఇది గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలోని భరోసా

పేద, మధ్య తరగతికి ఆరోగ్యశ్రీ వైద్య సేవలు రోజురోజుకు దూరం. ప్రైవేటు ఆస్పత్రుల్లో ఛీత్కారం. అడ్మిట్ చేసుకున్నా శస్త్రచికిత్సలకు సకాలంలో అనుమతి రావడం గగనం. ఫలితంగా అప్పోసప్పో చేసి ఆస్పత్రిలో డబ్బు కట్టి ఆపరేషన్ చేసుకోవాల్సిన దుస్థితి..!
–ఇదీ ప్రస్తుతం చంద్రబాబు సర్కార్‌లో దుస్థితి

మూడు ఆస్పత్రులు తిరిగినా...

గుంటూరుకు చెందిన రమేశ్ ప్రైవేట్ ఉద్యోగి. కొన్నేళ్లుగా ఫైల్స్‌తో సతమతం అవుతున్నాడు. సమస్య తీవ్రం కావడంతో వైద్యులు సర్జరీ సూచించారు. దీంతో ఆరోగ్యశ్రీ కింద శస్త్రచికిత్స కోసం గుంటూరులోని ప్రైవేట్ నెట్‌వర్క్ ఆస్పత్రిని ఆశ్రయించాడు. ప్రభుత్వం నిధులివ్వడం లేదని, ఉచిత చికిత్సలు చేయడం లేదని, రూ.45 వేలు చెల్లిస్తే సర్జరీ చేస్తామని ఆస్పత్రి యాజమాన్యం స్పష్టం చేసింది. అంత స్థోమత లేని రమేశ్ మరో రెండు, మూడు ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రులకు వెళ్లాడు. అక్కడా ఉచిత సర్జరీ చేయలేమని చెప్పడంతో రమేశ్ ఇంటికి వెనుదిరిగాడు. తీవ్రమైన ఫైల్స్ సమస్యతో బాధపడుతున్నాడు.

సాక్షి, అమరావతి, సాక్షి ప్రతినిధి, కడప/నెట్‌వర్క్: ఏ క్షణంలో చంద్రబాబు సర్కారు కొలువుదీరిందో ఆ రోజు నుంచి రాష్ట్రంలో ఆరోగ్య శ్రీ సేవలకు జబ్బు చేసింది. 'ఎన్టీయార్ వైద్య సేవ' అంటూ పేరు మార్పులో ఉన్న శ్రద్ధ... పథకం అమలులో కొరవడింది. పేద, మధ్య తరగతికి కార్పొరేట్‌వైద్యం ఉచితంగా అందించే మహోన్నత లక్ష్యంతో దివంగత మహా నేత వైఎస్సార్ ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రవేశపెట్టారు. దీనిని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అత్యంత సమర్థంగా అమలు చేశారు మాజీ సీఎం వైఎస్ జగన్. కానీ, చంద్రబాబు ప్రభుత్వానికి ఈ పథకంపై ఏమాత్రం చిత్తశుద్ధి లేకపోవడంతో వైద్యసేవలు వెంటిలేటర్‌పైకి చేరాయి. ఫలితంగా రాష్ట్రంలో అనారోగ్యం బారిన పడిన పేద, మధ్య తరగతి ప్రజల పరిస్థితి దయనీయంగా ఉంది.

☛ 1.40 కోట్లకు పైగా కుటుంబాలకు సంజీవని అయిన ఆరోగ్యశ్రీని చంద్రబాబు నీరుగార్చారు. గద్దెనెక్కిన వెంటనే ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ప్రభుత్వ నిధులను దోచిపెట్టే బీమా పథకాన్ని ప్రవేశపెట్టడం కోసం ఆరోగ్యశ్రీని కనుమరుగు చేసే పన్నాగానికి శ్రీకారం చుట్టారు. ఇందులోభాగంగా నెట్‌వర్క్ ఆస్పత్రులకు సకాలంలో బిల్లులు చెల్లించకుండా, పథకం అమలును గాలికి వదిలేశారు. ప్రభుత్వం తీరుతో ఆస్పత్రులు చేతులెత్తేశాయి. ఆరోగ్యశ్రీ కార్డుతో ఉచిత వైద్యం కోసం వచ్చినవారిని నిర్దాక్షిణీయంగా తిప్పి పంపుతున్నాయి.

బకాయిల కోసం పోరుబాట పట్టినా...

రాష్ట్రవ్యాప్తంగా 600పైగా ప్రైవేటు ఆస్పత్రులకు ఆరోగ్యశ్రీ అనుమతులున్నాయి. వాటికి రూ.3 వేల కోట్లకు పైగా బకాయిలు పేరుకుపోయాయి. వీటిని సాధించేందుకు అక్టోబర్‌లో వైద్యులు ఆరోగ్యశ్రీ సేవలను నిలిపేసి పెద్దఎత్తున ఉద్యమించారు. ఉద్యోగ భద్రత కోరుతూ ఆస్పత్రుల సిబ్బంది ఆందోళన బాట పట్టారు. ఆ సమయంలో బ్యాంక్‌ల నుంచి అప్పు తెచ్చి బకాయిలన్నీ ఒకేసారి చెల్లిస్తామని (వన్‌టైమ్ సెటిల్‌మెంట్) చేస్తామని బాబు సర్కారు హామీ ఇచ్చింది. కానీ, ఉద్యమం విరమించాక మెలిక పెట్టింది. ఈ క్రమంలో ప్రభుత్వం నుంచి బకాయిలు వచ్చే పరిస్థితి లేదని ప్రైవేట్ ఆస్పత్రులు నిర్ణయానికి వచ్చాయి.

రూ.లక్షల్లో గుంజేస్తున్న వైనం

బిల్లుల విషయంలో ప్రభుత్వం ప్రదర్శిస్తున్న నిర్లక్ష్య వైఖరి ప్రైవేట్ ఆస్పత్రులకు అవకాశంగా మారింది. ఆరోగ్యశ్రీ కార్డు ఉందని చెబుతున్నా పట్టించుకోకుండా డబ్బు కడితేనే వైద్యం అని రోగులకు తేల్చి చెప్పేస్తున్నాయి. ఓపీ ఫీజు, రక్త పరీక్షలు, ఈసీజీ, ఎకో, ఎక్స్‌రే, సీటీ స్కాన్ వంటి వివిధ డయాగ్నస్టిక్స్, మందులు రాసి అందినంత గుంజేస్తున్నాయి. డెలివరీ, కంటి శుక్లాలు వంటి చిన్న చిన్న అనారోగ్య సమస్యలు మొదలు మెదడు, కిడ్నీ, గుండె, క్యాన్సర్ వంటి పెద్ద పెద్ద జబ్బుల బాధితుల వరకు ఏ ఒక్కరినీ వదలడం లేదు. కొన్ని ఆస్పత్రులు ఆరోగ్యశ్రీ కింద ఉచిత చికిత్స అందిస్తామని తొలుత నమ్మబలికి... రోగిని అడ్మిట్ చేసుకుని, ఆపరేషన్ థియేటర్‌లోకి తీసుకెళ్లాక మరో సమస్య బయట పడిందని, దానికి ఆరోగ్యశ్రీ వర్తించదంటూ దోచేస్తున్నాయి.

తిరుపతిలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో ఖాళీగా ఎన్టీఆర్ వైద్య సేవ కౌంటర్

ఈ ప్రభుత్వంలో పేదలను దోచుకుంటున్నారు

కాలు ఫ్రాక్చర్ అయిందని ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లినవారి వద్ద ఏకంగా రూ.50 వేల నుంచి రూ.1.50 లక్షల దాక వసూలు చేస్తున్నారని పిఠాపురం మాజీ ఎమ్మెల్యే, టీడీపీ నాయకుడు వర్మ సంచలన విషయం బయటపెట్టారు. చంద్రబాబు ప్రభుత్వంలో పేదలు దోపిడీకి గురవుతున్న తీరుకు వర్మ వ్యాఖ్యలే పెద్ద నిదర్శనం. వాస్తవానికి ఆరోగ్యశ్రీ లబ్ధిదారులకు నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో ఓపీ దగ్గర నుంచి వైద్య పరీక్షలు, ఇన్‌పేషెంట్ కింద సర్జరీలు, ఇతర సేవలన్నింటినీ అందించాలి. అంతేకాక డిశ్చార్జి అయి ఇంటికి వెళ్లే రోజున మందులను కూడా పూర్తి ఉచితంగా రోగికి ఇవ్వాలి. వైఎస్సార్‌సీపీ హయాంలో రోగి కోలుకునేదాక నెలకు రూ.5 వేల వరకు ఆరోగ్య ఆసరా కూడా అందించేవారు. ఈ ఆసరా సాయాన్ని బాబు ప్రభుత్వం అటకెక్కించింది.

ఉన్నతాధికారి విన్నవించినా దిక్కు లేదు

బకాయిల విషయంలో బాబు ప్రభుత్వం హామీలివ్వడం, అమలు చేయకుండా మొండిచేయి చూపిస్తుండడంతో విసిగిపోయిన ప్రముఖ కార్పొరేట్ ఆస్పత్రుల యజమానులు ఆరోగ్యశ్రీనే కాదు ఎంప్లాయీస్ హెల్త్ ఇన్సూరెన్స్ (ఈహెచ్‌ఎస్) కింద ఉచిత వైద్య సేవలు అందించబోమని తేల్చి చెప్పేస్తున్నాయి. ఇటీవల రాష్ట్ర సచివాలయం ఉద్యోగి భార్య కిందపడి తీవ్ర గాయాలపాలయ్యారు. తాడేపల్లిలోని కార్పొరేట్ ఆస్పత్రికి తరలించి... ఈహెచ్‌ఎస్ కింద చికిత్స చేయాలని కోరారు. ఉచిత వైద్యం చేస్తే ప్రభుత్వం డబ్బులు ఇవ్వదని, ముందు డబ్బు చెల్లించి, తర్వాత మెడికల్ రీయింబర్స్‌మెంట్ పెట్టుకోమని ఉద్యోగికి ఆస్పత్రికి యాజమాన్యం సూచించింది. చేతిలో అంత డబ్బు లేకపోవడంతో సదరు ఉద్యోగి సమస్యను సచివాలయం ఉన్నతాధికారి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన నేరుగా ఆరోగ్యశ్రీ ట్రస్ట్ ఉన్నతాధికారులకు సమస్య వివరించారు. స్పెషల్ కేస్ కింద పరిగణించి, ఉచిత వైద్యం చేయాలని ఆరోగ్య శ్రీ సీఈవోను కోరినా ఆస్పత్రి యాజమాన్యం ఒప్పుకోలేదని సమాచారం. దీంతో ఆ ప్రభుత్వ ఉద్యోగి భార్య వైద్యానికి రూ.లక్షల్లో సొంతంగా ఖర్చు పెట్టుకున్నారు.

రూ.60 వేలు అప్పు చేసి చికిత్స

నెల కిందట అకస్మాత్తుగా కడుపునొప్పి రావడంతో స్థానికంగా ఉన్న ఆస్పత్రికి వెళ్లా. కిడ్నీలో రాళ్లు ఉన్నాయని విజయవాడలోని ఓ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రికి పంపారు. ఆరోగ్యశ్రీలో చికిత్స చేస్తామని చెప్పి చేర్చుకున్నా మూడు రోజులైనా సర్జరీ చేయలేదు. అదేమంటే... ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ ట్రస్టు నుంచి అనుమతి రాలేదని చెప్పారు. రోజురోజుకు నొప్పి ఎక్కువ కావడంతో రూ.60 వేలు అప్పు చేసి సర్జరీ చేయించుకున్నా. పేదింటికి చెందిన నాకు అప్పు ఎలా చెల్లించాలో అర్థం కావడం లేదు. ప్రభుత్వం సకాలంలో అనుమతిచ్చి ఉంటే అప్పు చేయాల్సిన పరిస్థితి వచ్చేది కాదు.
–లాజరస్, తాళ్లపాలెం, మచిలీపట్నం.

జగన్ హయాంలో పూర్తి భరోసా..

ఆరోగ్యశ్రీ పథకాన్ని గత చంద్రబాబు ప్రభుత్వం నిర్వీర్యం చేస్తే.. 2019లో అధికారంలోకి వచ్చిన వైఎస్ జగన్ ప్రత్యేకంగా దృష్టి సారించి రాష్ట్రంలో పేదలందరికీ చేరువ చేశారు. రూ.25 లక్షల వరకు ఉచితంగా వైద్యం అందేలా విప్లవాత్మక చర్యలకు శ్రీకారం చుట్టారు. వైద్య ప్రక్రియలను ఏకంగా 3,257కు పెంచారు. రూ.వెయ్యికి పైగా ఖర్చయ్యే చికిత్సలన్నింటినీ పథకం పరిధిలోకి తీసుకొచ్చారు. శస్త్ర చికిత్సలు చేయించుకున్న పేదలకు పూట గడవడం కోసం ఇదివరకెన్నడూ లేని విధంగా 'ఆరోగ్య ఆసరా' పథకాన్ని తీసుకొచ్చారు. ఈ పథకం కింద వైద్యులు సూచించిన మేరకు రోగి కోలుకునే వరకు రోజుకు రూ.225 లేదా నెలకు రూ.5 వేలు చొప్పున సాయం అందించేందుకు శ్రీకారం చుట్టారు. 108, 104 వ్యవస్థలను గాడిన పెట్టారు. ప్రతి పీహెచ్‌సీలో కనీసం ఇద్దరు వైద్యుల చొప్పున నియమించి గ్రామాల్లో 'ఫ్యామిలీ డాక్టర్' కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. నడవలేని రోగులకు ఇంటి వద్దకే వెళ్లి చికిత్స అందించేలా ఏర్పాట్లు చేశారు. కరోనా సమయంలో తీసుకున్న చర్యలు యావత్ దేశ వ్యాప్తంగా ప్రశంసలు అందుకున్నాయి. ఇంటింటి సర్వేలు, క్వారంటైన్ సెంటర్లు, వైద్యుల నియామకాల కోసం వాకిన్ ఇంటర్వ్యూలు, టెలి మెడిసిన్ తదితర సేవల పట్ల నాడు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. వైద్య రంగాన్ని ఇంత సర్వోన్నతంగా మార్చేసిన స్థితి నుంచి.. చంద్రబాబు ప్రభుత్వం రాకతో ఇప్పుడు మళ్లీ మొదటికొచ్చినట్లయింది.

గుండె ఆపరేషన్‌కు రూ.3.5 లక్షలు ఖర్చు చేశా

నాకు అక్టోబరులో గుండెపోటు వచ్చింది. ఒంగోలు కిమ్స్‌కు వెళ్తే వైద్యులు ఆపరేషన్ తప్పనిసరి అన్నారు. ప్రభుత్వం నుంచి బకాయిలు చెల్లింపులు లేవని, ఆరోగ్యశ్రీ కింద చికిత్స చేయలేమని ఆస్పత్రి యాజమాన్యం స్పష్టంగా చెప్పింది. సొంతంగా రూ.3.5 లక్షలు ఖర్చు పెట్టుకుని ఆపరేషన్ చేయించుకున్నా. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఎంతోమంది పైసా ఖర్చు లేకుండా ఆరోగ్యశ్రీలో ఆపరేషన్లు చేయించుకున్నారు. మందులు, ఆస్పత్రి ఖర్చులతో పాటు, కోలుకునేవరకు రోజుకు రూ.225 చొప్పున చెల్లించింది. ఇప్పుడు ఆ వెసులుబాటు లేదు.
– కుక్కల వెంకటేశ్వర్లురెడ్డి, రాజుబంగారుపాలెం, చినగంజాం మండలం, బాపట్ల జిల్లా

వైద్యం అందక మంచంపైనే..

మాది నిరుపేద కుటుంబం. కూలి పనులకు వెళ్తూ కుటుంబాన్ని పోషిస్తున్నా. ముగ్గురు ఆడ పిల్లలను పెంచి పెళ్లి చేశాను. కొడుకు లారీ డ్రైవర్. అతడి సంపాదనే మాకు జీవనాధారం. నాకు మూడేళ్ల కిందట పక్షవాతం రాగా ఆరోగ్యశ్రీ ద్వారా ఆస్పత్రిలో చికిత్స పొందా. కుటుంబ డాక్టర్ కార్యక్రమంలో 15 రోజులకోసారి గ్రామానికి వచ్చిన వైద్యులు పరీక్షలు చేసేవారు. ఇప్పుడు ఏడాదిన్నరగా ఊరికి వైద్యులు రావడం లేదు. మందులు కొనలేకపోయాను. మళ్లీ ఆరోగ్యం క్షీణించింది. ఆరోగ్యశ్రీలో చికిత్స కుదరదంటున్నారు. డబ్బు చెల్లించి వైద్యం చేయించుకోలేక మంచానికే పరిమితమయ్యా.
– మేరమ్మ, గండేపల్లి, ఎన్టీఆర్ జిల్లా.

ఆపరేషన్‌కు ముందే రూ. 8 వేలు ఖర్చు

నాకు కాలు విరగడంతో ప్రొద్దుటూరు నెట్‌వర్క్ హాస్పిటల్‌కు తీసుకెళ్లారు. వెంటనే ఆపరేషన్ చేయాలని చెప్పి... ఎక్స్‌రే రాశారు. కట్టు కట్టారు. రూ.8 వేలు తీసుకున్నారు. మందులు కూడా డబ్బు పెట్టి కొన్నాం. ఆరోగ్యశ్రీలో ఉచితంగా ఇవ్వాలి కదా అని అడిగితే.. మీ ఫైల్ అప్రూవల్ కాలేదు. అన్నింటికీ డబ్బులు చెల్లించాల్సిందేనని చెప్పారు. వైఎస్సార్‌సీపీ అధికారంలో ఉన్న సమయంలో అదనపు ఖర్చులు ఉండేవి కావు. నెట్‌వర్క్ ఆస్పత్రులకు వెళ్లగానే ఆపరేషన్ చేసేవారు. కానీ, ఇప్పుడు దోపిడీ జరుగుతోంది. అడిగినా పట్టించుకునే నాథుడు లేడు.
– రామరాజు, తొండూరు మండలం, వైఎస్సార్ కడప జిల్లా

పేదవారికి దక్కని భరోసా

నేను చిన్నాచితక పనులతో జీవనం సాగిస్తున్నా. గుండె నొప్పితో బాధపడుతూ నంద్యాల ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లాను. అక్కడ పూర్తిస్థాయి వైద్యం అందే అవకాశం లేకపోవడంతో ప్రైవేట్ నెట్‌వర్క్ ఆస్పత్రికి పంపారు. పరీక్షలన్నింటికీ డబ్బు చెల్లించాలని చెప్పారు. చేతిలో డబ్బు లేదు. అనారోగ్యంతో ఉన్నా చేసేదిలేక వెనుదిరిగా. గతంలో ఆరోగ్యశ్రీ కార్డు మాలాంటి పేదలకు భరోసా ఉండేది. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు.
– వెంకటరెడ్డి, బొమ్మలసత్రం. నంద్యాల

డబ్బులు పడలేదని పంపించేశారు

నా భర్త పేరు శరవణరెడ్డి. వెనుకభాగంలో ఎముక అరిగిందని ఆపరేషన్ చేయాలని డాక్టర్లు చెప్పారు. ఆరోగ్యశ్రీ కార్డు తీసుకుని చిత్తూరు జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లాం. 20 రోజులు ఉన్నాం. ఆరోగ్యశ్రీ డబ్బులు పడలేదని చెప్పి.. ఆపరేషన్‌కు రూ.50 వేలు కట్టాలన్నారు. మా దగ్గర అంత డబ్బు లేదని చెప్పాం. దీంతో మందులు రాసి డిశ్చార్జి చేశారు. ఈ ప్రభుత్వంలో ఆరోగ్యశ్రీ కార్డుతో భరోసా దక్కడం లేదు.
– దీపా, జంభూగోళంపల్లె, చిత్తూరు జిల్లా.

అదనంగా చెల్లించాల్సి వచ్చింది...

మా నాన్నకు తుంటి ఎముక విరిగింది. నెల్లూరులోని కార్పొరేట్ ఆస్పత్రికి తీసుకెళ్తే ఖరీదైన మందులంటూ రూ.20 వేలు అదనంగా వసూలు చేశారు. రశీదు కూడా ఇవ్వలేదు. మా అత్తకు కూడా కాలు విరిగి ఆస్పత్రికి వెళ్లాం. తొడ ఎముక చీలిపోయిందని అత్యవసరంగా ఆపరేషన్ చేయాలన్నారు. ఆరోగ్యశ్రీ అనుమతులు వచ్చేసరికి ఆలస్యం అవుతుందని భయపెట్టారు. ఆరోగ్యశ్రీలో గిట్టుబాటు కావడం లేదంటూ కొన్ని ఆస్పత్రుల యాజమాన్యాలు అదనంగా డబ్బు వసూలు చేస్తున్నాయి.
– బీబీజాన్, నెల్లూరు

పిల్ తేలే వరకు 'స్కిల్'కేసును మూసేయొద్దు

- కేసును మూసివేయాలని సీఐడీ భావిస్తోంది
- ఈ కుంభకోణం దర్యాప్తును సీబీఐకి ఇవ్వాలని నేను హైకోర్టులో పిల్ వేశా
- చంద్రబాబు దాఖలు చేసిన పిటిషన్ కూడా సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉంది
- అందువల్ల సీఐడీ దాఖలు చేసే క్లోజర్ రిపోర్ట్‌పై నిర్ణయం తీసుకోవద్దు
- విజయవాడ ఏసీబీ కోర్టులో మెమో దాఖలు చేసిన పాత్రికేయుడు తిలక్



సాక్షి, అమరావతి: స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణం కేసు దర్యాప్తును సీబీఐకి బదలాయించాలని కోరుతూ హైకోర్టులో తాను దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) పెండింగ్‌లో ఉన్న నేపథ్యంలో ఈ కేసును మూసివేసేందుకు సీఐడీ దాఖలు చేసే క్లోజర్ రిపోర్ట్ విషయంలో ఎలాంటి నిర్ణయం వెలువరించవద్దని పాత్రికేయుడు కొట్టి బాలగంగాధర్ తిలక్ విజయవాడ ఏసీబీ కోర్టును అభ్యర్థించారు. ఆ మేరకు ఆయన ఏసీబీ కోర్టులో ఓ మెమో దాఖలు చేశారు. 'స్కిల్ కుంభకోణం దర్యాప్తును సీబీఐకి బదలాయించాలని కోరుతూ హైకోర్టులో నేనే పిల్ దాఖలు చేశాను. దర్యాప్తు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరగాలని, ప్రజలకు న్యాయవ్యవస్థపై నమ్మకం సన్నగిల్లకూడదన్న ఉద్దేశంతోనే నేను ఆ పిల్ దాఖలు చేశా. ఇదిలా ఉంటే, స్కిల్ కుంభకోణంపై నమోదు చేసిన కేసును మూసివేసేందుకు సీఐడీ చర్యలు చేపడతున్నట్లు నాకు తెలిసింది. హైకోర్టులో నేను దాఖలు చేసిన పిల్ పెండింగ్‌లో ఉన్నప్పటికీ, సీఐడీ ఈ విషయాన్ని పట్టించుకోకుండా కేసు మూసివేత దిశగా చర్యలు చేపడుతోంది. హైకోర్టులో పిల్ తేలకుండా కేసును ముగిస్తే, పిల్ దాఖలు చేసిన అసలు ఉద్దేశమే దెబ్బతింటుంది. అలాగే విచారణ ప్రక్రియకు విఘాతం కలిగించినట్లు కూడా అవుతుంది. అలా చేయడం ప్రజా ప్రయోజనాలకు విరుద్ధంగా కూడా. అంతేకాక అలా కేసును మూసేయడం న్యాయ విరుద్ధం కూడా. స్కిల్ కుంభకోణంపై సీఐడీ కేసును కొట్టేయాలని కోరుతూ ఆ కేసులో 37వ నిందితునిగా ఉన్న నారా చంద్రబాబు నాయుడు 2023లో సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ ఇంకా పెండింగ్‌లోనే ఉంది. హైకోర్టులో నేను దాఖలు చేసిన పిల్ పరిష్కారం అయ్యే వరకు స్కిల్ కుంభకోణం కేసును మూసివేసే దిశగా సీఐడీ దాఖలు చేసే క్లోజర్ రిపోర్ట్‌పై ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా, ఆ మొత్తం ప్రక్రియను నిలిపేయండి.' అని తిలక్ తన మెమోలో ఏసీబీ కోర్టును అభ్యర్థించారు.

రాయుడు హత్యకేసులో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జలకు సమన్లు?

- రెండు రోజులుగా శ్రీకాళహస్తిలో చెన్నై పోలీసులు
- తిరుపతి జిల్లాలో తీవ్ర చర్చనీయాంశంగా మారిన జనసేన నేత డ్రైవర్ హత్య కేసు

సాక్షి ప్రతినిధి, తిరుపతి: రాష్ట్రంలో సంచలనం సృష్టించిన శ్రీకాళహస్తి జనసేన పార్టీ ఇన్‌చార్జి వినుత కోట డ్రైవర్ శ్రీనివాసులు (రాయుడు) హత్య కేసులో చెన్నై పోలీసులు విచారణను వేగవంతం చేశారు. ఈ హత్యకేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డికి సమన్లు జారీచేయనున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఈ విషయం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గం జనసేన ఇన్‌చార్జ్ వినుత డ్రైవర్ మృతదేహం ఈ ఏడాది జూలై 10న చెన్నై కూవం నదిలో లభ్యమైన విషయం తెలిసిందే. ఈ కేసులో వినుత, చంద్రబాబు దంపతుల్ని చెన్నై పోలీసులు అరెస్టు చేశారు. ఆ సమయంలో వారిద్దరు చేసిన వ్యాఖ్యలు రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారాయి. తరువాత కొద్దిరోజులకు రాయుడు సెల్ఫీ వీడియో ఒకటి వైరల్ అయింది. ఆ వీడియోలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి పేరును పదేపదే ప్రస్తావించటంతో రాజకీయంగా టీడీపీకి షాక్ తగిలింది. జనసేన నేత వినుత ఆరోపణలు, రాయుడు సెల్ఫీ వీడియో ఆధారంగా శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డిని విచారించేందుకు చెన్నై పోలీసులు రంగం సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. అందులో భాగంగా ఎమ్మెల్యే ప్రధాన అనుచరుడు సుజిత్‌కుమార్ రెడ్డికి సమన్లు జారీచేసి సెల్‌ఫోన్ డేటాతో పాటు, అతడి బ్యాంకు లావాదేవీలను పోలీసులు సేకరించినట్లు తెలిసింది. మరోవైపు జనసేన పార్టీ కార్యకర్త పేట చంద్రశేఖర్‌కి సమన్లు జారీచేసి సోమవారం శ్రీకాళహస్తిలో విచారించారు. అతడి నుంచి ఫోన్ డేటా, బ్యాంకు లావాదేవీలను తీసుకున్నట్లు సమాచారం. మృతుడు రాయుడు బ్యాంక్ లావాదేవీల వివరాలను సేకరించి, అతడి నాయనమ్మను మరోసారి విచారించినట్లు తెలిసింది. మృతుడు రాయుడు శ్రీనివాస క్లినిక్‌లో చికిత్స పొందిన ఆధారాలను కూడా నమోదు చేశారు. రాయుడు చనిపోవడానికి ముందు బంగారు దుకాణంలో చైన్ కొనుగోలు చేసినట్లు లభించిన ఆధారాల మేరకు ఆ షాపు యజమానితో మాట్లాడిన పోలీసులు ఆ బిల్లులను సేకరించారు. రాయుడు బంధువులు, స్నేహితులను విచారించి వారి బ్యాంకు వివరాలను కూడా పరిశీలించినట్లు సమాచారం. వినుత తండ్రి భాస్కర్‌తో పాటు వారు ఉంటున్న ఇంటి యజమానిని, వినుత ఇంట్లో పనిమనిషిని కూడా పోలీసులు విచారించి స్టేట్‌మెంట్లు తీసుకున్నారు. తన రాజకీయ ప్రాబల్యం తగ్గించే కుట్రలో భాగంగానే రాయుడు హత్య జరిగిందని, ఈ హత్యకు దారితీసిన పరిస్థితులపై లోతుగా విచారణ చేపట్టాలని కోరుతూ అందుకు కొన్ని ఆధారాలను నిందితురాలు వినుత పోలీసులకివ్వడంతో ఆదిశగా విచారణ చేపట్టారన్న ప్రచారం జరుగుతోంది. ఒకటి, రెండురోజుల్లో బొజ్జల సుధీర్ రెడ్డికి సమన్లు ఇచ్చి స్టేట్‌మెంట్ నమోదు చేయనున్నట్లు సమాచారం. దీంతో రాయుడు హత్యకు గురికాలేదని, ఆత్మహత్య చేసుకున్నాడని నమ్మించే ప్రయత్నాలు జరుగుతున్నాయనే ప్రచారమూ సాగుతోంది.

టీడీపీ ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డికి జారీ చేయనున్న సమన్లు (ఇన్‌సెట్‌లో) బొజ్జల సుధీర్ రెడ్డి

సాక్షి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షి బదులుగా ఇతర దినపత్రికలు వేస్తున్నా..
మా టోల్ ఫ్రీ నెంబర్‌కు ఉ.7.00 గం.ల నుండి రా.8.00 గం.ల లోపు తెలుపగలరు. వెంటనే తగిన చర్యలు తీసుకుంటాం.
టోల్ ఫ్రీ నెం 1800 425 9899

అప్పులు ₹2.93 లక్షల కోట్లు!

▶ మొదటి పేజీ తరువాయి

రుణం తీసుకున్నారు. మరోపక్క రాజధాని పేరుచెప్పి ప్రపంచ బ్యాంక్, జర్మనీ సంస్థ కేఎఫ్ డబ్ల్యూ, హడ్కో, నేషనల్ బ్యాంక్ ఫర్ ఫైనాన్సింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ డెవలప్‌మెంట్ (ఎన్ఏబీఎఫ్ఐడీ), ఏపీ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపీపీఎఫ్‌సీఎల్), నాబార్డు నుంచి ఏకంగా రూ.47,387 కోట్లు అప్పు చేసింది.

సంపద లేదు అప్పే..!

చంద్రబాబు ప్రభుత్వం రాష్ట్ర సంపద పెంచడంలో, కొత్త సంపద సృష్టించంలో విఫలమైంది. భారీగా అప్పులు చేస్తూ ప్రజలపై కొత్తగా అప్పుల భారాన్ని మోపుతున్నారు. బడ్జెట్ లోపల, బయట ఇష్టానుసారం అప్పులు చేస్తున్నప్పటికీ సూపర్ సిక్స్‌లో కీలకమైన నిరుద్యోగ భృతి, ఆడబిడ్డ నిధి పథకాలను అమలు చేయకుండా ఎగనామం పెట్టారు. చేసిన అప్పులతో ఆస్తులు సృష్టించకపోగా... గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేపట్టిన 17 మెడికల్ కాలేజీలను పీపీపీ పేరుతో ప్రైవేట్‌పరం చేస్తోంది. వాస్తవానికి అప్పులను ఆస్తుల కల్పనపై వెచ్చించాలి. ఇదే విషయాన్ని ప్రతిపక్షంలో ఉండగా చంద్రబాబు పదేపదే నొక్కిచెప్పారు. కానీ, అధికారంలోకి వచ్చాక మాత్రం దానికి భిన్నంగా వ్యవహరిస్తున్నారు. వైఎస్ జగన్ ప్రభుత్వ రంగంలో ఆస్తులను కల్పించగా చంద్రబాబు సర్కారు ప్రైవేట్‌పరం చేస్తోంది.

కళ్లు మూసుకుపోయిన ఎల్లోమీడియా...

ఏడాదిన్నర పాలనలోనే చంద్రబాబు సర్కారు రూ.2.93 లక్షల కోట్లకు పైగా అప్పులు చేసినా ఎల్లో మీడియాకు కనిపించడం లేదు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో లేని అప్పులను కూడా ఉన్నట్లు తప్పుడు సమాచారం వ్యాప్తి చేసింది పచ్చ మీడియా. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేశారంటూ దుష్ప్రచారం చేసింది. ఎఫ్ఆర్‌బీఎం నిబంధనలకు లోబడి 15వ ఆర్థిక సంఘం సిఫార్సులకు అనుగుణంగానే వైఎస్సార్‌సీపీ సర్కారు అప్పులు చేసినా రాష్ట్రాన్ని శ్రీలంకగా మార్చేస్తున్నారంటూ చంద్రబాబు, ఎల్లో మీడియా గగ్గోలు పెట్టింది. ఇప్పుడు చంద్రబాబు రాష్ట్ర ఆస్తులను తాకట్టు పెట్టి మరీ అప్పులు చేస్తున్నా ఎల్లో మీడియాకు కనిపించడంలేదు.



బడ్జెట్ బయట వివిధ కార్పొరేషన్ల ద్వారా చంద్రబాబు సర్కారు తెచ్చిన అప్పులు(రూ.కోట్లలో)

19,900	మార్క్‌ఫెడ్
10,000	ఏపీ జలజీవన్ మిషన్ కార్పొరేషన్
9,000	ఏపీఎండీసీ
8,500	ఏపీఐఐసీ
7,000	పౌరసరఫరాల సంస్థ
6,710	ఏపీ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్
5,750	ఆంధ్రప్రదేశ్ బేవరేజెస్ కార్పొరేషన్ (బాండ్లు)
5,473	ఏపీసీపీడీసీఎల్, ఏపీఎస్‌పీడీసీఎల్
3,762	నాబార్డు నుంచి డిస్కమ్స్
2,000	ఎస్‌బీఐ ద్వారా ఏపీ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్
1,150	బ్యాంకుల నుంచి విద్యుత్ సంస్థలు
1,000	ఏపీ విమానాశ్రయాల అభివృద్ధి కార్పొరేషన్

మొత్తం రూ.80,245 కోట్లు

ఒక పూట సభకు రూ.5.61 కోట్లు

పీ–4 ప్రారంభ సభకు భారీగా ఖర్చు

జనాన్ని బస్సుల్లో తరలించేందుకే రూ.1.07 కోట్లు

సాక్షి, అమరావతి: ఒక్క పూట సభ కోసం రాష్ట్ర ప్రభుత్వం భారీగా ఖర్చు చేసింది. పేదరిక నిర్మూలన కోసమంటూ చంద్రబాబు సర్కార్ ఈ ఏడాది మార్చి 30న పీ–4 పాలసీ ప్రారంభ సభను నిర్వహించింది. పేదరిక నిర్మూలనకు ప్రత్యేకంగా ఒక్క పైసా కూడా కేటాయించని చంద్రబాబు ప్రభుత్వం.. పీ–4 సభ కోసం మాత్రం రూ.5,61,20,368 ఖర్చు చేసింది. ఆర్టీసీ బస్సుల్లో జనాన్ని తరలించేందుకే ఏకంగా రూ.1,07,53,586 ఖర్చు చేయడం గమనార్హం. ఇక సభ నిర్వహణ నిమిత్తం గుంటూరు కలెక్టర్‌కు రూ.3,23,80,408, గ్రామ, వార్డు సచివాలయ శాఖకు రూ.54,86,374, ఏపీఎస్‌డీపీఎస్ అడ్వాన్స్ రూ.75,00,000 కింద కేటాయించింది. పేదలకు కాకుండా సభ కోసం ఇంత భారీగా ఖర్చు చేయడంపై అధికార వర్గాలు సైతం విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి ఆర్థిక శాఖ ఈ నెల 18న అదనపు నిధులు విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రణాళికా శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్ మంగళవారం పరిపాలన అనుమతి మంజూరు చేస్తూ ఉత్తర్వులిచ్చారు.

మార్క్‌ఫెడ్ ద్వారా రూ.1,200 కోట్లు అప్పు

మార్క్‌ఫెడ్ ద్వారా మరో రూ.1,200 కోట్లు అప్పు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతిస్తూ ఉత్తర్వులిచ్చింది. అసలు, వడ్డీకి గ్యారెంటీ ఇస్తున్నట్లు అందులో స్పష్టం చేసింది. గ్యారెంటీ ఇచ్చిన మొత్తానికి మార్క్‌ఫెడ్ 2% గ్యారెంటీ కమిషన్ చెల్లించాలని ప్రభుత్వం పేర్కొంది. రుణం చెల్లించడంలో మార్క్‌ఫెడ్ విఫలమైతే ప్రభుత్వ గ్యారెంటీ అమల్లోకి వస్తుందని తెలిపింది. ప్రభుత్వ గ్యారెంటీకి ఆర్థిక శాఖ అధీకృత అధికారి సంతకం తీసుకోవాలని పేర్కొంది. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నవంబర్ వరకు మార్క్‌ఫెడ్ ద్వారా రూ.18,700 కోట్లు అప్పు చేసింది. మంగళవారం జారీ చేసిన రూ.1,200 కోట్ల అప్పుతో కలిపి మొత్తం మార్క్‌ఫెడ్ ద్వారా చేసిన అప్పులు రూ.19,900 కోట్లకు చేరుకున్నాయి.

రాజధాని పేరుతో ఏ సంస్థ నుంచి ఎంత అప్పు అంటే... (రూ.కోట్లలో)

ప్రపంచ బ్యాంకు, ఏసియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు	15,000
హడ్కో	11,000
ఎన్ఏబీఎఫ్ఐడీ	7,500
నాబార్డు	7,387
జర్మనీకి చెందిన కేఎఫ్‌డబ్ల్యూ	5,000
ఏపీపీఎఫ్‌సీఎల్	1,500
మొత్తం	47,387



క్లుప్తంగా...

గ్రూప్–2 పోస్టుల భర్తీకి లైన్ క్లియర్

సాక్షి, అమరావతి: ఏపీ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) గ్రూప్–2 పోస్టులను భర్తీ చేసేందుకు లైన్ క్లియర్ అయింది. 2023లో జారీ చేసిన నోటిఫికేషన్‌లో దివ్యాంగులు, మహిళలు, ఎక్స్ సర్వీస్‌మెన్, క్రీడాకారులకు ప్రత్యేక రిజర్వేషన్ పాయింట్లు కేటాయించడంపై దాఖలైన పిటిషన్లను కొట్టివేస్తూ హైకోర్టు న్యాయమూర్తి న్యాపతి విజయ్ మంగళవారం తీర్పు వెలువరించారు. దీంతో ఎంపిక ప్రక్రియ పూర్తి చేసి నియామక ఉత్తర్వులు ఇచ్చేందుకు ఏపీపీఎస్సీకి వెసులుబాటు లభించింది. 829 గ్రూప్–2 పోస్టుల భర్తీ నిమిత్తం ఏపీపీఎస్సీ 2023లో నోటిఫికేషన్ జారీ చేసింది. ఇందులో దివ్యాంగులు, మహిళలు, ఎక్స్ సర్వీస్‌మెన్, క్రీడాకారులకు ప్రత్యేక రిజర్వేషన్ పాయింట్లు కేటాయించింది. ఆర్‌కే సబర్వాల్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పునకు అనుగుణంగా గ్రూప్–2 పోస్టుల భర్తీకి రిజర్వేషన్ల రోస్టర్‌ను ఖరారు చేసేలా ఆదేశాలు జారీ చేయాలంటూ విశాఖపట్నంకు చెందిన మళ్లా పార్థసారథి పిటీషన్ దాఖలు చేశారు. అలాగే గ్రూప్–2లో ఎగ్జిక్యూటివ్, నాన్ ఎగ్జిక్యూటివ్ పోస్టుల భర్తీ విషయంలో మహిళలు, దివ్యాంగులు, ఎక్స్‌సర్వీస్‌మెన్, క్రీడాకారులకు ప్రత్యేక రోస్టర్‌ను ఖరారు చేయడాన్ని సవాలు చేస్తూ వైఎస్సార్ కడప జిల్లాకు చెందిన కనుపర్తి పెంచలయ్య, మరికొందరు హైకోర్టులో వేర్వేరుగా పిటీషన్లు దాఖలు చేశారు. ఈ వ్యాజ్యాలపై విచారణ జరిపిన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ విజయ్ ప్రత్యేక రిజర్వేషన్ పాయింట్లను సవాలు చేస్తూ దాఖలైన వ్యాజ్యాలను కొట్టేస్తూ తీర్పునిచ్చారు.

5న ఐదు ఎంపీపీలు, ఒక ఉపాధ్యక్ష పదవికి ఎన్నికలు

సాక్షి, అమరావతి: రాష్ట్రంలోని 5 జిల్లాల పరిధిలోని 5 మండలాల్లో మండల పరిషత్ అధ్యక్ష పదవుల(ఎంపీపీ)తో పాటు ఒక చోట ఉపాధ్యక్ష పదవికి జనవరి 5న ఎన్నికలు నిర్వహించడానికి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని మంగళవారం నోటిఫికేషన్ జారీ చేశారు. విజయనగరం జిల్లా బాడంగి ఎంపీపీతో పాటు వైస్ ఎంపీపీని ఎన్నుకోనున్నారు. అలాగే అల్లూరి జిల్లా అనంతగిరి, గుంటూరు జిల్లా పెదకాకాని, అనంతపురం జిల్లా బొమ్మనహాల్, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా వింజమూరు మండలాల్లో ఎంపీపీ పదవులకు ఎన్నికలు జరగనున్నాయి. ఆయా మండల పరిషత్‌ల్లో ఎంపీటీసీలకు జనవరి 1 నాటికి ఎన్నికకు సంబంధించిన సమాచారం అందజేయాలని పేర్కొన్నారు. 5న ఉదయం 11 గంటలకు ఎన్నిక నిర్వహించేందుకు ఆయా మండలాల్లో ప్రత్యేక మండల పరిషత్ సమావేశాలు నిర్వహించాలని కలెక్టర్లకు సూచించారు. కోరం లేనిపక్షంలో 6న ఉదయం 11 గంటలకు తిరిగి ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు.

సింహాచల అప్పన్న ఆలయంలో అపచారం..

పులిహోర ప్రసాదంలో నత్త

- సిబ్బంది పట్టించుకోకపోవడంతో సోషల్ మీడియాలో తమ ఆవేదన తెలియజేసిన భక్తులు
- వైరల్‌గా మారిన వీడియో
- ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన ప్రజలు
- దేవాలయాల విషయంలో బాబు ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఇన్ని దారుణాలంటూ మండిపాటు
- దేవస్థానం ఇన్‌చార్జ్ ఈవోను వివరణ కోరిన దేవదాయ కమిషనర్

పులిహోర ప్రసాదంలో నత్త

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి దేవస్థానంలో సోమవారం మహాపచారం చోటుచేసుకుంది. పరమ పవిత్రంగా భావించే పులిహోర ప్రసాదంలో నత్త కనిపించడంతో భక్తులు షాక్‌కు గురయ్యారు. దీనిపై దేవస్థానం సిబ్బంది సరిగ్గా స్పందించకపోవడంతో.. ఇద్దరు భక్తులు తమ ఆవేదనను తెలియజేస్తూ సోషల్ మీడియాలో వీడియో పోస్టు చేశారు. 'దర్శనం అనంతరం మేము పులిహోర ప్రసాదం ప్యాకెట్ తీసుకున్నాం. పులిహోర తింటున్నప్పుడు అందులో నత్త వచ్చింది. కౌంటర్ వద్దకు వెళ్లి ప్రశ్నిస్తే.. వారు సరిగ్గా సమాధానమివ్వకుండా ఆ ప్యాకెట్‌ని తీసేసుకున్నారు. ఇంకో ప్యాకెట్ ఇచ్చేసి వెళ్లిపొమ్మన్నారు' అంటూ ఇద్దరు భక్తులు సోషల్ మీడియా ద్వారా తెలియజేశారు. దీనికి సంబంధించిన వీడియో వైరల్ కావడంతో ప్రభుత్వంపై భక్తులు, నెటిజన్లు, ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అప్పన్న పులిహోర ప్రసాదానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని.. దాని విషయంలో కూడా అజాగ్రత్తగా ఉండడం దారుణమని మండిపడ్డారు. దేవాలయాల విషయంలో చంద్రబాబు ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే పదేపదే దారుణాలు చోటుచేసుకుంటున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. సింహాచలం దేవస్థానం చరిత్రలో ఎన్నడూ లేని విధంగా.. ఏప్రిల్ 30న జరిగిన చందనోత్సవంలో నాసిరకంగా నిర్మించిన గోడ కూలి ఏడుగురు భక్తులు మృతి చెందారని.. జూలైలో భారీ షెడ్ కూలిపోయిందని.. ఇప్పుడు ప్రసాదంలో నత్త కనిపించిందని.. వీటన్నింటికీ చంద్రబాబు ప్రభుత్వ నిర్లక్ష్య తీరే కారణమని మండిపడ్డారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. కాగా, నత్త విషయాన్ని భక్తులు తమ దృష్టికి తేలేదని ప్రసాదాల విభాగం ఏఈవో రమణమూర్తి చెప్పారు. వారు సోషల్ మీడియాలో పోస్టు చేసుకున్నారని, ప్రసాదాల విక్రయశాల సిబ్బంది ద్వారా తనకు విషయం తెలిసిందన్నారు. ఈ ఘటనపై దేవస్థానం ఇన్‌చార్జ్ ఈవో సుజాతను దేవదాయ శాఖ కమిషనర్ వివరణ కోరినట్లు తెలిసింది.

పులిహోర ప్రసాదంలో నత్త ఉన్న విషయాన్ని వివరిస్తున్న భక్తుల వీడియో కోసం క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి

ముక్కోటి ఏకాదశి నాడు ముక్కంటికి అపచారం

- సప్తగోదావరి తీరంలో కపాలేశ్వర లింగాన్ని ధ్వంసం చేసిన దుండగులు
- ద్రాక్షారామం పుణ్యక్షేత్రంలో తీవ్ర అలజడి

రామచంద్రపురం రూరల్: హిందువులు పరమ పవిత్రంగా భావించే ముక్కోటి ఏకాదశి పర్వదినం నాడు.. డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం ద్రాక్షారామంలోని మాణిక్యాంబ సమేత భీమేశ్వరస్వామి ఆలయంలో ముక్కంటికి తీవ్ర అపచారం జరిగింది. సప్తగోదావరి తీరంలో ఉన్న ఈ ఆలయ ప్రాంగణంలోని కపాలేశ్వరస్వామి శివలింగాన్ని సోమవారం అర్ధరాత్రి దాటిన తరువాత దుండగులు ధ్వంసం చేశారు. మంగళవారం ఉదయం 6.30 గంటల ప్రాంతంలో శివాలయానికి వెళ్లిన అయ్యప్ప భక్తులకు అప్పటికే ఆలయానికి వెళ్లివస్తున్న వారు శివలింగం ధ్వంసమైన విషయం తెలిపారు. దీంతో అక్కడకు వెళ్లి పరిశీలించిన అయ్యప్ప భక్తులు వీడియోలు తీసి వాట్సాప్ గ్రూపుల్లో పోస్ట్ చేయడంతో విషయం బహిర్గతమైంది. దేవదాయశాఖ, సెంట్రల్ ఆర్కియాలజీ అధికారులు ద్రాక్షారామం పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఎస్పీ రాహుల్ మీనా ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఉన్నతాధికారుల జోక్యంతో ఆగమేఘాలపై నూతన శివలింగాన్ని సాయంత్రానికల్లా ప్రతిష్ఠించారు.

ఉత్తరం వైపు పర్యవేక్షణే లేదు..

ఈ ఆలయాన్ని 7–8 శతాబ్దాల మధ్య చాళుక్య భీముడు నిర్మించినట్లు శాసనాల ద్వారా తెలుస్తోంది. అంతటి ప్రాచీన శివాలయం కేంద్ర ప్రభుత్వం ఆధీనంలోని సెంట్రల్ ఆర్కియాలజీ డిపార్ట్‌మెంటు పర్యవేక్షణలో ఉంటుంది. ఇటువంటి ఆలయంలో దుండగులు ఈ దుశ్చర్యకు పాల్పడ్డారు. ఆలయ అధికారులు, సెంట్రల్ ఆర్కియాలజీ డిపార్టుమెంట్ అధికారుల నిర్లక్ష్య ధోరణే దీనికి కారణమని స్థానికులు మండిపడుతున్నారు. ఆలయానికి ఉత్తరం వైపున అసలు పర్యవేక్షణ లేదని, రాత్రయితే కనీసం లైట్లు కూడా లేని దుస్థితి నెలకొందని చెబుతున్నారు. రోజూ ఇక్కడ ఆకతాయిలు తిరుగుతున్నా ఎవరూ పట్టించుకోవడంలేదని ఆవేదన చెందుతున్నారు.

దుండగులు ధ్వంసం చేసిన కపాలేశ్వర శివలింగం

నిందితులపై చర్యలు తీసుకోవాలి

శివలింగాన్ని ధ్వంసం చేసినవారిని తక్షణమే గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి, ఆ పార్టీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు పిల్లి సూర్యప్రకాశ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆయన పార్టీ నేతలు, కార్యకర్తలతో కలిసి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. శివలింగం ధ్వంసం ఘటనను నిరసిస్తూ ద్రాక్షారామం బోసుబొమ్మ సెంటర్ వద్ద హిందూ సంఘాలు మంగళవారం రాత్రి ధర్నా చేశాయి. ఈ ఘటన వెలుగులోకి వచ్చిన వెంటనే ఆలయ ఈవో అల్లు వెంకట దుర్గాభవాని ఆలయానికి రాకపోవడంపై సామాన్యులు కూడా తనను ప్రశ్నిస్తున్నారని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సుభాష్ తండ్రి సత్యం చెప్పారు. 'మీలో లోపాలు కనిపిస్తున్నాయి. మీమీద మినిస్టరు గారు ఆగ్రహంగా ఉన్నారు' అంటూ ఆయన ఈవోకు చీవాట్లు పెట్టినట్లు తెలిసింది. ఈ ఘటనపై లోతుగా దర్యాప్తు చేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ డిమాండ్ చేశారు. కాగా, ద్రాక్షారామంలో జరిగిన మహా ఘోరాన్ని చంద్రబాబు ప్రభుత్వం మూసివేసే ప్రయత్నం చేస్తోందని వైఎస్సార్‌సీపీ మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు మండిపడ్డారు. దేవాలయాలపై రాజకీయాలు చేయడం తప్ప, వాటి పరరక్షణ, సమగ్ర నిర్వహణలపై ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధిలేదని ధ్వజమెత్తారు.

వాహనం లేక నడిపించారా?

- డీజీపీ సమాధానం బాధ్యతారాహిత్యానికి నిదర్శనం
- వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ జల్లా సుదర్శన్‌రెడ్డి

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో పోలీస్ వ్యవస్థ పూర్తిగా గాడితప్పిందని, డీజీపీ బాధ్యతారాహిత్య సమాధానమే దీనికి నిదర్శనమని వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్, హైకోర్టు న్యాయవాది జల్లా సుదర్శన్‌రెడ్డి చెప్పారు. జంతుబలుల కేసులో అరెస్టయిన వారిని పెట్రోలింగ్ వాహనాలు లేకపోవడం వల్లే రోడ్డుపై నడిపించామని డీజీపీ చెప్పడాన్ని తప్పుబట్టారు. గాడితప్పిన పోలీస్ వ్యవస్థకు ఈ వ్యాఖ్యలే నిదర్శనమని మండిపడ్డారు. ఆయన మంగళవారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. పోలీసులే యథేచ్ఛగా చట్టాలను ఉల్లంఘిస్తుంటే సామాన్యులకు న్యాయం జరుగుతుందన్న భరోసా ఎవరిస్తారని ప్రశ్నించారు. కేసుల్లో పేర్లు నమోదైనంత మాత్రాన రోడ్లపై నడిపించుకుంటూ స్టేషన్‌కు తీసుకెళ్తారా? చట్టంలో ఇలా చేయమని ఉందా అని మీడియా ప్రతినిధులు ప్రశ్నిస్తే.. పెట్రోలింగ్ వాహనం లేకపోవడంతో ఇలా రోడ్డుపై నడిపించుకుంటూ వచ్చామని డీజీపీ చెప్పడం సభ్యసమాజం తలదించుకునేలా ఉందన్నారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో దేశంలోనే నంబర్‌వన్ స్థానంలో ఉన్న రాష్ట్ర పోలీస్ వ్యవస్థ.. చంద్రబాబు పాలనలో దేశంలోనే అట్టడుగు స్థానానికి పడిపోయిందని చెప్పారు. రాజ్యాంగాన్ని అనుసరించి నడుచుకోవాల్సిన పోలీసులు న్యాయస్థానాల ఆదేశాలను సైతం ఉల్లంఘిస్తూ పొలిటికల్ బాస్‌ల సూచనలతో రాజకీయ కుట్రల్లో భాగస్వాములు కావడం సరికాదని చెప్పారు.

కుటుంబ తగాదాకు రాజకీయరంగు

మంత్రి లోకేశ్ ఆదేశాలతో ఎల్లోమీడియా ఒక కుటుంబ తగాదాకి రాజకీయరంగు పులిమి వైఎస్సార్‌సీపీకి ఆపాదించాలని చూసిందని చెప్పారు. టీడీపీ రాజకీయ కుట్రలో భాగంగా మారిన పోలీసులు ఆ యువకుడి జీవితంతో ఆడుకున్నారన్నారు. చట్టాన్ని ఉల్లంఘించిన పోలీసుల్ని సమర్థించేలా డీజీపీ సమాధానం చెప్పడం దారుణమని పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ పక్షాన నిలబడి ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపిన వారిపైనే అక్రమ కేసులు నమోదు చేసి హింసించడమే పోలీసుల పనిగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఎవరైనా 'బాబు ట్యాక్స్' కట్టాల్సిందే

- మాజీ మంత్రి సాకే శైలజానాథ్ ఆగ్రహం

అనంతపురం: రాష్ట్రంలో ఎవరైనా సరే బాబు ట్యాక్స్ కట్టాల్సిందేనని.. జీఎస్టీలా 'బీ'ఎస్టీ(బాబు సర్వీస్ ట్యాక్స్) పేరుతో ప్రజలను దోచుకునే విధానాన్ని కూటమి ప్రభుత్వం అవలంభిస్తోందని వైఎస్సార్‌సీపీ పీఏసీ సభ్యుడు, మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజానాథ్ విమర్శించారు. మంగళవారం ఆయన అనంతపురంలోని వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. సోమవారం జరిగిన రాష్ట్ర కేబినెట్ సమావేశంపై ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని, కొత్త ఏడాదిలో అయినా ప్రజలకు ఊరట కలిగించే కొత్త పథకాలు వస్తాయేమో అని ఎదురుచూసిన అన్ని వర్గాల ప్రజలను చంద్రబాబు ప్రభుత్వం మరోసారి నిరాశపరిచిందని విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ బకాయిలు, రైతు సబ్సిడీలు వంటి కీలక అంశాలపై కేబినెట్‌లో ఎలాంటి నిర్ణయాలూ తీసుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రైవేట్ కంపెనీల ప్రతినిధి చంద్రబాబు

ప్రధాని మోదీని కర్నూలుకు పిలిపించి రూ.100 కోట్లు ఖర్చు చేసిన చంద్రబాబు,, సామాన్యులకు మాత్రం మొండిచేయి చూపారని శైలజానాథ్ ధ్వజమెత్తారు. జీఎస్టీ తగ్గించామని కేంద్రం చెబుతుండగా.. రాష్ట్రం మాత్రం వాహనాలపై 10% ట్యాక్స్ అదనంగా వేసి ప్రజలను దోచుకుంటోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈవెంట్లు, పబ్లిసిటీ ప్రచారాలను ఆపితేనే ఏటా రూ.500–రూ.600 కోట్లు ఆదా అవుతాయన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలు వాహనం కొనాలంటే 'బాబు ట్యాక్స్' తప్పనిసరి చేశారన్నారు. అమరావతిలో 'నిర్బంధ అభివృద్ధి' ఏమిటో అర్థం కావడం లేదని, రాష్ట్ర సంపద అంతా అక్కడే కుమ్మరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం నీళ్లు ఎత్తిపోసేందుకు రూ.440 కోట్లు ఖర్చు చేయడం ఏమి అభివృద్ధి అని ప్రశ్నించారు. అదే డబ్బుతో వెలుగోడు రిజర్వాయర్ పూర్తవుతుందని, గాలేరు–నగరి ఎత్తిపోతల ద్వారా లక్షలాది ఎకరాలు సాగులోకి వస్తాయని పేర్కొన్నారు.

నేరాలను ప్రోత్సహిస్తున్న మంత్రి నారాయణ

- టీడీపీ వారిపై రౌడీషీట్లు ఎత్తేస్తామని మంత్రి అనడం సిగ్గుచేటు
- నెల్లూరును రౌడీలకు, గంజాయి బ్యాచ్‌లకు అడ్డాగా మార్చారు
- ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ధ్వజం

నెల్లూరు రూరల్: ప్రశాంతమైన నెల్లూరును టీడీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులు రౌడీలకు, గంజాయి బ్యాచ్‌లకు అడ్డాగా మారుస్తున్నారని వైఎస్సార్‌సీపీ నెల్లూరు సిటీ నియోజకవర్గ ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి మండిపడ్డారు. రౌడీలు మనవాళ్లయితే మూడు రోజుల్లో రౌడీషీట్లు ఎత్తేస్తామంటూ మంత్రి నారాయణ వారికి ఆఫర్ ఇచ్చారని, ఇది రాజ్యాంగ విరుద్ధమన్నారు. చంద్రశేఖర్‌రెడ్డి మంగళవారం ఇక్కడ మీడియాతో మాట్లాడారు. ఇటీవల నెల్లూరు నగరం రౌడీలకు నిలయంగా, గంజాయికి అడ్డాగా మారిందని ముఖ్యమంత్రి చంద్రబాబే అన్నారని ఆయన చెప్పారు. ఈ ఏడాది నెల్లూరులో జరిగినన్ని నేరాలు రాష్ట్రంలో ఎక్కడా జరగలేదంటూ పచ్చ మీడియానే గగ్గోలు పెట్టిందన్నారు. మంత్రి నారాయణ టెలీ కాన్ఫరెన్స్‌లో 2019–24 మధ్య పెట్టిన రౌడీషీట్లను తొలగిస్తామని చెప్పడం చూస్తే.. ఆయన రౌడీలను ప్రోత్సహిస్తున్నారని అర్థమవుతోందన్నారు. మంత్రి నారాయణ ఇచ్చిన హామీతో డివిజన్లలో టీడీపీ నేతలు రౌడీషీటర్లను పిలిపించి తమ పార్టీలో చేరితే రౌడీషీట్లు తొలగించేలా చేస్తామని ఆఫర్లు ఇస్తున్నారని చంద్రశేఖరరెడ్డి దుయ్యబట్టారు. కొందరైతే రౌడీషీటర్లతో బేరాలు కుదుర్చుకుంటున్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ రాజకీయాలకు అతీతంగా చట్టప్రకారం, హుందాగా వ్యవహరించాలని కోరారు. మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నెల్లూరు జిల్లా పర్యటనకు రాగా, చూసేందుకు వచ్చిన వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై సెక్షన్ 307 కింద కేసులు పెట్టి వారిపై రౌడీషీట్లు కూడా నమోదు చేయడం దారుణమని అన్నారు. పోలీసులు అధికార పార్టీ చెప్పినట్లు వ్యవహరిస్తే రానున్న రోజుల్లో కోర్టులకు సమాధానం చెప్పాల్సి ఉంటుందని హెచ్చరించారు.

'కరెంట్ కట్' పైనా డైవర్షనే

- దుర్గగుడికి విద్యుత్ నిలిపివేసి అభాసుపాలైన చంద్రబాబు
- డ్యామేజ్ కంట్రోల్ చేసే పనిలో సీఎం, విద్యుత్ శాఖ మంత్రి
- దుర్గగుడి ఈవో, విద్యుత్ అధికారులతో మంత్రి సమావేశం
- జనవరి 6న విద్యుత్, దేవదాయ శాఖ మంత్రులతో ఉన్నతస్థాయి సమీక్ష

సాక్షి, అమరావతి: ప్రసిద్ధిగాంచిన విజయవాడ కనకదుర్గమ్మ ఆలయాన్ని తొలిసారిగా చీకట్లు అలముకున్నాయి. ఈ నెల 27న దాదాపు మూడున్నర గంటలపాటు దుర్గ గుడికి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. జరిగింది చిన్న పొరపాటు కాదు. చేసింది ప్రైవేటు సంస్థలో.. వ్యక్తులో కాదు. విజయవాడ ప్రధాన కేంద్రంగా సీఆర్‌డీఏతో పాటు ఉమ్మడి గుంటూరు, కృష్ణా, ప్రకాశం జిల్లాలకు విద్యుత్ సరఫరా చేసే ఏపీ సీపీడీసీఎల్. అదీగాక సాక్షాత్తూ కనకదుర్గ ఆలయానికి విద్యుత్ సరఫరా నిలిపివేయడమంటే అదేదో కిందిస్థాయి సిబ్బంది తీసుకునే నిర్ణయం కాదు. ఉన్నతాధికారుల అనుమతి తప్పనిసరి. కానీ.. మాకేం తెలియదంటూ ఎవరికివారు తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. దీనిపై ప్రతిపక్షాలు దుమ్మెత్తిపోయడంతో పాటు సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతుండటంతో ప్రభుత్వం పరువు పోయింది. నిర్లక్ష్యంపై 4 రోజులకు కళ్లు తెరిచిన సీఎం చంద్రబాబు విద్యుత్ శాఖ మంత్రిని వివరణ కోరడంతో పాటు ఈ విషయాన్ని 'డైవర్షన్' చేయాలని ఆదేశించారు. రంగంలోకి దిగిన మంత్రి గొట్టిపాటి మంగళవారం దుర్గగుడి ఈవో, విద్యుత్ అధికారులతో మంత్రి సమావేశమైన అనంతరం మీడియా ముందుకు వచ్చారు.

అధికారులపై నెపం

దుర్గగుడిలో విద్యుత్ అంతరాయం అంశాన్ని కొందరు రాజకీయం చేయడం దురదృష్టకరమని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. మంగళవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మంత్రి మాట్లాడుతూ.. కనకదుర్గమ్మ గుడిలో సుమారు 15 నిమిషాల పాటు (వాస్తవంగా 3 గంటలు) విద్యుత్ అంతరాయం కలగడానికి గల కారణాలపై దేవదాయ, విద్యుత్ శాఖాధికారులతో సమావేశం నిర్వహించినట్టు చెప్పారు. అధికారుల మధ్య సమన్వయం లోపం వల్లే విద్యుత్ సరఫరా నిలిచి పోయిందన్నారు. దీనిపై వెంటనే నివేదిక ఇవ్వాలని ఉన్నతాధికారులను ఆదేశించినట్టు తెలిపారు. బాధ్యులపై చర్యలు తీసుకుంటామని, భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూస్తామని హామీ ఇచ్చారు. జనవరి 6, 7 తేదీల్లో దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో మరోసారి దుర్గ గుడి ఈవో, ముఖ్య అధికారులతో కలిసి సమావేశం కానున్నట్టు ప్రకటించారు.



పెద్దలకు తెలిసే..

దుర్గగుడికి విద్యుత్ సరఫరా నిలిచిపోవడంలో తమ తప్పేమీ లేదంటున్న ప్రభుత్వం అధికారుల మీద నెపం నెట్టేసే ప్రయత్నం చేస్తోంది. అమ్మవారి ఆలయానికి విద్యుత్ సరఫరా నిలిచిపోవడం ఇదే మొదటిసారి కాదు. అక్టోబర్‌లో దసరా ఉత్సవాలు అనంతరం దేవస్థానానికి చెందిన పది సర్వీసులకు విద్యుత్ శాఖ సరఫరా నిలిపివేశారు. అప్పుడే సీఎంగానీ, మంత్రిగానీ దృష్టి సారించి ఉంటే ఇప్పుడు మరోసారి ఆ పరిస్థితి వచ్చేది కాదు. కనకదుర్గమ్మను దర్శించుకోవడానికి వెళ్లిన ఏపీ సీపీడీసీఎల్ సీఎండీ పి.పుల్లారెడ్డికి సైతం ఆలయ అధికారులు సమస్యను విన్నవించి పరిష్కరించాలని కోరారు. ఆయన ఏమాత్రం పట్టించుకున్నా ఇప్పుడిలా విద్యుత్ సరఫరా ఆగేది కాదు. అదీగాక దుర్గగుడికి విద్యుత్ సరఫరా ఆపడమంటే అది కచ్చితంగా డిస్కం సీఎండీకి, ప్రభుత్వ పెద్దలకు తెలియకుండా, వారి అనుమతి లేకుండా జరిగే అవకాశం లేదు. అప్పుడు నిర్లక్ష్యంగా ఉండి.. తీరా అభాసుపాలవ్వడంతో అధికారుల సమన్వయ లోపం వల్లే పొరపాటు జరిగిందంటూ తమ తప్పును కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారు.

సాంకేతిక వివరాలేవి?

దేవస్థానం పరిధిలో ఉన్న సౌర విద్యుత్ ప్లాంట్ నుంచి ఉత్పత్తి అవుతున్న విద్యుత్‌ను గ్రిడ్‌కు సరఫరా చేస్తున్నారు. దీనికి కచ్చితంగా నెట్ మీటరింగ్ విధానాన్ని అనుసరించాల్సి ఉంది. అది సక్రమంగా జరిగితే ఆ కేంద్రం నుంచి ఉత్పత్తి అయిన విద్యుత్‌కు బదులుగా డిస్కం నుంచి విద్యుత్‌ను వినియోగించుకున్నప్పటికీ ఎలాంటి విద్యుత్ బిల్లు చెల్లించే అవసరం రాకపోవచ్చు. కానీ.. ఏవో సాంకేతిక కారణాలను సాకుగా చూపించి రూ.3.08 కోట్ల బకాయిలు చెల్లించాలని విద్యుత్ శాఖ అధికారులు చెబుతున్నారు. ఇదేమీ గుట్టుగా ఉండే విషయం కాదు. ప్రతీదీ అధికారికంగా ఆన్‌లైన్‌లో నమోదై ఉండాల్సిందే. కానీ.. ఇంతవరకూ బకాయిలకు సంబంధించిగానీ, నెట్ మీటరింగ్‌కు సంబంధించిగానీ అధికారిక పత్రాలను, వివరాలను విద్యుత్ శాఖ బయటపెట్టలేదు. మరోవైపు మూడున్నర గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిచిపోతే కేవలం 15 నిమిషాలేనంటూ విద్యుత్ శాఖ మంత్రి అసత్యాలు వల్లె వేస్తున్నారు.

గతం ఒక జ్ఞాపకం.
భవిష్యత్తు ఒక కల్పన.
నేడన్నదే వాస్తవం.
– బౌద్ధ ధర్మం

సాక్షి
బుధవారం, 31 డిసెంబర్ 2025

ఎవరు ప్రజాసేవకుడు?

కాలం మారుతుందనీ, రేగిన గాయాన్ని మాన్పుతుందనీ అనుకుంటాం. కానీ, అన్ని సార్లూ అది నిజం కాదు. 2017లో దేశవ్యాప్తంగా సంచలనం రేపిన ఉన్నావ్ ప్రాంత అత్యాచార కేసులో తాజా పరిణామాలు పాత గాయాన్ని మళ్ళీ రేపి, బాధితుల గుండెల్లో బడబాగ్నిని రగిలించాయి. సదరు కేసులో దోషి అని తేల్చి, మాజీ ఎమ్మెల్యే – బీజేపీ బహిష్కృత నేత కుల్దీప్‌సింగ్ సెంగార్‌కు ఆరేళ్ళ క్రితం 2019లో ఢిల్లీలోని ఓ కోర్టు జీవిత ఖైదు విధిస్తే, వారం రోజుల క్రితం ఢిల్లీ హైకోర్ట్ ఆ శిక్షను సస్పెండ్ చేయడం గగ్గోలు రేపింది. భారతీయ శిక్షాస్మృతి ప్రకారం కుల్దీప్ 'ప్రజా సేవకుడు' కిందకు రారనీ, కాబట్టి చిన్నారులపై లైంగిక నేరాలకు పాల్పడినవారిపై ప్రయోగించే 'పోక్సో' చట్టంలోని కఠిన అంశాల కింద గతంలో ఆయనకు శిక్ష వేయడం సరికాదనీ హైకోర్ట్ మాట. ఇది అన్యాయమంటూ నిరసనలు వెల్లువెత్తాయి. దాంతో, సీబీఐ అప్పీలు చేయడం, హైకోర్ట్ ఉత్తర్వును డిసెంబర్ 29న సుప్రీంకోర్ట్ పక్కనపెట్టడం ఇప్పుడు ఒకింత ఊరట.

ఉత్తరప్రదేశ్‌లోని ఉన్నావ్‌లో జరిగిన 17 ఏళ్ళ మైనర్, దళిత బాలిక అత్యాచారం, ఆ తదుపరి సంఘటనలు తలుచుకుంటే ఇవాళ్టికీ గుండె బద్దలవుతుంది. ఉద్యోగం మిషతో రప్పించిన మైనర్ బాలికపై కుల్దీప్ తన నివాసంలో 2017 జూన్‌లో అత్యాచారం జరిపారు. బాధితురాలి కుటుంబం పోలీసులను ఆశ్రయించినా, కొన్ని నెలల పాటు అతీగతీ లేదు. పోరాటం చేసిన బాలిక తండ్రిని సైతం తప్పుడు కేసులో ఇరికించి, చావచితక కొట్టారు. ఆఖరికి 2018 ఏప్రిల్‌లో సీఎం యోగి ఆదిత్యనాథ్ నివాసం ఎదుట బాలిక ఆత్మాహుతి యత్నానికి దిగేసరికి, ఉన్నావ్ కేసు జాతీయస్థాయి సంచలనమైంది. కనపడని పోలీసు దెబ్బలతో కన్నతండ్రి కస్టడీలోనే మరణించడం రచ్చ రేపేసరికి, కేసు సీబీఐకి చేరింది. అయినా తిప్పలు తప్పలేదు. కేసులో పోరాడుతున్న బాధిత కుటుంబం, లాయరుతో సహా వెళుతున్న కారును గుర్తు తెలియని వాహనం గుద్ది, బాధితురాలి కుటుంబసభ్యులిద్దరిని 2019 జూలైలో పొట్టనబెట్టుకుంది. బెదిరింపులకు తాళలేక ఆఖరికి భారత ప్రధాన న్యాయమూర్తిని రక్షణ కోరేసరికి, విషయం సుప్రీం దృష్టికి వెళ్ళింది. 2019 డిసెంబర్‌లో కుల్దీప్‌ను దోషిగా తేల్చి, శిక్ష వేసినా, చట్టంలోని లోటుపాట్లు ఆసరాగా బయటకు వచ్చే ప్రయత్నం హైకోర్ట్‌లో సాగింది. భారత ప్రధాన న్యాయమూర్తి సహా ముగ్గురు సభ్యుల తాజా మధ్యంతర ఉత్తర్వుల ఫలితంగా... ఇప్పటికైతే కుల్దీప్‌ను కస్టడీ నుంచి విడుదల చేయరు. కానీ ఆయన అప్పీలు పెండింగ్‌లో ఉంటుంది.

బాధితులను కాపాడేందుకు ఉద్దేశించిన చట్టంలోని అసలు స్ఫూర్తిని అర్థం చేసుకోకుండా, కేవలం అందులోని మాటలను అడ్డం పెట్టుకొని నిర్ణయం తీసుకుంటే కష్టమేనని తాజా ఘటనలో హైకోర్ట్ వ్యవహారశైలి రుజువు చేసింది. అదే సందర్భంలో రకరకాల ఆరోపణలతో న్యాయవ్యవస్థ ప్రతిష్ఠ మసకబారుతున్న వేళ హైకోర్ట్ జడ్జీల నిబద్ధతను సమర్థిస్తూనే, సుప్రీం ఇచ్చిన తీర్పు కొత్త ఆశలు రేపుతోంది. బాలికపై అత్యాచారం, ఆపైన ఆమె తండ్రి మరణంలో దోషి అయిన మాజీ ఎమ్మెల్యే జైలు నుంచి బయటకొస్తే, ప్రాణాపాయం తప్పదని బాధిత కుటుంబం బెంబేలెత్తుతున్న సమయంలో సుప్రీం తీర్పు మళ్ళీ ధైర్యం ఇచ్చింది. పైపెచ్చు, ఈ వ్యవహారంలో చట్టంతో ముడిపడిన అనేక కీలక ప్రశ్నలు ముందుకు వచ్చాయనీ, వాటిపై పూర్తిస్థాయిలో ఆలోచన జరపడం అవసరమనీ సుప్రీంకోర్ట్ పేర్కొనడం గమనార్హం. అంటే, రాబోయే రోజుల్లో పలు అంశాల్లో ఈ కేసులో కోర్ట్ ఇచ్చే స్పష్టత, దాని పర్యవసానాల ప్రభావం దీర్ఘకాలం ఉండనుంది.

'ప్రజా సేవకుడు' ఎవరనే అంశంలో హైకోర్ట్ చెప్పిన భాష్యం లోపభూయిష్ఠం. ఒకవేళ ఆ భాష్యాన్నే అనుసరిస్తే, తీవ్రమైన లైంగిక నేరాల పరిధి నుంచి చట్టసభల సభ్యులు ఇట్టే తప్పించుకొనే ప్రమాదం ఉంది. 'ఈ లెక్కన పోక్సో చట్టం కింద కానిస్టేబులేమో పబ్లిక్ సర్వెంట్ కానీ, ఎమ్మెల్యే మాత్రం కాదన్నమాట' అని సుప్రీం చేసిన వ్యాఖ్య చిన్నదిగానే కనిపించినా, లోతుగా ఆలోచన రేపే చురకత్తి. దోషిగా తేలిన వ్యక్తిని సైతం సాంకేతిక కారణాలతో రక్షించాలనుకోవడం వకీళ్ళకు చెల్లుతుందేమో కానీ, చేసిన నేరాన్నీ, దాని తీవ్రతనూ వదిలేసి వ్యవహరించడం న్యాయమూర్తులకు పాడి కాదు. ఒకవేళ చేసిన చట్టంలోనూ, దానిలో ప్రొవిజన్లలోనూ స్పష్టత లోపిస్తే, వాటిని సరిదిద్దేలా కోర్టులు వివరణ ఇస్తేనే ధర్మం నిలబడుతుంది. దోషులకు శిక్ష పడి, బాధితులకు న్యాయం జరుగుతుంది. ఉన్నావ్ కేసులో తాజా సుప్రీం జోక్యం ఆ దిశగా అడుగులేయడమే ఇప్పుడు అవసరం.

గ్రహం అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంత ఋతువు, పుష్య మాసం, **తిథి:** శు.ద్వాదశి రా.11.10 వరకు తదుపరి త్రయోదశి, **నక్షత్రం:** కృత్తిక రా.11.33 వరకు తదుపరి రోహిణి, **వర్జ్యం:** ప.12.22 నుండి 1.51 వరకు, **దుర్ముహూర్తం:** ప.11.34 నుండి 12.18 వరకు, **అమృత ఘడియలు:** రా.9.17 నుండి 10.48 వరకు.

సూర్యోదయం : 6.34
సూర్యాస్తమయం: 5.32
రాహుకాలం : ప.12.00 నుండి 1.30 వరకు
యమగండం : ఉ.7.30 నుండి 9.00 వరకు

సోషల్ టాక్

ఉపాయం

మీ దారిలో గోడ అడ్డుపడితే, ఆశలు వదులుకుని వెనక్కి వచ్చేయకండి. ఆ గోడను ఎలా ఎక్కాలో, లేక ఆ గోడ గుండా ఎలా వెళ్లాలో, లేక దానిని ఎలా ఉపయోగించుకుని ముందుకు సాగిపోవాలో చూడండి. ఆలోచన ఆగిపోతే మనిషీ ఆగిపోతాడు.

– బెన్ కింగ్స్‌లే, నటుడు

తెలియదు!

మనం వినేందుకు సిద్ధంగా ఉంటే... విజయం, వైఫల్యం రెండూ మనకు పాఠాలు నేర్పుతాయి. మనం విఫలమైతే కచ్చితమైన కారణాన్ని గుర్తించి జాగ్రత్త పడతాం. విజయంలో మాత్రం నేర్చుకోవలసింది ఉన్నా, ఏం నేర్చుకోవలసిందీ వెతికి పట్టుకోవలసి ఉంటుంది!

– ఆర్. నారాయణమూర్తి, తెలుగు నటుడు

పెద్ద సంగతి

సాధించటం అనేది మామూలు మాట. కానీ, వాస్తవంలో అది చాలా పెద్ద సంగతి. తేలిగ్గా, మాట పలికినంతగా దేన్నీ సాధించలేం. ఏకదీక్షగా కష్టపడాలి. మంచి తిండి, మంచి నిద్ర, మంచి విశ్రాంతి అవసరం. నేను ఒలింపిక్స్‌కి అర్హత సాధించింది వీటన్నిటి వల్లనే!

– అనిస్ దాస్, ప్రొఫెషనల్ స్కేటర్

అదే చేశా..!

నాన్న (శివాజీ గణేషన్) నాతో అనేవారు: "నీకు పోటీగా ఉన్న వారైనా సరే, వారు విజయం సాధిస్తే వెళ్లి మనస్ఫూర్తిగా అభినందించు. వారి విజయాలు నీలో అసూయను కలిగిస్తుంటే కనుక, నిన్ను నువ్వు మెరుగుపరుచుకోవటంపై దృష్టి పెట్టు" అని! నేను అదే చేశాను.

– ప్రభు, తమిళ నటుడు

బరువులు

జీవితంలో మనం మోస్తున్న ఈ బరువంతా చాలావరకు మనకై మనం ఎంపిక చేసుకున్నదే! కనుక ప్రతి వ్యక్తీ తనకై తను నిర్మించుకున్న దానిని భరించాల్సిందే. బాధ్యతను స్వీకరించటం ద్వారానే భారాన్ని దింపుకోగలం. బాధ్యతల్ని తప్పించుకోవటం ద్వారా కాదు.

– నంజిల్ నాదన్, రచయిత

పని ఒక్కటే

మీకు ఉపాధిని ఇస్తున్న పనిపై ఎప్పుడూ విసుగు చెందకండి. ఉదాసీనంగా ఉండకండి. ఎందుకంటే, మీ చుట్టూ ఉన్న మనుషుల్లో మార్పు రావచ్చు. మీ పరిస్థితులు కూడా మారిపోవచ్చు. కానీ మీతో ఎప్పటికీ, ఏ మార్పూ లేకుండా ఉండేది మీ పని మాత్రమే!

– ప్రియాంకా సర్కార్, బెంగాలీ నటి

పేరుకు అభివృద్ధి... చేసేది విధ్వంసం

విశ్లేషణ

దేవాశీస్ చక్రవర్తి

బొగ్గు గనులు 'ఇంధన భద్రత'గా మారాయి. రేవులు 'వ్యూహాత్మక మౌలిక వసతులు' అయ్యాయి. సఫారీ పార్కులు 'సంరక్షణ' ముద్ర వేసుకుంటున్నాయి. వీటిని ఒకే తాటిపైకి తెస్తున్నది జాగ్రఫీ కాదు, వాటి రాజకీయ ఆర్థిక వ్యవస్థ. హరిత ఆవరణ వ్యవస్థ అడవులు, కొండలు, దీవులను అభివృద్ధి పేరిట పెట్టుబడి ఆస్తులుగా మార్చేస్తోంది. హరియాణాలో ఆరావళి పర్వత శ్రేణిలో 3,800 ఎకరాలకు పైగా ప్రాంతాన్ని మెగా సఫారీ పార్కుగా మార్చాలన్న ప్రతిపాదన అందుకు తిరుగులేని నిదర్శనం. ఎకో టూరిజం, జీవవైవిధ్య పెంపుదల పేరు చెప్పి అది టూరిస్టులకు కన్నుల పండువను, డెవలపర్లకు లాభాలను వాగ్దానం చేస్తోంది. కానీ, అది అడవుల ఆవరణకు, జల వనరులకు, గ్రామాల ఉమ్మడి ఆస్తులకు ముప్పుగా పరిణమిస్తోంది.

ఇది ఆరావళికి మాత్రమే పరిమితమైంది కాదు. హసదేవ అరండ్‌లో బొగ్గు బ్లాకుల నుంచి దేహింగ్ పటకాయిలో చమురు, మైనింగ్; గ్రేట్ నికోబార్‌లో ట్రాన్స్‌- షిప్‌మెంట్ పోర్టు వరకు, భారతదేశపు అత్యంత బలహీనమైన జీవావరణ వ్యవస్థలు, అభివృద్ధికి పొలిమేరలుగా పునర్నిర్మాణం చెందుతున్నాయి. సఫారీ అనేది మినహాయింపు కాదు. అదొక నమూనా!

జీవనాధార వ్యవస్థకు ముప్పు

ఆరావళి పర్వతాలు గుజరాత్‌లో మొదలై రాజస్థాన్, హరియాణా గుండా సాగి ఢిల్లీ వరకు 670 కిలోమీటర్ల పొడవున ఉన్నాయి. ప్రపంచంలోనే అత్యంత ప్రాచీన పర్వత వ్యవస్థగా దీన్ని చెబుతారు. ఇది భౌగోళిక అవశేషం కాదు. జీవావరణ మౌలిక వ్యవస్థ. థార్ ఎడారి తూర్పు వైపు మరింత విస్తరించకుండా ఇవి దాన్ని కాస్త మందగింపజేస్తున్నాయి. అన్నింటికన్నా ముఖ్యంగా వాయవ్య భారతాన భూగర్భ జలాల రీఛార్జీకి ఇవి ఉపయోగపడుతున్నాయి. గురుగ్రామ్, ఫరీదాబాద్, నుహ్ వంటి జిల్లాల్లో భూగర్భ జలాలు ఇప్పటికే అడుగంటాయి. ఆ జిల్లాలకు ఆరావళి పర్వతాలే జీవనాడి. అవి రుతుపవన వర్షాలను పీల్చుకుంటూ భారీ స్పాంజ్‌లుగా ఉపయోగపడుతున్నాయి. నీటికి ఎంతో కటకటలాడే ప్రాంతంలో జలవనరులు అంతో ఇంతో నిండటానికి తోడ్పడుతున్నాయి.

పరిస్థితులు నానాటికీ తీసికట్టుగా ఉన్న ఈ నేపథ్యంలో, పులిమీద పుట్రలా సుప్రీం కోర్టు భౌగోళిక శాస్త్ర ప్రమాణాలను ఉటంకిస్తూ, 'సైన్స్' పేరుతో ఆరావళి పర్వతాల రూపురేఖలకు ఆ మధ్య కొత్త నిర్వచనం ఇచ్చింది. చుట్టుపక్కల భూమి కన్నా కనీసం 100 మీటర్లు, అంతకన్నా ఎక్కువ ఎత్తులో ఉంటేనే, మూడు డిగ్రీల ఏటవాలు కనబడితేనే ఆరావళిలో భాగంగా పరిగణించాలని పేర్కొంది. ఈ విషయంలో అది రెగ్యులేటరీ అస్పష్టతను తొలగించేందుకు కేంద్రం ఇచ్చిన నిర్వచనం పైనే ఆధారపడింది. కాగితాలపై ఇది సాంకేతిక సునిశితత్వంగా కనిపించవచ్చు. వాస్తవంలో, ఇది లీగల్ భూకంపం లాంటిది.



◆ ఆరావళి పర్వతాల నుంచి హసదేవ అడవులు, దేహింగ్ పటకాయి వర్షారణ్యాలు, గ్రేట్ నికోబార్ సాగర తీరాల వరకు యథేచ్ఛగా సాగుతున్న జీవావరణ విధ్వంసానికి ప్రభుత్వం 'హరిత అభివృద్ధి' పేరుతో ముసుగు కప్పే ప్రయత్నం చేస్తోంది.

ఆరావళులలో చాలా భాగాలు ముఖ్యంగా హరియాణా, రాజస్థాన్ లోనివి తక్కువ ఎత్తులోనే ఉంటాయి. అవి కోర్టు చెప్పిన ఎత్తును అందుకోలేకపోవచ్చు. కానీ, జీవావరణ పరంగా అత్యంత కీలకమైనవి. పర్వతాలను పునర్ నిర్వచించడం ద్వారా భారీ భూభాగాలను పరిరక్షణ నుంచి మినహాయిస్తే, అవి గనుల తవ్వకాలు, రియల్ ఎస్టేట్, హైవేలు, సఫారీ లాంటి ప్రాజెక్టులకు ఆలవాలం అవుతాయి. (అయితే, సుప్రీంకోర్టు తాజాగా తన తీర్పును పునఃపరిశీలిస్తోంది.)

చెప్పేదొకటి... చేసేదొకటి!

వన్య ప్రాణులను సంరక్షిస్తామని సఫారీ ప్రాజెక్టు చెబుతోంది. కానీ, పెళుసుగా ఉన్న ప్రాంతంలో రోడ్లు, లాడ్జీలు, పార్కింగ్ లాట్లు, ఇతర ఎన్‌క్లోజర్లు నిర్మించడం ద్వారా చేసే పనులు సంరక్షణ కిందకు రావు. అడవులకు కంచె నిర్మిస్తారు. ప్రజలను వాటిని దాటి వెళ్ళనివ్వరు. ఉన్నత వర్గాల సరదాలకు అనుగుణంగా ప్రకృతిని తాము ఎంచుకున్న పద్ధతిలో నిర్వహిస్తారు.

గురుగ్రామ్, నుహ్‌లలోని స్థానిక ప్రజానీకం పశుగ్రాసం, కట్టెలు, నీరు, రుతువులను బట్టి లభించే ఉపాధి మార్గాలకు ఆరావళులపైనే ఆధారపడుతోంది. ఇది ఉన్నవి లాగేసుకోవడం ద్వారా వేరే వారికి పోగేసిపెట్టడమే! దాన్ని 'ఎకో–టూరిజం'గా రీప్యాకేజీ చేయడమే.

మధ్యభారతంలోని విస్తారమైన అడవుల్లో ఛత్తీస్‌గఢ్‌లోని హసదేవ అరండ్ ఒకటి. టేకు చెట్లకు, ఇనుమద్ది, సాళువ, గుగ్గిలం చెట్లుగా పిలిచే రకం చెట్లకు ఇది ప్రసిద్ధి. ఇంధన భద్రత పేరుతో బొగ్గుకు ఈ ప్రాంతాన్ని త్యాగం చేశారు. అధికారుల ప్రోద్బలంతో మైనింగ్ బ్లాకులు తెరిచారు. ఆరావళికి ఎకో–టూరిజం మాదిరిగానే హసదేవకు బొగ్గు ఎసరు పెట్టింది. రెండు ఉదంతాల్లో పేర్లు మారినా వాటిల్లే హాని ఒక్కటే!

కాగితాలపై పచ్చదనం... ఆచరణలో అరాచకం

అస్సాంలోని దేహింగ్ పటకాయిని 'అమెజాన్ ఆఫ్ ది ఈస్ట్'గా అభివర్ణిస్తారు. జీవ వైవిధ్యానికి పేరెన్నికగన్న ఈ ప్రాంతంలో చమురు నిక్షేపాల అన్వేషణకు, బొగ్గు గనుల తవ్వకానికి అనుమతించారు. రెగ్యులేటరీ మినహాయింపులనిచ్చారు. అనుమతులకు ముందే పనులు చకచకా సాగిపోయాయి. మొదట తవ్వి తీయడం, తరువాతే పరిశీలనలు. టెక్నోక్రాటిక్ పరిభాషతో ఆ ప్రాజెక్టులను సమర్థిస్తున్నారు. ప్రభావం మదింపు, నిపుణుల కమిటీలు, నష్టాన్ని తగ్గించే ప్రణాళికలు అంటారు. కానీ, ఈ మంత్రాంగాలు సంరక్షణ చర్యలుగా కన్నా, ముందే నిర్ణయించిన ఫలితాలను చట్టబద్ధం చేసే సాధనాలుగానే ఎక్కువ ఉపయోగపడతాయి.

జాతీయ భద్రత, వ్యూహాత్మక మౌలిక వసతుల పేరుతో గ్రేట్ నికోబార్‌లో మెగా ట్రాన్స్‌–షిప్‌మెంట్ పోర్టును, విమానాశ్రయాన్ని, టౌన్ షిప్‌ను నిర్మిస్తున్నారు. ఈ ప్రాజెక్టు వర్షారణ్యాలకు, కోరల్ ఎకోసిస్టమ్‌లకు, స్థానిక శోంపెన్ జనజాతి మనుగడకు ముప్పుగా పరిణమించింది. ఇక్కడ గ్రీన్ ఎన్‌క్లోజర్ భౌగోళిక రాజకీయాల ముసుగు వేసుకుంటుంది. పెట్టుబడిదారీ వ్యవస్థకు జీవావరణం సలాం చేయవలసిందే.

ఈ ఉదంతాలన్నింటిలోనూ చట్టం లోపించలేదు. దాన్ని జాగ్రత్తగా వాడుకున్నారు. ఆరావళి, హసదేవ, ఇతర దుర్బల మండలాలను కాపాడేందుకు సుప్రీం కోర్టు, నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్ అడపాదడపా జోక్యం చేసుకుంటూనే ఉన్నాయి. 1900 నాటి పంజాబ్ భూసంరక్షణ చట్టం వంటివి భూ వినియోగ మార్పుపై కొన్ని పరిమితులను విధించగలిగాయి. అయినా, కమిటీలు, పునర్ వర్గీకరణలు, నీరుగార్చిన మదింపులు, ఇప్పుడు ఏకంగా మారిన నిర్వచనాలను కవచాలుగా ధరించి మెగా ప్రాజెక్టులు ముందుకు సాగుతున్నాయి.

వ్యాసకర్త అంతర్జాతీయ మీడియా స్కాలర్, సామాజిక శాస్త్రవేత్త ('యూరేసియా రివ్యూ' సౌజన్యంతో)

అనంత కాలగమనంలో ఒకానొక రోజు!



టైమ్ మిషన్

డిసెంబర్ 31 అర్ధరాత్రి పన్నెండు గంటలు దాటగానే ప్రపంచమంతా ఒక్కసారిగా కేరింతలు కొడుతుంది. ఆ ముగింపు, ఈ ఆరంభం మధ్య ఏదో మాయాజాలం జరుగుతుందని అందరి నమ్మకం. నమ్మకాలను తప్పు పట్టడం కాదు గానీ... లోతుగా ఆలోచిస్తే, జనవరి 1 అనేది మతపరమైన పవిత్రత ఉన్న రోజు కాదు, ప్రకృతి సిద్ధమైన మార్పు అంతకన్నా కాదు. కేవలం మనిషి తన సౌలభ్యం కోసం గీసుకున్న గీత. కాలాన్ని లెక్కించడానికి రూపొందించిన క్యాలెండర్‌లో ఆరంభ దినం. కాలక్రమంలో పాలనకు, నియంత్రణకు ఒక సాధనంగా మారిన రోజు.

క్రీస్తుపూర్వం 45లో రోమన్ సామ్రాజ్యం ఈ తేదీని సంవత్సర ఆరంభంగా నిర్ణయించింది. దేవుడి ఆజ్ఞతోనో, నక్షత్రాల గమనం చూసో ఈ పని చేయలేదు. కేవలం పన్నులు వసూలు చేయడానికి, సైనిక ఖర్చులు లెక్కించడానికి, కొత్త పాలకులు బాధ్యతలు చేపట్టడానికి వీలుగా ఒక తేదీ కావాలనుకున్నారు. అలా జనవరి 1 అధికారిక ముద్ర వేయించుకుంది. కాలక్రమంలో 1582లో గ్రెగోరియన్ క్యాలెండర్ రావడంతో దీనికి అంతర్జాతీయ గుర్తింపు వచ్చింది. బ్రిటన్, రష్యా వంటి దేశాలు మొదట్లో కాదన్నా, తర్వాత తమ రాజకీయ అవసరాల కోసం అంగీకరించక తప్పలేదు. రష్యాలో 1917 విప్లవం తర్వాత పాత వ్యవస్థను వదిలి కొత్త కాలంలోకి అడుగుపెడుతున్నామన్న సంకేతంగా 1918 నుంచి ఈ తేదీని స్వీకరించింది రష్యా.

భారతదేశం విషయానికి వస్తే, మనకు వేల ఏళ్ల కాలగణన చరిత్ర ఉంది. మన పండుగలు ప్రకృతితో పెనవేసుకుని ఉంటాయి. చైత్ర మాసం, ఉగాది, విషు, బైశాఖి వంటివన్నీ పంటలు, ఋతువుల మార్పును సూచిస్తాయి. చాంద్రమానం – సౌరమానం ఆధారంగా రూపొందిన మన పంచాంగం ఒక ఉత్సవం, ఒక వ్యవసాయ సంకేతం! విక్రమ, శక వంటి కేలండర్లు మనకు ఉండేవి. బ్రిటిష్ పాలనతో మన దేశంలోకి గ్రెగోరియన్ క్యాలెండర్ ప్రవేశించింది. 18వ శతాబ్దం చివరి నుంచి కోర్టులు, ఆఫీసులు అన్నీ ఈ పాశ్చాత్య కాలమానం ప్రకారమే నడవడం మొదలైంది. 1957లో భారత ప్రభుత్వం 'ఇండియన్ నేషనల్ క్యాలెండర్'ను అధికారికంగా గుర్తించినా, రోజువారీ పరిపాలనలో మాత్రం జనవరి 1దే ఆధిపత్యం. ఫలితంగా, పంచాంగం పూజ గదికి పరిమితమైతే, క్యాలెండర్ బాహ్య ప్రపంచాన్ని ఏలుతోంది.

ఇప్పుడు జనవరి 1 వినిమయ మార్కెట్‌ను ఉర్రూతలూగించే హుషారైన దినం. కొత్త సంవత్సరం సందర్భంగా ఆఫర్ల మీద ఆఫర్లు ఇస్తూ సామాన్యుడి నుంచి ధనవంతుల వరకూ వస్తువుల కొనుగోలుకు ప్రోత్సహించి సొమ్ము చేసుకునే కార్పొరేట్లకు కాసుల దినం ఇది. ఒకప్పుడు నగరాలకే పరిమితమైన డిసెంబర్ 31 నాటి అర్ధరాత్రి హంగామా ఇప్పుడు గ్రామాలకూ వ్యాపించింది. తినడం, తాగడం, ఎగరడం చేయకపోతే ఏదో కోల్పోతామనే వాతావరణం ఎల్లెడలా వ్యాపించింది. ఇది వినిమయ మార్కెట్ మాయాజాలం అని తెలుసుకునేలోపే తెల్లారిపోతుంది. క్యాలెండర్ పేజీ మారుతుందే తప్ప, జనం బతుకుచిత్రం మారదు. ప్రభుత్వాలు ఇదే రోజున పన్నుల పెంపు, ధరల మార్పు, సబ్సిడీల తగ్గింపు వంటి నిర్ణయాలను అమలుచేస్తాయి. 'కొత్త సంవత్సరం' అనే సంబురాల సందడిలో ఈ చేదు నిర్ణయాలు చప్పుడు కాకుండా జనాల్లోకి వెళ్ళిపోతాయి.

చాలామంది కొత్త సంవత్సరం సందర్భంగా కొత్త నిర్ణయాలు తీసుకుంటూ ఉంటారు. అటువంటివారు గత సంవత్సరం తీసుకున్న నిర్ణయాలకు కట్టుబడి ఉన్నారా అనేది ఆలోచిస్తే బాగుంటుంది. కాలప్రవాహం సహజమైనది, అనంతమైనది. దానికి ఆదినీ, అంతాన్నీ చెప్పడం సాహసమే. కాకపోతే ఆ ప్రవాహం మధ్యలో పుట్టిన మానవ ప్రపంచం తన మనుగడ కోసం, అవసరాల రీత్యా తేదీలు, సంవత్సరాలు, కేలండర్లను సృష్టించుకుంది. ఈ వాస్తవాన్ని గుర్తించడమే నిజమైన కాలజ్ఞానం. ◆

దుస్తులపై దృక్పథం మారాలి!

ఇన్ బాక్స్

అమ్మాయి రక్షణ గురించి చర్చ వచ్చిన ప్రతిసారీ, బాధ్యులను బోనులో నిలబెట్టాల్సింది పోయి బాధితురాలి రంగు, శరీరం, ఆమె ధరించిన దుస్తుల గురించి ప్రస్తావించడం ఒక అనాగరిక సంప్రదాయంగా మారిపోయింది. 'అమ్మాయి సురక్షితంగా ఉండాలంటే పద్ధతిగా ఉండాలి' అని సుద్దులు చెప్పే మేధావుల సంఖ్య రోజు రోజుకూ పెరుగుతోంది. అసలు రక్షణకు, దుస్తులకు ముడిపెట్టే ఈ కుసంస్కృతి ఇంకెంత కాలం కొనసాగుతుందనేది నేడు సమాజం ముందున్న అతిపెద్ద ప్రశ్న.

వ్యక్తుల ప్రవర్తనను ప్రశ్నించకుండా, బాధితుల వేషధారణను విమర్శించడం అంటే పరోక్షంగా నేరాన్ని సమర్థించడమే అవుతుంది. ప్రజల ఆలోచనలను ప్రభావితం చేసే శక్తిమంతమైన సినీ రంగం నేడు మహిళల పట్ల ప్రదర్శిస్తున్న వైఖరి ఆందోళనకరం. ఒకప్పుడు మహిళా పాత్రలను ఎంతో గౌరవప్రదంగా, స్ఫూర్తిదాయకంగా చిత్రించిన వినోదరంగం, రానురాను వారిని కేవలం గ్లామర్ వస్తువులుగా మార్చేసింది. హీరో... అమ్మాయిల వెంట పడితేనే అభిమానులకు సంతోషమనీ, అది మాస్ ఎంటర్‌టైన్‌మెంట్ అనీ బహిరంగంగా వాక్రుచ్చిన పెద్దలుండటం విచారకరం. మహిళల గురించి అత్యంత జుగుప్సాకరంగా మాట్లాడే సీనియర్ నటులు, వారి మాటలకు పగలబడి నవ్వుతూ చప్పట్లు కొట్టే యువతరం నటులు... వెరసి వెండితెరపై స్త్రీ గౌరవం వేలంపాటగా మారుతోంది.

నిజానికి, సమస్య అమ్మాయి వేసుకునే దుస్తుల్లో లేదు. అది ఎదుటివారిని చూసే చూపులో, పెరిగిన వాతావరణంలో ఉంటుంది. స్త్రీ అంటే గౌరవించాల్సిన వ్యక్తి అని కాకుండా, తను కేవలం ఒక 'వస్తువు' మాత్రమే అనే భావనను నేటి వినోద మాధ్యమాలు యువతలో బలంగా నాటుతున్నాయి. అందుకే బహిరంగ వేదికలపై అసభ్య వ్యాఖ్యలు వినిపిస్తున్నప్పుడు ఎవరూ అభ్యంతరం చెప్పకపోగా, వాటిని ఆస్వాదించే స్థితికి సమాజం చేరుకుంది.

ఇకనైనా మహిళల స్వేచ్ఛను దుస్తుల కొలతలతో కొలవడం ఆపాలి. ఆమెకు రక్షణగా ఉండటం అంటే హద్దులు విధించడం కాదు, ఆమె స్వేచ్ఛగా తిరగగలిగే వాతావరణాన్ని సృష్టించడం. ఏ దుస్తులు వేసుకోవాలో నిర్ణయించుకునే హక్కు ఆమెది, కానీ ఆమెను గౌరవంగా చూడాల్సిన బాధ్యత సమాజానిది. ఆలోచనా విధానంలో మార్పు రానంత కాలం, ఎన్ని చట్టాలు తెచ్చినా, ఎంతమంది సుద్దులు చెప్పినా మహిళల పట్ల వివక్ష కొనసాగుతూనే ఉంటుంది.

– దిడ్డి శ్రీకాంత్ । కరీంనగర్

విదేశీయులకు 'మహా' ఇష్టం

డేటా పాయింట్

దేశంలోని అన్ని రాష్ట్రాలకూ కలిపి 2024లో వచ్చిన విదేశీ పర్యాటకుల సంఖ్య 2.09 కోట్లు. ఆంధ్రప్రదేశ్‌కు 2.62 లక్షల మంది వస్తే, తెలంగాణకు వచ్చిన వారు 1.55 లక్షలు.

రాష్ట్రాల వారీగా విదేశీ పర్యాటకులు

రాష్ట్రం	పర్యాటకులు
మహారాష్ట్ర	37,05,170
పశ్చిమ బెంగాల్	31,24,462
గుజరాత్	22,74,477
ఉత్తరప్రదేశ్	22,69,067
రాజస్థాన్	20,72,407
ఢిల్లీ	19,99,410
తమిళనాడు	11,61,302

ఆధారం: లోక్‌సభలో కేంద్ర పర్యాటక శాఖ

ఇదీ అద్భుతమే!

జ్యోతిర్మయం

ఆయన ఒక జెన్ గురువు. రోజూలాగే శిష్యులకు బోధిస్తున్నారు. బోధన ఆసక్తిగా సాగుతోంది. అప్పుడు అక్కడికి ఒక పూజారి వచ్చాడు. ఆయనకు బుద్ధుడన్నా, జెన్ అన్నా నమ్మకం లేదు. కాబట్టి బుద్ధుడిని తక్కువ చేసి మాట్లాడాడు. 'జెన్ అనేది వట్టి పిచ్చితనం' అన్నాడు. అంతా విన్న జెన్ గురువు ఆయననేమీ మందలించలేదు. తిరస్కరించనూ లేదు.

'అయ్యా! మీ సమస్య ఏమిటి?' అని జెన్ గురువు ఎంతో నెమ్మదిగా అడిగారు. 'మా సాధువు ఒకరు ఎన్ని అద్భుతాలు చేశారో మీకు తెలుసా' అని అడిగాడు పూజారి. 'నాకు తెలియదు, మీరు చెప్పండి. వింటాను!' అన్నారు జెన్ గురువు. 'ఆయన నీటిపై నడుస్తారు, నిప్పును మింగుతారు. ఆయన నేలమీద కర్రతో కొడితే అక్కడ కనకవర్షం కురుస్తుంది. నృత్యం చేసినప్పుడు, భూమి కంపిస్తుంది!' అని చెప్పాడు. అక్కడితో ఆగక 'మీ బుద్ధుడో లేదా ఇతర జెన్ సాధువులో అలాంటి అద్భుతాలు చేయనప్పుడు వారిని దేవుళ్ళుగా నేను ఎలా అంగీకరించగలను?' అని ప్రశ్నించాడు.

పూజారి చెప్పినదంతా విన్న జెన్ గురువు 'మీరు చెప్పింది నిజమే. కాదనడం లేదు. కానీ, మేము మరొక గొప్ప అద్భుతం చేయగలం' అని చెప్పారు ప్రశాంతంగా. ఆ స్వరంలో ఎలాంటి అహంకారమూ లేదు.

'అది ఏమిటి?' అని పూజారి అడగ్గా... 'ఎవరైనా తప్పు చేసినా, మాకు ద్రోహం చేసినా, లేదా మమ్మల్ని అవమానించినా వారిపై ఎలాంటి పగా పెంచుకోము. ప్రతీకారం తీర్చుకోవాలని అనుకోము. వారిని పూర్తిగా క్షమిస్తాము. పూర్వంలాగానే వారితో సహజ ధోరణిలో మాట్లాడుతాం. అందులో ఎలాంటి తేడా ఉండదు. అయినా ఒకరిని కించపరిచి మాట్లాడటంలో ఏమానందం ఉంటుంది!' అని శాంతంగా చెప్పారు. దాంతో పూజారి మరొక్క మాట మాట్లాడకుండా అక్కడి నుంచి వెళ్ళిపోయాడు.

– యామిజాల జగదీశ్

తిరుమల ఆలయంలో పుష్పాలంకరణ

దర్శనం కోసం క్యూలో వేచి ఉన్న భక్తులు

వైకుంఠవాసా... శ్రీవేంకటేశా

- తిరుమలలో వైభవంగా వైకుంఠ ద్వార దర్శనాలు
- నేత్రపర్వంగా శ్రీవారి స్వర్ణ రథోత్సవం
- నేడు స్వామి వారికి చక్రస్నానం

తిరుమల: తిరుమల శ్రీవారి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనాలు మంగళవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. భక్తుల గోవింద నామస్మరణతో ఆలయ పరిసరాలు మారుమోగాయి. వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని మంగళవారం తిరుమలలో స్వర్ణరథోత్సవం కన్నుల పండువగా సాగింది. ఉదయం 9 నుంచి 10.30 గంటల నడుమ శ్రీవారి రథరంగ డోలోత్సవాన్ని పురమాడ వీధుల్లో నేత్రపర్వంగా నిర్వహించారు. అలాగే, శ్రీవారి ఆలయంలో ఏర్పాటు చేసిన పుష్పాలంకరణలు విశేషంగా ఆకట్టుకున్నాయి. శ్రీవారి ఆలయం వద్ద టీటీడీ ఉద్యానవన విభాగం డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు పర్యవేక్షణలో ఓ దాత ఏర్పాటు చేసిన శ్రీరంగనాథ స్వామి ఆలయ సెట్టింగు భక్తులను ఆకట్టుకుంది. కాగా, వైకుంఠ ద్వాదశిని పురస్కరించుకుని బుధవారం సుదర్శన చక్రత్తాళ్వార్ల చక్రస్నాన మహోత్సవం వైభవంగా జరుగనుంది.

వీఐపీల సేవలో తరించిన టీటీడీ

- సామాన్య భక్తులను పక్కనపెట్టి.. 6 గంటలకుపైగా వీఐపీలకే అవకాశం
- వైకుంఠ ద్వార దర్శనానికి భారీగా విచ్చేసిన సినీ నటులు

సాక్షి టాస్క్‌ఫోర్స్: వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు వీఐపీల సేవలో తరించారు. మొదటి నుంచి సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తామని చెబుతూ వచ్చిన టీటీడీ అధికారులు.. ఆచరణలో మాత్రం అందుకు విరుద్ధంగా చేశారు. 6 గంటల పాటు వీఐపీల సేవలో తరించారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమలలో ఉత్తర ద్వార దర్శనం సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తారు. టీటీడీ చరిత్రలో తొలిసారిగా వైకుంఠ ద్వార దర్శనం కోసం మొదటి మూడురోజులు కేవలం ఆన్‌లైన్‌లో రిజిస్టర్ చేసుకున్న భక్తులకు మాత్రమే లక్కీ డిప్ ద్వారా ఎంపిక చేసి అవకాశం కల్పించడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. తిరుమలలో సోమవారం అర్ధ రాత్రి దాటాక మంగళవారం వేకువజామున ప్రారంభ సమయం 12.05 గంటలకు ఉత్తర ద్వారా దర్శనం ప్రారంభం కాగా.. 1.15 గంటలకు వీఐపీలను అనుమతించారు. సాధారణంగా అయితే వీఐపీలకు తెల్లవారుజామున 4.30 గంటల వరకు మాత్రమే సమయం కేటాయిస్తారు. కానీ మంగళవారం నాటికి ఏకంగా 6,800 మంది వీఐపీలకు టికెట్లు కేటాయించడంతో ఉదయం 7.30 గంటలు వరకు వారే దర్శనాలు చేసుకున్నారు. టీటీడీ చర్యలతో విసుగు చెందిన అనేకమంది భక్తులు, స్థానిక తిరుపతి వాసులు టీటీడీ అనుబంధ ఆలయాలకు వెళ్లి దర్శనం చేసుకున్నారు. ఈసారి వైకుంఠ దర్శనానికి మాజీ ఎమ్మెల్యేలను తిరస్కరించడంతో టీటీడీ తీరుపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే ఎలాంటి ప్రోటోకాల్ లేని అనేకమంది సినీనటులు మంగళవారం వేకువజామున వైకుంఠ ద్వారదర్శనం చేసుకోవడం గమనార్హం. మరోవైపు తిరుమలలో కూటమి నేతల హవా కనిపించింది. ఎమ్మెల్యేలు కాని వారికి సైతం వైకుంఠ ద్వారదర్శనం లభించింది.

సింహగిరీశా.. శరణు శరణు

స్వామి దర్శనానికి వేచియున్న భక్తులు

ముక్కోటి ఏకాదశి సందర్భంగా సింహగిరిపై కొలువుదీరిన శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామి శ్రీదేవి, భూదేవి సమేతుడై ఆలయ ఉత్తర రాజగోపురంలో వైకుంఠవాసుడిగా శేషతల్పంపై వేంజేసి భక్తులకు దర్శనమిచ్చారు. పాంచరాత్ర ఆగమశాస్త్రాన్ని అనుసరించి రాత్రి ఒంటి గంట నుంచి వైదిక కార్యక్రమాలను ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం ఆలయ ఉత్తర రాజగోపురంలో స్వామివారి ఉత్తర ద్వార దర్శనాన్ని కల్పించారు.

– సింహాచలం

చిన వెంకన్న నమోస్తుతే!

వెండి గరుడ వాహనంపై శ్రీవారు

ఏలూరు జిల్లా ద్వారకాతిరుమలలో వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం చిన వెంకన్న ఆలయంలో స్వామివారి ఉత్తర ద్వార దర్శనం భక్తులకు నేత్రపర్వమైంది. తెల్లవారుజామున 4.15 గంటలకు అర్చకులు ఆలయ ఉత్తర ద్వారాలను తెరచి, వెండి గరుడ వాహనంపై కొలువైన స్వామి, అమ్మవార్లకు పూజలు చేసి హారతులిచ్చారు. అనంతరం భక్తులకు శ్రీవారి ఉత్తర ద్వార దర్శనంతో పాటు, స్వామివారి నిజరూప దర్శన భాగ్యాన్ని కల్పించారు.

– ద్వారకాతిరుమల

రామతీర్థంలో వైభవంగా గిరి ప్రదక్షిణ

బోడికొండ చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న భక్తులు

నెల్లిమర్ల రూరల్: ఆంధ్రా రెండో భద్రాద్రిగా పేరొందిన విజయనగరం జిల్లా నెల్లిమర్ల మండలంలోని రామతీర్థంలో గిరి ప్రదక్షిణ మంగళవారం వైభవంగా జరిగింది. ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని భక్తులు వేలాదిగా తరలివచ్చి శ్రీరామ నామస్మరణతో బోడికొండ (నీలాచల పర్వతం) చుట్టూ 8 కిలోమీటర్ల మేర నడిచి స్వామివారిని దర్శించుకున్నారు. వేకువజామున స్వామివారికి బాలభోగం, సుప్రభాత సేవ అనంతరం ఉత్తరద్వారం నుంచి శ్రీ సీతా సమేత లక్ష్మణ స్వామివారి దర్శనాన్ని కల్పించారు. అనంతరం స్వామివారి ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా తీసుకువెళ్లి తిరువీధి ఉత్సవం నిర్వహించారు. కోదండరామ స్వామివారి మెట్లను పసుపు, కుంకుమలతో అలంకరించి మెట్లోత్సవాన్ని జరిపించారు. ప్రత్యేక పూజల అనంతరం గిరి ప్రదక్షిణ చేపట్టి 1,500 అడుగులు ఎత్తులో బోడికొండపై కొలువైన శ్రీ కోదండరామ స్వామి వారిని దర్శించుకున్నారు.

కైలాసవాసా.. పాప వినాశ

ఆలయ ఉత్తరద్వారం వద్ద పూజలు చేస్తున్న అర్చకులు

ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని శ్రీశైలంలో శ్రీభ్రమరాంబా సమేత మల్లికార్జున స్వామివార్లకు మంగళవారం ప్రత్యేక ఉత్సవం నిర్వహించారు. స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను ఆలయ ముఖమండపంలో ఉత్తర ముఖంగా ఆశీనులను చేసి విశేష పూజాదికాలు జరిపించారు. అనంతరం విశేషపూజాదికాలు, రావణవాహన సేవ చేపట్టారు. ఉత్సవ మూర్తులను ఉత్తరద్వారమైన శివాజీగోపురం నుంచి వెలుపలకి తీసుకువచ్చి గ్రామోత్సవం జరిపించారు. ఆ తర్వాత ఉత్సవమూర్తులను తిరిగి ఆలయ ముఖమండపం ఉత్తరం వైపున (బలిపీఠం సమీపంలో) ఆశీనులను చేయించారు. గ్రామోత్సవం ప్రారంభమైన తరువాత భక్తులను దర్శనానికి, ఆర్జితసేవలకు అనుమతించారు.

– శ్రీశైలం టెంపుల్

ఇథనాల్ ఫ్యాక్టరీలు మాకొద్దు

ప్రజాభిప్రాయ సేకరణలో కలెక్టర్‌కు స్పష్టం చేసిన రాచర్లపాడు గ్రామస్తులు

నాయకులను బలవంతంగా అరెస్ట్ చేసి బస్సులోకి ఎక్కిస్తున్న పోలీసులు

కొడవలూరు: కాలుష్య కారక ఇథనాల్ ఫ్యాక్టరీలను ఇఫ్కో కిసాన్ సెజ్‌లో ఏర్పాటు చేయొద్దని రాచర్లపాడు గ్రామస్తులు స్పష్టం చేశారు. శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కొడవలూరు మండలం రాచర్లపాడులోని కిసాన్ సెజ్‌లో గాయత్రి బయో, రాంశీ బయో అనే రెండు ఇథనాల్ ఫ్యాక్టరీల ఏర్పాటు కోసం ప్రజాభిప్రాయ సేకరణ మంగళవారం నిర్వహించారు. అయితే ఈ పరిశ్రమలు కాలుష్యకారకం కావడంతో నిలిపేయాలని స్థానికులు, వామపక్షాలు, ప్రజాసంఘాల నాయకులు, పర్యావరణవేత్తలు కలెక్టర్‌కు వినతిపత్రాలు అందజేశారు. మరోవైపు కిసాన్‌సెజ్‌లో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహిస్తున్నారని నిరసన తెలిపేందుకు సిద్ధమైన సీపీఎం నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు. అయినప్పటికీ ఆంక్షలను దాటుకుని నార్తురాజుపాళెం సెంటర్‌లో నిరసన తెలపడంతో పోలీసులు అరెస్ట్ చేసి కోవూరు స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు మాట్లాడుతూ ఇథనాల్ పరిశ్రమలు ఇఫ్కో కిసాన్ సెజ్‌లో ఏర్పాటు చేస్తే పరిసరాల్లోని పది కిలోమీటర్ల దూరంలో గల గ్రామాలు కాలుష్యం బారినపడతాయన్నారు. భూగర్భ జలాలు అడుగంటిపోతాయని, పచ్చని భూములు బీడుగా మారడంతోపాటు క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

నేడు గిగ్ వర్కర్ల సమ్మె

న్యూఢిల్లీ: కొత్త సంవత్సరం వేళ గిగ్ వర్కర్లు సమ్మె బాంబు పేల్చారు. బుధవారం దేశవ్యాప్త సమ్మెకు దిగనున్నట్లు ప్రకటించారు. జొమాటో, స్విగ్గీ, బ్లింకిట్, జెప్టో, అమెజాన్, ఫ్లిప్‌కార్ట్‌ల డెలివరీ సిబ్బంది ఈ సమ్మెలో పాల్గొంటున్నారు. ఈ కారణంగా కస్టమర్ల ప్రణాళికలు తలకిందులవడమే కాకుండా, సంవత్సరాంత ఆదాయ లక్ష్యాలను చేరుకునేందుకు లాస్ట్–మైల్ డెలివరీలపై ఆధారపడే వ్యాపారులపై కూడా తీవ్ర ప్రభావం పడే ప్రమాదముంది. ఈ సమ్మెకు తెలంగాణ గిగ్, ప్లాట్‌ఫామ్ వర్కర్స్ యూనియన్, ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ యాప్ బేస్డ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ సంఘాలు మద్దతు పలికాయి. మహారాష్ట్ర, కర్నాటక, ఢిల్లీ–ఎన్‌సీఆర్, పశ్చిమబెంగాల్, తమిళనాడులోని కొన్ని ప్రాంతాల వారు సమ్మెలో పాల్గొంటున్నారు. ఎక్కువ గంటలు పనిచేయించుకుంటున్న కంపెనీలు ఇచ్చే ప్రతిఫలాన్ని మాత్రం అంతకంతకూ తగ్గిస్తున్నాయని డెలివరీ ఏజెంట్లు ఆరోపిస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
రెవెన్యూ శాఖ
Rc No.REV05-22/8/2025-K SEC-CSSL, తేది: 30-12-2025
పనిపేరు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రీసర్వే కార్యకలాపాలలో వినియోగించుటకు 1000 GNSS రోవర్స్ (ప్రతి 500కు రెండు టెండర్లు/ప్యాకేజీలు) సేకరణ. బిడ్/టెండరు డాక్యుమెంట్ అమ్మకం కోసం తెరుచు తేది: 31-12-2025న ఉ॥ 10.30. గం॥కు, బిడ్/టెండరు డాక్యుమెంట్ అమ్మకం కోసం ముగింపు తేది: 08-01-2026న మ॥3.00 గం॥కు. బిడ్ల ఆన్‌లైన్ డౌన్‌లోడింగ్ కోసం దర్శించండి: www.apeprocurement.gov.in, వివరమైన టెండరు ప్రకటన వివరాల కోసం దర్శించండి: www.ccla.ap.gov.in/ccla.
సం/- డైరెక్టర్, SS&LRs, మంగళగిరి
DIPR RO No.18592/CL/Advt/1/1/2021-22, Dt: 30.12.2025

సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అరవింద్ కుమార్

జస్టిస్ చీకటి మానవేంద్రనాథ్ రాయ్

జస్టిస్ వి. సుజాత

జస్టిస్ టి. మల్లికార్జునరావు

జస్టిస్ కొనకంటి శ్రీనివాసరెడ్డి

శ్రీవారి సేవలో ప్రముఖులు

వైకుంఠ ఏకాదశి సందర్భంగా మంగళవారం పలువురు ప్రముఖులు తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. వీరిలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అరవింద్ కుమార్, మద్రాస్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ మణీంద్ర మోహన్ శ్రీవాత్సవ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పలువురు ఏపీ, తెలంగాణ, కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తులు ఉన్నారు.

– తిరుమల

DEPARTMENT OF AGRICULTURE, GOVERNMENT OF ANDHRA PRADESH
REQUEST FOR PROPOSAL (RFP)
Department of Agriculture, AP invites bids for selection of an Agency for supply and installation of furniture to 9 (nine) District Labs across the State and 2 (two) Labs in Amaravati Agriculture Complex, Amaravati along with the shifting and reinstallation of infrastructure from 89 ADA (R) Offices to the above labs. For other details please visit: agriculture.ap.gov.in or www.tender.apeprocurement.gov.in
Sd/- Dr Manazir Jeelani Samoon, Director of Agriculture
DIPR Ro No.4712PP/CL/ADVT/1/1/2021-22, Dt: 30-12-2025

పోలవరం ప్రాజెక్టు వద్ద గోదావరిలో పడిన లారీ

పోలవరం రూరల్: పోలవరం ప్రాజెక్టు ప్రాంతంలో మట్టి రాయిని తరలించే డంపర్ లారీ మంగళవారం గోదావరిలో పడిపోయింది. పోలవరం ప్రాజెక్టు దిగువ కాఫర్ డ్యామ్ 902 హిల్ ప్రాంతం నుంచి రాయి, మట్టి తరలించడానికి వాహనాలు రాకపోకలు సాగించేందుకు స్పిల్ ఛానల్‌లో నీటి ప్రవాహానికి అడ్డుగా రోడ్డు నిర్మాణం చేపట్టారు. ఏటా వరదల సమయంలో ఈ రోడ్డు మార్గం మరమ్మతులకు గురికావడం, మళ్లీ పునర్నిర్మించడం జరుగుతోంది. ఇటీవల వరద ప్రభావంతో దిగువ కాఫర్ డ్యామ్ సమీపంలో ఉన్న మహానందీశ్వరస్వామి ఆలయం వరకు రోడ్డు ఉండేది. ఈ రోడ్డు నిర్మాణం చేస్తున్న సమయంలో రాళ్లు వేస్తున్న లారీ ఉదయం 10.30 గంటల సమయంలో ప్రమాదవశాత్తూ గోదావరిలో పడిపోయింది. వెంటనే అప్రమత్తమైన డ్రైవర్, క్లీనర్ బయటికి దూకేశారు. దీంతో వారు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. వారిని పోలవరం ఆస్పత్రికి తరలించారు. గోదావరిలో పడిన లారీని అక్కడి సిబ్బంది యంత్రాల సాయంతో వెలికితీశారు.

రైతులపై రౌడీ మూకల దాడి

బ్రూవరీస్ ప్లాంట్‌ను వ్యతిరేకించడంతో దౌర్జన్యం

పరిశ్రమ వద్ద హల్‌చల్ చేస్తున్న రౌడీ మూకలు

రణస్థలం: భూగర్భ జలాలకు ముప్పు తెచ్చే ప్లాంట్ నిర్మాణానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న రైతులపై రౌడీ మూకలు దాడి చేశాయి. ఈ ఘటనతో శ్రీకాకుళం జిల్లా రణస్థలం మండలం నగరప్పాలెం గ్రామంలో అలజడి రేగింది. రైతులు, గ్రామ పెద్దలు కరిమజ్జి భాస్కరరావు, కరిమజ్జి మల్లేశ్వరరావు, వాళ్లె రమణ తెలిపిన వివరాల ప్రకారం.. ఆక్వా బ్రూవరీస్ ప్లాంట్ వద్దని స్థానికులు కొన్నినెలలుగా అధికారులకు విన్నవిస్తున్నారు. ఇటీవల పరిశ్రమ యాజమాన్యంతో నిర్వహించిన సమావేశంలో సైతం తమ గ్రామంలో పరిశ్రమ వద్దని రైతులు, గ్రామస్తులు తేల్చిచెప్పారు. అయినా యాజమాన్యం మళ్లీ మంగళవారం పనులు ప్రారంభానికి సిద్ధపడింది. పనులు ఆపాలని కోరగా దాదాపు 15 మంది కిరాయి రౌడీలను తీసుకువచ్చి తమపై దాడి చేయించిందని రైతులు ఆరోపించారు. ఈలోగా జేఆర్ పురం పోలీసులు రంగప్రవేశం చేశారు. సీఐ ఎం.అవతారం సమక్షంలో పరిశ్రమ యాజమాన్యం, రైతులు, గ్రామ పెద్దలతో మాట్లాడి గొడవ పడొద్దని సూచించారు. ప్లాంట్‌కు అన్ని అనుమతులు ఉన్నాయని చెప్పారు. కాగా పోలీసులు పరిశ్రమకు అనుకూలంగా మాట్లాడడంతో అక్కడే ఉన్న రైతు కరిమజ్జి జగన్నాథం ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. మిగతా రైతులు హుటాహుటిన సమీపంలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. ప్లాంట్ నిర్మాణ పనులు ఆపకపోతే అక్కడే నిరసన తెలుపుతామని రైతులు స్పష్టం చేశారు.

మత విద్వేషాలు రెచ్చగొట్టిన టీడీపీ వర్గీయుడు

కోవెలకుంట్ల (నంద్యాల): ముస్లిం వ్యాపారుల మనోభావాలు దెబ్బతినేలా, మత విద్వేషాలు రెచ్చగొట్టేలా సోషల్ మీడియాలో టీడీపీ వర్గీయుడు పెట్టిన పోస్టింగ్ మంగళవారం వైరల్‌గా మారింది. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. ఎవరైనా మృతి చెందితే పువ్వులకు బదులు కర్పూరం, నెయ్యి, వీలైతే గంధపు చెక్కలతో దహన సంస్కారాలు చేయాలని, పువ్వులు కొనడం వల్ల వాటిని విక్రయిస్తున్న ముస్లింలే లబ్ధి పొందుతున్నారని ఓ వీడియోను నంద్యాల జిల్లాలోని కోవెలకుంట్లకు చెందిన టీడీపీ వర్గీయుడు సుబ్రమణ్యాం సోషల్ మీడియాలో పోస్టు చేశాడు. ఇది వైరల్ కావడంతో ముస్లింలు, వ్యాపారులు నిరసనకు దిగారు. స్థానిక గ్రామ పంచాయతీ సర్కిల్ సమీపంలో ప్రధాన రహదారిపై బైఠాయించి ఆందోళనకు దిగడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సీఐ హనుమంతునాయక్ జోక్యం చేసుకుని సమస్య సద్దుమణిగేలా చర్యలు తీసుకున్నారు. తాను పెట్టిన వీడియోపై క్షమాపణ చెబుతూ తిరిగి సోషల్ మీడియాలో పెట్టిన పోస్టును సుబ్రమణ్యాం చూపించడంతో ముస్లింలు శాంతించారు.

ప్రభుత్వమే మెడికల్ కాలేజీలను నిర్వహించాలి

- 9న మేధావులు, విద్యార్థులతో విజయవాడలో సామూహిక నిరసన
- వెల్లడించిన ప్రభుత్వ మెడికల్ కళాశాలల పరిరక్షణ కమిటీ

మాట్లాడుతున్న పరిరక్షణ కమిటీ నేతలు

గుంటూరు మెడికల్: పీపీపీ విధానానికి స్వస్తి పలికి ప్రభుత్వమే మెడికల్ కళాశాలలను నిర్వహించాలని ప్రభుత్వ మెడికల్ కళాశాలల పరిరక్షణ కమిటీ డిమాండ్ చేసింది. గుంటూరులోని జనచైతన్యవేదిక హాలులో మంగళవారం ప్రభుత్వ మెడికల్ కళాశాలల పరిరక్షణ కమిటీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. హైదరాబాద్‌కు చెందిన డాక్టర్ వేసిన బిడ్‌ను పరిశీలిస్తున్నామని, దానిని ప్రాసెస్ చేయాలని అధికారులను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశించడంపై కమిటీ అభ్యంతరం తెలిపింది. పీపీపీ విధానాన్ని వ్యతిరేకిస్తున్న పార్టీలు, విద్యార్థి, యువజన సంఘాలు, దళిత, బీసీ, గిరిజన, మైనార్టీ ప్రజా సంఘాలు, సామాజిక ఉద్యమ నేతలను, వైద్య విద్యార్థులను, ప్రముఖ వైద్యులను వివిధ రంగాలకు చెందిన మేధావులతో జనవరి 9న విజయవాడలోని ధర్నా చౌక్ వద్ద సామూహిక నిరసన దీక్ష చేపట్టాలని కమిటీ నిర్ణయించినట్లు వెల్లడించారు. సమావేశంలో రాష్ట్ర కో– కన్వీనర్లు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి, కె.ఎస్.లక్ష్మణరావు, కొరివి వినయ్ కుమార్, డాక్టర్ వసుంధర కుర్రా పాల్గొన్నారు.

మైనింగ్ శాఖ స్పెషల్ స్క్వాడ్ దాడులు

ఆత్మకూరు: సరైన పత్రాల్లేకుండా అధిక లోడ్‌తో వెళ్తున్న ఇసుక భారీ టిప్పర్లు మూడింటిని శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా ఆత్మకూరులోని నెల్లూరుపాళెం సమీపంలో ఒంగోలు మైన్స్ అండ్ మైనింగ్ శాఖ స్పెషల్ స్క్వాడ్ అండ్ విజిలెన్స్ అధికారులు మంగళవారం పట్టుకున్నారు. ఈ సందర్భంగా విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రాయల్టీ ఇన్‌స్పెక్టర్ శివప్ప మాట్లాడుతూ మూడు భారీ వాహనాలను తనిఖీలు చేశామని, ఇసుక తరలింపునకు ఎలాంటి అనుమతి పత్రాలు లేకపోవడం, ఎక్కడ్నుంచి తీసుకొస్తున్నారనే వివరాలను చెప్పకపోవడంతో కేసు నమోదు చేశామన్నారు.

ఏం చేసినా మాట్లాడొద్దు.. కాదంటే లేపేస్తాం

- ప్రత్తిపాడు నియోజకవర్గం యామర్రు గ్రామ టీడీపీ నేత నాగమహేంద్ర అరాచకం
- కొంతకాలంగా గ్రామంలోని బీసీ మహిళకు వేధింపులు
- మంగళవారం మహిళ ఇంటికే వెళ్లి అత్యాచారయత్నానికి ఒడిగట్టిన వైనం
- ప్రతిఘటించడంతో కుటుంబాన్నే లేకుండా చేస్తామంటూ బెదిరింపులు
- వట్టి చెరుకూరు స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన బాధితురాలు

గుంటూరు రూరల్: ''అధికారం మాది.. మమ్మల్ని అడిగేవాడు లేడు. మేం ఏం చేసినా ఎవరూ మాట్లాడకూడదు. మాట్లాడారో.. లేపేస్తాం'' అంటూ గుంటూరు జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం యామర్రు గ్రామంలో టీడీపీ నేత నాగమహేంద్ర ఓ మహిళ కుటుంబాన్ని భయభ్రాంతులకు గురిచేస్తున్నాడు. దీనిపై బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. వివరాలు ఇలా.. వట్టిచెరుకూరు మండలం యామర్రు గ్రామానికి చెందిన ఓ వివాహితపై టీడీపీ గ్రామ అధ్యక్షుడు ఉప్పుటూరి నాగమహేంద్ర కన్నేశాడు. మంగళవారం ఉదయం ఆమె భర్త పొలానికి వెళ్లగా నిందితుడు వారి ఇంట్లోకి చొరబడి, అత్యాచారం చేసేందుకు యత్నించాడు. వివాహిత గట్టిగా ప్రతిఘటించింది. ఇంతలో పొలం నుంచి భర్త ఇంటికి రాగా, అతన్ని తోసి పారిపోతున్న నాగమహేంద్రను స్థానికులు పట్టుకుని దేహశుద్ధి చేశారని తెలిపింది. అనంతరం మహేంద్ర తన మనుషులతో వచ్చి తమ కుటుంబాన్ని ఊర్లో లేకుండా చేస్తామని బెదిరిస్తున్నాడని బాధితురాలు వాపోయింది. గతంలో కూడా రాత్రివేళల్లో బాత్‌రూం వైపు వచ్చి ఇబ్బంది పెట్టాడని పేర్కొంది. పదేపదే వేధిస్తుండడంతో గత నెల మహిళ ఆత్మహత్యాయత్నం చేసినట్లు తెలిసింది. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని వట్టిచెరుకూరు సీఐ రామానాయక్ తెలిపారు. నిందితుడు నాగమహేంద్రను పోలీసులు ఇప్పటికీ అదుపులోకి తీసుకోలేదని సమాచారం.

MSME TECHNOLOGY CENTRE
(A Government of India Society, Ministry of Micro, Small and Medium Enterprises)
Plot No.6, IC-Pudi, Near APSEZ, Atchuthapuram, Visakhapatnam, Andhra Pradesh -531011
www.msmetcvizag.com Email: info@msmetcvizag.org Ph: 95153 97553, 08924-282600 / 601
MSME-TC (V)/Admin/Cont.Emp Recr./2025/04 Date: 29th December, 2025
EMPLOYMENT NOTIFICATION NO.04/2025
The MSME Technology Centre (Visakhapatnam) is conducting Walk-In-Interviews on 08th & 09th January 2026 for intends to engage suitable candidates in the following posts, which are contract basis initially for a period of 11 months. After 11 months the Re-Appointment may be subject to the need of the organization.

Date of Interview	Name of the Post	Essential Qualification	Maximum Age	No.of Positions	Experience
08th & 09th January 2026	Faculty/Trainer -CAD/CAE Engineer (All the modules of Creo/CATIA/ Solid Works/NX/AutoCAD/Ansys	B.E/B.Tech (Mech); Desirable: MCCCC/PDTD/PGTD/ NSQF Level 6 courses of Mechanical	35	02	Min. 03 Years
	Faculty / Trainer Mechanical Engg.	B.E/B.Tech (Mech); Desirable: PDTD/PGTD/NSQF Level 6 courses of Mechanical	35	02	Min. 03 Years
	Faculty / Trainer Tool Designer (Die & Mould Making / sheet metal / forging/ Injection moulding)	B.E/B.Tech (Mech); Desirable: PDTD/PGTD/NSQF Level 6 courses of Mechanical	35	01	Min. 03 Years
	Faculty / Trainer Mechatronics Engineer(PLC/SCADA Engineer)	B.Tech (Mechatronics/ Electrical/ Electronics/Instrumentation)	35	02	Min. 01 Year
	Faculty/Trainer Electronics	B.Tech (Electronics)	35	01	Min.01 Year
	Faculty / Trainer CNC	B.Tech (Mechanical)	35	01	Min.01 Year
	Faculty / Trainer Embedded Engineer	B.Tech (Any Branch)	35	01	Min.03 Years
	Purchase In Charge	Diploma /B.Tech (Any Branch)	35	01	Min.03 Years
	Computer Hardware & Network Engineer	B.Tech (CSE/IT) with CCNA Certification	35	01	Min.03 Years
	Hostel Warden / Care Taker (For Girls Hostel)	Any Bachelor Degree	35	01	Min. 03 Years
	CNC 5 Axis Milling Programmer cum Operator	ITI/Diploma in Mechanical / Production/Mechatronics/ Equivalent	35	01	Min. 03 Years
	CNC 3 Axis Milling Programmer cum Operator	ITI/Diploma in Mechanical / Production Engineering	35	02	Min. 03 Years
	CNC Turning Programmer cum Operator	ITI/Diploma in Mechanical / Production Engineering	35	02	Min. 03 Years
	Quality Inspector cum CMM Engineer	Diploma in Mechanical /Production Engineering	35	01	Min. 02 Years

1. Detailed Notification will be available in the Website: www.msmetcvizag.org.

General Instructions:
1. Interested candidates may Walk in from 9.30 AM onwards on any day of the above mentioned dates with latest Resume, photo and all original certificates & one set self-attested photocopies along with educational, experience certificates and proof of last 03 months pay slips. (Without Originals candidature of the candidate cannot be considered). Note: Shortlisted candidates have to attend the skill test / demo on 10th Jan' 2026 at MSME-TC (V) - Pudi-Atchuthapuram-531011.
2. Registration Time: 09.30 AM - 12:30 P.M strictly. (No applicants will be entertained after 12:30 P.M.)
3. The organisation reserves the right to Modify, amend are withdraw this notification at any time without prior notice.
4. In all matters of selection / recruitment / appointments, the interpretation and decision of the Competent Authority of the organization shall be final and binding.
5. Age relaxation may be considered for the highly experienced and deserved candidates.

VENUE FOR WALK-IN-INTERVIEW:
O/o. MSME-Development & Facilitation Office (DFO), Thokada, Auto Nagar - Visakhapatnam-531012, A.P., Email: hr@msmetcvizag.org, admin@msmetcvizag.org & info@msmetcvizag.org Ph.: 08924- 282600/605/609 & 7995531372.
Sd/- GENERAL MANAGER

2025 ఏ టు జెడ్

2025 ప్రపంచమంతటికీ తీపి, చేదుల మిశ్రమంగా గడిచింది. ప్రాకృతిక విపత్తులు, ఘోర ప్రమాదాలు, రాజకీయపుటెత్తులు, యుద్ధక్రీడలు, నేతల నోటి దురుసులు, ఎన్నికల సమరాంగణాలు... ఇలా మొత్తమ్మీద మోదం పంచిన ఘటనలు కొన్నే కాగా చాలావరకు ఖేదమే మిగిలించాయి. ఆంగ్ల అక్షరక్రమంలో అలాంటి ఘటనల సమాహారం...

ప్రపంచానికి కష్టకాలంగా గడిచిన ఏడాది

మోదం, మరెంతో ఖేదం పంచిన ఘటనలు

ఎ ఎయిరిండియా ప్రమాదం

జూన్ 12న అహ్మదాబాద్ నుంచి లండన్ బయల్దేరిన ఎయిరిండియా–171 విమానం టేకాఫైన 32 సెకన్లకే రన్‌వే ఎదురుగా ఉన్న మెడికల్ కాలేజీ హాస్టల్‌పై కుప్పకూలింది. విమానంలోని 242 మంది, కింద ఉన్న మరో 19 మంది నిర్భాగ్యుల ప్రాణాలను గాల్లో కలిపింది. ఈ ఘోర ప్రమాదానికి దారితీసిన కారణాలపై దర్యాప్తు ఇంకా కొనసాగుతూనే ఉంది. ఒక ప్రయాణికుడు మృత్యుంజయునిగా చిన్నపాటి గాయాలతో బయటపడటం విశేషం.

కె కర్ణాటకలో సిద్ధూ వర్సెస్ డీకే

కర్ణాటకలో అధికార కాంగ్రెస్ పార్టీ అంతర్గత పవర్ పాలిటిక్స్ కుస్తీ పోటీలను తలపిస్తున్నాయి. గద్దె దిగేందుకు సీఎం సిద్ధరామయ్య ససేమిరా అంటుండటం, ఒప్పందం ప్రకారం కుర్చీని తనకు అప్పగించాల్సిందేనని ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ పట్టుబడుతుండటం అధిష్టానానికి తీరని తలనొప్పిగా మారింది. చెరో రెండున్నరేళ్లు ముఖ్యమంత్రులుగా కొనసాగేలా హైకమాండే ఒప్పందం కుదిర్చిన నేపథ్యంలో ఇప్పుడు తన వంతు వచ్చిందన్నది డీకే వాదన.

బి బిహార్ అసెంబ్లీ ఎన్నికలు

ఈ ఏడాది జరిగిన బిహార్ అసెంబ్లీ ఎన్నికలను అధికార ఎన్డీఏ, ఆర్జేడీ సారథ్యంలోని విపక్ష మహాఘట్‌బంధన్ కూటములు అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. ఎన్డీఏ కూటమి 243 అసెంబ్లీ సీట్లకు గాను ఏకంగా 202 చోట్ల విజయదుందుభి మోగించి ఆశ్చర్యపరిచింది. ఘట్‌బంధన్ కేవలం 35 స్థానాలతో ఘోర పరాభవం మూటగట్టుకుంది. నితీశ్‌కుమార్ సీఎంగా ఏకంగా పదోసారి ప్రమాణ స్వీకారం చేశారు.

సి క్యాస్ట్ సెన్సెస్

కరోనా కారణంగా 2020లో వాయిదాపడ్డ జనగణనను దేశవ్యాప్తంగా చేపట్టనున్నట్టు కేంద్రం ఏప్రిల్‌లో ప్రకటించింది. ఇది 2027 మార్చి నుంచి మొదలవనుంది. అందులో భాగంగా కులగణన సైతం చేపడుతున్నట్టు వెల్లడించడం విశేషం. బ్రిటిష్ హయాంలో మన దేశంలో 1881 నుంచి 1931 దాకా కులగణన జరిగింది. కుల విభజనను పెంచరాదనే ఉద్దేశంతో స్వాతంత్ర్యానంతరం ఆ ప్రక్రియను నిలిపేశారు. 2011లో సామాజిక, ఆర్థిక కులగణన చేసినా దాన్ని పూర్తిస్థాయి కులగణనగా పరిగణించడం లేదు.

డి డీప్‌సీక్

ఈ చైనా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ స్టార్టప్ ప్రపంచవ్యాప్తంగా పెను దుమారమే రేపింది. డౌన్‌లోడ్ చార్టుల్లో చూస్తుండగానే అగ్రస్థానానికి దూసుకెళ్లి ప్రత్యర్థి ఓపెన్ ఏఐకి చెందిన చాట్‌జీపీటీని తోసిరాజంది. దాంతో పోలిస్తే కారుచౌకగా సేవలందిస్తూ ఆకట్టుకుంటోంది. తాజాగా డీప్‌సీక్–ఆర్1ను విడుదల చేసింది. దీని దెబ్బకు ఓపెన్ ఏఐ మార్కెట్ విలువ 600 బిలియన్ల మేరకు తగ్గిపోయింది.

ఇ ఎప్‌స్టీన్ ఫైల్స్

20 ఏళ్లనాటి ఈ కామ భూతం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో పాటు రాజకీయ, సినీ, వ్యాపార ప్రముఖుల గుండెల్లో రైళ్లు పరుగెత్తిస్తోంది. వారి లైంగికానందం కోసం బాలికలను ఎరవేసిన వ్యాపారి ఎప్‌స్టీన్ చివరికి ఆత్మహత్య చేసుకున్నా, ఆ ఉదంతం ఇప్పటికీ దుమారం రేపుతూనే ఉంది. ఈ కేసు విచారణ ఫైళ్లను బయటపెట్టాలన్న కాంగ్రెస్ ఉత్తర్వులపై ట్రంప్ అయిష్టంగానే సంతకం చేసినా, తనకు నష్టం లేనివాటిని మాత్రమే, అదీ విడతలవారీగా వదులుతూ సాగదీస్తున్నారు.

ఎఫ్ ఫ్లడ్స్ ఇన్ ఆసియా

నానాటికీ తీవ్రమవుతున్న పర్యావరణ మార్పుల సమస్యకు ఈ ఏడాది ఆసియా దేశాలను అతలాకుతలం చేసిన వరదలు అద్దంపట్టాయి. శ్రీలంక, ఇండొనేసియా, థాయ్‌లాండ్, మలేసియా, వియత్నాం తుఫాన్ల దెబ్బకు కుదేలయ్యాయి. ఈ విపత్తు భారత్‌ను కూడా తీవ్రంగానే నష్టపరిచింది. ఆగ్నేయాసియా దేశాల్లో ఆకస్మిక వరదలు, తుపాన్లు వేలాది నిండు ప్రాణాలను బలిగొన్నాయి.

జి జెన్-జెడ్ ఆందోళనలు

ప్రభుత్వాల, పాలకుల కర్రపెత్తనంపై ఆన్‌లైన్ వీరులు ఆఫ్‌లైన్‌లో ఆందోళనలకు దిగితే ఎలా ఉంటుందో నవతరం రుచిచూపింది. ఈ నవయువత నిరసన గళాల ధాటికి నేపాల్‌లో ప్రధాని కేపీ శర్మ ఓలి గద్దె దిగాల్సి వచ్చింది. జెన్–జెడ్ ఆందోళనలు నేపాల్‌కే పరిమితం కాలేదు. ఇండొనేసియా మొదలుకుని మడగాస్కర్, బల్గేరియా మీదుగా పెరు, మెక్సికో దాకా విస్తరించాయి.

హెచ్ హాంకాంగ్ అగ్ని ప్రమాదం

అగ్నిగోళంలా మండిపోతున్న ఆకాశహర్మ్యం. దానికేసి వేలెత్తి చూపుతూ, తన భార్య అందులో చిక్కుబడిందంటూ విలపిస్తున్న వృద్ధుని ఫొటో. ఇటీవల ఆన్‌లైన్‌లో వారాల తరబడి వైరల్‌గా మారిన చిత్రమిది. అందుకు కారణమైన హాంకాంగ్‌లోని వాంగ్‌ఫుక్ అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్ అగ్నిప్రమాదం 160 మందిని పొట్టనపెట్టుకుంది. 40 గంటలకు పైగా శ్రమిస్తేనే గానీ మంటలు అదుపులోకి రాలేదు.

ఐ ఇజ్రాయెల్ వర్సెస్ ఇరాన్

12 రోజుల యుద్ధంగా చరిత్ర పుటల్లో నిలిచిపోయిన ఈ పోరు ఇరాన్‌ను కోలుకోలేని దెబ్బ తీసింది. అమెరికా దన్నుతో ఇజ్రాయెల్ జరిపిన వైమానిక, క్షిపణి దాడులు ఇరాన్ సైనిక వ్యవస్థలతో పాటు అణు వ్యవస్థలనూ తీవ్రంగా నష్టపరిచాయి. ఇరాన్‌పై బంకర్ బస్టర్ బాంబులేసి అమెరికా యుద్ధజ్వాలల్లో చలికాచుకుంది. తర్వాత తీరిగ్గా తానే సంధి చేసి జబ్బలు చరుచుకుంది.

జె జగ్‌దీప్ ధన్‌ఖడ్

మరో రెండేళ్ల పదవీకాలం ఉండగానే ఉపరాష్ట్రపతి పదవికి హఠాత్తుగా రాజీనామా చేసి వార్తల్లో వ్యక్తిగా నిలిచారు ధన్‌ఖడ్. ఆరోగ్య కారణాలను చూపుతూ జూలై 21న తప్పుకున్నారు. రాజ్యసభ చైర్మన్‌గా సభలో చురుగ్గా వ్యవహరిస్తూ, అధికార పక్షానికి పెట్టని కోటగా నిలుస్తూ వచ్చిన ఆయన రాజీనామా సంచలనమే సృష్టించింది. ఇలా తప్పుకున్న తొలి ఉపరాష్ట్రపతి ఆయనే కావడం విశేషం. పలు అంశాలపై కేంద్రంతో ఆయనకు కొంతకాలంగా అంతరం పెరుగుతూ వచ్చిందంటారు. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ అభిశంసనకు రాజ్యసభలో విపక్షాలిచ్చిన నోటీసును ధన్‌ఖడ్ స్వీకరించడాన్ని ప్రభుత్వ పెద్దలు తప్పుబట్టడం రాజీనామాకు తక్షణ కారణంగా నిలిచిందని అంటారు.

ఎల్ లౌరే దోపిడీ

ఈ శతాబ్దంలోనే అతి పెద్ద దోపిడీగా సంచలనం సృష్టించింది. పారిస్‌లోని లౌరే ఆర్ట్స్ గ్యాలరీలోకి అక్టోబర్ 19న ఆదివారం వేళ నలుగురు దోపిడీ దొంగలు చొరబడ్డారు. అత్యంత విలువైన, చారిత్రక ప్రాధాన్యమున్న 8 అమూల్య ఆభరణాలను కాజేశారు. వాటి విలువ ఏకంగా 10 కోట్ల డాలర్లుగా తేలింది. ఇంతటి దోపిడీని దొంగలు కేవలం ఏడంటే 7 నిమిషాల్లో పని ముగించి జారుకోవడం విశేషం.

ఎం మోదీ

2025లో ప్రధాని నరేంద్ర మోదీ ప్రభ మరింత పెరిగింది. నిజానికి గతేడాది జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ సొంతంగా మెజారిటీని నిలబెట్టుకోకపోవడంతో సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాల్సి వచ్చింది. జేడీ (యూ) వంటి పార్టీల మద్దతు కీలకంగా మారడంతో మోదీకి ఇక కష్టకాలమేనన్న అంచనాలూ వెలువడ్డాయి. కానీ కీలకమైన ఢిల్లీ, బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘనవిజయాలతో ఆయన గ్రాఫ్ మరింత పెరిగింది. అంతర్జాతీయ వేదికలపైనా మోదీ పేరుప్రఖ్యాతులు మరింతగా పెరిగాయి. జీ7తో పాటు ఏ శిఖరాగ్ర సదస్సులోనైనా ఆయనే ప్రధాన ఆకర్షణగా మారుతున్న పరిస్థితి!

ఎన్ నెట్‌ఫ్లిక్స్-వార్నర్ బ్రదర్స్ డీల్

ప్రపంచవ్యాప్తంగా వినోదపు తీరుతెన్నులనే సమూలంగా మార్చేయగల పరిణామంగా అంతా పేర్కొంటున్న ఒప్పందమిది. వార్నర్ బ్రదర్స్ టీవీ స్టూడియోలతో పాటు కీలకమైన స్ట్రీమింగ్ విభాగాన్ని నెట్‌ఫ్లిక్స్ ఏకంగా 6.47 లక్షల కోట్ల రూపాయలకు కొనుగోలు చేసింది! హ్యారీపోటర్, సూపర్‌మ్యాన్, బ్యాట్‌మ్యాన్, గేమ్ ఆఫ్ థ్రోన్స్ వంటి బ్లాక్‌బస్టర్ మూవీ సిరీస్‌లతో పాటు స్కూబీ డూ, టామ్ అండ్ జెర్రీ కామిక్స్, హెచ్‌బీఓ మాక్స్ ఓటీటీ ప్లాట్‌ఫాం, డిస్కవరీ చానల్ వంటివన్నీ వార్నర్ నుంచి నెట్‌ఫ్లిక్స్ సొంతమవుతాయి. ఈ దెబ్బకు చాలా దేశాల్లో సినిమా థియేటర్లు మూతబడటం ఖాయమన్న అంచనాలున్నాయి.

ఓ ఆపరేషన్ సిందూర్

మే 7 తెల్లవారుజాము. బైసారన్ లోయలో 26 మంది అమాయక పర్యాటకులను పొట్టన పెట్టుకున్నందుకు ప్రతీకారంగా మన సైన్యం కొట్టిన దెబ్బకు దాయాది గింగిరాలు తిరిగిన రోజు. ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసి వందలాది ముష్కరులను హతమార్చి భరతమాతకు రక్తసిందూరం దిద్దిన రోజు. సరిహద్దుల వెంబడి చిన్నాచితకా దాడులతో ఒకట్రెండు రోజులు ప్రతిఘటిస్తున్నట్టు నటించినా, మన దెబ్బకు కీలక వైమానిక స్థావరాలన్నీ వరుసబెట్టి ధ్వంసం కావడంతో మూడో నాటికే పాక్ కాళ్లబేరానికి వచ్చి సంధి చేసుకుంది.

పి పహల్గాం ఉగ్ర దాడి

ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని పహల్గాం ప్రాంతం అమాయక పర్యాటకుల రక్తంతో ఎరుపెక్కింది. పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు విచక్షణారహితంగా జరిపిన కాల్పుల్లో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. ప్రధానంగా హిందువులనే లక్ష్యం చేసుకుంటూ ఉన్మాదులు హత్యాకాండకు తెగబడ్డారు. వారిని పేర్లడిగి మరీ కాల్చి చంపారు. దేశమంతటినీ ఆగ్రహావేశాలకు లోను చేసిన ఈ దారుణం ఆపరేషన్ సిందూర్‌కు దారితీసింది.

క్యూ క్వైట్, పిగ్గీ!

మహిళా జర్నలిస్టులను అవమానించే దుర్లక్షణం ట్రంప్‌ను ఓ పట్టాన వదిలేలా లేదు. ఎప్‌స్టీన్ వివాదానికి సంబంధించి ప్రశ్నించిన బ్లూంబర్గ్ న్యూస్ జర్నలిస్టు కేథరిన్ లూసీపై ఆయన దారుణంగా నోరు పారేసుకున్నారు. అదే అంశంపై ఆమె రెట్టించడంతో ఉక్రోషానికి లోనై 'క్వైట్, క్వైట్, పిగ్గీ!'అంటూ అవమానకర పదజాలం వాడుతూ అరుపులకు దిగారు. సదరు వీడియోను మిలియన్ల మంది వీక్షించారు. ట్రంప్ తీరును అంతా తీవ్రంగా ఆక్షేపించారు. 'క్వైట్, పిగ్గీ' హాష్‌ట్యాగ్‌తో నెటిజన్లు హోరెత్తించారు. ట్రంప్‌ను గేలి చేస్తూ దీనిపై మీమ్‌లూ ఇంటర్నెట్‌ను ముంచెత్తాయి.

ఆర్ రాహుల్‌గాంధీ

కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీకి 2025 కష్టకాలంగానే సాగింది. విపక్ష నేత పదవికి న్యాయం చేయడంలో ఆయన విఫలమవుతున్నారన్న అభిప్రాయాలు నానాటికీ విస్తరిస్తున్నాయి. ఢిల్లీతో పాటు బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ మరీ సోదిలో కూడా లేకుండాపోవడం రాహుల్ నాయకత్వ సామర్థ్యంపై అనుమానాలకు తావిచ్చింది. వయనాడ్ నుంచి లోక్‌సభకు ఎన్నికైన ఆయన సోదరి ప్రియాంకా పార్టీలో ఇక మరింత 'క్రియాశీలక' పాత్ర పోషించాల్సిన సమయం వచ్చిందని పలువురు కాంగ్రెస్ నేతలే అభిప్రాయపడుతున్న పరిస్థితి!

ఎస్ సెంగర్ అత్యాచార కేసు తీర్పు

సంచలనం సృష్టించిన ఉన్నావ్ రేప్ కేసులో ప్రధాన నిందితుడైన బీజేపీ మాజీ ఎమ్మెల్యే కుల్దీప్‌సింగ్ సెంగర్ తాజాగా మరోసారి పతాక శీర్షికల్లోకి ఎక్కాడు. అతని జీవితఖైదును సస్పెండ్ చేస్తూ ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై సుప్రీంకోర్టు స్టే విధించింది. ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి తనపై అత్యాచారానికి ఒడిగట్టడమే గాక న్యాయ పోరాటానికి దిగిన తన తండ్రిని కూడా చంపించిన సెంగర్‌కు ఉరిశిక్ష పడే దాకా వదిలేది లేదని బాధితురాలు అన్నారు.

ఎక్స్ షీ జిన్‌పింగ్

చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ఈ ఏడాది చాలారకాలుగా వార్తల్లో వ్యక్తిగా నిలిచారు. ట్రంప్ టారిఫ్‌లకు బెదరకుండా అమెరికాపై అంతకుమించిన స్థాయిలో టారిఫ్‌లు బాదారు. ఎన్నడూ లేనట్టుగా మోదీతో సాన్నిహిత్యం పెంచుకుని భారత్‌నూ ఆకట్టుకున్నారు. వారిద్దరూ కలిసి రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో నవ్వులు చిందిస్తున్న ఫొటో అయితే ట్రంప్ గుండెల్లో రైళ్లు పరుగెత్తించింది.

వై యమున ప్రక్షాళన

నానాటికీ కాలుష్య కాసారంగా మారుతున్న యమునా నదిని తిరిగి పరిశుభ్రంగా మార్చేందుకు కేంద్రంతో పాటు ఢిల్లీ ప్రభుత్వం నడుం బిగించింది. ఇందుకోసం ఏకంగా రూ.57 వేల కోట్లతో మాస్టర్ ప్లానే ప్రకటించింది. దేశ రాజధానిలో మురుగునీటి శుద్ధి సామర్థ్యం పెంపు కోసం 9 ప్రాజెక్టులను తెరపైకి తెచ్చింది. ఢిల్లీ పరిధిలోని కేవలం 22 కిలోమీటర్ల నిడివే యమున కాలుష్యంలో ఏకంగా 80 శాతానికి కారణంగా మారుతోంది!

జెడ్ జొహ్రాన్ మమ్దానీ

ఒక మేయర్ ఎన్నికకు ఏకంగా అమెరికా అధ్యక్ష ఎన్నికల కంటే కూడా క్రేజ్ వచ్చిన సందర్భం బహుశా ఇదొక్కటేనేమో! న్యూయార్క్ మేయర్‌గా 34 ఏళ్ల ముస్లిం విద్యాధికుడు జొహ్రాన్ మమ్దానీ ఎన్నిక పలు రకాలుగా చరిత్రలో చిరస్మరణీయ ఘట్టంగా నిలిచింది. ఆయన్ను ఓడించేందుకు ట్రంప్ అపార శక్తియుక్తులన్నీ వినియోగించినా లాభం లేకపోయింది. మమ్దానీ ప్రఖ్యాత భారతీయ దర్శకురాలు మీరా నాయర్ కుమారుడు.

టి టారిఫ్‌లు

ఈ ఏడాదంతా దేశదేశాలను వణికించిన పదమిది. ట్రంప్ ఎడాపెడా పెంచిన టారిఫ్‌ల దెబ్బకు ప్రపంచ దేశాలన్నీ తొలుత బెంబేలెత్తిపోయాయి. కానీ చైనా ప్రతీకార టారిఫ్‌ల దెబ్బకు ట్రంపే చివరికి కాళ్లబేరానికి రావాల్సి వచ్చింది. తర్వాత ఒక్కొక్క దేశంపైనా టారిఫ్‌లను ఇష్టానికి పెంచుతూ, తగ్గిస్తూ తన స్థాయినీ, అమెరికా స్థాయినీ పలుచన చేసుకున్నారాయన. భారత్‌పైనా ఒక దశలో 50 శాతం దాకా భారీ టారిఫ్‌లు విధించినా, వాటిని వెనక్కు తీసుకుని స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదుర్చుకునే పనిలో పడ్డారు.

యు ఉక్రెయిన్ శాంతి చర్చలు

ప్రపంచానికి ఈ ఏడాది కాస్త ఉపశమనం ఇచ్చిన ఉదంతమిది. మూడున్నరేళ్లపై చిలుకు యుద్ధానికి తెరదించేందుకు రష్యా సుముఖత వెలిబుచ్చడంతో ఇరు దేశాలతో అమెరికా అత్యున్నత స్థాయిలో శాంతి చర్చలు జరుపుతోంది. ఈ శాంతి వీచికల కారణంగా ఉక్రెయిన్‌పై రష్యా దాడుల ధాటి బాగా తగ్గింది.

వి వెనెజులా ధిక్కారం

వెనెజులాలోని అపార చమురు నిల్వలపై కన్నేసిన తెంపరి ట్రంప్, వాటిని సొంతం చేసుకునేందుకు అవసరమైతే ఆ దేశంపై యుద్ధానికి వెనకాడబోనని ప్రకటించి ప్రపంచానికి షాకిచ్చారు. ఆ దేశపు చమురు నౌకలను నానా సాకులతో దిగ్బంధిస్తూ, పేల్చేస్తూ కల్లోలం సృష్టిస్తున్నారు. ఏదేమైనా అమెరికాకు తలొగ్గేదే లేదని అధ్యక్షుడు మదురో ధిక్కార స్వరం వినిపించడంతో ట్రంప్ నోట్లో పచ్చి వెలక్కాయ పడింది.

డబ్ల్యూ వక్ఫ్ సవరణ చట్టం

మోదీ సర్కారు తీసుకొచ్చిన వక్ఫ్ సవరణ చట్టం–2025ను వివాదాలు చుట్టుముట్టాయి. వక్ఫ్ ఆస్తులపై కర్రపెత్తనమే దీని లక్ష్యమని ముస్లిం బోర్డులు, సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఈ చట్టాన్ని వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టులో పుంఖానుపుంఖాలుగా పిటిషన్లు దాఖలయ్యాయి. కనీసం ఐదేళ్లుగా ఇస్లాంను ఆచరిస్తున్నవారు మాత్రమే వక్ఫ్ (దానం) ఇవ్వొచ్చు, సెంట్రల్ వక్ఫ్ కౌన్సిళ్లలో ఇద్దరు ముస్లిమేతర సభ్యుల వంటి నిబంధనలన్నీ వక్ఫ్ ఆస్తుల స్వాధీనం కోసం పెట్టినవేనని దుయ్యబడుతున్నాయి. సుప్రీంకోర్టు కొన్ని నిబంధనలను తాత్కాలికంగా పక్కన పెట్టగా మరికొన్నింటిపై పిటిషనర్ల అభ్యంతరాలను తోసిపుచ్చింది. ఈ నేపథ్యంలో వక్ఫ్ కేసులో తుది తీర్పు ఎలా ఉంటుందన్నది ఆసక్తికరంగా మారింది.

– సాక్షి, నేషనల్ డెస్క్

బంగ్లాదేశ్ మాజీ ప్రధాని జియా అస్తమయం

- తీవ్ర అనారోగ్యంతో ఢాకా ఆస్పత్రిలో కన్నుమూసిన బీఎన్పీ అధినేత్రి
- పదేళ్లపాటు దేశాన్ని పరిపాలించిన నేత
- దేశ తొలి మహిళా ప్రధానిగా రికార్డ్

ఢాకా/న్యూఢిల్లీ/బీజింగ్: మూడుసార్లు ప్రధానమంత్రి పీఠం కూర్చుని దశాబ్దకాలంపాటు బంగ్లాదేశ్‌ను పరిపాలించిన దిగ్గజ నాయకురాలు, బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ(బీఎన్పీ) అధినేత్రి ఖలీదా జియా కన్నుమూశారు. మంగళవారం ఉదయం 6 గంటల సమయంలో ఢాకాలోని ఎవర్‌కేర్ ఆస్పత్రిలో ఆమె తుదిశ్వాస విడిచారని బీఎన్పీ ప్రధాన కార్యదర్శి మిర్జా ఫఖ్రుల్ ఇస్లాం ఆలంగిర్ చెప్పారు. 80 ఏళ్ల జియాను వృద్ధాప్య సమస్యలతోపాటు పలు దీర్ఘకాలిక వ్యాధులు కుంగదీశాయి. ఛాతిలో ఇన్ఫెక్షన్ రావడంతో తొలుత నవంబర్ 23వ తేదీన ఆమెను ఎవర్‌కేర్ ఆస్పత్రిలో చేర్పించారు. నవంబర్ 27వ తేదీన ఆమె ఆరోగ్య పరిస్థితి విషమించడంతో వెంటనే కరోనరీ కేర్ యూనిట్(సీసీయూ)లో చేర్పించి ప్రత్యేక వైద్యం ఆరంభించారు. కాలేయం, మూత్రపిండాలు, హృద్రోగ సమస్యలు, అత్యధిక రక్తపోటు, మధుమేహం, కీళ్లనొప్పులు, ఊపిరితిత్తుల్లో ఇన్ఫెక్షన్ ఇలా పలు సమస్యలు చుట్టుముట్టంతో ఆమె ఆరోగ్యం దారుణంగా క్షీణించింది. చివరిసారిగా ఆమె నవంబర్ 21వ తేదీన ఢాకా కంటోన్మెంట్‌లోని సాయుధబలగాల కార్యక్రమంలో బహిరంగంగా కనిపించారు. జియా చనిపోయినప్పుడు ఆమె పక్కనే జియా కుమారుడు తారిఖ్ రెహ్మాన్, కోడలు జుబైదా, మనవరాలు జైమా ఉన్నారు.

భర్త సమాధి పక్కనే ఖననం..

పాకిస్తాన్ నుంచి బంగ్లాదేశ్ విమోచన కోసం పోరాడిన మాజీ బంగ్లా అధ్యక్షుడు, బీఎన్పీ వ్యవస్థాపకుడు జియాఉర్ రెహ్మాన్ సమాధి పక్కనే జియా పార్థివదేహాన్ని ఖననంచేయనున్నారు. ఢాకాలోని షేర్–ఇ–బంగ్లా నగర్‌లోని జియా ఉద్యాన్‌లోని రెహ్మాన్ సమాధి వద్దే అధికార లాంఛనాలతో ఖనన క్రతువును పూర్తిచేయాలని ముహమ్మద్ యూనుస్ సారథ్యంలోని బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం నిర్ణయించింది. జియా మృతి నేపథ్యంలో దేశంలో మూడ్రోజులపాటు సంతాప దినాలను, అంత్యక్రియల ప్రార్థనల కోసం అదనంగా మరోరోజు సాధారణ సెలవును ప్రభుత్వం ప్రకటించింది. అంత్యక్రియల కార్యక్రమంలో భారత్ తరఫున విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ పాల్గొననున్నారు.

పూడ్చలేని లోటుగా అభివర్ణించిన హసీనా

వైరి పార్టీ అవామీ లీగ్ సారథి షేక్ హసీనా సైతం జియా మరణంపై స్పందించారు. ''బంగ్లాదేశ్ తొలి మహిళా ప్రధానిగా మాత్రమే కాదు సంక్షుభిత బంగ్లాలో సమస్యల పరిష్కారానికి జియా ఎంతగానో కృషిచేశారు. దేశానికి ఆమె చేసిన సేవ ఎన్నదగింది. బంగ్లాదేశ్ రాజకీయాల్లో ఆమె లేని లోటును ఎవరూ పూడ్చలేరు''అని హసీనా తన సంతాప సందేశంలో పేర్కొన్నారు. దేశ ప్రజాస్వామ్య మజిలీలో జియా ఒక రక్షకురాలిగా నిలబడ్డారు. జియా మరణంతో బంగ్లాదేశ చరిత్రలో ఒక శకం ముగిసినట్లయింది అని బంగ్లా తాత్కాలిక ప్రభుత్వ ప్రధాన సలహాదారు మొహమ్మద్ యూనుస్ జాతినుద్దేశించి ప్రసంగించారు. జియా మరణంతో ప్రపంచదేశాధినేతల నుంచి సంతాపాలు వెల్లువెత్తాయి.

దిగ్భ్రాంతి వ్యక్తంచేసిన ప్రధాని మోదీ

ఖలీదా జియా మరణంపై భారత ప్రధాని మోదీ దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. ఆమె కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తంచేశారు.

వివాదాలు, ప్రశంసలమయం

జియా వ్యక్తిగత, రాజకీయ ప్రస్థానం ఆద్యంతం ఆసక్తికరంగా, వివాదాస్పద నిర్ణయాలు, పాలన, ప్రశంసలతో సాగింది. భారత్‌కు స్వాతంత్ర్యం రావడానికి సరిగ్గా ఏడాది ముందు అంటే అవిభాజ్య భారతదేశంలో 1946 ఆగస్ట్ 15న నాటి బెంగాల్‌లోని దినాజ్‌పూర్ జిల్లాలో జియా జన్మించారు. తండ్రి ఇస్కందర్ మజుందార్, తల్లి తయ్యబా జల్పాయ్‌గురిలో టీ వ్యాపారం చేసేవారు. తర్వాత వీళ్ల కుటుంబం తూర్పు పాకిస్తాన్‌వైపు వలసవెళ్లింది. అంతకుముందు ఈమె సురేంద్రనాథ్ కాలేజీలో చదువుకున్నారు. ఒకప్పటి పాకిస్తాన్ సైనిక జనరల్ జియాఉర్ రెహ్మాన్‌ను 1960లో పెళ్లాడారు. 1978లో రెహ్మాన్ బీఎన్పీ పార్టీని స్థాపించాక తొలిసారిగా ఈమె గురించి అప్పట్లో వార్తలొచ్చాయి. 1981 మే 30న నాటి సైన్యంలోని ఒక వర్గం రెహ్మాన్‌ను హత్యచేయడంతో 35 ఏళ్ల వయసులో భర్తను కోల్పోవడంతో పార్టీ బాధ్యతలు ఈమె మోయాల్సి వచ్చింది. 1984 మేలో పార్టీ ఉపాధ్యక్ష బాధ్యతలు స్వీకరించారు. 1982లో నాటి ఆర్మీ చీఫ్ జనరల్ హెచ్‌ఎం ఎర్షాద్ తిరుగుబాటులేవదీసి అధికారాన్ని కైవసం చేసుకోవడంతో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాలంటూ ఈమె పెద్ద ఉద్యమంలేవదీశారు. దీంతో జాతీయస్థాయి నేతగా అవతరించారు. 1991లో చీఫ్ జస్టిస్ షహాబుద్దీన్ అహ్మద్ సారథ్యంలోని తాత్కాలిక ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించగా బీఎన్పీ పార్టీ ఘనవిజయం సాధించింది. దీంతో తొలి మహిళా ప్రధానిగా ఈమె బాధ్యతలు స్వీకరించి రికార్డ్ సృష్టించారు. పాకిస్తాన్‌లో బెనజీర్ భుట్టో తర్వాత ఒక ఇస్లామిక్ దేశానికి ప్రధాని అయిన రెండో మహిళగానూ జియా చరిత్ర సృష్టించారు. 1996 ఎన్నికల్లోనూ జియా పార్టీ గెలిచినా షేక్‌హసీనా సారథ్యంలోని ఆవామీ లీగ్ చేసిన ఉద్యమాలతో కేవలం 12 రోజుల్లో జియా అధికారాన్ని కోల్పోయారు. అప్పుడే ఈమె తొలిసారిగా దేశంలో తాత్కాలిక ప్రభుత్వ విధానం తెచ్చారు. 2001లోనూ అధికారంలోకి వచ్చారు. 2006లో గద్దె దిగి తాత్కాలిక సర్కార్‌కు పగ్గాలు అప్పజెప్పారు. ఏడాదికే ఆమెపై అవినీతి ఆరోపణలు చేసి తర్వాతి ప్రభుత్వం జియాను అరెస్ట్‌చేసింది. 'జియా అనాథల ట్రస్ట్'కేసులో జియాకు 2018 ఫిబ్రవరిలో ఐదేళ్ల జైలుశిక్ష పడింది. 2024లో హసీనా అధికారంలోకి రాగానే జియాకు క్షమాభిక్ష ప్రసాదించడంతో జైలు నుంచి విడుదలయ్యారు.

ఇకపై వాదనలకు 'టైం' లిమిట్!

- గంటల తరబడి వాదనలకు ఫుల్‌స్టాప్
- కోర్టు సమయం ఆదా, వేగవంతమైన న్యాయమే లక్ష్యం
- సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ ఆదేశాలతో సర్క్యులర్

సాక్షి, న్యూఢిల్లీ: దేశ అత్యున్నత న్యాయస్థానం మరో కీలక సంస్కరణకు శ్రీకారం చుట్టింది. కోర్టుల్లో కేసుల విచారణ సమయంలో న్యాయవాదులు గంటల తరబడి వాదనలు వినిపించే సంప్రదాయానికి స్వస్తి పలకనుంది. కోర్టు విలువైన సమయాన్ని ఆదా చేయడంతో పాటు, సామాన్యుడికి సత్వర న్యాయం అందించే దిశగా సుప్రీంకోర్టు సరికొత్త విధానాన్ని (ఎస్ఓపీ) అమల్లోకి తెచ్చింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఆదేశాల మేరకు కీలక సర్క్యులర్ జారీ అయింది. దీని ప్రకారం.. ఇకపై న్యాయవాదులు తమ వాదనలను నిర్ణీత సమయంలోపే ముగించాల్సి ఉంటుంది. ముందస్తు ప్రణాళిక వల్ల రోజుకు ఎక్కువ కేసులను విచారించే వీలుంటుందని, తద్వారా పెండింగ్ భారం తగ్గి సత్వర న్యాయం సాధ్యమవుతుందని సుప్రీంకోర్టు భావిస్తోంది. కొత్త నిబంధనలు ఇవే..

1. ముందుగానే టైం చెప్పాలి:
కేసు విచారణకు హాజరయ్యే సీనియర్ న్యాయవాదులు తాము వాదనలు వినిపించడానికి ఎంత సమయం తీసుకుంటారో ముందే స్పష్టం చేయాలి. విచారణ తేదీకి కనీసం ఒక రోజు ముందుగా సుప్రీంకోర్టు ఆన్‌లైన్ అప్పియరెన్స్ పోర్టల్ ద్వారా ఈ వివరాలను నమోదు చేయాలి.

2. ఐదు పేజీల నోట్స్ తప్పనిసరి:
కేవలం మౌఖిక వాదనలే కాకుండా.. విచారణకు మూడు రోజుల ముందే న్యాయవాదులు తమ వాదనలకు సంబంధించిన సంక్షిప్త లిఖితపూర్వక నోట్స్ సమర్పించాలి. ఇది ఐదు పేజీలకు మించకూడదు. అడ్వకేట్ ఆన్ రికార్డ్ ద్వారా గానీ, నోడల్ కౌన్సిల్ ద్వారా గానీ వీటిని ఫైల్ చేయాలి. అలాగే ప్రతివాదులకు కూడా ఈ కాపీని అందజేయాలి.

3. గడువులోపే ముగించాలి:
తాము ముందుగా నిర్ణయించుకున్న లేదా కోర్టు కేటాయించిన సమయంలోపే లాయర్లు తమ వాదనలను కచ్చితంగా ముగించాలి. అనవసర సాగదీతకు తావివ్వకుండా చూడాలి.

కాటేసిన కలుషిత నీరు

ముగ్గురు మృతి
- వంద మందికిపైగా ఆస్పత్రిపాలు
- ఇండోర్‌లోని భగీరథ్‌పురాలో ఘటన

ఇండోర్(ఎంపీ): మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లోని భగీరథ్‌పురాలో నల్లా కనెక్షన్ ద్వారా ఇళ్లకు సరఫరా అయిన కలుషిత నీటిని తాగిన ఉదంతంలో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. వంద మందికిపైగా ఆస్పత్రిపాలయ్యారు. డిసెంబర్ 25వ తేదీన ఈ ప్రాంతంలో సరఫరా అయిన మున్సిపల్ నీరు కలుషితం కావడంతో డయేరియా సోకి పెద్ద సంఖ్యలో జనం అస్వస్థులయ్యారని తెలుస్తోంది. దీంతో రంగంలోకి దిగిన ఆరోగ్యవిభాగ సిబ్బంది 2,703 నివాసాల్లోని దాదాపు 12,000 మంది స్థానికులకు వైద్య పరీక్షలు చేశారని చీఫ్ మెడికల్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ మాధవ్ ప్రసాద్ హసానీ చెప్పారు. మధ్యస్థాయి రోగ లక్షణాలతో ఇబ్బంది పడుతున్న 1,146 మందికి వెంటనే చికిత్సనందించారు. 111 మంది వేర్వేరు ఆస్పత్రుల్లో చేరారని, ఆరోగ్యం మెరుగుపడటంతో 18 మంది డిశ్చార్జ్ అయ్యారని అధికారులు వెల్లడించారు. బాధితులందరికీ ప్రభుత్వ ఖర్చులతో వైద్యసాయం అందిస్తామని ఇండోర్ మేయర్ పుష్యామిత్ర భార్గవ హామీ ఇచ్చారు. నర్మదా నదీజలాలను శుద్ధి చేసి నల్లా కనెక్షన్ ద్వారా ఈ ప్రాంతానికి మంచినీటిని సరఫరా చేస్తున్నామని, ఘటనపై సమగ్ర దర్యాప్తు జరుగుతోందని, శాంపిళ్లను సేకరించారని ఆయన చెప్పారు. ఇండోర్‌కు 80 కిలోమీటర్ల దూరంలోని ఖర్గోన్ జిల్లాలోని జలూద్ నుంచి పైప్‌లైన్ ద్వారా నర్మదా నదీజలాలను నగరానికి సరఫరాచేస్తున్నారు.

2 వారాల్లో 3వ హత్య

బంగ్లాదేశ్‌లో ప్రాణాలు కోల్పోయిన మరో హిందువు

ఢాకా: మొహమ్మద్ యూనుస్ సారథ్యంలోని తాత్కాలిక ప్రభుత్వ ఏలుబడిలో హిందువులకు రక్షణ కరువైందన్న వాదనలకు మరింత బలం చేకూరేలా మరో హిందువు హత్యోదంతం తాజాగా వెలుగుచూసింది. సోమవారం సాయంత్రం 6.30 గంటలకు మెమిన్‌సింగ్ జిల్లాలోని మెహ్రాబారీ ప్రాంతంలోని సుల్తానా స్వెట్టర్స్ లిమిటెడ్ వస్త్ర పరిశ్రమ వద్ద సెక్యూరిటీ గార్డ్‌గా పనిచేసే 42 ఏళ్ల బజేంద్ర బిశ్వాస్ హత్యకు గురయ్యారు. తోటి సెక్యూరిటీ గార్డ్ అయిన 29 ఏళ్ల నోమన్ మియా తన సర్వీస్ షాట్‌గన్‌తో కాల్చిచంపాడు. అయితే ఉద్దేశపూర్వకంగా అతడిని హత్యచేయలేదని మియా చెప్పారు. ''పిచ్చాపాటీ మాట్లాడుకుంటూ సరదాగా గన్‌ను బిశ్వాస్ వైపు గురిపెట్టా. వేలు పొరపాటున ట్రిగ్గర్‌కు తగిలి గన్ పేలింది. దీంతో బుల్లెట్ గాయంతో అతడు కూలబడితే వెంటనే భలూకా ఉపజిల్లా ఆస్పత్రిలో చేర్పించాం''అని మియా వివరించారు. అయితే విషయం తెల్సి పోలీసులు వెంటనే మియాను అరెస్ట్‌చేశారు. ఉద్దేశపూర్వకంగానే హత్యచేశాడని విపక్ష పార్టీలు, హిందూ సంఘాలు ఆరోపిస్తున్నాయి. షేక్ హసీనా ప్రధాని పదవి కోల్పోయి దేశాన్ని వీడాక బంగ్లాదేశ్‌లో మైనారిటీ హిందువులపై దాడులు ఎక్కువయ్యాయి. దైవదూషణ ఆరోపణలపై డిసెంబర్ 18న ఫ్యాక్టరీ కార్మికుడైన హిందువు దీపూ చంద్రదాస్‌ను స్థానికులు కొట్టి చంపారు. బెదిరింపులకు పాల్పడుతున్నాడంటూ అమృత్ మొండల్ అనే మరో హిందువునూ చంపేశారు.

సాక్షి
గుంటూరు
బుధవారం । 31 । డిసెంబర్ । 2025

గవర్నర్‌ను కలిసిన కలెక్టర్

బాపట్ల: గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను మంగళవారం బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. వ్యక్తిగత పర్యటన నిమిత్తం గవర్నర్ పాండురంగపురం విచ్చేశారు.



సాగర్ నీటిమట్టం వివరాలు

విజయపురిసౌత్: నాగార్జునసాగర్ జలాశయ నీటి మట్టం మంగళవారం 563.10 అడుగులకు చేరింది. శ్రీశైలం నుంచి సాగర్‌కి 19,622 క్యూసెక్కులు వచ్చి చేరుతోంది.



నిమ్మకాయల ధరలు

తెనాలి: తెనాలి మార్కెట్ యార్డులో మంగళవారం క్వింటా నిమ్మకాయలు కనిష్ట ధర రూ.1200, గరిష్ట ధర రూ.2800, మోడల్ ధర రూ.1700 వరకు పలికింది.

న్యూస్‌రీల్

సారస్ మస్కట్‌గా గుంటూరు మిర్చి

గుంటూరువెస్ట్: సారస్ (సేల్ ఆఫ్ ఆర్టికల్స్ ఆఫ్ రూరల్ ఆర్టిసన్స్ సొసైటీ) మస్కట్‌ను గుంటూరు జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా మంగళవారం కలెక్టరేట్‌లో విడుదల చేశారు. సారస్‌ను రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ సౌజన్యంతో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ నిర్వహిస్తోంది. గుంటూరు మిరపకు ప్రసిద్ధి కావడంతో 'మిరప కాయ'నే ఎంపిక చేసి మస్కట్‌ను రూపొందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్థానిక రెడ్డి కళాశాల ఎదుట ఉన్న స్థలంలో జనవరి 6 నుంచి 18 వరకు ప్రదర్శనశాలలు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా జాతీయస్థాయి సారస్ కార్యక్రమం జరుగుతుండడం విశేషమన్నారు. కార్యక్రమంలో డీఆర్వో షేక్ ఖాజావలి, తెనాలి సబ్ కలెక్టర్ సంజన సింహ, ఆర్డీఓ కె.శ్రీనివాసరావు, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ టి.విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రూ.8.20 కోట్ల విలువైన మద్యం కొనుగోలు

నెహ్రూనగర్ (గుంటూరు ఈస్ట్) : కొత్త ఏడాది వేడుకల సందర్భంగా డిసెంబర్ 31, జనవరి 1వ తేదీలలో అర్ధరాత్రి 1 గంట వరకు మద్యం అమ్మకాలు జరిపేందుకు ప్రభుత్వం అనుమతులు ఇవ్వడంతో మందుబాబులు ఖుషీ ఖుషీ అవుతున్నారు. జిల్లాలో మంగళవారం రాత్రి మద్యం డిపోల నుంచి రూ.8.20 కోట్ల విలువైన మద్యం కేసులను వైన్ షాపు, బార్,రెస్టారెంట్ నిర్వాహకులు కొనుగోలు చేశారు. ఈ మొత్తం 31వ తేదీ రాత్రికి మరింత పెరిగే అవకాశం ఉందని సమాచారం. మరో పక్క ఎక్సైజ్ అధికారులు ప్రత్యేకంగా టార్గెట్లు ఇచ్చి మద్యం అమ్మకాలు జరిపిస్తున్నట్లు తెలుస్తోంది. ఇక ప్రైవేట్ వేడుకల నిర్వహణకు అనుమతులు కోరుతూ మంగళవారం రాత్రి వరకు గుంటూరు నగర పరిధిలో రెండు, మంగళగిరి పరిధిలో ఐదు దరఖాస్తులు వచ్చాయని ఎక్సైజ్ అధికారులు చెబుతున్నారు.

ఎరువుల దుకాణంలో ఆకస్మిక తనిఖీలు

6ఏ కేసు నమోదు..అమ్మకాలు నిలుపుదల

నకరికల్లు: ఎరువుల దుకాణాల్లో అమ్మకాలకు సంబంధించిన పత్రాలు లేకుంటే కేసులు నమోదు చేస్తామని ఏడీఏ పి.మురళీకృష్ణ హెచ్చరించారు. పల్నాడు జిల్లా నకరికల్లులోని మహిత ట్రేడర్స్‌లో మంగళవారం రాత్రి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. రికార్డులు తనిఖీ చేసి ఎరువుల నిల్వలు పరిశీలించారు. పూర్తిస్థాయిలో తనిఖీల అనంతరం ఆయన మాట్లాడుతూ లైసెన్స్‌కు ఫాం-ఓ జత చేయని కారణంగా రూ.14.09 లక్షల విలువ గల 54.8 మెట్రిక్ టన్నుల యూరియా, డీఏపీ, 15-15-15 ఎరువుల అమ్మకాలు నిలుపుదల చేశామన్నారు. అలాగే రూ.78,500 విలువ గల 7.85 మెట్రిక్ టన్నుల సింగిల్ సూపర్ ఫాస్పేట్ ఎరువులను సీజ్ చేసి 6-ఏ కేసు నమోదు చేశామన్నారు. అనంతరం చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు. ఆయన వెంట కమిషనరేట్ ఏఓ కె.వెంకటరావు, స్థానిక ఏఓ కె.దేవదాసు, సిబ్బంది ఉన్నారు.

తిరుపతికి 10 టన్నుల కూరగాయల వితరణ



రామవరప్పాడు: తిరుమల తిరుపతి దేవస్థాన నిత్య అన్నదాన ట్రస్టుకు నిడమానూరులోని ఢిల్లీ పబ్లిక్‌స్కూల్ యాజమాన్యం 10 టన్నుల కూరగాయలను మంగళవారం పంపించింది. డీపీఎస్ ప్రొవైస్ చైర్మన్ పరిమి నరేంద్రబాబు, డైరెక్టర్ సునంద జెండా ఊపి కూరగాయల లారీని ప్రారంభించారు. ఈ సందర్భంగా నరేంద్రబాబు మాట్లాడుతూ కీర్తిశేషులు మండవ కుటుంబరావు స్ఫూర్తితో ఏటా ముక్కోటి ఏకాదశి నాడు తిరుమలలో నిత్యాన్నదాన కార్యక్రమాలకు తాము కూరగాయలు వితరణ చేస్తున్నామని తెలిపారు. పాఠశాల చైర్మన్ పరిమి పవన్ చందు, శ్వేత బింధు, డైరెక్టర్లు కడియాల ప్రవీణ్‌కుమార్, అకడమిక్ డైరెక్టర్ డేవిడ్ రాజు, ప్రిన్సిపాల్ భువనేశ్వరన్ పాల్గొన్నారు.

మంగళగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో క్యూలైన్‌లో వేచియున్న భక్తులు

ఉత్తరద్వార దర్శనంలో దర్శనమిస్తున్న శ్రీవారు

ముక్కోటి పోటెత్తిన భక్తకోటి

- ఉత్తర ద్వారాన వైకుంఠ నాధుడు
- కిటకిట లాడిన మంగళాద్రి
- స్వామివారిని దర్శించుకుని శంఖుతీర్థం స్వీకరించిన భక్తులు

మంగళగిరి టౌన్: ముక్కోటి ఏకాదశి సందర్భంగా మంగళాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి శ్రీదేవి భూదేవి సమేతంగా బంగారు గరుడ వాహనంపై భక్తులకు ఉత్తర ద్వార దర్శనం ఇచ్చారు. ఆలయానికి భక్తులు పోటెత్తారు. మంగళవారం తెల్లవారుజామున 4 గంటలకు ఉత్తర ద్వార దర్శనం ప్రారంభమైంది. సోమవారం రాత్రి జాగరణ ఉన్న భక్తులు మంగళవారం తెల్లవారుజామునే స్వామివారిని దర్శించుకున్నారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆలయ పరిసరాలు సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. దక్షిణ భారతదేశంలోనే ప్రసిద్ధి గాంచిన శ్రీదేవి భూదేవి సమేత నారసింహుని ఉత్తర ద్వారంలో స్వామివారిని దర్శించుకున్న భక్తులు భక్తి పారవశ్యంలో మునిగి తేలారు. సోమవారం రాత్రి బంగారు గరుడ వాహనంపై జగన్మోహిని అలంకారంలో గ్రామోత్సవంలో భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం ఆలయానికి చేరుకున్న స్వామివారికి ప్రత్యేక పూజలు, అలంకరణలతో తిరువంజనోత్సవం నిర్వహించారు. శ్రీదేవి భూదేవి సమేతుడై బంగారు గరుడ వాహనంపై మంగళవారం తెల్లవారుజామున ఉత్తర ద్వారంలో భక్తులకు దర్శనమిచ్చారు. సుమారు 30 వేల మందికి పైగా స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులు తరలివచ్చారు. మంగళవారం రాత్రి 10 గంటల వరకు భక్తుల తాకిడి తగ్గలేదు. పురాతన దక్షిణావృత శంఖుతో భక్తులకు అంతరాలయంలో తీర్థం అందజేశారు. తీర్థం స్వీకరించేందుకు భక్తులు బారులు తీరారు. ముక్కోటి సందర్భంగా స్వామివారిని ఉత్తర ద్వార దర్శనంలో పలువురు న్యాయమూర్తులు, న్యాయవాదులు, వివిధ రాజకీయపార్టీల నాయకులు, అధికారులు స్వామివారిని దర్శించుకుని శంఖుతీర్థం స్వీకరించారు.

అందరూ వీవీఐపీలే....

సామాన్య భక్తులకు ఎటువంటి ఆటంకాలు కలుగకుండా దర్శనం కల్పించడమే లక్ష్యమని చెప్పిన ఆలయ అధికారులు ఆ దిశగా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ముక్కోటి ఏకాదశి ఉత్సవానికి విచ్చేసిన భక్తులకు ఇబ్బందులు తప్పలేదు. తూర్పు ప్రధాన గోపురం ఎదురుగా వీవీఐపీలకు, వీఐపీలకు ప్రత్యేక లైన్లు ఏర్పాటు చేశారు. ఆ లైన్‌లోకి వెళ్లేందుకు సామాన్య భక్తులు సైతం ప్రయత్నించారు. ఎవరికి వారు తెలిసిన వారిని వీవీఐపీ ద్వారం నుంచి లోపలకు పంపించే క్రమంలో సామాన్య భక్తులకు, అధికారులకు మధ్య వాదనలు చోటుచేసుకున్నాయి. కొన్ని సందర్భాల్లో తోపులాటలు జరిగాయి. మహిళలకు, చిన్నారులకు, పోలీస్ అధికారులకు సైతం చిన్నపాటి గాయాలైన సందర్భాలు చోటుచేసుకున్నాయి. స్వామివారి ఉత్తర ద్వార దర్శనం చేసుకున్న భక్తులు క్యూలైన్లలో గంటల తరబడి నిలబడలేక, ఎంతసేపటికి క్యూలైన్ కదలకపోవడంతో శంఖుతీర్థం తీసుకోకుండానే నిరాశతో వెనుతిరిగారు.

గంటల తరబడి నిరీక్షణ

ఓ వైపు ఆన్‌లైన్ బుకింగ్‌పై అవగాహన కల్పించిన దేవస్థాన అధికారులు ఆ మేరకు వసతులు కల్పించడంలో విఫలమయ్యారు. ఆన్‌లైన్ భక్తులకు ప్రత్యేక క్యూలైన్ అని ప్రకటించిన అధికారులు ఆ దిశగా ఏర్పాట్లు చేయకపోవడంతో భక్తులు అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. ఎప్పుడూ లేని విధంగా ఆన్‌లైన్ బుకింగ్, ఆఫ్‌లైన్ బుకింగ్‌లో రూ.500 టికెట్ ధర పెట్టారు. రూ.500 టికెట్ కొనుగోలు చేసిన వారి కంటే దేవస్థాన, పోలీస్, రాజకీయపార్టీలకు చెందిన వారు ప్రత్యేక క్యూలైన్‌లో వెళ్లి దర్శనం చేసుకోవడం, గంటల తరబడి వీరు అక్కడే వేచి ఉంచడడంతో సామాన్య భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

భక్తులకు ప్రసాదాలు పంపిణీ...

ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని విచ్చేసిన భక్తులకు పలు స్వచ్ఛంద సంస్థలు ప్రసాదాలు పంపిణీ చేశాయి. మంగళగిరి సీకె హైస్కూల్ 1982–83 పదో తరగతి పూర్వవిద్యార్థులు బృందంగా ఏర్పడి రవ్వకేసరి, కట్టె పొంగలి ప్రసాదాలు భక్తులకు అందజేశారు. భగీరథ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో తాగునీరు, అన్నప్రసాదం పంపిణీ చేశారు. లక్ష వాటర్ ప్యాకెట్లను సిద్ధం చేసి భక్తులకు అందజేశారు.

రాజధాని రైతుల మెడపై కత్తి

మందడంలో చర్చనీయాంశంగా మారిన ఎన్-8 రహదారి

- రెండు లక్షల జనాభా లేని ప్రాంతంలో హడావుడిగా పెద్ద రోడ్డా ?
- గ్రామం చుట్టూ ఉన్న నాలుగు రోడ్లు పూర్తి చేసి, రహదారుల పక్కన ప్లాట్లు ఇవ్వాలంటున్న రాజధాని రైతులు
- ప్రభుత్వం తొందరపాటుతోనే గుండె పగిలి రాజధాని రైతు మృతి
- ఏమీ లేనిచోట మంత్రి, ఎమ్మెల్యేలు హడావుడి చేసి రైతులను ఒత్తిడికి గురిచేయడం ఏంటని ప్రశ్న



పసుపు గీత కనిపించే రోడ్డు ప్రస్తుతం గ్రామంలో ఇళ్లు తొలగిస్తున్న ఎన్-8 రహదారి

సాక్షి ప్రతినిధి, గుంటూరు, తాడికొండ: ప్రభుత్వ తొందరపాటు చర్య ఒక నిండు ప్రాణం తీసింది. మంత్రులు, ఎమ్మెల్యేల హడావుడి సీఆర్డీఏ అధికారుల ఒత్తిడి కారణంగా తుళ్లూరు మండలం మందడం గ్రామానికి చెందిన రైతు రామారావు గుండె పగిలి మృతి చెందిన విషయం తెలిసిందే. రెండు లక్షల జనాభా కూడా లేని ప్రాంతంలో ఈ హడావుడి ఏంటని రైతులు ప్రశ్నిస్తున్నారు. రైతుల ఇళ్ళు తొలగించి రోడ్డు వేయాలంటూ స్వయంగా మంత్రి నారాయణ, స్థానిక ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్ ఒత్తిడికి చేయడంపై ఆందోళనకు గురవుతున్నారు. గ్రామం చుట్టూ ఉన్న నాలుగు రోడ్లు పూర్తిచేసి రహదారుల పక్కన ప్లాట్లు అభివృద్ధి చేసి ఇస్తే బావుంటుందని రైతులు అభిప్రాయపడుతున్నారు. అలా కాకుండా ప్లాట్లు ఎక్కడ ఇస్తారో, ఏఏ వసతులు కల్పిస్తారో చెప్పకుండా పరిహారం గురించి చెప్పమని ఒత్తిడికి గురిచేయడం ఏంటని ప్రశ్నిస్తున్నారు.

ఇప్పటికిప్పుడు ఇంత పెద్ద రోడ్డు అవసరమా

రాజధాని అమరావతి పరిధిలో మందడం పెద్ద గ్రామం. ప్రస్తుత మాస్టర్ ప్లాన్‌లో ఈ గ్రామం చుట్టూ నాలుగు రోడ్లు వెళుతున్నాయి. ఉత్తరం వైపున ఈ–3 సీడ్ యాక్సెస్ రోడ్డు ఉంది. మధ్యలో ఈ–4 రోడ్డు ఉంది. తూర్పున ఎన్–7 రోడ్డు ఉంది. ఈ రెండు రోడ్లు గ్రామానికి ఆనుకునే ఉంటాయి. దక్షిణాన ఈ–5 రోడ్డు వెళ్తుంది. పడమటివైపు మందడం మల్కాపురం గ్రామానికి అనుకొని ఎన్–9 రోడ్డు వెళుతుంది. ప్రస్తుతం ఈ రోడ్డు ద్వారానే వెలగపూడి సెక్రటేరియట్‌కు రాకపోకలు సాగిస్తున్నారు. మాస్టర్ ప్లాన్ చూస్తే మందడం గ్రామానికి చుట్టూ సరిహద్దు గోడలాగా ఈ రోడ్లన్నీ కనిపిస్తుంటాయి. అయితే ఇప్పుడు చర్చ జరిగిన రోడ్డు ఈ–8 రహదారి. ఇది సీబీడీ అంటే సీడ్ బిజినెస్ డిస్ట్రిక్‌కు అనుసంధానంగా నిర్మిస్తున్న మేజర్ ఆర్టీరియల్ రోడ్డు. అంటే 200 అడుగులు వెడల్పుతో ఉంటుంది. మాస్టర్ ప్లాన్ ప్రకారం ఈ రోడ్డు నిర్మించాల్సిందే. కానీ ఇంత పెద్ద రోడ్డు ఇప్పటికిప్పుడు గ్రామం మధ్యలో నుంచి నిర్మించడం అవసరమా అనేది రైతుల ప్రశ్న.

25 లక్షల జనాభా కోసం డిజైన్ చేసిన రోడ్డు అది...

సుమారు పాతిక లక్షల జనాభాకు అనుగుణంగా ఈ రోడ్లను డిజైన్ చేశారు. ప్రస్తుతం రాజధానిలో రెండు లక్షలు జనాభా కూడా లేదు. మరి అలాంటప్పుడు భారీగా ఇళ్లను తొలగించి నిర్మించాల్సిన అవసరం ఏమిటో అర్థం కావడం లేదని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికే భూములు ఇచ్చిన రైతులు ఇళ్లు కూడా ఇచ్చేయాలా అనే ఒత్తిడికి గురవుతున్నారు. ఈ విషయంలో ప్రభుత్వం సానుకూలంగా స్పందించకుండా రైతులపై ఒత్తిడి తేవడం వల్లే రైతు రామారావు మృతి చెందాడని రాజధాని ప్రాంత ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

బహిరంగ ప్రదేశాలు
రహదారులపై వేడుకలు వద్దు

- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు
- పోలీసుల సూచనలు విధిగా పాటించాలి
- జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

నగరంపాలెం: జిల్లాలో ఈనెల 31 రాత్రి బహిరంగ ప్రదేశాలు, రహదారులపై నూతన సంవత్సర వేడుకలు నిర్వహించవద్దని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శాంతి భద్రతలకు భంగం వాటిల్లితే చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఎవరైనా వేడుకల పేర్లతో నిబంధనలను ఉల్లంఘిస్తే కఠినంగా వ్యవహరిస్తామని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలోని ప్రజలు పోలీసుల సూచనలను విధిగా పాటించాలని అన్నారు. మద్యం మత్తులో వాహనాలు డ్రైవ్ చేయడం నేరమని అన్నారు. జిల్లా అంతటా ప్రత్యేక డ్రంకన్ డ్రైవ్ కొనసాగుతుందని తెలిపారు. ఎవరైనా మద్యం మత్తులో పట్టుబడితే కేసులు నమోదు చేసి, జైలుకి తరలిస్తామని అన్నారు. డ్రైవింగ్ లైసెన్స్‌లను శాశ్వతంగా రద్దు చేయించేందుకు చర్యలు చేపడతామని హెచ్చరించారు. అతి వేగం, బైక్ పోటీలు, సైలెన్సర్లు తీసేసి భారీ శబ్దాలు చేయడం, హారన్లు మోగించిన చర్యలు తప్పవని అన్నారు. మైనర్లకు మోటారు సైకిళ్లను అప్పగించవద్దని తల్లిదండ్రులకు సూచించారు. ప్రధాన కూడళ్లల్లో పోలీస్ పికెట్లు, రాత్రి వేళ గస్తీ, డ్రోన్ పెట్రోలింగ్ ఉంటుందని అన్నారు. బహిరంగ ప్రదేశాలలో కేక్ కటింగ్‌లు, నృత్యాలు, బహిరంగ పార్టీలు, డీజేలు పూర్తిగా నిషేధమని చెప్పారు. బాణాసంచా కాల్చినా చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వం నిర్దేశించిన వేళల్లోనే మద్యం విక్రయాలు జరగాలని అన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే మద్యం దుకాణాలు, బార్లపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రైవేట్ కార్యక్రమాల నిర్వహణకు తప్పనిసరిగా పోలీస్ శాఖ నుంచి అనుమతులు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో ఏవైనా అవాంఛనీయ ఘటనలు లేదా ఇబ్బందులు ఎదురైతే డయల్ 112కు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు.

విజ్ఞాన్ మహోత్సవ్-2కే26 పోస్టర్లు ఆవిష్కరణ

- పోస్టర్ ఆవిష్కరించిన ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి
- ఫిబ్రవరి 5 నుంచి 7వ తేదీ వరకు జాతీయస్థాయి మెగా వేడుకలు

పోస్టర్ ఆవిష్కరిస్తున్న డైరెక్టర్ అనిల్ రావిపూడి, ప్రొడ్యూసర్ సాహు గారపాటి

చేబ్రోలు: గుంటూరు జిల్లా వడ్లమూడిలోని విజ్ఞాన్ యూనివర్సిటీలో యూత్ ఫెస్టివల్‌కు రంగం సిద్ధమైందని వైస్ చాన్స్‌లర్ పి.నాగభూషణ్ మంగళవారం తెలిపారు. ఫిబ్రవరి 5 నుంచి 7వ తేదీ వరకు జాతీయస్థాయిలో నిర్వహించనున్న ప్రతిష్టాత్మక యూత్ ఫెస్టివల్ 'విజ్ఞాన్ మహోత్సవ్–2కే26' పోస్టర్లను ప్రముఖ సినీ దర్శకుడు అనిల్ రావిపూడి ఆవిష్కరించారు.

■ ఈ సందర్భంగా దర్శకుడు అనిల్ రావిపూడి మాట్లాడుతూ, విజ్ఞాన్ కాలేజీలో నిర్వహించిన మహోత్సవ్‌లో 'చలో తిరుపతి' స్కిట్‌తో తన సినీ ప్రయాణం ప్రారంభమైందని గుర్తు చేసుకున్నారు. ఆ మహోత్సవ్ వేదికే తనకు దర్శకుడిగా గుర్తింపునిచ్చిందని, అలాంటి మహోత్సవ్‌కు సంబంధించిన పోస్టర్ తానే ఆవిష్కరించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.

■ విజ్ఞాన్ మహోత్సవ్‌లో పాల్గొనేందుకు దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి సుమారు 50 వేల మంది విద్యార్థులు తరలివచ్చే అవకాశం ఉందని వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ తెలిపారు. పోటీల విజేతలకు రూ.15 లక్షలకు పైగా నగదు బహుమతులు అందజేస్తామని తెలిపారు.

■ ఈ మహోత్సవ్‌లో మొత్తం 80కు పైగా ఈవెంట్లు నిర్వహించనున్నారు.

■ స్పోర్ట్స్ ఫీట్‌లో పారా స్పోర్ట్స్, ట్రాక్ అండ్ ఫీల్డ్, యోగా, పారా క్రికెట్, టెన్నికాయిట్, తైక్వాండో, ఫుట్‌బాల్, ఖోఖో, హాకీ, వాలీబాల్, బాస్కెట్ బాల్, కబడ్డీ, టేబుల్ టెన్నిస్, చెస్, అథ్లెటిక్స్, త్రోబాల్ తదితర క్రీడాంశాల్లో జాతీయస్థాయిలో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మ్యూజిక్, డాన్స్, డ్రామాటిక్స్, డిజిటల్ స్టోరీ టెల్లింగ్ అండ్ క్రియేటివ్ మీడియా, లిటరేచర్, విజువల్ ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్, ఫ్యాషన్ డిజైన్ అండ్ స్టైలింగ్, స్పాట్‌లైట్, గేమింగ్, రోబో గేమ్స్, లిటరరీ ఈవెంట్స్, ఫెర్ఫారిమ్మంగ్ ఆర్ట్స్ వంటి సాంకేతిక, సాంస్కృతిక విభాగాల్లో కూడా జాతీయ స్థాయిలో పోటీలు నిర్వహించనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ పీఎంవీ రావు, ఆయా విభాగాల డీన్లు, విభాగాధిపతులు పాల్గొన్నారు.

ప్రణాళిక లేకుండానే శంకర్ విలాస్ బ్రిడ్జి కూల్చారు

- ఇప్పటికైనా కళ్లు తెరిచి జేఏసీతో, అఖిలపక్షంతో సమావేశం నిర్వహించాలి
- లేకపోతే ప్రజాఉద్యమం చేపట్టి తగిన బుద్ధి చెబుతాం
- వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మీడియాతో అంబటి రాంబాబు

మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబు, చిత్రంలో మోదుగుల, నూరి ఫాతిమా, బాల వజ్రబాబు తదితరులు

నెహ్రూనగర్(గుంటూరు ఈస్ట్): గుంటూరు నగరంలోని శంకర్ విలాస్ ఓవర్ బ్రిడ్జిని సరైన ప్రణాళిక లేకుండానే కూల్చేసి కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ నగరాన్ని సర్వనాశనం చేశారని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అంబటి రాంబాబు పేర్కొన్నారు. గుంటూరులోని పార్టీ జిల్లా కార్యాలయంలో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో అంబటి మాట్లాడారు. ముందుగా బ్రిడ్జి పనులకు సంబంధించి చిత్రాలను ప్రదర్శించారు. శంకర్ విలాస్ బ్రిడ్జి కూల్చివేసే ముందు జేఏసీ, పెద్దలు, బాధితులతో సమావేశం నిర్వహించినప్పుడు ఆర్‌యూబీ నిర్మించాలని కోరితే ప్రొవిజన్ లేదని చెప్పి..హడావుడిగా చాలీచాలని నిధులతో బ్రిడ్జిని కూల్చివేశారని అన్నారు. సేతు బంధు పథకం కింద ఎక్కడో పొలాల్లో, గ్రామాల్లో రూ.98 కోట్లతో నిర్మించే బ్రిడ్జిని కోర్ సిటీ అయిన గుంటూరుకు తీసుకువచ్చి నగరాన్ని సర్వనాశనం చేశారని మండిపడ్డారు. ఓవర్ బ్రిడ్జికి సంబంధించి పూర్తిగా కేంద్ర ప్రభుత్వం, రైల్వే అధికారుల అనుమతులు తీసుకోకుండా బ్రిడ్జిని పడేశారన్నారు. బాధితులు కోర్టుకు వెళితే ఇప్పుడు భూ సమీకరణ చేస్తున్నారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్‌యూబీకి ప్రొవిజన్ లేదని చెప్పిన పెమ్మసాని జేఏసీ, బాధితులు, ప్రజల సలహా మేరకు ఆర్‌యూబీ ప్రొవిజన్ పెడుతున్నామని చెప్పడం విడ్డూరమన్నారు. ఇప్పుడు నగర వాసులు ట్రాఫిక్ తో ఇబ్బందులు పడుతున్నారన్నారు. తూర్పు, పశ్చిమ ఎమ్మెల్యేలను డమ్మీలను చేశారన్నారు. మరో సారి జేఏసీ, అఖిలపక్షం, బాధితులతో సమావేశం పెట్టి పరిష్కార మార్గాలు చూపకుంటే ప్రజాఉద్యమం చేపట్టి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

శ్వేతపత్రం విడుదల చేయాలి –మోదుగుల

బ్రిడ్జి ఎప్పుడు పూర్తవుతుందో ప్రజలకు తెలిసేలా శ్వేతపత్రం విడుదల చేయాలని వైఎస్సార్‌సీపీ గుంటూరు, విజయవాడ పార్లమెంటరీ పరిశీలకులు మోదుగుల వేణుగోపాలరెడ్డి డిమాండ్ చేశారు. ట్రాక్ మీద ఉన్న బ్రిడ్జి పడేయడానికి నాలుగు నెలలు పడుతుందని, ఇటువంటి పరిస్థితుల్లో గ్రామాలు ఎలా కలుపుతారని ప్రశ్నించారు. గతంలో విలీనం అయిన 10 గ్రామాల్లో తాగాడానికి నీళ్లే లేవన్నారు. 2028 నాటికి కూడా బ్రిడ్జి నిర్మాణ పూర్తికాదన్నారు.

భూ సేకరణకు..కార్పొరేషన్‌కు సంబంధం ఏమిటి?
– డిప్యూటీ మేయర్ బాలవజ్రబాబు

బ్రిడ్జి నిర్మాణంలో పెమ్మసాని ఒంటెత్తు పోకడతో ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త వనమా బాలవజ్రబాబు మండిపడ్డారు. భూసేకరణకు కార్పొరేషన్‌కు సంబంధం ఏంటని ప్రశ్నించారు. భూ సేకరణకు రూ.30 కోట్లు నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుంచి ఖర్చు చేసేందుకు టేబుల్ ఏజెండా పెట్టారని, దీనిపై చర్చ పెట్టకుండానే ఆమోదించారన్నారు. ఆర్ అండ్ బీ డీపీఆర్ ఎవరికి తెలియదని..ఆఖరికి కూటమి ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లకు కూడా తెలియదని..దీనికి కర్త..కర్మ, క్రియ పెమ్మసానేనని మండిపడ్డారు. వైఎస్సార్ సీపీ నగర అధ్యక్షురాలు, తూర్పు సమన్వయకర్త షేక్ నూరిఫాతిమా, కార్పొరేటర్లు బూసి రాజలత, అచ్చాల వెంకటరెడ్డిలు మాట్లాడారు.

జాతీయ షూటింగ్‌లో ముఖేష్‌కు మరో రజతం



గుంటూరు వెస్ట్(క్రీడలు): ఢిల్లీలో జరుగుతున్న 68వ జాతీయ షూటింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో గుంటూరుకు చెందిన నేలవల్లి ముఖేష్ మరో రజత పతకం సాధించాడని నేలవల్లి శ్రీనివాసరావు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 25 మీటర్ల స్టాండర్డ్ పిస్టల్ జూనియర్ విభాగంలో ముఖేష్ 569/600 పాయింట్లతో మంగళవారం మరో రజత పతకం సాధించినట్లు తెలిపారు. ఒక్క పాయింట్ తేడాతో బంగారు పతకం చేజారిపోయిందన్నారు. ముఖేష్‌కు ఈ టోర్నమెంట్‌లో ఇది రెండో పతకం అని తెలిపారు. ముఖేష్‌ను ఆంధ్రప్రదేశ్ రైఫిల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రాజకుమార్, కేఎల్ యూనివర్సిటీ స్పోర్ట్స్ విభాగం డైరెక్టర్ డాక్టర్ కాకర్ల హరికిషోర్, పీడీ శ్రీహరి, పూజిత అభినందించారన్నారు.

8న జెడ్పీ స్థాయీ సంఘ సమావేశాలు

అదే రోజు జనరల్ బాడీ సమావేశం

గుంటూరు ఎడ్యుకేషన్: ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ స్థాయీ సంఘ సమావేశాలను జనవరి 8న నిర్వహించేందుకు జెడ్పీ సీఈవో వి.జ్యోతిబసు మంగళవారం షెడ్యూల్ విడుదల చేశారు. గత నెల 26న వాయిదా పడిన 1, 7వ స్థాయీ సంఘ సమావేశాలతో పాటు అదే రోజు జెడ్పీ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించనున్నారు. జెడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా అధ్యక్షతన గతనెల 26న భేటీ అయిన ప్రణాళిక–ఫైనాన్స్‌కు సంబంధించిన 1వ స్థాయీ సంఘం, పనులకు ఆమోదం తెలిపేందుకు ఉద్దేశించిన 7వస్థాయీ సంఘ సమావేశాలను సభ్యులు బహిష్కరించడంతో నిరవధికంగా వాయిదా పడ్డాయి. జెడ్పీటీసీలకు సమాచారం ఇవ్వకుండా, వారికి తెలియకుండా టీడీపీ ఎమ్మెల్యేల సిఫార్సులకు ప్రాధాన్యత ఇస్తూ, ఏకపక్షంగా పనులను ఆమోదిస్తున్న తీరును వ్యతిరేకిస్తూ వైఎస్సార్ సీపీ జెడ్పీటీసీలు సమావేశాలను బహిష్కరించారు. దీంతో ఆయా అంశాలకు సంబంధించిన పనులు ఎక్కడికక్కడ నిలిచిపోవడంతో మరలా వాటిని ఆమోదింపచేసుకునేందుకు జనవరి 8న ఉదయం 9.30 గంటలకు స్థాయీ సంఘ సమావేశాలను ప్రారంభించి, ఉదయం 11.30 గంటలకు సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. వచ్చే ఆర్థిక సంవత్సర బడ్జెట్ ప్రతిపాదనల ఆమోదంపై చర్చించనున్నారు.

మిర్చి యార్డు సమాచారం
(మంగళవారం ధరలు)

వచ్చిన బస్తాలు	51,142
అమ్మకాలు	48,979
నిల్వ	13,223

నాన్ ఏసీ కామన్ రకం క్వింటా (రూ.)

334	10,000-17,000
నంబరు-5	12,000-15,300
341	11,000-17,200

ఏసీ కామన్ రకం క్వింటా (రూ.)

334	10,500-16,700
నంబరు-5	11,000-15,000
341	11,000-16,500
4884	12,000-14,200

నాన్ ఏసీ ప్రత్యేక రకాలు క్వింటా (రూ.)

తేజ	10,000 - 16,500
బాడిగ-355	11,000 - 17,000
దేవనూరు డీలక్స్	11,000 - 17,600
ఆర్మూర్	10,000 - 13,000
తాలుకాయలు	5,000 - 7,000

ఏసీ ప్రత్యేక రకాలు క్వింటా (రూ.)

తేజ	10,000-14,800
బాడిగ - 355	10,000-16,800
దేవనూరు డీలక్స్	12,000-17,000
తాలు	5,200 - 7,200

-కొరిటెపాడు (గుంటూరు)

ముక్కోటి ఏకాదశికి కిక్కిరిసిన వైకుంఠపురం

బారులు తీరిన భక్తులు

ఉత్తరద్వారంలో దర్శనమిచ్చిన శ్రీవారు

- అర కిలోమీటరు వరకు బారులు తీరిన భక్తులు
- ఉత్తరద్వారంలో కనులారా శ్రీవారి దర్శనం

తెనాలి: చిన్న తిరుపతిగా పేరొందిన తెనాలిలోని వైకుంఠపురంలోగల శ్రీలక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం మంగళవారం భక్తులతో కిటకిటలాడింది. ఆలయంలోని క్యూ లైన్లు మొత్తం భక్తులతో కిక్కిరిసిపోయాయి. ముక్కోటి ఏకాదశి సందర్భంగా అర్ధరాత్రి నుంచే భక్తులు క్యూలైన్లలో వేచి ఉండి తెల్లవారుజాము 4.30 గంటల్నుంచి ఉత్తరద్వారంలో కొలువై ఉన్న శ్రీవేంకటేశ్వరుడిని దర్శించుకున్నారు. గోవింద నామస్మరణతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. ఆలయంలో ఉచిత దర్శనంతోపాటు డోనర్లకు, రూ.150, రూ.300 క్యూ లైన్లు అన్నింటిలోనూ భక్తులు బారులు తీరారు. స్వామి దర్శనానికి గంటల సమయం పట్టినప్పటికీ ఓపికగా వేచి ఉండి స్వామి వారి ఉత్తర ద్వార దర్శనం, అంతరాలయ దర్శనాలు చేసుకున్నారు. అర్చకులు రత్నాకరం సత్యనారాయణ గౌతమ, అలహరి రవికుమార్‌లు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. పోలీసులు బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించారు. సాయంత్రం స్వామివారు అమ్మవార్లతో సహా పురవీధుల్లో ఊరేగుతూ ప్రజలకు దర్శనమిచ్చారు.దేవస్థానం సహాయ కమిషనర్/ కార్యనిర్వహణ అధికారి వి.అనుపమ, చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ చంద్రశేఖర్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

జనాభాకు అనుగుణంగా శ్మశానాల విస్తరణ

ఐఆర్ఎస్ అధికారి, జీఎస్టీ కమిషనరేట్ ఆంధ్రప్రదేశ్ కమిషనర్ ఆనంద్‌కుమార్

సభలో మాట్లాడుతున్న ఆనంద్‌కుమార్

తెనాలి: పెరుగుతున్న జనాభాకు తగినట్టుగా శ్మశానాలు కూడా విస్తరించాల్సిన ఆవశ్యకత ఉందని తెనాలికి చెందిన ఐఆర్ఎస్ అధికారి, విశాఖపట్నంలోని గుంటూరు జీఎస్టీ ఆడిట్ కమిషనరేట్, ఆంధ్రప్రదేశ్ కమిషనర్ పులిపాక ఆనంద్ కుమార్ అన్నా రు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ స్వచ్ఛభారత్ అభియాన్ పథకంలో భాగంగా రూ.11 లక్షల నిధులతో రూరల్ మండల గ్రామం మల్లెపాడులో మంగళవారం పాత, కొత్త సమాధి స్థలాల ప్రహరీ నిర్మాణాన్ని ఆరంభించారు. జీఎస్టీ ఆడిట్ సర్కిల్ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమానికి ఆనంద్ కుమార్ శంకుస్థాపన చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. శ్మశానం చుట్టూ కొబ్బరి మొక్కలను నాటారు. తొలుత శ్మశానంలోని తన తల్లిదండ్రుల సమాధులకు పుష్పాంజలి ఘటించారు. అనంతరం అక్కడే ఏర్పాటైన సభలో మాట్లాడారు. గతంలో గ్రామస్తులు తనను కలిసినప్పుడు గ్రామంలో అభివృద్ధి పనులను తన దృష్టికి తీసుకొచ్చినట్టు ఆనంద్‌కుమార్ గుర్తుచేశారు. స్వచ్ఛ భారత్ నిధులు రూ.10లక్షలతో స్మశాన వాటికకు ప్రహరీ నిర్మాణానికి శంకుస్థాపన చేసినట్టు చెప్పారు. సర్పంచ్ పినపాటి భారతీదేవి, గుంటూరు ఆడిట్ సర్కిల్‌కు చెందిన అసిస్టెంట్ కమిషనర్ ఎన్‌వీ సుబ్రహ్మణ్యం, సూపరింటెండెంట్లు, ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

గౌరవనీయ డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ ముందు
గ్రౌండ్ & 1వ అంతస్తు, డోర్ నెం. 31-31-21, శ్రీ నారాయణ భవన్, పాండురంగ వీధి, దాబాగార్డెన్స్, విశాఖపట్నం-530020.

ఓ.ఏ.నెం. 283/2025

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ప్రాతినిధ్యం వహిస్తున్న బ్రాంచి మేనేజర్, [illegible] ...దరఖాస్తుదారు బ్యాంక్

మరియు

మెస్సర్స్ ఎస్.ఆర్.కె ఎడ్యుకేషనల్ సొసైటీ, 24/184, [illegible], మచిలీపట్నం, కృష్ణాజిల్లా-521001 మరియు 7 గురు ఇతరులు. ...ప్రతివాదులు

డి 1: [illegible]
డి 2: [illegible]
డి 3: [illegible] హైదరాబాద్-500072.
డి 4: [illegible] మచిలీపట్నం-521001.
డి 5: [illegible] మచిలీపట్నం-521001.
డి 6: [illegible] మచిలీపట్నం-521001.
డి 7: [illegible] మచిలీపట్నం-521001.
డి 8: [illegible] డోర్ నెం. 10-410, [illegible] గుంటూరు.

[illegible] 1993 లోని సెక్షన్ 19 ప్రకారం, మీపై (ప్రతివాదులు 1,2,3,4,5,6,7 మరియు 8) [illegible]
1. [illegible] ది.09.03.2026 [illegible] 10.30 [illegible]
2. [illegible]
3. [illegible]
4. [illegible]
5. [illegible]
[illegible] ది.20.12.2025 [illegible] విశాఖపట్నంలో ఇవ్వబడింది.
అధీకృత అధికారి సంతకము
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ విశాఖపట్నం

గృహ లక్ష్యాలు పూర్తిచేయాల్సిందే!

జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

గుంటూరు వెస్ట్: గృహ నిర్మాణ లక్ష్యాలను మార్చి నాటికి పూర్తి చేయాల్సిందేనని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆదేశించారు. గృహ నిర్మాణాలపై సంబంధిత అధికారులతో మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లోని డీఆర్సీ సమావేశ మందిరంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆప్షన్-3 గృహాల్లో స్టేజ్ డివియేషన్ ఉన్నవాటిని గుర్తించి వాటిని సరిచేసి పనులు వేగవంతం చేయాలన్నారు. కాంట్రాక్టర్లు ఒప్పందం మేరకు పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. పునాదులు నింపేందుకు జిందాల్ సంస్థ యాష్ ఉపయోగించుకోవాలన్నారు. లే అవుట్లలో మౌలిక వసతుల కల్పనకు అవసరాలను గుర్తించాలని స్పష్టం చేశారు. ఇసుకకు ఎటువంటి ఇబ్బందులు లేవని కలెక్టర్ స్పష్టం చేశారు.

‘ఉల్లాస్ అక్షర ఆంధ్ర’ సక్రమంగా నిర్వహించాలి..

జిల్లాలోని నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు నిర్వహిస్తున్న ఉల్లాస్ అక్షర ఆంధ్ర కార్యక్రమం నిర్దేశిత లక్ష్యాల మేరకు సక్రమంగా నిర్వహించాని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా సూచించారు. మంగవారం స్థానిక కలెక్టరేట్ నుంచి ఉల్లాస్ అక్షర ఆంధ్ర పై మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, సీఎంఎంలు, ఎంపీడీఓలు, ఏపీఎంలు, ఏపీఓస్‌తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గుర్తించిన నిరక్షరాస్యులకు ఉల్లాస్ అక్షర ఆంధ్ర ద్వారా అక్టోబరు నుంచి శిక్షణ కార్యక్రమం ప్రారంభించారన్నారు. వంద గంటలు జరిగే ఈ శిక్షణ కార్యక్రమం మార్చి వరకు కొనసాగుతుందన్నారు.

‘ఘన’ంగా వ్యర్థాల నిర్వహణ

సబ్ కలెక్టర్ సంజనా సింహ అభినందన

మురుగునీటి శుద్ధి ప్లాంటును పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ సంజనా సింహ

తెనాలి: ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణలో తెనాలి మున్సిపాలిటీ చర్యలు సంతృప్తికరంగా ఉన్నాయని సబ్‌కలెక్టర్ వి.సంజనా సింహ అన్నారు. మున్సిపల్ కమిషనర్ జె.రామఅప్పలనాయుడుతో కలిసి సబ్ కలెక్టర్ మంగళవారం పూలే కాలనీలోని మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని, బుర్రిపాలెంరోడ్డులోని మున్సిపల్ డంపింగ్ యార్డును సందర్శించారు. ఆయాచోట్ల జరుగుతున్న ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణను స్వయంగా పరిశీలించారు. వివరాలను తెలుసుకున్నారు. పట్టణ అవసరాల ప్రకారం 20 ఎంఎల్‌డీ మురుగునీటి శుద్ధి కేంద్రం ఆవశ్యకత ఉన్నప్పటికీ, పూలే కాలనీలో 10 ఎంఎల్‌డీ మురుగునీటి శుద్ధి కేంద్రం నడుస్తుండటం మంచి విషయమన్నారు. మురుగునీటిని శుద్ధి చేయటం, శుద్ధి చేసిన నీటిని పొలాలకు తరలించటం వల్ల నాణ్యమైన పంటను తీసుకోవచ్చని తెలిపారు. అలాగే మున్సిపల్ డంపింగ్ యార్డులో చెత్తను 60 శాతం తొలగించారని తెలిపారు. చెత్తను మట్టిగా మార్చి పల్లపు ప్రదేశాల్లో మెరకకు ఉపయోగిస్తున్నారని, కొంత చెత్తను జిందాల్‌కు తరలిస్తున్నట్టు చెప్పారు. కొబ్బరిబోండాలను రోడ్డు పక్కన పడేయకుండా పీచు తీసే యూనిట్‌కు తరలించాలని ఆమె సూచించారు. మున్సిపల్ కమిషనర్ జె.రామఅప్పలనాయుడు మాట్లాడుతూ ఇంట్లో వచ్చే చెత్తను అక్కడే విభజించుకుని తడిచెత్తను ఇంట్లో లేదా టెర్రస్‌లో మొక్కలకు వాడుకుంటూ పొడిచెత్తను మాత్రమే మున్సిపాలిటీకి ఇవ్వాలని విజ్ఞప్తిచేశారు.

సమ సమాజ నిర్మాణంలో ఎన్ఎస్ఎస్ కీలకపాత్ర

ఏఎన్‌యూలో ఉత్తమ పురస్కారాలు ప్రదానం

ఎన్ఎస్ఎస్ సేవా పురస్కారాలు పంపిణీ చేస్తున్న వీసీ ఆచార్య గంగాధరరావు

ఏఎన్‌యూ(పెదకాకాని): సమ సమాజ నిర్మాణంలో ఎన్ఎస్ఎస్ కీలకపాత్ర వహిస్తుందని వర్సిటీ వీసీ ఆచార్య కె.గంగాధరరావు అన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో మంగళవారం ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాలకు చెందిన ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉత్తమ వలెంటీర్ల పురస్కారాల ప్రదానోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి వర్సిటీ ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ వి.దివ్యతేజోమూర్తి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన వీసీ ఆచార్య కె.గంగాధరరావు మట్లాడుతూ జాతీయ సేవా పథకం సేవల ప్రాధాన్యతను, విలువల గురించి, సామాజిక బాధ్యతల గురించి తెలియజేశారు. భావి తరాలకు విలువలు, ఉన్నతమైన మార్గం నిర్దేశాలు అందించడంలో జాతీయ సేవా పథకం ముందుంటుందన్నారు. ప్రత్యేక అతిథిగా రాష్ట్ర ఎన్ఎస్ఎస్ అధికారి ప్రొఫెసర్ మద్దినేని సుధాకర్ పాల్గొని యువత సేవాభావంతో, క్రమశిక్షణతో సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని, ప్రత్యేక శిబిరాల ద్వారా గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ స్థాయి జాతీయ సేవా పథకం ఉత్తమ కార్యక్రమ నిర్వహణ అధికారులుగా డాక్టర్ డి.ధాత్రికుమారి (ప్రభుత్వ మహిళా కళాశాల, గుంటూరు), డాక్టర్ జె.సుబ్బారావు (చేబ్రోలు హనుమయ్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మాటికల్ సైన్స్), డాక్టర్ ఎం.దాసు (శ్రీ ఏబీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, రేపల్లె), సీహెచ్ అంకమ్మనాయుడు (విజ్ఞాన్ డిగ్రీ కళాశాల), ఎస్.శంకరయ్య (విజె డిగ్రీ కళాశాల, మంగళగిరి), డాక్టర్ పి.శ్రీనివాసులు (ప్రభుత్వ డిగ్రీ కళాశాల, చేబ్రోలు) ఎంపికయ్యారు. అలాగే ఉత్తమ ఎన్ఎస్ఎస్ వలెంటీర్లుగా సీహెచ్ ఐశ్వర్య, బి.సంజన, సీహెచ్ కార్తికేయ శ్రీరామ్, జి.తిరుపతి కళ్యాణ్, ఎస్‌కె షరీన్, ఎస్‌కె మస్తాన్ వలిలకు వారి సేవలను అభినందిస్తూ జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ రెక్టార్ ఆర్.శివరామ్‌ప్రసాద్, రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం, ఓఎస్‌డీ ఆచార్య ఆర్‌వీఎస్ఎస్ఎన్ రవికుమార్, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.వీరయ్య, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎం.సురేష్ కుమార్, వ్యాయామ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పీపీ సత్యపాల్ కుమార్, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సీహెచ్ లింగరాజు, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.తేజోమూర్తి, గుంటూరు జిల్లా నోడల్ అధికారి డాక్టర్ జె.వి.సుధీర్ కుమార్, ఎన్ఎస్ఎస్ విభాగం సిబ్బంది, ప్రోగ్రాం అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దాడి కేసులో తొమ్మిది మందికి జైలు

నరసరావుపేట టౌన్: దాడి కేసులో నేరం రుజువు కావడంతో ఇరు వర్గాలకు చెందిన తొమ్మిది మందికి ఒక్కొక్కరికి ఏడాది జైలుశిక్ష, రూ.1000 జరిమానా విధిస్తూ స్థానిక ప్రధాన జూనియర్ సివిల్ న్యాయాధికారి రెడ్డి ఆశీర్వాదంపాల్ మంగళవారం తీర్పు వెలువరించారు. ప్రాసిక్యూషన్ కథనం ... మండలంలోని ఇక్కుర్రు గ్రామంలో 2018 ఫిబ్రవరి 21వ తేదీన మురుగు కాలువ నీరు పారే విషయమై చోటుచేసుకున్న వివాదం నేపథ్యంలో ఇరువర్గాల వారు పరస్పరం దాడులకు పాల్పడ్డారు. ఇరువర్గాలపై కేసులు నమోదయ్యాయి. నరసరావుపేట రూరల్ పోలీసులు ప్రాథమిక దర్యాప్తు అనంతరం నిందితులను అరెస్టు చేసి కోర్టులో అభియోగపత్రం దాఖలు చేశారు. విచారణలో నేరం రుజువు కావడంతో నిందితులు మండల్ ఆదిలక్ష్మి, ఆవుల సామ్రాజ్యం, ఆవుల రంగారావు, ఆవుల వెంకాయమ్మ, ఆవుల వీరాంజనేయులు, ఆవుల బాలచందర్, మరో వర్గానికి చెందిన ఆసుకోళ్ల మోహనరావు, కామేశ్వరి, వెంకట అఖిలేశ్వర లింగంలకు శిక్ష, జరిమానా విధిస్తూ కోర్టు తీర్పు చెప్పారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సయ్యద్ జియాఉద్దీన్

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న న్యాయమూర్తి సయ్యద్ జియాఉద్దీన్

గుంటూరు లీగల్: జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలమేరకు మంగళవారం గుంటూరు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సమన్వయంతో పాన్ ఇండియా పర్యావరణ చట్టపరమైన అక్షరాస్యత, సమాజ రక్షణ కొరకు చొరవపై మంగళవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. సదస్సుకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సయ్యద్ జియాఉద్దీన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని భద్రంగా ఉంచుదాం - రేపటిని రక్షిద్దాం అనే నినాదంతో ప్రజల్లో చైతన్యం కల్పించాలన్నారు. పర్యావరణ క్షీణత, గాలి, నీటి కాలుష్యంపై మరింత అవగాహన కలిగి ఉండాలన్నారు. భారత రాజ్యాంగం ఆర్టికల్ -21 ప్రకారం ప్రతి పౌరుడికి గౌరవప్రదమైన హక్కు కల్పించిందన్నారు. నీటి ప్రాముఖ్యత మన దైనందిన జీవితంలో ప్రధాన భాగమన్నారు. పట్టణాల్లో గాలి, నీటి కాలుష్యం ఎక్కువగా ఉందన్నారు. కాలుష్య నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. నీటి వినియోగం, కాలుష్య నివారణకు చేయవలసిన సలహాలు, సూచనలను చేశారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ, నీటి వినియోగంపై ప్రజల్లో అవగాహన కల్పించడంలో ప్రతిభ చూపిన ప్రభుత్వ మహిళా కళాశాల విద్యార్థినులు న్యాయమూర్తి సయ్యద్ జియాఉద్దీన్ బహుమతులు అందజేశారు. ఏపీ పొల్యూషన్ బోర్డు నుంచి నజీనా బేగం, జీఎంసీ కమిషనర్ పులి శ్రీనివాసులు, ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ అనిల్, ప్యానెల్ అడ్వకేట్, మీడియేషన్ అడ్వకేట్ వసుమతి పూర్ణిమ, భారతి సోప్స్ (త్రిపుల్ఎక్స్) వర్కర్స్, ప్యానెల్ న్యాయవాదులు, పారా లీగల్ వలంటీర్స్, విద్యార్థులు, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం స్టాఫ్, డీఎల్ఎస్ఏ సిబ్బంది పాల్గొన్నారు.

హత్యకేసులో ఆరుగురు నిందితుల అరెస్ట్

వివరాలు వెల్లడించిన పొన్నూరు రూరల్ సీఐ

వివరాలు వెల్లడిస్తున్న రూరల్ సీఐ కృష్ణయ్య, ముసుగులో నిందితులు

చేబ్రోలు: చేబ్రోలు మండలం నారాకోడూరులో కొద్ది రోజుల క్రితం జరిగిన హత్య కేసులోని నిందితులను మంగళవారం పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ నెల 27వ తేదీన నారాకోడూరు గ్రామ శివారులో నత్తల మృత్యంజయరావును అదే ప్రాంతానికి చెందిన ప్రత్యర్థులు పథకం ప్రకారం హత్య చేశారు. సంచలనం కలిగించిన ఈకేసును జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి ఛేదించి, నిందితులను అరెస్ట్ చేశారు. ఈమేరకు పొన్నూరు రూరల్ సీఐ పి.కృష్ణయ్య వివరాలను వెల్లడించారు. నారాకోడూరు గ్రామానికి చెందిన పెరికల శ్రీకర్ ఆధిపత్య విభేదాల కారణంగా ఎంపీటీసీ నత్తల రమేష్‌కు తమ్ముడైన మృతుడు నత్తల మృత్యంజయరావును హత్య చేయటానికి కుట్ర పన్నినట్లు తెలిపారు. గ్రామస్థాయి రాజకీయ ఆధిపత్య పోటీ, ఫ్లెక్సీల ఏర్పాటు, గత ఘర్షణలు, అవమానాల కారణంగా ప్రతీకార భావనతో పెరికల శ్రీకర్, పెరికల రమణయ్య, పెరికల వరుణ్, తూమాటి సుమన్, మేడికొండ వెంకటేష్‌లతో కలిసి కుట్రపన్ని, డబ్బు ప్రలోభాలతో బండ్లమూడి రాజు, ఇంటూరి అభినాష్‌లను లోబర్చుకుని ఈ హత్యకు పాల్పడినట్లు తెలిపారు. 27వ తేదీన గజవెల్లి స్పిన్నింగ్ మిల్లులో విధులు ముగించుకొని ఇంటికి వస్తున్న మృత్యంజయరావును నారాకోడూరులోని కామధేను దానా గోడౌన్ సమీపంలో కారుతో ఢీ కొట్టి అనంతరం కత్తులతో దాడిచేసి హత్య చేసినట్లు నిందితులు ఒప్పున్నట్లు వివరించారు. మంగళవారం చేబ్రోలు సినిమాహాలు సమీపంలో పెరికల శ్రీకర్, బండ్లమూడి రాజు, ఇంటూరి అభినాష్, పెరికల రమణయ్య, పెరికల వరుణ్, ఒక మైనర్‌ను పోలీసులు అరెస్ట్ చేసినట్లు సీఐ తెలిపారు. నిందితుల్లో కొందరు పరారీలో ఉన్నట్లు తెలిపారు. చేబ్రోలు, పొన్నూరు ఎస్ఐలు పి.వీరనారాయణ, వి.ఈశ్వర్, శ్రీహరి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఇతరులతో వ్యక్తిగత సమాచారం పంచుకోవద్దు

సీఐడీ ప్రాంతీయ కార్యాలయ ఇన్‌ఛార్జ్ అధికారి బి.సునీల్



మాట్లాడుతున్న ఇన్‌ఛార్జ్ అధికారి సునీల్

నగరంపాలెం: ఇతరులతో వ్యక్తిగత సమాచారం పంచుకోవద్దని సీఐడీ ప్రాంతీయ కార్యాలయ ఇన్‌ఛార్జ్ అధికారి బి.సునీల్ అన్నారు. సీఐడీ గుంటూరు ప్రాంతీయ కార్యాలయ ఆధ్వర్యంలో మంగళవారం గుంటూరు మెడికల్ కళాశాల ఆవరణలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జ్ అధికారి బి.సునీల్ మాట్లాడుతూ తెలియని మొబైల్‌ఫోన్ల నుంచి వచ్చే వాట్సాప్ వీడియో కాల్స్‌పై అప్రమత్తంగా ఉండాలన్నారు. సోషల్ మీడియాలో వ్యక్తిగత సమాచారాన్ని సాధ్యమైనంత వరకు షేర్ చేయవద్దని చెప్పారు. అపరిచితులతో సెల్ఫీలు తీసుకోవద్దన్నారు. బాగా తెలిసిన స్నేహితులైనా.. గుడ్డిగా నమ్మవద్దని తెలిపారు. వ్యక్తిగత మొబైల్ ఫోన్ సమాచారం చెప్పి, సైబర్ నేరాలకు గురికావద్దన్నారు. ఒకవేళ సైబర్ నేరాల బారినపడితే వెంటనే పోలీస్ శాఖకు సమాచారం అందించాలని సూచించారు. సీఐడీ డీఎస్పీ గోలి లక్ష్మయ్య మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో యువత మొబైల్‌ఫోన్లకు బానిసగా మారుతున్నారని అన్నారు. తద్వారా సోషల్ మీడియాలో సమయం వృథా చేసుకుంటున్నారని చెప్పారు. డిజిటల్ అరెస్టు, ఆన్‌లైన్, క్రెడిట్ కార్డ్, షాపింగ్, సోషల్ మీడియా, ఫింగర్ ప్రింట్ నేరాలపై సైబర్ క్రైమ్ మహిళా ఎస్ఐ రాజా వర్ష అవగాహన కల్పించారు. సైబర్ నేరం జరిగిన గంటలో 1930కు ఎలా ఫిర్యాదు చేయాలనేది వివరించారు. ఆన్‌లైన్ బ్యాంకింగ్ లావాదేవీల్లో జాగ్రత్తలు పాటించాలని ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్ డీవీడీ ప్రసాదరావు అన్నారు. ఓటీపీ, ఫిషింగ్ కాల్స్, నకిలీ లింక్‌లు, ఏటీఎం/డిజిటల్ మోసాలపై బ్యాంక్ ఆఫ్ బరోడా చీఫ్ మేనేజర్ అశవర్థ్ నారాయణ తెలియజేశారు. సదస్సులో గుంటూరు సీఐడీ ప్రత్యేక కోర్టు సీనియర్ ఏపీపీ సుకుమార్, ఇన్‌స్పెక్టర్ నిమ్మకూరి వెంకటేశ్వరరావు, కళాశాల ఉప ప్రిన్సిపాల్ శ్రీధర్, ఆచార్యులు నాగేశ్వరరావు, బ్యాంక్ అధికారులు, సీఐడీ ప్రధాన కార్యాలయ సైబర్ క్రైం/ గుంటూరు ప్రాంతీయ కార్యాలయపు అధికార, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

నృసింహుని దేవస్థాన ట్రస్ట్ బోర్డు సభ్యుల నియామకం

మంగళగిరి టౌన్: మంగళగిరి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి ట్రస్ట్ బోర్డుకు 12 మంది సభ్యులను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మంగళగిరికి చెందిన మల్లాది వేదవతి, బుల్లా ఉమామహేశ్వరరావు, భీమవరపు శేషిరెడ్డి, మాజేటి కృష్ణకుమారి, మేకల మోహనరావు, పేరం లీలావతి, కె.పూర్ణచంద్రరావు, గుర్రపుశాల శ్రీలక్ష్మి, సీహెచ్ వీరవెంకట సత్యనారాయణ, దామర్ల నాగలక్ష్మి, తులిమిల్లి రామకృష్ణ, రుద్రత్రిశూలలను ట్రస్ట్‌బోర్డు సభ్యులుగా నియమించింది.

బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా కమిటీ నియామకం

గుంటూరు మెడికల్: భారతీయ జనతాపార్టీ కిసాన్ మోర్చా జిల్లా కమిటీని కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు తుల్లిమిల్లి శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు సమక్షంలో బీజేపీ జిల్లా కార్యాలయంలో మంగళవారం నియమించారు. కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు తుల్లిమిల్లి శ్రీనివాసరావు, జిల్లా ఉపాధ్యక్షులుగా ఆరె కోటి చంద్రశేఖర్ రెడ్డి, తోట శంకరరావు, మంచికలపూడి గంగాధరరావు, వేజెండ్ల రోశయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శులుగా కాండ్రు భాను కిషోర్, తన్నీరు శివరామకృష్ణ, కార్యదర్శులుగా జూటూరి మురళీశెట్టి శ్రీరామయ్య, వెలువలు సుబ్బారావు, బిల్లల సుధాకర్, కార్యవర్గ సభ్యులను నియమించారు.

పోక్సో కేసులో నిందితుడికి జైలు

తెనాలిరూరల్: ప్రేమ పేరుతో బాలిక వెంటపడి వేధించిన కేసులో నిందితుడికి జైలు శిక్ష విధిస్తూ తెనాలి పోక్సో న్యాయస్థానం న్యాయమూర్తి మంగళవారం తీర్పునిచ్చారు. పట్టణ సుల్తానబాద్‌కు చెందిన 14 ఏళ్ళ బాలికను అదే ప్రాంతానికి చెందిన 22 ఏళ్ళ యువకుడు తమ్మిశెట్టి వినయ్ ప్రేమ పేరుతో వేధింపులకు గురిచేశాడు. బాలిక వెంటపడి వేధిస్తుండటంతో 2022 మే 2వ తేదీన బాలిక తల్లి పోలీసులను ఆశ్రయించింది. అప్పటి త్రీటౌన్ ఎస్ఐ వి.కలగయ్య కేసు నమోదు చేశారు. కేసు మంగళవారం విచారణకు రాగా సాక్ష్యాధారాలను పరిశీలించిన తెనాలి పోక్సో ప్రత్యేక న్యాయస్థానం న్యాయమూర్తి నిందితుడికి రెండేళ్ళు జైలు శిక్ష, రూ.2000 జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరపున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెలినేని రాఘవయ్య వాదించారు.

హత్య కేసులో నిందితుడి అరెస్ట్

వినుకొండ: వినుకొండలో సంచలనం కలిగించిన బావమరిది హత్య కేసులో నిందితుడిని మంగళవారం పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ నెల 24వ తేదీన వినుకొండ పట్టణంలోని శృంగారపువనంలో బావమరిది రాచపూడి షారోన్(25)ను క్రోసూరు మండలం ఊటుకూరు గ్రామానికి చెందిన తన సొంత చెల్లెలు భర్త చిలకా గోపి వినుకొండకు వచ్చి బావమరిది షారోన్‌ను హత్య చేశాడు. చిలకా గోపి మద్యానికి బానిసై షారోన్ చెల్లెలైన జెమీమాను వేధిస్తుండటంతో పుట్టింటికి వచ్చింది. ఈ నేపథ్యంలో చిలకా గోపి వినుకొండ వచ్చి తన భార్యను కాపురానికి పంపించాలని బావమరిది షారోన్‌తో ఘర్షణకు దిగి ఇంట్లో ఉన్న చిన్న గ్యాస్ సిలెండర్‌తో తలపై కొట్టి చంపి పారిపోయాడు. పోలీసులు నిందితుడు వినుకొండలో ఉన్నాడని గుర్తించి పట్టుకున్నారు. ఈ కేసును ఛేదించిన సీఐ బి.ప్రభాకర్, ఎస్ఐ బాలకృష్ణతో పాటు పోలీస్ సిబ్బందికి ఉన్నతాధికారులు అభినందనలు తెలిపారు.

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION
■ GD కానిస్టేబుల్ కోచింగ్ అర్హత: 10వ తరగతి 100% గ్యారంటీ శిక్షణ ఇవ్వబడును. చివరి తేది : 31-12-2025. సంప్ర॥ 93906 11350, 80744 82366

REAL ESTATE
■ నూతనసంవత్సర శుభాకాంక్షలు, గుంటూరు జిల్లాలో శ్రీభ్రమరాంబపురంకాలనీ & జనచైతన్య ప్లాట్స్ & UDAఅప్రూవ్డ్‌ప్లాట్స్ & పొలములు. అ/కొ. స్పాట్ రిజిస్ట్రేషన్. మీ లతీష్ గౌడ్ సం॥ 9848986891

PLOT FOR SALE
■ గుంటూరు నుండి 6కి.మీ. బుడంపాడు మెయిన్‌రోడ్డు దగ్గర్లో వెంచర్స్, 40అ॥33అ. రోడ్లు, కరెంట్ సౌకర్యం.. స్పాట్ రిజిస్ట్రేషన్. గజం9వేలు.15వేలు మాత్రమే. 8817528192

SERVICES

CHANGE OF NAME
■ I, Mandala Sanjiva Reddy (old Name) S/o Mandala Mohana Reddy R/o D.No: 4 - 305, Ramachandra puram road, near Annapureddy Ramalayam, Nuthakki, Mangalagiri mandal, Guntur Dist. I Have changed my name as Mandala Sanjeeva Reddy (New Name) S/o Mandala Mohana Reddy. Here after my name is known as Mandala Sanjeeva Reddy (New name) S/o Mandala Mohana Reddy
■ I, SUMANJALI SABHAVATH (Old Name), W/o. VENKATESWARLU NAIK BANAVATHU, H.No:1-10, Mannesultan palem, Papayapalem PO, Bellam konda MD, Palnadu Dist -522411, A.P. I have changed my surname as SUMANJALI BANAVATHU (New Name), W/o. VENKATESWARLU NAIK BANAVATHU, Here after my surname is known as SUMANJALI BANAVATHU (New Name), W/o. VENKATESWARLU NAIK BANAVATHU.

GOLD FINANCE
■ బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) ఫోన్ : 81422 92071
■ బంగారం బ్యాంకులలో ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. స్పాట్ క్యాష్. సంప్ర॥ 7989731043
■ బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు కొనబడును. ✆ 87907 41166

WANTED
■ ఆఫీసు మేనేజర్ కావలెను. పి.జి, అడ్మినిస్ట్రేషన్ లో 10 సం॥ల అనుభవం, కంప్యూటర్, 40 సం॥లలోపు వారు రెజ్యూమ్‌లను hoadvtjobs@gmail.com కు పంపగలరు.
■ ఉద్యోగం చేస్తూనే అదనపు ఆదాయం కోసం చూస్తున్నారా? నిరుద్యోగులు, మహిళలు part-time or full time ఖాళీ సమయాల్లో పనిచేస్తూ డబ్బు సంపాదించాలని అనుకుంటున్నారా? సంప్రదించండి. సెల్.85003 53577.
■ శ్రీ కంప్యూటర్, M.S Office, స్పోకెన్ ఇంగ్లీష్, కోర్సు 3 నెలల శిక్షణ ఇచ్చి జాబ్ చూపించబడును. అర్హత: 10th-Degree, 18-28సం॥. 9133444985/89
■ పెదకాకాని దగ్గర శంకర్ కంటి ఆసుపత్రి ప్రక్కన కన్‌స్ట్రక్షన్ సైట్‌లో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ (5 గురు) కావలెను. జీ: 14 వేలు, 12 గం॥ డ్యూటీ ✆ 93911 11702
■ పల్నాడు జిల్లా మాచర్లలో గల మండాడి, నాగార్జున సాగర్ దగ్గర పైప్ లైన్ స్టాక్ యార్డ్ నందు పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. జీతం: 13 వేలు, డ్యూటీ: 12 గంటలు. అర్హత: 10th to Inter, మిగతా వివరాలకు కొరకు సంప్రదించండి. సెల్ నెంబర్ : 96180 87999, 95817 76923.
■ Wanted Computer Hardware & Printer Engineers for Guntur For VLMS IT Solutions,Vja-12. www.vlms.in 9032908558,9701227778

సాక్షి క్లాసిఫైడ్స్
గుంటూరు ప్యాక్ రూ.475/- మాత్రమే (4 లైన్లు)
ప్రతి అదనపు లైను రూ.100/- మాత్రమే
ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం
ప్రతి ప్రకటనపై G.S.T. 5% అదనం
ఈ సెల్‌నెంబర్లలో ప్రకటనల కొరకు సంప్రదించండి
గుంటూరు
7075167663
7075167541

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని దృష్టింగా పరిశీలించి పాఠకులు [illegible] స్పందించాల్సినదిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. [illegible] చెల్లింపులు చేసేముందు పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

క్లుప్తంగా

నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొనండి

తాడికొండ: జనవరి 1న గుంటూరు మల్లికార్జునపేటలోని వైఎస్సార్ సీపీ తాడికొండ నియోజకవర్గ కార్యాలయంలో నిర్వహించే నూతన సంవత్సర వేడుకలకు నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని తాడికొండ నియోజకవర్గ పార్టీ ఇన్చార్జి వనమా బాల వజ్రబాబు(డైమండ్) తెలిపారు. 2026 కొత్త సంవత్సరం సందర్భంగా స్వాగతం పలుకుతూ పార్టీ కార్యాలయంలో ఉదయం 9 గంటలకు కేక్ కటింగ్ జరుగుతుంది అన్నారు. నియోజకవర్గంలోని పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా హాజరు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

భక్తిశ్రద్ధలతో వైకుంఠ ఏకాదశి

ఫిరంగిపురం: మండల పరిధి గ్రామాల్లోని అన్ని వైష్ణవ ఆలయాల్లో మంగళవారం వైకుంఠ ఏకాదశిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవతామూర్తులకు విశేష పూజలు జరిపారు. తెల్లవారుజామున ఆలయాల్లో ఉత్తర ద్వార ముఖంగా ఉన్న స్వామిని దర్శించడానికి భక్తులు బారులు తీరాయలిరారు. ఫిరంగిపురం లోని వేణుగోపాలస్వామి ఆలయంలో వేణుగోపాలుడికి అర్చకులు వంశీకృష్ణ ప్రత్యేక పూజలు చేశారు. గ్రామంలోని సీతా రామచంద్ర స్వామివారికి అర్చకులు రాజేంద్ర వర్మ విశేష పూజలు జరిపారు. 113.తాళ్లూరు గ్రామంలోని వేణుగోపాలస్వామి ఆలయంలో ఉత్తర ద్వారం ద్వారా స్వామివారిని భక్తులు దర్శించుకున్నారు. భక్తులకు అర్చకులు ప్రసన్నమూర్తి తీర్థప్రసాదాలు అందజేశారు.

జాతీయస్థాయి సైన్స్ ప్రాజెక్టుకు ఎంపిక

ఫిరంగిపురం: అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి వరల్డ్ వల్(ఉన్లైన్) జిజ్ఞాస సైన్స్ ఎగ్జిబిషన్-2025ను మంగళవారం నిర్వహించినట్లు హెచ్ఎం లింగాశెట్టి సాంబయ్య తెలిపారు. ఈ పోటీల్లో వేములూరిపాడు జెడ్పీ పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థులు ఉర్ల జ్యోతిర్మయి, భీమనాదుని అమృతలు రూపొందించిన స్మార్ట్ ఆక్సిడెంట్ డిటెక్షన్, ప్రివెన్షన్ సిస్టం ప్రాజెక్టు ద్వితీయ స్థానంలో నిలిచి జాతీయస్థాయికి ఎంపికైందన్నారు. ప్రాజెక్టునకు గైడ్గా వ్యవహరించిన భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు వీఎస్.రామాంజనేయులు, విద్యార్థులను డీఈవో డాక్టర్ సలీం బాషా, జిల్లా సైన్స్ ఆఫీసర్ గోసుల్కిరణ, ఉపాధ్యాయులు అభినందించారు.

ఘనంగా ముక్కోటి పూజలు

తాడికొండ: వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని తాడికొండ, తుళ్లూరు మండలాల్లోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఈ సందర్భంగా వెంకటపాలెం, అనంతవరం టీటీడీ ఆలయాలతో పాటు పలు గ్రామాల్లోని ఆలయాల్లో స్వామి వారిని ఉత్తర ద్వార దిశగా దర్శనానికి ఏర్పాటు చేశారు. దీంతో వేకువజాము నుంచే భక్తులు ఆలయాల్లో క్యూ కట్టారు. దర్శనం అనంతరం సాయంత్రం స్వామివార్లకు గ్రామోత్సవం నిర్వహించారు.

జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ సభ్యుడిగా బ్రహ్మయ్య

తాడికొండ: జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా తనను నియమించినట్లు కంతేటి బ్రహ్మయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాకు ఆయన కృతజ్ఞతలు తెలుపుతూ తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను నిజాయితీగా నిర్వహిస్తానని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ రక్షణ కోసం 1989లో ఏర్పాటు చేసిన చట్టం దుర్వినియోగం కాకుండా తనవంతు కృషి చేస్తానని ఆయన వివరించారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
99122 25447 (మంగళగిరి)
7075167541 (తాడికొండ)
Office mail : sakshigntadvt@gmail.com

• కరుణించవయ్యా.. పురుషోత్తమా!

విజయకీలాద్రి దివ్యక్షేత్రంలో ఉత్తర ద్వారంగా నారాయణుడు

కొలనుకొండ హరేకృష్ణ గోకుల క్షేత్రంలో రాధాకృష్ణులు

సీతానగరంలో అంజన్నకు విశేష పూజ

వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని వైష్ణవాలయాలన్నీ మంగళవారం తెల్లవారుజాము నుంచే గోవింద నామస్మరణతో మార్మోగాయి. ఉత్తర ద్వారంగా కొలువైన పురుషోత్తముడిని దర్శించడానికి భక్తులు ఆలయాలకు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. కరుణించవయ్యా.. కోనేటి రాయుడా అంటూ నారాయణుడిని శరణువేడారు. నిర్వాహకులు ఏర్పాట్లను పరిశీలించగా దాతలు ప్రసాద వితరణ చేశారు. – తాడేపల్లి రూరల్

ఆరోగ్య కేంద్రంలో టాస్క్ఫోర్స్ తనిఖీలు

దుగ్గిరాల: జిల్లా ఆరోగ్య టాస్క్ఫోర్స్ బృందం దుగ్గిరాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. దుగ్గిరాల మండలం కంఠంరాజుకొండూరు గ్రామంలో హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ను సందర్శించిన బృందం అక్కడి రికార్డులు, మందుల నిల్వలు పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం దుగ్గిరాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. కార్యక్రమంలో డీపీఎంఓ డాక్టర్ సుజాత, ఈపీహెచ్ఎమ్ఓ డాక్టర్ ప్రియాంక, డీపీఏ సైమన్, స్థానిక డాక్టర్ ఎండీ ఇజాజ్ అబ్దుల్ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

అరకొరగా యూరియాపై ఆవేదన

దుగ్గిరాల: దుగ్గిరాల సొసైటీలో సరిపడా యూరియా అందుబాటులో ఉండటం లేదంటూ వైఎస్సార్ సీపీ నాయకులు మోరంపూడి ఎంపీటీసీ కుచిపూడి సురేష్ సర్వసభ్య సమావేశంలో అధికారులను నిలదీశారు. మంగళవారం స్థానిక మండల కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వ్యవసాయ అధికారులు తమ శాఖకు సంబంధించి వివరణ ఇచ్చిన అనంతరం ఆయన మాట్లాడారు. మండలంలో రబీ సాగులో రైతులు విరివిగా మొక్కజొన్న పంట వేశారని.. కానీ వారికి సరిపడా యూరియా లభించడంలేదని సురేష్ పేర్కొన్నారు.

డ్రగ్స్ బారి నుంచి విద్యార్థులను కాపాడడమే లక్ష్యం

ప్రసంగిస్తున్న ఎస్పీ వకుల్ జిందాల్

ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

తాడేపల్లి రూరల్: డ్రగ్స్ బారి నుంచి విద్యార్థులను కాపాడడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ స్పష్టం చేశారు. వడ్డేశ్వరం కేఎల్ యూనివర్సిటీ విద్యార్థులకు 'సంకల్పం –మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటం' అనే ప్రత్యేక కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రస్తుతం డ్రగ్స్ సమస్య యువతపై తీవ్ర ప్రభావం చూపుతోందని, ఇది దేశవ్యాప్తంగా ఎదుర్కొంటున్న పెద్ద సమస్య అని అన్నారు. గతంలో డ్రగ్స్ వినియోగం మెట్రో నగరాలకే పరిమితమై ఉండేదని.. నేడు గ్రామాలు, పాఠశాలల వరకు విస్తరించడం బాధాకర విషయమని తెలిపారు. 'సంకల్పం' కార్యక్రమం ద్వారా విద్యార్థులకు డ్రగ్స్ గురించి విస్తృత అవగాహన కల్పిస్తున్నామన్నారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ(ఏఆర్) ఎ.హనుమంతరావు, జిల్లా అదనపు ఎస్పీలు జీవీ రమణమూర్తి, ఏటీవీ రవికుమార్, ఎస్సీ, ఎస్టీ డీఎస్పీ శ్రీనివాసులు, ఎస్సీ సీఐలు అలహరి శ్రీనివాస్, రాంబాబు, ఐటీ కోర్ సీఐ నిస్సార్ బాషా, తాడేపల్లి సీఐ వీరేంద్రబాబు, ఎస్ఐ ఖాజావలి, ఇతర పోలీస్ అధికారులు, కేఎల్యూ వీసీ డాక్టర్ పార్థసారధి వర్మ, రిజిస్ట్రార్ కె.సుబ్బారావు, కళాశాల యాజమాన్యం, విద్యార్థులు పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

చిన్నారికి పరీక్ష చేస్తున్న ఆరోగ్య సిబ్బంది

ఫిరంగిపురం: మండలంలోని 113.తాళ్లూరు గ్రామంలోని ఎస్సీ కాలనీలో మంగళవారం ఆరోగ్య సిబ్బంది ఫీవర్ సర్వే నిర్వహించారు. కాలనీలో మూడేళ్ల పాపకు జ్వరం రావడంతో పరీక్షలు అనంతరం డెంగీ పాజిటివ్గా గుర్తించి గుంటూరులోని ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స నిమిత్తం పంపించారు. దీంతో ఆరోగ్య సిబ్బంది కాలనీకి వెళ్లి డెంగీ పాజిటివ్ వచ్చిన వారి ఇంటి చుట్టుపక్కల ఇళ్లల్లో రక్తపూత పరీక్షలు చేశారు. ఇళ్లలోని మంచినీటి తొట్లు, మురుగు కాలువలను పరిశీలించారు. మురుగు కాలువల్లో దోమల లార్వా నిర్మూలనకు ఎబేట్ ద్రావణాన్ని చల్లించారు. కాలనీ వాసులకు ఇళ్ల చుట్టుపక్కల పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మలేరియా హెల్త్ అసిస్టెంట్ జె.బాబూరావు, హెచ్ఎస్లు షేక్.అబ్దుల్ రెహమాన్, రోశయ్య తదితరులు పాల్గొన్నారు.

హెచ్పీవీ వ్యాక్సిన్ను సద్వినియోగం చేసుకోవాలి

కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు

తాడేపల్లి రూరల్: రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి ఆధ్వర్యంలో నిర్వహించనున్న హెచ్పీవీ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని గైనకాలజిస్టులు డాక్టర్ సుధా, డాక్టర్ స్వాతి, డాక్టర్ కుచిపూడి మనోజ్ఞలు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు, తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. వైద్యులు మాట్లాడుతూ.. వ్యాక్సిన్ను తొమ్మిది నుంచి 14 ఏళ్లలోపు బాలికలు, కళాశాలలో 9 నుంచి 15 ఏళ్ల ప్రతి బాలిక సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి అధ్యక్షుడు శెట్టి రామకృష్ణ, పాస్ట్ ప్రెసిడెంట్ మున్నంగి వివేకానందరెడ్డి మాట్లాడుతూ.. ఉచిత వ్యాక్సినేషన్కు పేరు నమోదు చేయించుకునేందుకు ఈనెల 31 చివరి తేదీ అన్నారు. వివరాలకు 99480 74365 నంబర్ను సంప్రదించాలని కోరారు. క్లబ్ ప్రతినిధులు పంగాని శ్రీకాంత్, జొన్న రాజేష్, కట్టారి శివన్నారాయణ, రమేష్, శెట్టి కేశవరావు, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా భూమిని అమ్ముతున్నారని ఫిర్యాదు

తాడికొండ: తమ పూర్వీకులకు చెందిన భూమిని మసీదు కమిటీ పేరుతో అక్రమంగా అమ్ముకుంటున్నారని లాం గ్రామానికి చెందిన షేక్ జాఫర్ బి ఆమె సోదరి ఆరోపించారు. ఆయన మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేసి వారు మీడియాతో మాట్లాడారు. తమ నాయనమ్మ షేక్ జాన్ బీ పేరిట లాం గ్రామంలో 2.70 ఎకరాల భూమి ఉందని.. ఆ భూమిని మసీదు పెద్దగా ఉన్నందుకు దాతలు కొనుగోలు చేసి వారి పేరిట రిజిస్ట్రేషన్ చేశారని.. అతను 2000లో చనిపోగా మసీదులో ఉన్న పేపర్లను అడగగా ఇవ్వకుండా బెదిరించారని అన్నారు. 2024లో గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు 1.36 సెంట్లను అమ్ముకునేందుకు మసీదుకు చెందిన పెద్ద, కమిటీ మెంబర్లతో కలిసి వారసులుగా ఉన్నవారు చనిపోయినట్టు చూపించి అమ్ముకునేందుకు యత్నించారన్నారు. ఆన్లైన్లో భూమి తమ నాయనమ్మ పేరు మీదే ఉందని.. అక్రమంగా అమ్ముకుంటున్న టీడీపీ నాయకులపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

ఎన్హెచ్ఆర్సీ మండల ప్రెసిడెంట్గా రాంబాబు

మంగళగిరి టౌన్: ఆత్మకూరుకు చెందిన పులిపర్తి రాంబాబును నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ(ఎన్హెచ్ఆర్సీ) మంగళగిరి ప్రెసిడెంట్గా నియమిస్తూ మంగళవారం ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ.. జాతీయ మానవ హక్కుల సమితి చైర్మన్ డాక్టర్ మహమ్మద్ యాసీన్, గుంటూరు జిల్లా అధ్యక్షులు మున్నంగి వివేకానందరెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చైర్మన్ శ్యామలా కోటిరెడ్డిలు తన పదవికి సహకరించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.

పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ

దుగ్గిరాల: ఏడు గ్రామాల్లో రీ సర్వే పూర్తయ్యిందని.. జనవరి 2 నుంచి 9వ తేదీ వరకు వాటికి సంబంధించిన కొత్త పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ జరుగుతుందని.. ప్రజలు వాటిని తీసుకోవాలని తహసీల్దార్ ఐ.సునీత తెలిపారు. మంగళవారం దుగ్గిరాల తహసీల్దారు కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ.. రీ సర్వేకు సంబంధించిన కచ్చితమైన రసీదు కలిగిన వారు పాల్గొని వారికి సంబంధించిన పీ.పీ.బి పుస్తకాలు తీసుకోవాలని కోరారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

RACPC మంగళగిరి బ్రాంచ్, 1వ అంతస్తు, CA-5, CFC ఏరియా, హోండా షోరూమ్ వెనుక, ఆటోనగర్, మంగళగిరి, గుంటూరు జిల్లా-522503.

రూల్-8(1) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 క్రింద స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్ 2002 (2002 నందు నెం.3) యొక్క 3తో చదువుకోవలసిన సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సదరు నోటీసులు అందిన తేది నుండి 60 రోజులలోపు ఆ నోటీసులలో పేర్కొనబడిన మొత్తములను మరియు వాటిపై వడ్డీతో తిరిగి చెల్లించవలసిందిగా క్రింద పేర్కొనబడిన ఋణగ్రహీతలను & హామీదారులను కోరుతూ డిమాండ్ నోటీసులను జారీచేయడమైనది.

ఋణగ్రహీతలు & హామీదారులు బకాయి సొమ్మును సదరు సమయములోపు తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13, సబ్-సెక్షన్ (4) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్ఫోర్స్మెంట్ చట్టం, 2002 నందలి రూల్ 8 ప్రకారం దిగువ వివరించిన ఆస్తులను తేది 26.12.2025 న స్వాధీనత తీసుకోవడమైనదని ఋణగ్రహీతలు/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ముఖ్యంగా ఋణగ్రహీతలు & హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమును ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎవరు ఎట్టి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తికి సంబంధించిన ఏవిధమైన లావాదేవీలైనా వారి పేర్ల ఎదురుగా పేర్కొనబడిన బాకీల మొత్తములకు మరియు వానిపై వడ్డీ మరియు ఇతర ఖర్చులు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

సెక్షన్ 13, సబ్-సెక్షన్ (8) చట్టప్రకారము ఋణగ్రహీతలు & హామీదారులు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

ఋణగ్రహీతలు, బకాయి, డిమాండ్ నోటీసు & స్వాధీనత నోటీసు తేదీలు మరియు ఆస్తుల వివరాలు

1. ఋణగ్రహీత పేరు & చిరునామా : శ్రీమతి అడపా పద్మ, భర్త : రమేష్, హెచ్ నెం.5-235, లేళ్లపూడి మంగళగిరి, గుంటూరు జిల్లా-522503. హోమ్ లోన్ అకౌంట్ నెం.40596582671
చెల్లించవలసిన మొత్తం బకాయి : తేది.22.08.2025 నాటికి రూ.4,96,261/- (అక్షరాల నాలుగు లక్షల తొంభై ఆరు వేల రెండు వందల అరవై ఒక్క రూపాయలు మాత్రమే) + తేది.23.08.2025 నుండి భవిష్య వడ్డీ, ఖర్చులు, కాస్ట్స్, ఇతర ఛార్జీలు మొ॥వి.
డిమాండ్ నోటీసు తేది : 25.08.2025 — స్వాధీనత నోటీసు తేది : 26.12.2025
స్థిరాస్తి వివరములు : షెడ్యూల్-ఎ : గుంటూరు జిల్లా రిజిస్ట్రేషన్, మంగళగిరి సబ్-రిజిస్ట్రేషన్, అమరావతి క్యాపిటల్ సిటీ యొక్క పరిధి, నవులూరు ఏరియా, సర్వే నెం॥.178-2, 178-3B, 179-3, 180-1, 180-2, 180-3A, 180-3B, 181-2B, 181-1D, 181-4, 183-1, 183-2, 183-3, 202-2, 202-3, 202-4, 202-5, 202-6, 203-B, 209-2 యొక్క మంగళగిరి నందు మొత్తం విస్తీర్ణం ఎకరా 6.733 సెంట్లలోని భూమి. బ్లాక్ హద్దులు : ఉత్తరం : ఓపెన్ స్పేస్, దక్షిణం : 09.00 మీ॥ల వెడల్పు రోడ్డు, పడమర : బ్లాక్ నెం.C7, తూర్పు : 09.00 మీ॥ల వెడల్పు రోడ్డు.
షెడ్యూల్-బి : అమరావతి, నవులూరు, PMAY (U)-వైఎస్ఆర్ జగనన్న నగర్ యొక్క సర్వే నెం॥.178-2, 178-3B, 179-3, 180-1, 180-2, 180-3A, 180-3B, 181-2B, 181-1D, 181-4, 183-1, 183-2, 183-3, 202-2, 202-3, 202-4, 202-5, 202-6, 203-B, 209-2 నందు మొత్తం బ్లాక్ ఏరియా 704 చ॥గ॥లలోని అవిభాజ్యమైన వాటాతో ఉన్న విస్తీర్ణం 22 చ॥గ॥లు భూమి నందు గ్రౌండ్ ఫ్లోర్లోని విస్తీర్ణం 430 చ॥అ॥లతో (కామన్ ఏరియాలోని ప్రతిపాదిత వాటాతో కలిపి) బ్లాక్ నెం.C8లోని ఫ్లాట్ నెం.GF-2 తో ఉన్న ఒక ఫ్లాట్. గ్రౌండ్ ఫ్లోర్లోని ఫ్లాట్ నెం.GF-2 యొక్క హద్దులు : ఉత్తరం : ఫ్లాట్ నెం.GF-2, దక్షిణం : ఫ్లాట్ నెం.GF-4, పడమర : ఫ్లాట్ నెం.GF-6, తూర్పు : ఓపెన్ స్పేస్.

2. ఋణగ్రహీత పేరు & చిరునామా : శ్రీమతి చిల్లపల్లి నాగలక్ష్మి, భర్త : నాగేశ్వరరావు, 8-278, పెనుమాక రోడ్డు దగ్గర, యెర్రబాలెం, మంగళగిరి, గుంటూరు జిల్లా-522503. హోమ్ లోన్ అకౌంట్ నెం.40648628522
చెల్లించవలసిన మొత్తం బకాయి : తేది.22.08.2025 నాటికి రూ.4,27,804/- (అక్షరాల నాలుగు లక్షల ఇరవై ఏడు వేల ఎనిమిది వందల నాలుగు రూపాయలు మాత్రమే) + తేది.23.08.2025 నుండి భవిష్య వడ్డీ, ఖర్చులు, కాస్ట్స్, ఇతర ఛార్జీలు మొ॥వి.
డిమాండ్ నోటీసు తేది : 25.08.2025 — స్వాధీనత నోటీసు తేది : 26.12.2025
స్థిరాస్తి వివరములు : షెడ్యూల్-ఎ : గుంటూరు జిల్లా రిజిస్ట్రేషన్, మంగళగిరి సబ్-రిజిస్ట్రేషన్, అమరావతి క్యాపిటల్ సిటీ యొక్క పరిధి, నవులూరు ఏరియా, సర్వే నెం॥.178-2, 178-3B, 179-3, 180-1, 180-2, 180-3A, 180-3B, 181-2B, 181-1D, 181-4, 183-1, 183-2, 183-3, 202-2, 202-3, 202-4, 202-5, 202-6, 203-B, 209-2 యొక్క మంగళగిరి నందు మొత్తం విస్తీర్ణం ఎకరా 6.733 సెంట్లలోని భూమి. బ్లాక్ హద్దులు : ఉత్తరం : 09.00 మీ॥ల వెడల్పు రోడ్డు, దక్షిణం : 09.00 మీ॥ల వెడల్పు రోడ్డు, పడమర : బ్లాక్ నెం.C1, తూర్పు : బ్లాక్ నెం.C3.
షెడ్యూల్-బి : అమరావతి, నవులూరు, PMAY (U)-వైఎస్ఆర్ జగనన్న నగర్ యొక్క సర్వే నెం॥.178-2, 178-3B, 179-3, 180-1, 180-2, 180-3A, 180-3B, 181-2B, 181-1D, 181-4, 183-1, 183-2, 183-3, 202-2, 202-3, 202-4, 202-5, 202-6, 203-B, 209-2 నందు మొత్తం బ్లాక్ ఏరియా 608 చ॥గ॥లలోని అవిభాజ్యమైన వాటాతో ఉన్న విస్తీర్ణం 19 చ॥గ॥లు భూమి నందు రెండవ అంతస్తులోని విస్తీర్ణం 365 చ॥అ॥లతో (కామన్ ఏరియాలోని ప్రతిపాదిత వాటాతో కలిపి) బ్లాక్ నెం.C2లోని ఫ్లాట్ నెం.SF-6తో ఉన్న ఒక ఫ్లాట్. రెండవ అంతస్తులోని ఫ్లాట్ నెం.SF-6 యొక్క హద్దులు : ఉత్తరం : ఫ్లాట్ నెం.SF-7, దక్షిణం : ఫ్లాట్ నెం.SF-5, పడమర : బ్లాక్ నెం.C1, తూర్పు : ఫ్లాట్ నెం.SF-3.

3. ఋణగ్రహీత పేరు & చిరునామా : శ్రీమతి చిత్రాడి దుర్గ, భర్త: శ్రీనివాసరావు, హెచ్.నెం. 4-549, బాపనైన నగర్-2, ఉడా కాలనీ, నవులూరు, మంగళగిరి, గుంటూరు జిల్లా-522503. హోమ్ లోన్ అకౌంట్ నెం. 40653212244
చెల్లించవలసిన మొత్తం బకాయి : తేది.22.08.2025 నాటికి రూ.4,57,509/- (అక్షరాల నాలుగు లక్షల యాభై ఏడు వేల ఐదు వందల తొమ్మిది రూపాయలు మాత్రమే) + తేది.23.08.2025 నుండి భవిష్య వడ్డీ, ఖర్చులు, కాస్ట్స్, ఇతర ఛార్జీలు మొ॥వి.
డిమాండ్ నోటీసు తేది : 25.08.2025 — స్వాధీనత నోటీసు తేది : 26.12.2025
స్థిరాస్తి వివరములు : షెడ్యూల్-ఎ : గుంటూరు జిల్లా రిజిస్ట్రేషన్, మంగళగిరి సబ్-రిజిస్ట్రేషన్, అమరావతి క్యాపిటల్ సిటీ, నవులూరు ఏరియా, సర్వే నెం. 178/2, 178/3B, 179/3, 180/1, 180/2, 180/3A, 180/3B, 181/2B, 181/1D, 181/4, 183/1, 183/2, 183/3, 202/2, 202/3, 202/4, 202/5, 202/5, 202/6, 203/B, 209/2 లో మొత్తం విస్తీర్ణం ఎ. 6.733 సెంట్లలోని భూమి. హద్దులు : ఉత్తరం: 06.00 మీ॥ వెడల్పు రోడ్డు, దక్షిణం: శూన్యాకాశం, పడమర: శూన్యాకాశం, తూర్పు: బ్లాక్ నెం. B4.
షెడ్యూల్-బి : అమరావతి, నవులూరు, PMAY (U)-వైఎస్ఆర్ జగనన్ననగర్, సర్వే నెం. 178/2, 178/3B, 179/3, 180/1, 180/2, 180/3A, 180/3B, 181/2B, 181/1D, 181/4, 183/1, 183/2, 183/3, 202/2, 202/3, 202/4, 202/5, 202/5, 202/6, 203/B, 209/2 లో మొత్తం బ్లాక్ ఏరియా 608 చ॥గ॥లలోని అవిభాజ్యమైన వాటాతో ఉన్న విస్తీర్ణం 19 చ॥గ॥లు భూమి నందు రెండవ అంతస్తులోని విస్తీర్ణం 365 చ॥అ॥లతో (కామన్ ఏరియాలోని ప్రతిపాదిత వాటాతో కలిపి) బ్లాక్ నెం.B3 లోని ఫ్లాట్ నెం. SF-8 తో ఉన్న ఒక ఫ్లాట్. రెండవ అంతస్తులోని ఫ్లాట్ నెం. SF-8 యొక్క హద్దులు : ఉత్తరం : శూన్యాకాశం, దక్షిణం : ఫ్లాట్ నెం. SF-7, పడమర : శూన్యాకాశం, తూర్పు : ఫ్లాట్ నెం. SF-1.

4. ఋణగ్రహీత పేరు & చిరునామా : శ్రీమతి వంతల లక్ష్మి తిరుపతమ్మ, భర్త: రఫీ, హెచ్.నెం. 4-274, కంతేరు రోడ్, సెయింట్ ఏరియా నిడమర్రు, గుంటూరు జిల్లా-522503. హోమ్ లోన్ అకౌంట్ నెం. 40794759736
చెల్లించవలసిన మొత్తం బకాయి : తేది.22.08.2025 నాటికి రూ.3,44,337/- (అక్షరాల మూడు లక్షల నలభై నాలుగు వేల మూడు వందల ముప్పై మూడు రూపాయలు మాత్రమే) + తేది.23.08.2025 నుండి భవిష్య వడ్డీ, ఖర్చులు, కాస్ట్స్, ఇతర ఛార్జీలు మొ॥వి.
డిమాండ్ నోటీసు తేది : 25.08.2025 — స్వాధీనత నోటీసు తేది : 26.12.2025
స్థిరాస్తి వివరములు : షెడ్యూల్-ఎ : గుంటూరు జిల్లా రిజిస్ట్రేషన్, మంగళగిరి సబ్-రిజిస్ట్రేషన్, అమరావతి క్యాపిటల్ సిటీ నిడమర్రు పరిధి, సర్వే నెం. 217 & 218 లో మొత్తం విస్తీర్ణం ఎ. 3.95 సెంట్లలోని భూమి. హద్దులు : ఉత్తరం: బ్లాక్ నెం. A2, దక్షిణం: 09.00 మీ॥ వెడల్పు రోడ్డు, పడమర: బ్లాక్ నెం. B2, తూర్పు: బ్లాక్ నెం. B4.
షెడ్యూల్-బి : అమరావతి, నిడమర్రు, PMAY (U)-వైఎస్ఆర్ జగనన్ననగర్, సర్వే నెం. 217 & 218 లో మొత్తం బ్లాక్ ఏరియా 608 చ॥గ॥లలోని అవిభాజ్యమైన వాటాతో ఉన్న విస్తీర్ణం 19 చ॥గ॥లు భూమి నందు మొదటి అంతస్తులోని విస్తీర్ణం 365 చ॥అ॥లతో (కామన్ ఏరియాలోని ప్రతిపాదిత వాటాతో కలిపి) బ్లాక్ నెం.B3 లోని ఫ్లాట్ నెం. FF-3 తో ఉన్న ఒక ఫ్లాట్. మొదటి అంతస్తులోని ఫ్లాట్ నెం. FF-3 యొక్క హద్దులు : ఉత్తరం : ఫ్లాట్ నెం. FF-4, దక్షిణం : ఫ్లాట్ నెం. FF-2, పడమర : బ్లాక్ నెం. B-2, తూర్పు : ఫ్లాట్ నెం. FF-6.

5. ఋణగ్రహీత పేరు & చిరునామా : శ్రీమతి దానరి రాజేశ్వరి, భర్త : దాను, హెచ్.నెం.11-134E, లుదారన్ చర్చి దగ్గర, పాత మంగళగిరి, గుంటూరు జిల్లా-522502. హోమ్ లోన్ అకౌంట్ నెం. 40948388837
చెల్లించవలసిన మొత్తం బకాయి : తేది.22.08.2025 నాటికి రూ.3,52,455/- (అక్షరాల మూడు లక్షల యాభై రెండు వేల నాలుగు వందల యాభై ఐదు రూపాయలు మాత్రమే) + తేది.23.08.2025 నుండి భవిష్య వడ్డీ, ఖర్చులు, కాస్ట్స్, ఇతర ఛార్జీలు మొ॥వి.
డిమాండ్ నోటీసు తేది : 25.08.2025 — స్వాధీనత నోటీసు తేది : 26.12.2025
స్థిరాస్తి వివరములు : షెడ్యూల్-ఎ : గుంటూరు జిల్లా రిజిస్ట్రేషన్, మంగళగిరి సబ్-రిజిస్ట్రేషన్, మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పోరేషన్, రాజీవ్గృహకల్ప ఏరియా పరిధి, మంగళగిరి సర్వే నెం. 39/4 (పాత సర్వేనెం. 39/3) లో మొత్తం విస్తీర్ణం ఎ. 14.70 సెంట్లలోని భూమి. హద్దులు : ఉత్తరం : బ్లాక్ నెం. B2, దక్షిణం : 12.00 మీ॥ వెడల్పు రోడ్డు, పడమర : బ్లాక్ నెం. B12, తూర్పు : 12.00 మీ॥ వెడల్పు రోడ్డు.
షెడ్యూల్-బి : PMAY (U)-వైఎస్ఆర్ జగనన్న నగర్, రాజీవ్గృహకల్ప కాలనీ, సర్వే నెం. 39/4 (పాత సర్వేనెం. 39/3) లో మొత్తం బ్లాక్ ఏరియా 319.61 చ॥గ॥లలోని అవిభాజ్యమైన వాటాతో ఉన్న విస్తీర్ణం 19 చ॥గ॥లు భూమి నందు మూడవ అంతస్తులోని విస్తీర్ణం 365 చ॥అ॥లతో (కామన్ ఏరియాలోని ప్రతిపాదిత వాటాతో కలిపి) బ్లాక్ నెం.B22 లోని ఫ్లాట్ నెం.TF-6తో ఉన్న ఒక ఫ్లాట్. మూడవ అంతస్తులోని ఫ్లాట్ నెం. TF-6 యొక్క హద్దులు : ఉత్తరం: బ్లాక్ నెం.B32, దక్షిణం: ఫ్లాట్ నెం.TF-3, పడమర: బ్లాక్ నెం. B21, తూర్పు: ఫ్లాట్ నెం.TF-5.

6. ఋణగ్రహీత పేరు & చిరునామా : శ్రీమతి దానరి సునీత, భర్త : సుబ్బారావు, హెచ్ నెం.3-144, MSS కాలనీ, నవులూరు (ఆర్), మంగళగిరి, గుంటూరు జిల్లా-522503. హోమ్ లోన్ అకౌంట్ నెం.40800662514
చెల్లించవలసిన మొత్తం బకాయి : తేది.22.08.2025 నాటికి రూ.4,71,171/- (అక్షరాల నాలుగు లక్షల డెబ్బై ఒక్క వేల నూట డెబ్బై ఒక్క రూపాయలు మాత్రమే) + తేది.23.08.2025 నుండి భవిష్య వడ్డీ, ఖర్చులు, కాస్ట్స్, ఇతర ఛార్జీలు మొ॥వి.
డిమాండ్ నోటీసు తేది : 25.08.2025 — స్వాధీనత నోటీసు తేది : 26.12.2025
స్థిరాస్తి వివరములు : షెడ్యూల్-ఎ : గుంటూరు జిల్లా రిజిస్ట్రేషన్, మంగళగిరి సబ్-రిజిస్ట్రేషన్, అమరావతి క్యాపిటల్ సిటీ యొక్క పరిధి, నవులూరు ఏరియా, సర్వే నెం॥.178-2, 178-3B, 179-3, 180-1, 180-2, 180-3A, 180-3B, 181-2B, 181-1D, 181-4, 183-1, 183-2, 183-3, 202-2, 202-3, 202-4, 202-5, 202-6, 203-B, 209-2 యొక్క మంగళగిరి నందు మొత్తం విస్తీర్ణం ఎకరా 6.733 సెంట్లలోని భూమి. బ్లాక్ హద్దులు : ఉత్తరం : ఓపెన్ స్పేస్, దక్షిణం : 09.00 మీ॥ల వెడల్పు రోడ్డు, పడమర : 09.00 మీ॥ల వెడల్పు రోడ్డు, తూర్పు : బ్లాక్ నెం.C8.
షెడ్యూల్-బి : అమరావతి, నవులూరు, PMAY (U)-వైఎస్ఆర్ జగనన్న నగర్ యొక్క సర్వే నెం॥.178-2, 178-3B, 179-3, 180-1, 180-2, 180-3A, 180-3B, 181-2B, 181-1D, 181-4, 183-1, 183-2, 183-3, 202-2, 202-3, 202-4, 202-5, 202-6, 203-B, 209-2 నందు మొత్తం బ్లాక్ ఏరియా 704 చ॥గ॥లలోని అవిభాజ్యమైన వాటాతో ఉన్న విస్తీర్ణం 22 చ॥గ॥లు భూమి నందు మూడవ అంతస్తులోని విస్తీర్ణం 365 చ॥అ॥లతో (కామన్ ఏరియాలోని ప్రతిపాదిత వాటాతో కలిపి) బ్లాక్ నెం.C7లోని ఫ్లాట్ నెం.TF-4 తో ఉన్న ఒక ఫ్లాట్. మూడవ అంతస్తులోని ఫ్లాట్ నెం.TF-4 యొక్క హద్దులు : ఉత్తరం : శూన్యాకాశం, దక్షిణం : ఫ్లాట్ నెం.TF-3, పడమర : శూన్యాకాశం, తూర్పు : ఫ్లాట్ నెం.TF-5.

7. ఋణగ్రహీత పేరు & చిరునామా : శ్రీమతి గదవాను నాగలక్ష్మి, భర్త: అనిల్ కుమార్, హెచ్ నెం.8-133, 3వ వార్డు, ప్రభుత్వ పాఠశాల దగ్గర, యర్రబాలెం, మంగళగిరి, గుంటూరు జిల్లా-522503. హోమ్ లోన్ అకౌంట్ నెం.41018818863
చెల్లించవలసిన మొత్తం బకాయి : తేది.22.08.2025 నాటికి రూ.4,87,264/- (అక్షరాల నాలుగు లక్షల ఎనభై ఏడు వేల రెండు వందల అరవై నాలుగు రూపాయలు మాత్రమే) + తేది.23.08.2025 నుండి భవిష్య వడ్డీ, ఖర్చులు, కాస్ట్స్, ఇతర ఛార్జీలు మొ॥వి.
డిమాండ్ నోటీసు తేది : 25.08.2025 — స్వాధీనత నోటీసు తేది : 26.12.2025
స్థిరాస్తి వివరములు : షెడ్యూల్-ఎ : గుంటూరు జిల్లా రిజిస్ట్రేషన్, మంగళగిరి సబ్-రిజిస్ట్రేషన్, అమరావతి క్యాపిటల్ సిటీ యొక్క పరిధి, నవులూరు ఏరియా, సర్వే నెం॥.178-2, 178-3B, 179-3, 180-1, 180-2, 180-3A, 180-3B, 181-2B, 181-1D, 181-4, 183-1, 183-2, 183-3, 202-2, 202-3, 202-4, 202-5, 202-6, 203-B, 209-2 యొక్క మంగళగిరి నందు మొత్తం విస్తీర్ణం ఎకరా 6.733 సెంట్లలోని భూమి. బ్లాక్ హద్దులు : ఉత్తరం : 09.00 మీ॥ల వెడల్పు రోడు, దక్షిణం : 09.00 మీ॥ల వెడల్పు రోడ్డు, పడమర : ఓపెన్ స్పేస్, తూర్పు : బ్లాక్ నెం.C2.
షెడ్యూల్-బి : అమరావతి, నవులూరు, PMAY (U)-వైఎస్ఆర్ జగనన్న నగర్ యొక్క సర్వే నెం॥.178-2, 178-3B, 179-3, 180-1, 180-2, 180-3A, 180-3B, 181-2B, 181-1D, 181-4, 183-1, 183-2, 183-3, 202-2, 202-3, 202-4, 202-5, 202-6, 203-B, 209-2 నందు మొత్తం బ్లాక్ ఏరియా 704 చ॥గ॥లలోని అవిభాజ్యమైన వాటాతో ఉన్న విస్తీర్ణం 22 చ॥గ॥లు భూమి నందు రెండవ అంతస్తులోని విస్తీర్ణం 365 చ॥అ॥లతో (కామన్ ఏరియాలోని ప్రతిపాదిత వాటాతో కలిపి) బ్లాక్ నెం.C1లోని ఫ్లాట్ నెం.SF-4 తో ఉన్న ఒక ఫ్లాట్. రెండవ అంతస్తులోని ఫ్లాట్ నెం.SF-4 యొక్క హద్దులు : ఉత్తరం : ఫ్లాట్ నెం.SF-3, దక్షిణం : శూన్యాకాశం, పడమర : ఫ్లాట్ నెం.SF-5, తూర్పు : బ్లాక్ నెం.C2.

8. ఋణగ్రహీత పేరు & చిరునామా : శ్రీమతి గుడిమెట్ల కవిత, భర్త: వెంకట రావు, ఇంటి నెం.4-78, దొండపాడు, గుంటూరు జిల్లా-522237. హోమ్ లోన్ అకౌంట్ నెం.40837482698.
చెల్లించవలసిన మొత్తం బకాయి : తేది.22.08.2025 నాటికి రూ.4,89,967/- (అక్షరాల నాలుగు లక్షల ఎనభై తొమ్మిది వేల తొమ్మిది వందల అరవై ఏడు రూపాయలు మాత్రమే) + తేది.23.08.2025 నుండి భవిష్య వడ్డీ, ఖర్చులు, కాస్ట్స్, ఇతర ఛార్జీలు మొ॥వి.
డిమాండ్ నోటీసు తేది : 25.08.2025 — స్వాధీనత నోటీసు తేది : 26.12.2025
స్థిరాస్తి వివరములు : షెడ్యూల్-ఎ : గుంటూరు జిల్లా రిజిస్ట్రేషన్, తుళ్లూరు సబ్-రిజిస్ట్రేషన్, అమరావతి క్యాపిటల్ సిటీ యొక్క పరిధి, దొండపాడు ఏరియా, పిచికలపాలెం, దొండపాడు, బోరుపాలెం, పిచుకలపాలెం 2 సర్వే నెం నందు మొత్తం విస్తీర్ణం ఎకరా 11.50 సెంట్లలోని మొత్తం విస్తీర్ణం ఎకరా 3.475 సెంట్ల భూమి. బ్లాక్ హద్దులు : ఉత్తరం : ఓపెన్ స్పేస్, దక్షిణం : 09.00 మీ॥ల వెడల్పు రోడ్డు, పడమర : ఓపెన్ స్పేస్, తూర్పు : బ్లాక్ నెం.C9.
షెడ్యూల్-బి : అమరావతి, దొండపాడు, PMAY (U)-వైఎస్ఆర్ జగనన్న నగర్ యొక్క పిచుకలపాలెం 5 సర్వే నెం నందు మొత్తం బ్లాక్ ఏరియా 704 చ॥గ॥లలోని అవిభాజ్యమైన వాటాతో ఉన్న విస్తీర్ణం 22 చ॥గ॥లు భూమి నందు రెండవ అంతస్తులోని విస్తీర్ణం 365 చ॥అ॥లతో (కామన్ ఏరియాలోని ప్రతిపాదిత వాటాతో కలిపి) బ్లాక్ నెం.C8 లోని ఫ్లాట్ నెం.SF-1 తో ఉన్న ఒక ఫ్లాట్. రెండవ అంతస్తులోని ఫ్లాట్ నెం.SF-1 యొక్క హద్దులు : ఉత్తరం : ఫ్లాట్ నెం.SF-2, దక్షిణం : శూన్యాకాశం, పడమర : శూన్యాకాశం, తూర్పు : ఫ్లాట్ నెం.SF-8.

9. ఋణగ్రహీత పేరు & చిరునామా : శ్రీమతి జయ లక్ష్మి రెడ్డి, భర్త: నాగరాజు, మంగళగిరి, గుంటూరు జిల్లా-522503. హోమ్ లోన్ అకౌంట్ నెం.40596487518.
చెల్లించవలసిన మొత్తం బకాయి : తేది.22.08.2025 నాటికి రూ.4,13,085/- (అక్షరాల నాలుగు లక్షల పదమూడు వేల ఎనభై ఐదు రూపాయలు మాత్రమే) + తేది.23.08.2025 నుండి భవిష్య వడ్డీ, ఖర్చులు, కాస్ట్స్, ఇతర ఛార్జీలు మొ॥వి.
డిమాండ్ నోటీసు తేది : 25.08.2025 — స్వాధీనత నోటీసు తేది : 26.12.2025
స్థిరాస్తి వివరములు : షెడ్యూల్-ఎ : గుంటూరు జిల్లా రిజిస్ట్రేషన్, మంగళగిరి సబ్-రిజిస్ట్రేషన్, అమరావతి క్యాపిటల్ సిటీ, నవులూరు ఏరియా, సర్వే నెం. 178/2, 178/3B, 179/3, 180/1, 180/2, 180/3A, 180/3B, 181/2B, 181/1D, 181/4, 183/1, 183/2, 183/3, 202/2, 202/3, 202/4, 202/5, 202/5, 202/6, 203/B, 209/2 లో మొత్తం విస్తీర్ణం ఎ. 6.733 సెంట్లలోని భూమి. హద్దులు : ఉత్తరం: 09.00 మీ॥ వెడల్పు రోడ్డు, దక్షిణం: పార్కింగ్ ఏరియా, పడమర: శూన్యాకాశం, తూర్పు: బ్లాక్ నెం. B2.
షెడ్యూల్-బి : అమరావతి, నవులూరు, PMAY (U)-వైఎస్ఆర్ జగనన్ననగర్, సర్వే నెం. 178/2, 178/3B, 179/3, 180/1, 180/2, 180/3A, 180/3B, 181/2B, 181/1D, 181/4, 183/1, 183/2, 183/3, 202/2, 202/3, 202/4, 202/5, 202/5, 202/6, 203/B, 209/2 లో మొత్తం బ్లాక్ ఏరియా 608 చ॥గ॥లలోని అవిభాజ్యమైన వాటాతో ఉన్న విస్తీర్ణం 19 చ॥గ॥లు భూమి నందు మొదటి అంతస్తులోని విస్తీర్ణం 365 చ॥అ॥లతో (కామన్ ఏరియాలోని ప్రతిపాదిత వాటాతో కలిపి) బ్లాక్ నెం.B1 లోని ఫ్లాట్ నెం. FF-4 తో ఉన్న ఒక ఫ్లాట్. మొదటి అంతస్తులోని ఫ్లాట్ నెం. FF-4 యొక్క హద్దులు : ఉత్తరం : ఫ్లాట్ నెం. FF-3, దక్షిణం : శూన్యాకాశం, పడమర : ఫ్లాట్ నెం. FF-5, తూర్పు : బ్లాక్ నెం. B-2.

10. ఋణగ్రహీత పేరు & చిరునామా : శ్రీమతి కారెపు కాంతి స్వరూప, భర్త : శ్రీనివాసరావు, హెచ్.నెం.11-325, ఇండస్ట్రియల్ ఏరియా, యర్రబాలెం, మంగళగిరి, గుంటూరు జిల్లా-522503. హోమ్ లోన్ అకౌంట్ నెం.40800580888.
చెల్లించవలసిన మొత్తం బకాయి : తేది.22.08.2025 నాటికి రూ.4,46,015/- (అక్షరాల నాలుగు లక్షల నలభై ఆరు వేల పదిహేను రూపాయలు మాత్రమే) + తేది.23.08.2025 నుండి భవిష్య వడ్డీ, ఖర్చులు, కాస్ట్స్, ఇతర ఛార్జీలు మొ॥వి.
డిమాండ్ నోటీసు తేది : 25.08.2025 — స్వాధీనత నోటీసు తేది : 26.12.2025
స్థిరాస్తి వివరములు : షెడ్యూల్-ఎ : గుంటూరు జిల్లా రిజిస్ట్రేషన్, మంగళగిరి సబ్-రిజిస్ట్రేషన్, అమరావతి క్యాపిటల్ సిటీ, నవులూరు ఏరియా, సర్వే నెం. 178/2, 178/3B, 179/3, 180/1, 180/2, 180/3A, 180/3B, 181/2B, 181/1D, 181/4, 183/1, 183/2, 183/3, 202/2, 202/3, 202/4, 202/5, 202/5, 202/6, 203/B, 209/2 లో మొత్తం విస్తీర్ణం ఎ. 6.733 సెంట్లలోని భూమి. హద్దులు : ఉత్తరం: 09.00 మీ॥ వెడల్పు రోడ్డు, దక్షిణం: పార్కింగ్ ఏరియా, పడమర: శూన్యాకాశం, తూర్పు: బ్లాక్ నెం. B2.
షెడ్యూల్-బి : అమరావతి, నవులూరు, PMAY (U)-వైఎస్ఆర్ జగనన్ననగర్, సర్వే నెం. 178/2, 178/3B, 179/3, 180/1, 180/2, 180/3A, 180/3B, 181/2B, 181/1D, 181/4, 183/1, 183/2, 183/3, 202/2, 202/3, 202/4, 202/5, 202/5, 202/6, 203/B, 209/2 లో మొత్తం బ్లాక్ ఏరియా 608 చ॥గ॥లలోని అవిభాజ్యమైన వాటాతో ఉన్న విస్తీర్ణం 19 చ॥గ॥లు భూమి నందు మొదటి అంతస్తులోని విస్తీర్ణం 365 చ॥అ॥లతో (కామన్ ఏరియాలోని ప్రతిపాదిత వాటాతో కలిపి) బ్లాక్ నెం.C8 లోని ఫ్లాట్ నెం. FF-7 తో ఉన్న ఒక ఫ్లాట్. మొదటి అంతస్తులోని ఫ్లాట్ నెం. FF-7 యొక్క హద్దులు : ఉత్తరం : ఫ్లాట్ నెం. FF-6, దక్షిణం : ఫ్లాట్ నెం. FF-8, పడమర : ఫ్లాట్ నెం. FF-2, తూర్పు : శూన్యాకాశం.

11. ఋణగ్రహీత పేరు & చిరునామా : శ్రీమతి కోరంపల్లి వెంకటేశ్వరమ్మ, భర్త : కె. శ్రీనివాసరావు, హెచ్.నెం.5-130, ద్వారకా నగర్, మంగళగిరి, గుంటూరు జిల్లా-522503. హోమ్ లోన్ అకౌంట్ నెం.40794216994.
చెల్లించవలసిన మొత్తం బకాయి : తేది.22.08.2025 నాటికి రూ.3,63,613/- (అక్షరాల మూడు లక్షల అరవై మూడు వేల ఆరు వందల పదమూడు రూపాయలు మాత్రమే) + తేది.23.08.2025 నుండి భవిష్య వడ్డీ, ఖర్చులు, కాస్ట్స్, ఇతర ఛార్జీలు మొ॥వి.
డిమాండ్ నోటీసు తేది : 25.07.2025 — స్వాధీనత నోటీసు తేది : 26.12.2025
స్థిరాస్తి వివరములు : షెడ్యూల్-ఎ : గుంటూరు జిల్లా రిజిస్ట్రేషన్, మంగళగిరి సబ్-రిజిస్ట్రేషన్, మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పోరేషన్, రాజీవ్గృహకల్ప ఏరియా పరిధి, మంగళగిరి సర్వే నెం. 39/4 (పాత సర్వేనెం. 39/3) లో మొత్తం విస్తీర్ణం ఎ. 14.70 సెంట్లలోని భూమి. హద్దులు : ఉత్తరం: బ్లాక్ నెం.B-12, దక్షిణం: 09.00 మీ॥ వెడల్పు రోడ్డు, పడమర: బ్లాక్ నెం.B-3, తూర్పు: బ్లాక్ నెం.B-5.
షెడ్యూల్-బి : PMAY (U)-వైఎస్ఆర్ జగనన్న నగర్, రాజీవ్గృహకల్ప కాలనీ, సర్వే నెం. 39/4 (పాత సర్వేనెం. 39/3) లో మొత్తం బ్లాక్ ఏరియా 319.61 చ॥గ॥లలోని అవిభాజ్యమైన వాటాతో ఉన్న విస్తీర్ణం 19 చ॥గ॥లు భూమి నందు మూడవ అంతస్తులోని విస్తీర్ణం 365 చ॥అ॥లతో (కామన్ ఏరియాలోని ప్రతిపాదిత వాటాతో కలిపి) బ్లాక్ నెం.B4 లోని ఫ్లాట్ నెం.6తో ఉన్న ఒక ఫ్లాట్. మూడవ అంతస్తులోని ఫ్లాట్ నెం.6 యొక్క హద్దులు : ఉత్తరం: ఫ్లాట్ నెం.TF-5, దక్షిణం: ఫ్లాట్ నెం.TF-7, పడమర: ఫ్లాట్ నెం.TF-3, తూర్పు: బ్లాక్ నెం.B5.

12. ఋణగ్రహీత పేరు & చిరునామా : శ్రీమతి సయ్యద్ షకీలా, భర్త: జిలానీ, హెచ్.నెం. 7-575, బాపనైన నగర్-2, ఉడా కాలనీ, నవులూరు, మంగళగిరి, గుంటూరు జిల్లా-522503. హోమ్ లోన్ అకౌంట్ నెం.40724933549.
చెల్లించవలసిన మొత్తం బకాయి : తేది.22.08.2025 నాటికి రూ.4,02,395/- (అక్షరాల నాలుగు లక్షల రెండు వేల మూడు వందల తొంభై ఐదు రూపాయలు మాత్రమే) + తేది.23.08.2025 నుండి భవిష్య వడ్డీ, ఖర్చులు, కాస్ట్స్, ఇతర ఛార్జీలు మొ॥వి.
డిమాండ్ నోటీసు తేది : 29.08.2025 — స్వాధీనత నోటీసు తేది : 26.12.2025
స్థిరాస్తి వివరములు : షెడ్యూల్-ఎ : గుంటూరు జిల్లా రిజిస్ట్రేషన్, మంగళగిరి సబ్-రిజిస్ట్రేషన్, అమరావతి క్యాపిటల్ సిటీ, నవులూరు ఏరియా, సర్వే నెం. 178/2, 178/3B, 179/3, 180/1, 180/2, 180/3A, 180/3B, 181/2B, 181/1D, 181/4, 183/1, 183/2, 183/3, 202/2, 202/3, 202/4, 202/5, 202/5, 202/6, 203/B, 209/2 లో మొత్తం విస్తీర్ణం ఎ. 6.733 సెంట్లలోని భూమి. హద్దులు : ఉత్తరం: శూన్యాకాశం, దక్షిణం: 09.00 మీ॥ వెడల్పు రోడ్డు, పడమర: బ్లాక్ నెం. C7, తూర్పు: 09.00 మీ॥ వెడల్పు రోడ్డు.
షెడ్యూల్-బి : అమరావతి, నవులూరు, PMAY (U)-వైఎస్ఆర్ జగనన్ననగర్, సర్వే నెం. 178/2, 178/3B, 179/3, 180/1, 180/2, 180/3A, 180/3B, 181/2B, 181/1D, 181/4, 183/1, 183/2, 183/3, 202/2, 202/3, 202/4, 202/5, 202/5, 202/6, 203/B, 209/2 లో మొత్తం బ్లాక్ ఏరియా 704 చ॥గ॥లలోని అవిభాజ్యమైన వాటాతో ఉన్న విస్తీర్ణం 22 చ॥గ॥లు భూమి నందు మొదటి అంతస్తులోని విస్తీర్ణం 430 చ॥అ॥లతో (కామన్ ఏరియాలోని ప్రతిపాదిత వాటాతో కలిపి) బ్లాక్ నెం.C8 లోని ఫ్లాట్ నెం. FF-8 తో ఉన్న ఒక ఫ్లాట్. మొదటి అంతస్తులోని ఫ్లాట్ నెం. FF-8 యొక్క హద్దులు : ఉత్తరం : ఫ్లాట్ నెం. FF-7, దక్షిణం : శూన్యాకాశం, పడమర : ఫ్లాట్ నెం. FF-1, తూర్పు : శూన్యాకాశం.

13. ఋణగ్రహీత పేరు & చిరునామా : శ్రీమతి షేక్ హసీనా, భర్త : రఫీ, హెచ్ నెం.3-263, యర్రబాలెం, నవులూరు (ఆర్), మంగళగిరి, గుంటూరు జిల్లా-522503. హోమ్ లోన్ అకౌంట్ నెం.40794098515.
చెల్లించవలసిన మొత్తం బకాయి : తేది.22.08.2025 నాటికి రూ.3,44,408/- (అక్షరాల మూడు లక్షల నలభై నాలుగు వేల నాలుగు వందల ఎనిమిది రూపాయలు మాత్రమే) + తేది.23.08.2025 నుండి భవిష్య వడ్డీ, ఖర్చులు, కాస్ట్స్, ఇతర ఛార్జీలు మొ॥వి.
డిమాండ్ నోటీసు తేది : 25.08.2025 — స్వాధీనత నోటీసు తేది : 26.12.2025
స్థిరాస్తి వివరములు : షెడ్యూల్-ఎ : గుంటూరు జిల్లా రిజిస్ట్రేషన్, మంగళగిరి సబ్-రిజిస్ట్రేషన్, అమరావతి క్యాపిటల్ సిటీ నిడమర్రు పరిధి, సర్వే నెం. 217 & 218 లో మొత్తం విస్తీర్ణం ఎ. 3.95 సెంట్లలోని భూమి. హద్దులు : ఉత్తరం: 09.00 మీ॥ వెడల్పు రోడ్డు, దక్షిణం: పార్కింగ్ స్పేస్, పడమర: బ్లాక్ నెం.A4, తూర్పు: పార్కింగ్ స్పేస్.
షెడ్యూల్-బి : అమరావతి, నిడమర్రు, PMAY (U)-వైఎస్ఆర్ జగనన్ననగర్, సర్వే నెం. 217 & 218 లో మొత్తం బ్లాక్ ఏరియా 608 చ॥గ॥లలోని అవిభాజ్యమైన వాటాతో ఉన్న విస్తీర్ణం 22 చ॥గ॥లు భూమి నందు మూడవ అంతస్తులోని విస్తీర్ణం 430 చ॥అ॥లతో (కామన్ ఏరియాలోని ప్రతిపాదిత వాటాతో కలిపి) బ్లాక్ నెం.C4 లోని ఫ్లాట్ నెం. TF-5 తో ఉన్న ఒక ఫ్లాట్. మూడవ అంతస్తులోని ఫ్లాట్ నెం. TF-5 యొక్క హద్దులు : ఉత్తరం : ఫ్లాట్ నెం.TF-6, దక్షిణం : శూన్యాకాశం, పడమర : బ్లాక్ నెం.A4, తూర్పు : ఫ్లాట్ నెం. TF-4.

14. ఋణగ్రహీత పేరు & చిరునామా : శ్రీమతి షేక్ హుస్సేన్ బీ, భర్త : నాగుల్ మీరా, హెచ్ నెం.10-13/1, వేప చెట్టు సెంటర్, యర్రబాలెం మంగళగిరి, గుంటూరు జిల్లా-522503. హోమ్ లోన్ అకౌంట్ నెం.40652329842.
చెల్లించవలసిన మొత్తం బకాయి : తేది.22.08.2025 నాటికి రూ.4,24,113/- (అక్షరాల నాలుగు లక్షల ఇరవై నాలుగు వేల నూట పదమూడు రూపాయలు మాత్రమే) + తేది.23.08.2025 నుండి భవిష్య వడ్డీ, ఖర్చులు, కాస్ట్స్, ఇతర ఛార్జీలు మొ॥వి.
డిమాండ్ నోటీసు తేది : 25.08.2025 — స్వాధీనత నోటీసు తేది : 26.12.2025
స్థిరాస్తి వివరములు : షెడ్యూల్-ఎ : గుంటూరు జిల్లా రిజిస్ట్రేషన్, మంగళగిరి సబ్-రిజిస్ట్రేషన్, అమరావతి క్యాపిటల్ సిటీ, నవులూరు ఏరియా, సర్వే నెం. 178/2, 178/3B, 179/3, 180/1, 180/2, 180/3A, 180/3B, 181/2B, 181/1D, 181/4, 183/1, 183/2, 183/3, 202/2, 202/3, 202/4, 202/5, 202/5, 202/6, 203/B, 209/2 లో మొత్తం విస్తీర్ణం ఎ. 6.733 సెంట్లలోని భూమి. హద్దులు : ఉత్తరం: 06.00 మీ॥ వెడల్పు రోడ్డు, దక్షిణం: ఓపెన్ స్పేస్, పడమర: ఓపెన్ స్పేస్, తూర్పు: బ్లాక్ నెం.B4.
షెడ్యూల్-బి : అమరావతి, నవులూరు, PMAY (U)-వైఎస్ఆర్ జగనన్ననగర్, సర్వే నెం. 178/2, 178/3B, 179/3, 180/1, 180/2, 180/3A, 180/3B, 181/2B, 181/1D, 181/4, 183/1, 183/2, 183/3, 202/2, 202/3, 202/4, 202/5, 202/5, 202/6, 203/B, 209/2 లో మొత్తం బ్లాక్ ఏరియా 608 చ॥గ॥లలోని అవిభాజ్యమైన వాటాతో ఉన్న విస్తీర్ణం 19 చ॥గ॥లు భూమి నందు రెండవ అంతస్తులోని విస్తీర్ణం 365 చ॥అ॥లతో (కామన్ ఏరియాలోని ప్రతిపాదిత వాటాతో కలిపి) బ్లాక్ నెం.B3 లోని ఫ్లాట్ నెం. SF-2 తో ఉన్న ఒక ఫ్లాట్. రెండవ అంతస్తులోని ఫ్లాట్ నెం. SF-2 యొక్క హద్దులు : ఉత్తరం : ఫ్లాట్ నెం. SF-1, దక్షిణం : ఫ్లాట్ నెం. SF-3, పడమర : ఫ్లాట్ నెం. SF-7, తూర్పు : బ్లాక్ నెం.B4.

15. ఋణగ్రహీత పేరు & చిరునామా : శ్రీమతి సిరివేరి పద్మావతి, భర్త : వీరాంజనేయులు, హెచ్ నెం.3-294, ఇందిరాల వారి వీధి, మంగళగిరి, గుంటూరు జిల్లా-522503. హోమ్ లోన్ అకౌంట్ నెం.40600378335.
చెల్లించవలసిన మొత్తం బకాయి : తేది.22.08.2025 నాటికి రూ.4,27,180/- (అక్షరాల నాలుగు లక్షల ఇరవై ఏడు వేల నూట ఎనభై రూపాయలు మాత్రమే) + తేది.23.08.2025 నుండి భవిష్య వడ్డీ, ఖర్చులు, కాస్ట్స్, ఇతర ఛార్జీలు మొ॥వి.
డిమాండ్ నోటీసు తేది : 25.08.2025 — స్వాధీనత నోటీసు తేది : 26.12.2025
స్థిరాస్తి వివరములు : షెడ్యూల్-ఎ : గుంటూరు జిల్లా రిజిస్ట్రేషన్, మంగళగిరి సబ్-రిజిస్ట్రేషన్, మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పోరేషన్, రాజీవ్గృహకల్ప ఏరియా పరిధి, మంగళగిరి సర్వే నెం. 39/4 (పాత సర్వేనెం. 39/3) లో మొత్తం విస్తీర్ణం ఎ. 14.70 సెంట్లలోని భూమి. హద్దులు : ఉత్తరం: 09.00 మీ॥ వెడల్పు రోడ్డు, దక్షిణం: బ్లాక్ నెం.B26, పడమర: బ్లాక్ నెం.B35, తూర్పు: బ్లాక్ నెం.B37.
షెడ్యూల్-బి : PMAY (U)-వైఎస్ఆర్ జగనన్న నగర్, రాజీవ్గృహకల్ప కాలనీ, సర్వే నెం.39/4 (పాత సర్వేనెం. 39/3) లో మొత్తం బ్లాక్ ఏరియా 319.61 చ॥గ॥లలోని అవిభాజ్యమైన వాటాతో ఉన్న విస్తీర్ణం 19 చ॥గ॥లు భూమి నందు మూడవ అంతస్తులోని విస్తీర్ణం 365 చ॥అ॥లతో (కామన్ ఏరియాలోని ప్రతిపాదిత వాటాతో కలిపి) బ్లాక్ నెం.B36 లోని ఫ్లాట్ నెం.TF-6తో ఉన్న ఒక ఫ్లాట్. మూడవ అంతస్తులోని ఫ్లాట్ నెం.TF-6 యొక్క హద్దులు : ఉత్తరం: ఫ్లాట్ నెం.TF-7, దక్షిణం: ఫ్లాట్ నెం.TF-5, పడమర: బ్లాక్ నెం.B35, తూర్పు: ఫ్లాట్ నెం.TF-3.

16. ఋణగ్రహీత పేరు & చిరునామా : శ్రీమతి వాసా ధనలక్ష్మి, భర్త : జగదీష్, హెచ్ నెం.11-51, మసీదు దగ్గర, యెర్రబాలెం, మంగళగిరి, గుంటూరు జిల్లా-522503. హోమ్ లోన్ అకౌంట్ నెం.40652356117.
చెల్లించవలసిన మొత్తం బకాయి : తేది.22.08.2025 నాటికి రూ.4,15,469/- (అక్షరాల నాలుగు లక్షల పదిహేను వేల నాలుగు వందల అరవై తొమ్మిది రూపాయలు మాత్రమే) + తేది.23.08.2025 నుండి భవిష్య వడ్డీ, ఖర్చులు, కాస్ట్స్, ఇతర ఛార్జీలు మొ॥వి.
డిమాండ్ నోటీసు తేది : 25.08.2025 — స్వాధీనత నోటీసు తేది : 26.12.2025
స్థిరాస్తి వివరములు : షెడ్యూల్-ఎ : గుంటూరు జిల్లా రిజిస్ట్రేషన్, మంగళగిరి సబ్-రిజిస్ట్రేషన్, అమరావతి క్యాపిటల్ సిటీ, నవులూరు ఏరియా, సర్వే నెం. 178/2, 178/3B, 179/3, 180/1, 180/2, 180/3A, 180/3B, 181/2B, 181/1D, 181/4, 183/1, 183/2, 183/3, 202/2, 202/3, 202/4, 202/5, 202/5, 202/6, 203/B, 209/2 లో మొత్తం విస్తీర్ణం ఎ. 6.733 సెంట్లలోని భూమి. హద్దులు : ఉత్తరం: 09.00 మీ॥ వెడల్పు రోడ్డు, దక్షిణం: 09.00 మీ॥ వెడల్పు రోడ్డు, పడమర: బ్లాక్ నెం.C1, తూర్పు: బ్లాక్ నెం.C3.
షెడ్యూల్-బి : అమరావతి, నవులూరు, PMAY (U)-వైఎస్ఆర్ జగనన్ననగర్, సర్వే నెం. 178/2, 178/3B, 179/3, 180/1, 180/2, 180/3A, 180/3B, 181/2B, 181/1D, 181/4, 183/1, 183/2, 183/3, 202/2, 202/3, 202/4, 202/5, 202/5, 202/6, 203/B, 209/2 లో మొత్తం బ్లాక్ ఏరియా 704 చ॥గ॥లలోని అవిభాజ్యమైన వాటాతో ఉన్న విస్తీర్ణం 22 చ॥గ॥లు భూమి నందు మూడవ అంతస్తులోని విస్తీర్ణం 430 చ॥అ॥లతో (కామన్ ఏరియాలోని ప్రతిపాదిత వాటాతో కలిపి) బ్లాక్ నెం.C2 లోని ఫ్లాట్ నెం. TF-3 తో ఉన్న ఒక ఫ్లాట్. మూడవ అంతస్తులోని ఫ్లాట్ నెం. TF-3 యొక్క హద్దులు : ఉత్తరం : ఫ్లాట్ నెం.TF-2, దక్షిణం : ఫ్లాట్ నెం.TF-4, పడమర : ఫ్లాట్ నెం.TF-6, తూర్పు : బ్లాక్ నెం.C3.

17. ఋణగ్రహీత పేరు & చిరునామా : శ్రీమతి కాడిబోయిన మాధవి, భర్త : హరి బాబు, హెచ్ నెం.9-73, పడమట బజార్, వినాయక గుడి దగ్గర, యెర్రబాలెం, మంగళగిరి, గుంటూరు జిల్లా-522503. హోమ్ లోన్ అకౌంట్ నెం.40648649382.
చెల్లించవలసిన మొత్తం బకాయి : తేది.22.08.2025 నాటికి రూ.4,25,247/- (అక్షరాల నాలుగు లక్షల ఇరవై ఐదు వేల రెండు వందల నలభై ఏడు రూపాయలు మాత్రమే) + తేది.23.08.2025 నుండి భవిష్య వడ్డీ, ఖర్చులు, కాస్ట్స్, ఇతర ఛార్జీలు మొ॥వి.
డిమాండ్ నోటీసు తేది : 25.08.2025 — స్వాధీనత నోటీసు తేది : 26.12.2025
స్థిరాస్తి వివరములు : షెడ్యూల్-ఎ : గుంటూరు జిల్లా రిజిస్ట్రేషన్, మంగళగిరి సబ్-రిజిస్ట్రేషన్, అమరావతి క్యాపిటల్ సిటీ, నవులూరు ఏరియా, సర్వే నెం. 178/2, 178/3B, 179/3, 180/1, 180/2, 180/3A, 180/3B, 181/2B, 181/1D, 181/4, 183/1, 183/2, 183/3, 202/2, 202/3, 202/4, 202/5, 202/5, 202/6, 203/B, 209/2 లో మొత్తం విస్తీర్ణం ఎ. 6.733 సెంట్లలోని భూమి. హద్దులు : ఉత్తరం: 06.00 మీ॥ వెడల్పు రోడ్డు, దక్షిణం: ఓపెన్ స్పేస్, పడమర: ఓపెన్ స్పేస్, తూర్పు: బ్లాక్ నెం.B4.
షెడ్యూల్-బి : అమరావతి, నవులూరు, PMAY (U)-వైఎస్ఆర్ జగనన్ననగర్, సర్వే నెం. 178/2, 178/3B, 179/3, 180/1, 180/2, 180/3A, 180/3B, 181/2B, 181/1D, 181/4, 183/1, 183/2, 183/3, 202/2, 202/3, 202/4, 202/5, 202/5, 202/6, 203/B, 209/2 లో మొత్తం బ్లాక్ ఏరియా 608 చ॥గ॥లలోని అవిభాజ్యమైన వాటాతో ఉన్న విస్తీర్ణం 19 చ॥గ॥లు భూమి నందు రెండవ అంతస్తులోని విస్తీర్ణం 365 చ॥అ॥లతో (కామన్ ఏరియాలోని ప్రతిపాదిత వాటాతో కలిపి) బ్లాక్ నెం.B3 లోని ఫ్లాట్ నెం.SF-1 తో ఉన్న ఒక ఫ్లాట్. రెండవ అంతస్తులోని ఫ్లాట్ నెం. SF-1 యొక్క హద్దులు : ఉత్తరం : శూన్యాకాశం, దక్షిణం : ఫ్లాట్ నెం.SF-2, పడమర : ఫ్లాట్ నెం.SF-8, తూర్పు : బ్లాక్ నెం.B4.

తేది: 26.12.2025, ప్రదేశం : మంగళగిరి — సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

> ఉమ్మడి ఉన్నత లక్ష్యం కోసం అంకితభావంతో, ఉత్సాహంగా పనిచేస్తున్న వారు మీ చుట్టూ ఉంటే.. అసాధ్యం కూడా సుసాధ్యం అవుతుంది
>
> - హోవార్డ్ షుల్జ్, స్టార్‌బక్స్ సీఈవో

కొత్త సంవత్సరానికి ఆహ్వానం పలుకుతున్న తరుణంలో.. ప్రభుత్వ ఉద్యోగమే స్వప్నంగా సాగుతున్న యువత.. తమ కలల కొలువు సాధన దిశగా అడుగులు వేయాలని ఆశించడం సహజం! లక్ష్యం దిశగా సాఫీగా ప్రయాణం సాగాలంటే ప్రణాళికతోపాటు పట్టుదల కూడా ఉండాలి. స్మార్ట్ వర్క్ దిశగా ఆలోచన సాగించాలి. వన్ షాట్ మెనీ బర్డ్స్ అప్రోచ్‌తో అడుగులు వేయాలి! ఎందుకంటే..సర్కారీ కొలువుల పరీక్షలను పరిశీలిస్తే.. యూపీఎస్సీ నిర్వహించే అత్యున్నత పరీక్ష సివిల్ సర్వీస్ మొదలు.. పలు ప్రభుత్వ విభాగాల్లోని మల్టీ టాస్కింగ్ స్టాఫ్ పోస్టుల వరకు.. నూటికి 80 శాతం పరీక్షల సిలబస్ ఒకే మాదిరిగా ఉంటోంది. కాబట్టి ఏదో ఒక పరీక్షకు పరిమితం కాకుండా.. ఒకే సమయంలో పలు పరీక్షలకు హాజరుకావచ్చు. ఏదో ఒక సర్కారీ కొలువును సొంతం చేసుకోవచ్చు.

2026లో.. సర్కారీ కొలువు సాధించేలా!

భారీగా ప్రభుత్వ ఉద్యోగాలు

దేశంలో ప్రతి ఏటా ప్రభుత్వ ఉద్యోగాలు దాదాపు రెండు లక్షల వరకూ అందుబాటులో ఉంటున్నాయి. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, స్టాఫ్ సెలక్షన్ కమిషన్, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పర్సనల్ సెలక్షన్ (ఐబీపీఎస్)ల ద్వారా ప్రతి ఏటా దాదాపు రెండు లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు వెలువడుతున్నాయి. వీటితోపాటు ప్రభుత్వ రంగ సంస్థలు, బ్యాంకులు సొంతంగా నిర్వహించే నియామకాలు, ఆర్ఆర్‌బీ నుంచి వెలువడే నోటిఫికేషన్ల ద్వారా దాదాపు మరో 20 వేల ఉద్యోగాలను భర్తీ చేస్తున్నారు. వీటన్నింటిలో సిలబస్ అంశాలు నూటికి 80 శాతం ఒకే విధంగా ఉండటం కలిసొచ్చే అంశమే. అంటే.. ఒక నియామక పరీక్షకు పకడ్బందీగా సన్నద్ధమైతే.. మరెన్నో ఉద్యోగ పరీక్షలను ఎదుర్కొనే సామర్థ్యం లభిస్తుంది.

కలెక్టర్ టు క్లర్క్

- యూపీఎస్సీనే పరిగణనలోకి తీసుకుంటే.. కలెక్టర్ హోదా కల్పించే ఐఏఎస్ సహా ఐపీఎస్, ఐఎఫ్ఎస్ వంటి అత్యున్నత సర్వీస్‌లకు నిర్వహించే సివిల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ మొదలు.. ఈఎస్ఈ, ఐఎఫ్ఎస్, ఐఈఎస్, సీఎంఎస్, ఎన్‌డీఏ, సీడీఎస్ తదితర సర్వీసుల్లో దాదాపు పన్నెండు వేల ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లను విడుదల చేస్తోంది.
- స్టాఫ్ సెలక్షన్ కమిషన్(ఎస్ఎస్‌సీ).. కేంద్ర ప్రభుత్వ శాఖల్లోని గ్రూప్–బి, గ్రూప్–సి, డి వంటి ఉద్యోగాల కోసం డిగ్రీ, బీటెక్, పదో తరగతి అర్హతతో.. సీజీఎల్, సీహెచ్ఎస్ఎల్, ఎంటీఎస్, కానిస్టేబుల్, జూనియర్ ఇంజనీర్స్ వంటి హోదాల్లో దాదాపు లక్షకు పైగా ఉద్యోగాల భర్తీకి నిరంతర ఎంపిక ప్రక్రియ చేపడుతోంది.
- బ్యాంకింగ్ రంగంలో.. ఐబీపీఎస్, ఎస్‌బీఐ వంటి సంస్థలు ఏటా దాదాపు 30 వేల ఉద్యోగాల భర్తీ చేస్తున్నాయి. వీటితో పాటు టీచర్ నియామకాలు, పోలీస్ ఉద్యోగాలు కూడా వేల సంఖ్యలో ఉంటాయి. ప్రైవేట్ రంగంలో కూడా ఈ ఏడాది నియామకాలు పుంజుకుంటాయని.. ఐటీ రంగంలోనే లక్షకు పైగా ఉంటాయని చెబుతున్నారు.

ఒకటే సిలబస్

సర్కారీ కొలువుల అభ్యర్థులకు కలిసొచ్చే మరో అంశం.. పలు పరీక్షల సిలబస్ తీరు తెన్నులు దాదాపు ఒకే రీతిగా ఉండటం. ఉదాహరణకు.. యూపీఎస్సీ సివిల్స్‌నే పరిగణనలోకి తీసుకుంటే.. ఇందులో జనరల్ నాలెడ్జ్, ఆప్టిట్యూడ్ టెస్ట్‌లకు నిర్దేశించిన సిలబస్ అంశాల్లో దాదాపు 90 శాతం ఎస్ఎస్‌సీ, ఐబీపీఎస్, ఆర్ఆర్‌బీ నియామక పరీక్షల్లోనూ కనిపిస్తాయి.

- అన్ని పరీక్షల్లోనూ కరెంట్ అఫైర్స్, జనరల్ నాలెడ్జ్, రీజనింగ్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, జనరల్ ఇంగ్లిష్, ఇంగ్లిష్ కాంప్రహెన్షన్, డేటా ఇంటర్‌ప్రిటేషన్ వంటి అంశాలు కామన్‌గా ఉంటున్నాయి.
- అభ్యర్థులు అన్ని పరీక్షలకు ఒకే సమయంలో సన్నద్ధమయ్యే అవకాశం ఏర్పడుతోంది. దీన్ని సద్వినియోగం చేసుకోవాలి. అయితే ఇక్కడ అభ్యర్థులు గమనించాల్సిన ప్రధాన అంశం.. ఆయా పరీక్షల సిలబస్ ఒకటే అయినా.. పరీక్షల వారీగా క్లిష్టత స్థాయిపై అవగాహన ఏర్పరచుకోవడం. దీనికి కొనసాగింపుగా డిఫికల్ట్ టు ఈజీ విధానంలో ప్రిపరేషన్ సాగించడం. ఫలితంగా ఒకే సమయంలో ఒకే సిలబస్ ఉండే పలు పరీక్షల్లో విజయావకాశాలు మెరుగుపరచుకునే అవకాశం ఉంటుంది.

కొత్త అంశాల పరిశీలన

అన్ని కోర్సుల అభ్యర్థులు అర్హులుగా నిర్వహించే పరీక్షలకు తమ అకడమిక్ సిలబస్‌తో సరి పోల్చుకుంటూ.. పరీక్ష సిలబస్‌లోని అదనపు అంశాలు, కొత్త అంశాల పరిశీలించడం మేలు చేస్తుంది. ఉదాహరణకు సివిల్స్, గ్రూప్స్ వంటి పరీక్షలు టార్గెట్‌గా పెట్టుకున్న టెక్నికల్ గ్రాడ్యుయేట్స్‌ను పరిగణనలోకి తీసుకుంటే.. వారికి ఆ పరీక్షల సిలబస్ అంతా కొత్తగానే ఉంటుంది. దీన్ని అందిపుచ్చుకోవడానికి మార్గం.. ప్రామాణిక మెటీరియల్ సేకరణ, గత ప్రశ్న పత్రాల పరిశీలన, ప్రాక్టీస్.

కనీసం ఏడాది ప్రణాళిక

బరిలో దిగిన వెంటనే విజయం దరి చేరాలని కోరుకోవడం మంచిదే. కానీ ప్రస్తుతం నెలకొన్న పోటీ వాతావరణంలో ఆయా పోటీ పరీక్షల్లో సక్సెస్ రేటు చాలా తక్కువగా ఉంటోంది. దీన్ని ముందుగానే గుర్తించి ఫలితం ఎలాంటిదైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి. అదే విధంగా కనీసం ఏడాది పాటు నిర్దిష్టంగా ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకుని సన్నద్ధతకు శ్రీకారం చుట్టాలి. నోటిఫికేషన్ వచ్చి అప్లికేషన్ డెడ్‌లైన్ ముగిసే వరకు ప్రిపరేషన్ ప్రారంభించకుండా ముట్టుకోకుండా వేచి చూసే ధోరణి నేటి పోటీ యుగంలో ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదు.

మీకు కావల్సింది ఒకటే

వేలల్లో ఉద్యోగాలుంటాయి. వాటికి పదింతలు అంతకంటే ఎక్కువ పోటీ ఉంటుంది. కానీ.. మీకు కావల్సింది ఒక్క ఉద్యోగమే. దీన్ని గుర్తించాలి. ఒక్క ఉద్యోగం నాకెందుకు రాకూడదు అనే పట్టుదల, ఆత్మవిశ్వాసం ఉంటే.. కచ్చితంగా విజయం మీ సొంతమవుతుంది. ఈ రెండు లక్షణాలు మెండుగా ఉండేలా వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుకోవాలి. ప్రతికూల వాతావరణానికి, ప్రతికూల ఆలోచనలకు దూరంగా ఉంటూ.. మిమ్మల్ని మీరు విజేతలుగా మార్చుకునే ప్రయత్నం చేయండి. ఫలితం దానంతటదే మిమ్మల్ని పలకరిస్తుంది.

2025 2026

ఉన్నత లక్ష్యంతో

ఎన్నో ఉద్యోగాలు.. అన్నింటికీ ఒకటే అర్హత. అయితే సమున్నత లక్ష్యాన్ని నిర్దేశించుకోండి. అప్పుడు ఒక అవకాశం చేజారినా.. మరో అవకాశం అందుకోవడం సులభం అవుతుంది. ఉదాహరణకు సివిల్స్‌ను లక్ష్యంగా చేసుకుని అంకితభావంతో సన్నద్ధత కొనసాగిస్తే.. ఆ అవకాశం చేజారినా.. అదే అర్హతతో ఉండే ఇతర పరీక్షల్లో విజయానికి మార్గం సుగమం చేసుకోవచ్చు. అలా కాకుండా ఏదో ఒక పరీక్షనే లక్ష్యంగా చేసుకుని ఆశించిన ఫలితం దక్కపోతే నిరాశ నిస్పృహలకు లోనయ్యే ఆస్కారం ఉంటుంది. ఇది కెరీర్‌పై ఎంతో ప్రతికూల ప్రభావం చూపుతుంది.

అకడమిక్స్‌కు అనువైన పరీక్షలు

అభ్యర్థులు తాము అకడమిక్‌గా అభ్యసించిన అంశాలకు అనువుగా, అనుసంధానంగా సిలబస్ ఉండే పరీక్షలను లక్ష్యంగా ఎంపిక చేసుకుంటే.. ప్రిపరేషన్ పరంగా సులువుగా, వేగంగా ముందుకు సాగే వీలవుతుంది. ఉదాహరణకు సివిల్ సర్వీసెస్ పరీక్షనే తీసుకుంటే.. ప్రిలిమ్స్ పేపర్-2 మినహా, మిగతా అన్ని పేపర్లు ఆర్ట్స్, సోషల్ సైన్సెస్, హ్యుమానిటీస్ అభ్యర్థులు కొంత సులువుగా సన్నద్ధమయ్యేలా ఉంటాయి. ఇక టెక్నికల్ విద్యార్థుల కోణంలో విశ్లేషిస్తే.. వారికి ఇంజనీరింగ్ పోస్ట్‌ల భర్తీ కోసం జాతీయ స్థాయిలో నిర్వహించే ఈఎస్ఈ, గేట్ పరీక్షలు, రాష్ట్రాల స్థాయిలో పబ్లిక్ సర్వీస్ కమిషన్లు నిర్వహించే ఏఈ, ఏఈఈ వంటి పోస్ట్‌లు సరితూగుతాయి.

సిలబస్.. సామర్థ్యాలు

ఆయా పోటీ పరీక్షల సిలబస్‌ను పరిశీలిస్తూ.. తమ సామర్థ్యాలను బేరీజు వేసుకుంటూ.. ఏ పేపర్/టాపిక్‌కు ఎంత సమయం వెచ్చించాలి? ఆ సమయంలో ఏఏ అంశాలకు కేటాయించాలి? అనే అంశాలపై ముందుగానే ఒక ప్రణాళిక రూపొందించుకోవాలి. దానికి అనుగుణంగా ముందుకు సాగాలి. శాస్త్రీయంగా రుజువైన అధ్యయనాల ప్రకారం ఒక వ్యక్తి ఒక రోజులో ప్రొడక్టివ్‌గా గరిష్ఠంగా ఎనిమది నుంచి పది గంటలు చదివే నైపుణ్యం ఉంటుంది. ఈ వ్యవధిలోనే ఒక పరీక్షకు లేదా సిద్ధమవుతున్న ఇతర పరీక్షలకు కలిసొచ్చేలా ఉమ్మడి టైం ప్లాన్ రూపొందించుకోవాలి. ఇలా చేయడం వల్ల పరీక్ష హాల్లో సైతం నిర్దేశిత సమయంలో సరైన రీతిలో వ్యవహరించేందుకు సన్నద్ధత లభిస్తుంది.

12,000
యూపీఎస్సీ నిర్వహించే సివిల్స్ సహా ఇతర పరీక్షల ద్వారా అందుబాటులో ఉండే ఖాళీలు.

దాదాపు 1.5 లక్షలు
స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ద్వారా భర్తీ అయ్యే పలు ప్రభుత్వ శాఖల్లోని ఉద్యోగాల సంఖ్య.

30,000
ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో నియామకాలకు ఐబీపీఎస్ ద్వారా భర్తీ అవుతున్న పోస్టుల సంఖ్య.

కొత్త సంవత్సరం.. కెరీర్ తీర్మానాలు!

మరికొన్ని గంటల్లో మరో సంవత్సరం ఈ అనంత కాల గమనంలో కలిసిపోతుంది. 2025కు వీడ్కోలు చెబుతూ.. నూతన సంవత్సరం-2026కు ప్రపంచం ఆహ్వానం పలుకుతూ పులకించిపోతుంది.

హ్యాపీ న్యూఇయర్ వేళ.. కొత్త సంవత్సర తీర్మానాలు సర్వ సాధారణం.. ముఖ్యంగా విద్యార్థులు, ఉద్యోగార్థుల తీర్మానాలు ఇలా ఉంటాయి..

- 2026లో జేఈఈ లేదా నీట్‌లో టాప్ స్కోర్ సొంతం చేసుకోవాలి..
- ఈ ఏడాది సివిల్స్ లేదా గ్రూప్స్ సాధించి తీరాలి..
- ఈ సంవత్సరం ఎలాగైనా నేను టాప్ కంపెనీలో కొలువు సాధిస్తా..
- ఈ ఏడాది ఉద్యోగంలో ప్రమోషన్ సొంతం చేసుకుంటా..
- ఈ సంవత్సరం ముగిసేనాటి కల్లా సొంత స్టార్టప్ పెట్టేస్తా.. అని తీర్మానించుకుంటారు!!

కాని 2025లో మనం వేసుకున్న న్యూఇయర్ కెరీర్ ప్రణాళికలు ఏమయ్యాయి?

కొద్ది రోజుల్లోనే అప్రస్తుతంగా ఎందుకు మారిపోయాయి. మధ్యలోనే ప్రాధాన్యం ఎలా కోల్పోయాయి. ఎన్నో గొప్ప లక్ష్యాలు, మంచి ఉద్దేశాలు, చాలా కష్టపడ్డాం.. అయినా కోరుకున్న కొలువు దక్కలేదు. కెరీర్‌లో ముందడుగుపడనూలేదు. కొత్త సంవత్సరం వేళ ఎంతో సీరియస్‌గా ఆలోచించి.. జాగ్రత్తగా వేసుకున్న మన ప్రణాళికలు ముందుకు సాగకపోవడానికి కారణం ఏమిటి? ఓ తాజా సర్వే ప్రకారం– 88 శాతం నూతన సంవత్సర తీర్మానాలు కొత్త ఏడాదిలో మొదటి నెల జనవరి దాటి ముందుకుసాగడమేలేదు. ఫిబ్రవరి వచ్చే సరికల్లా దాదాపు 99 శాతం మంది తమ కొత్త సంవత్సర లక్ష్యాలను మర్చిపోతున్నారు. దీంతో మనం లక్ష్యాన్ని ఎందుకు చేరలేకపోయాం.. అనే అంతర్మథనం నూతన సంవత్సరం వేళ మొదలవడం సహజం!!

వాస్తవాలకు దగ్గరగా గోల్స్

ఇప్పుడిక 2026లో అడుగుపెట్టబోతున్నాం.. మరి ఈ కొత్త సంవత్సరంలోనైనా మన కలలు నిజమవుతాయా.. కోరుకున్న కొలువు సొంతమవుతుందా.. కెరీర్ స్వప్నాలు సాకారమవుతాయా..!! అంటే.. సమాధానం చెప్పడం అంత తేలికకాదు. ఎందుకంటే.. మన నియంత్రణలో లేని ఎన్నో పరిస్థితులను దాటుకుంటూ.. మనం లక్ష్యం దిశగా అడుగులు వేయాల్సి ఉంటుంది. అనిశ్చిత పరిస్థితుల మధ్యే పరీక్షకు సిద్ధం కావాల్సి ఉంటుంది. సివిల్ సర్వీసెస్, లేదా జేఈఈ మీ లక్ష్యమైతే.. పరీక్ష సిలబస్ మన చేతిలో ఉంటుంది. కాని ప్రశ్నలు రూపొందించే నిపుణులను అంచనావేయడం అసాధ్యం. ఎలాంటి ప్రశ్నలు అడిగినా సమాధానాలు రాయగలగాలి అనుకుంటూ.. సన్నద్ధత సాగించడమొక్కటే మనం చేయగలం. ఆ దిశగా ప్రయత్న లోపం లేకుండా, పట్టుదలతో ప్రిపరేషన్ సాగించాలి. మన గోల్స్ వాస్తవాలకు దగ్గరగా ఉండేలా చూసుకోవాలి. 2026లో మనం చేసుకునే నూతన సంవత్సర తీర్మానాలు ఆచరణ సాధ్యమయ్యేలా ఉండాలి. మన శక్తి సామర్థ్యాలకు తగ్గ లక్ష్యాల్ని ఎంచుకోవాలి.

కార్యాచరణ ముఖ్యం..: వంద ప్రణాళికల కంటే ఒక్క కార్యాచరణ మనల్ని లక్ష్యం వైపు నడిపిస్తుంది. అందుకే సివిల్స్ సాధించి ఐఏఎస్‌లో చేరడం మీ లక్ష్యమైతే.. సిలబస్, గత ప్రశ్నపత్రాలు, ప్రమాణిక పుస్తకాలు దగ్గరపెట్టుకొని తక్షణమే ప్రిపరేషన్ మొదలుపెట్టాలి. సందేహాలుంటే.. నిపుణులను అడిగి నివృత్తి చేసుకోవాలి.

ఏదీ అసాధ్యం కాదు..: ఏ లక్ష్యం కూడా అసాధ్యం కాదు. పెద్ద లక్ష్యాన్ని చిన్న గోల్స్‌గా మార్చుకొని ఒక్కోటీ సాధించుకుంటూ ముందుకు సాగాలి. కొన్నిసార్లు అపజయాలు ఎదురైనా పరిస్థితులకు తగ్గట్లు మన కెరీర్ ప్రణాళికలో మార్పులు చేర్పులు చేసుకుంటూ ప్రయాణం కొనసాగించాలి. నిరంతరం ప్రగతిని సమీక్షించుకోవాలి. ఏదైనా ఒక లక్ష్యాన్ని చేరుకోవడంలో వెనుకంజ వేసినా.. ఆత్మవిశ్వాసం కోల్పోకూడదు. అదే సమయంలో 'ప్లాన్ బీ' సదా సిద్ధంగా ఉంచుకోవాలి. ఉదాహరణకు ఐఐటీలో సీటు రాకుంటే.. నిట్‌లు, స్థానిక ఇంజనీరింగ్ కాలేజీల్లో ప్రవేశాన్ని పరిగణనలోకి తీసుకోవాలి.

అంతర్గత ప్రేరణ..: ఏదైనా లక్ష్యం సాధించాలంటే.. సుదీర్ఘ కాలంపాటు అంకితభావంతో కష్టపడాల్సి ఉంటుంది. మరి అంత కాలంపాటు మనల్ని ఏకాగ్రతతో లక్ష్యం దిశగా శ్రమించేలా అంతర్గత ప్రేరణ ఇచ్చే అంశమేదైనా ఉందా అనేది గుర్తించాలి. మీ లక్ష్యానికి మద్దతుగా నిలుస్తున్న మీ అంతర్గత విలువలు, ప్రేరణ ఏమిటి అనేది గమనించాలి. అదేవిధంగా మన పట్ల మనం నిజాయితీగా ఉండాలి. మన భయాలు, నమ్మకాలు, మనల్ని వెనక్కులాగేవి ఏవో నిజాయితీగా అంగీకరించాలి.

సానుకూల వ్యక్తిత్వం..: కొత్త సంవత్సరం తీర్మానాలు సాధ్యం చేసుకోవాలంటే.. స్పష్టమైన, ఆచరణ సాధ్యమయ్యే లక్ష్యాలను నిర్దేశించుకోవాలి. దీంతోపాటు లక్ష్య సాధనలో కీలక పాత్ర పోషించే మన వ్యక్తిత్వ నిర్మాణంపై దృష్టిపెట్టాలి. లక్ష్యానికి తగ్గట్టు కష్టపడటం అలవాటుగా మారాలి. లక్ష్య సాధనలో సవాళ్లు ఎదురైనప్పుడు సానుకూల వ్యక్తిత్వం ఆత్మవిశ్వాసంతో ముందుకుసాగేలా దోహదం చేస్తుంది.

ఉద్యోగ సమాచారం

జీఆర్ఎస్ఈ, కోల్‌కతాలో 220 అప్రెంటిస్‌లు

కోల్‌కతాలోని గార్డెన్ రీచ్ షిప్‌బిల్డర్స్ అండ్ ఇంజనీర్స్ లిమిటెడ్(జీఆర్ఎస్ఈ) ట్రేడ్, టెక్నీషియన్, గ్రాడ్యుయేట్ అప్రెంటిస్‌ల ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం ఖాళీల సంఖ్య:** 220.
- **ఖాళీల వివరాలు:** ట్రేడ్‌అప్రెంటిస్‌లు–120, గ్రాడ్యుయేట్ అప్రెంటిస్‌లు–40, టెక్నీషియన్ అప్రెంటిస్‌లు–60.
- **ట్రేడులు:** ఫిట్టర్, వెల్డర్, ఎలక్ట్రీషియన్, పైప్ ఫిట్టర్, కార్పెంటర్, డ్రాఫ్ట్స్‌మన్, పెయింటర్, మెకానికల్, ఎలక్ట్రికల్, సివిల్, ఎలక్ట్రానిక్స్ అండ్ టెలికమ్యూనికేషన్ తదితరాలు.
- **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత విభాగం, ట్రేడుల్లో ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
- **వయసు:** ట్రేడ్ అప్రెంటిస్ ఎక్స్–ఐటీఐ అభ్యర్థులకు 14 నుంచి 25 ఏళ్లు, ఐటీఐ ఫ్రెషర్స్‌కు 14 నుంచి 20 ఏళ్ల మధ్య ఉండాలి. గ్రాడ్యుయేట్, టెక్నీషియన్ అభ్యర్థులకు 14 నుంచి 26 ఏళ్ల మధ్య ఉండాలి.
- **స్టైపెండ్:** ట్రేడ్ అప్రెంటిస్ ఫ్రెషర్స్‌కు మొదటి ఏడాది రూ.8,200, రెండో ఏడాది రూ.9,020, ట్రేడ్ అప్రెంటిస్ ఎక్స్–ఐటీఐకు రూ.9,600 లేదా రూ.10,560, గ్రాడ్యుయేట్స్‌కు రూ.12,500 నుంచి రూ.15,000, టెక్నీషియన్స్‌కు రూ.10,900.
- **ఎంపిక విధానం:** విద్యార్హతల మెరిట్ ఆధారంగా ఎంపిక.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా
- **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేది:** 10.01.2026.
- **వెబ్‌సైట్:** https://www.grse.in/

బీఈసీఐఎల్, న్యూఢిల్లీలో 78 పోస్టులు

న్యూఢిల్లీలోని బ్రాడ్‌కాస్ట్ ఇంజనీరింగ్ కన్సల్టెంట్స్ ఇండియా లిమిటెడ్(బీఈసీఐఎల్) ఒప్పంద ప్రాతిపదికన వివిధ విభాగాల్లో ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం ఖాళీల సంఖ్య:** 78.
- **ఖాళీల వివరాలు:** టెక్నికల్ అసిస్టెంట్(ఈఎన్‌టీ)–01, ఆప్తాల్మిక్ టెక్నీషియన్–03, పేషంట్ కేర్ మేనేజర్(పీసీఎం)–05, పేషంట్ కేర్ కోఆర్డినేటర్(పీసీసీ)–01, అసిస్టెంట్ డైటీషియన్–02, మెడికల్ రికార్డ్ టెక్నీషియన్(ఎంఆర్‌టీ)–03, డేటా ఎంట్రీ ఆపరేటర్(డీఈవో) మెడికల్ ట్రాన్స్‌స్క్రిప్షనిస్ట్–30, టైలర్–01, మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్(ఎంఎల్‌టీ)–05, ల్యాబ్ అటెండెంట్–01, డెంటల్ టెక్నీషియన్–02, పీటీఐ-ఫీమేల్–01, రేడియోగ్రాఫర్–01, డేటా ఎంట్రీ ఆపరేటర్–10, మల్టీ టాస్కింగ్ స్టాఫ్(ఎంటీఎస్)మేల్–10, ఫుడ్ బేరర్–02.
- **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో ఎనిమిది, పదో తరగతి, ఇంటర్, బీఎస్సీ, బీపీఈడీ, డిగ్రీ, ఎంఎస్సీలో ఉత్తీర్ణులవ్వాలి. దీనితో పాటు పని అనుభవం ఉండాలి.
- **వయసు:** పోస్టును అనుసరించి 18 నుంచి 40 ఏళ్లు ఉండాలి.
- **ఎంపిక విధానం:** మెరిట్, స్కిల్ టెస్ట్/ఇంటర్వ్యూ ఆధారంగా
- **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తును బ్రాడ్‌కాస్ట్ ఇంజనీరింగ్ కన్సల్టెంట్స్ ఇండియా లిమిటెడ్(బీఈసీఐఎల్), బీఈసీఐఎల్ భవన్, సీ–56/ఏ–17, సెక్టార్–62, నోయిడా–201307(ఉత్తరప్రదేశ్) చిరునామకు పంపించాలి.
- **దరఖాస్తులకు చివరితేది:** 05.01.2026.
- **వెబ్‌సైట్:** https://www.becil.com/

ఎన్ఎఫ్ఎస్‌యూలో 30 సైంటిఫిక్/టెక్నికల్ పోస్టులు

నేషనల్ ఫోరెన్సిక్ సైన్సెస్ యూనివర్శిటీ(ఎన్ఎఫ్ఎస్‌యూ) రెగ్యులర్ ప్రాతిపదికన సైంటిఫిక్/టెక్నికల్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 30.
- **పోస్టుల వివరాలు:** సీనియర్ సైంటిఫిక్ ఆఫీసర్–02, జూనియర్ సైంటిఫిక్ ఆఫీసర్–03, సీనియర్ సైంటిఫిక్ అసిస్టెంట్–01, ల్యాబొరేటరీ అసిస్టెంట్–24.
- **అర్హత:** గుర్తింపు పొందిన యూనివర్శిటీ/ఇన్‌స్టిట్యూట్ నుంచి సంబంధిత విభాగంలో డిగ్రీ, పీజీ, పీహెచ్‌డీ ఉత్తీర్ణులవ్వాలి. దీనితో పాటు ఉద్యోగానుభవం ఉండాలి.
- **వయసు:** సీనియర్ సైంటిఫిక్ ఆఫీసర్‌కు 40 ఏళ్లు, జూనియర్ సైంటిఫిక్ ఆఫీసర్‌కు 35 ఏళ్లు, సీనియర్ సైంటిఫిక్ అసిస్టెంట్‌కు 30 ఏళ్లు, ల్యాబొరేటరీ అసిస్టెంట్‌కు 27 ఏళ్లు మించకూడదు.
- **ఎంపిక విధానం:** విద్యార్హతలు, ఇంటర్వ్యూ, రాతపరీక్ష ఆధారంగా ఎంపికచేస్తారు.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **ఆన్‌లైన్ దరఖాస్తు ప్రారంభతేది:** 18.12.2025.
- **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేది:** 18.01.2026.
- **వెబ్‌సైట్:** https://nfsu.ac.in/

ఎన్‌హెచ్ఐడీసీఎల్‌లో 64 అసోసియేట్స్ పోస్టులు

నేషనల్ హైవేస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎన్‌హెచ్ఐడీసీఎల్).. అసోసియేట్స్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 64.
- **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో గుర్తింపు పొందిన యూనివర్శిటీ నుంచి బీటెక్(సివిల్)లో ఉత్తీర్ణులవ్వాలి. దీనితో పాటు పని అనుభవం ఉండాలి.
- **వయసు:** 30 ఏళ్లు ఉండాలి.
- **వేతనం:** నెలకు రూ.70,000 నుంచి రూ.80,000.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **ఆన్‌లైన్ దరఖాస్తు ప్రారంభతేది:** 18.12.2025.
- **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేది:** 12.01.2026.
- **వెబ్‌సైట్:** https://www.nhidcl.com/

మెకాన్ లిమిటెడ్‌లో 44 పోస్టులు

మెటలర్జికల్ అండ్ ఇంజనీరింగ్ కన్సల్టెంట్స్ (మెకాన్) లిమిటెడ్ వివిధ విభాగాల్లో జూనియర్ ఇంజనీర్, జూనియర్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 44.
- **పోస్టుల వివరాలు:** జూనియర్ ఇంజనీర్–40, జూనియర్ ఆఫీసర్–04.
- **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో డిప్లొమా, బీబీఏ/డిగ్రీ ఉత్తీర్ణులవ్వాలి. దీనితో పాటు పని అనుభవం ఉండాలి.
- **వయసు:** 50 ఏళ్లు ఉండాలి.
- **వేతనం:** నెలకు రూ.30,000 నుంచి రూ.1,20,000.
- **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపికచేస్తారు.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **ఆన్‌లైన్ దరఖాస్తు ప్రారంభతేది:** 08.12.2025.
- **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేది:** 06.01.2026.
- **వెబ్‌సైట్:** http://careers.meconlimited.co.in/

హాల్ నాసిక్ యూనిట్‌లో 11 పోస్టులు

మహారాష్ట్రలోని హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్(హెచ్ఏఎల్) నాసిక్ యూనిట్ తాత్కాలిక ప్రాతిపదికన వివిధ విభాగాల్లో ఆపరేటర్, స్టాఫ్ నర్స్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 11.
- **పోస్టుల వివరాలు:** ఆపరేటర్(ఎలక్ట్రికల్)–01, ఆపరేటర్(ఎలక్ట్రానిక్స్)–02, ఆపరేటర్(మెకానికల్)–04, ఆపరేటర్(ఫిట్టర్)–01, స్టాఫ్ నర్స్–03.
- **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో పదో తరగతి, ఐటీఐ, డిప్లొమా, ఇంటర్, జనరల్ నర్సింగ్‌లో ఉత్తీర్ణులై ఉండాలి.
- **వయసు:** 10.12.2025 నాటికి 28 ఏళ్లు ఉండాలి.
- **వేతనం:** నెలకు రూ.22,000 నుంచి రూ.23,000.
- **ఎంపిక విధానం:** రాతపరీక్ష ఆధారంగా ఎంపికచేస్తారు.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేది:** 31.12.2025.
- **పరీక్ష తేది:** 11.01.2026.
- **వెబ్‌సైట్:** https://-halindia.co.in/

కాలంతోపాటు ఉద్యోగుల పనితీరూ మారుతుంటుంది.
ఆ పనితీరు ఎలా ఉండబోతుందనేదే అసలు సిసలు ప్రశ్న!
ఇంతకీ 2026లో ఎలా ఉండబోతోంది?
' కంపెనీ అంటే ఏ.ఐ. మాత్రమే... ఉద్యోగులు నామమాత్రమే!'
అన్నట్లుగా ఉండబోతుందా?
'ఏ.ఐ. తాతలు దిగివచ్చినా ఉద్యోగి ఉద్యోగే' అన్నట్లుగా ఉండబోతుందా?
'ఎట్ లీస్ట్ 70 అవర్స్ ఏ వీక్' అంటున్నారు నారాయణమూర్తి.
'ఉదయం 9 నుంచి రాత్రి 9 వరకు... వారానికి ఆరురోజులు మాత్రమే'
అంటున్నారు ఆలీబాబా ఫౌండర్ జాక్ మా. ఈ పెద్దల ప్రతిపాదనలు
ఉద్యోగులకు నచ్చాయా?
పనితీరును, ఉత్పాదకతను మెరుగుపరుచుకోవడం నుంచి
ఉద్యోగానికి ఆవలి ప్రపంచాన్ని ఆస్వాదించడం వరకు
కొత్త సంవత్సరంలో వచ్చే మార్పులు చేర్పులు
ఎలా ఉండబోతున్నాయో తెలుసుకుందాం...

ఉద్యోగ పర్వం 2026

ఏఐ జోష్ ఎలా బాస్!

భవిష్యత్‌లో ఉద్యోగుల పనితీరు ఎలా ఉండబోతుంది? కంపెనీలకు మాత్రమే మేలు చేసేలా ఉంటుందా? ఉద్యోగులకు మాత్రమే మేలు చేసేలా ఉంటుందా? సాంకేతికతే సర్వస్వం అన్నట్లుగా ఉంటుందా? నైతిక విలువలకు, స్వేచ్ఛాస్వాతంత్ర్యాలకు చోటు ఉంటుందా? నిపుణులు చెప్పే సమాధానం మాత్రం ఇది....

'ఎంతమాత్రం ఏకపక్షం కాబోదు. కంపెనీకి, ఉద్యోగులకు పరస్పర ప్రయోజనకరంగానే ఉంటుంది'

జీవనోత్సాహ ఉద్యోగం

గతంతో పోలిస్తే... 'ఏదో ఒక ఉద్యోగం లే' అని సరిపెట్టుకోవడం లేదు యువత.

'ఈ ఉద్యోగం నా కెరీర్‌కు ఏ మేరకు ఉపయోగపడుతుంది?' అనే కోణంలో విశ్లేషించుకుంటున్నారు. 'ఉద్యోగం అనేది జీవితాన్ని నిర్వీర్యం చేసేది కాదు, జీవనోత్సాహాన్ని ఇచ్చేది' అనే ఎరుకతో జాగ్రత్తగా ఉద్యోగాలు ఎంచుకుంటున్నారు.

'చాలామంది ఉద్యోగులు తమ కెరీర్‌లో ఉన్నతిని కోరుకుంటున్నప్పటికీ, ఉద్యోగ జీవితానికి ఆవలి ప్రపంచాన్ని కూడా ఆస్వాదించాలనుకుంటున్నారు' అంటున్నారు ముంబైకి చెందిన వర్క్–లైఫ్ బ్యాలెన్స్ కోచ్ భక్తి తలాటీ.

వ్యక్తిగత జీవితానికి సమయం లేకపోతే...భారీ జీతం వచ్చే ఉద్యోగాన్ని సైతం వదిలి, వ్యక్తిగత స్వేచ్ఛకు అవకాశం ఇచ్చే చిన్న ఉద్యోగాల్లో సైతం చేరేవారి సంఖ్య తక్కువేమీ కాదు.

అయితే పనిగంటలకు సంబంధించి నారాయణమూర్తి, జాక్ మా ప్రతిపాదనలతో ఏకీభవించే వారితోపాటు తీవ్రంగా విభేదించే వారు కూడా యువతరంలో ఉన్నారు.

ఇప్పుడు కావాలి... ఆరోగ్యకరమైన పనితీరు

'ఆరోగ్యకరమైన పనితీరు'కు ప్రాధాన్యత పెరుగుతోంది. ఆరోగ్యకరమైన పనితీరుకు సంబంధించి తమ సీనియర్‌ల నుంచి నేర్చుకోవడానికి మిలీనియల్స్ ఆసక్తి చూపుతున్నారు. 2026లో... కంపెనీలలో భారీ జీతానికి ప్రతిభ, శ్రమ మాత్రమే తప్పనిసరి కొలమానం కాబోతోంది. ప్రతిభ కనబరిచే ఉద్యోగులను త్వరగా పై స్థాయికి తీసుకువెళ్లడం, ఉద్యోగులకు అనుకూలమైన లీవ్ పాలసీలు, అనుకూలమైన పనిగంటలు...మొదలైనవి కంపెనీల ప్రాధాన్యత జాబితాలో చేరనున్నాయి.

హైబ్రీడ్ క్రీప్–2026

'గతంతో పోల్చితే ఇంటినుంచి పనిచేసే వారి కంటే ఆఫీస్‌కు వచ్చి పనిచేసే ఉద్యోగుల సంఖ్య కొత్త సంవత్సరంలో పెరగనుంది. హైబ్రీడ్ క్రీప్ (క్రమంగా పెరుగుతున్న ఇన్–ఆఫీస్ రోజుల సంఖ్య) తీవ్రతరం అవుతుంది' అంటున్నారు వోల్ ల్యాబ్స్ సీఈఓ ఫ్రాంక్ విషాఫ్ట్. 'ఇంటి నుంచి పని చేసినా ఫరవాలేదు. ఆఫీస్ నుంచి పనిచేసినా ఫరవాలేదు' అనే వెసులుబాటు ఉద్యోగులకు ఉండేది. ఇప్పుడు మాత్రం 'ఆఫీసు నుంచి పనిచేయక తప్పదు' అనే ధోరణి పెరిగింది.

అది ట్రెండ్ మాత్రమే కాదు...

'ఫ్లెక్సిబుల్ వర్క్ మోడల్... మైక్రోషిఫ్టింగ్ అనేది కేవలం ఫ్లెక్సిబిలిటీ ట్రెండ్ మాత్రమే కాదు. పనితీరును సరిగా అర్థం చేసుకొని, మెరుగైన పనితీరును కనబరచడం' అంటున్నారు జెన్ జడ్ ప్లాట్‌ఫామ్ 'అన్‌స్టాప్' ఫౌండర్, సీఈఓ అంకిత్ అగర్వాల్.

మరి ఏ.ఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) మాటేమిటి?

చాలామంది అనుకున్నట్లు ఉద్యోగాలు పోతాయా? ఎటు చూసినా 'ఏ.ఐ. మాత్రమే' అన్నట్లుగా ఉండబోతోందా అంటే–కాదనే అంటున్నారు అగర్వాల్.

'ఏ.ఐ. అనేది ఉద్యోగులు తమను తాము మెరుగుపరుచుకునేలా చేస్తుంది. మరిన్ని పనులు చేసేలా చేస్తుంది. షెడ్యూలింగ్, డాక్యుమెంటేషన్, రిసెర్చ్... మొదలైనవాటికి సంబంధించి మరింత లోతుగా ఆలోచించే అవకాశం ఉద్యోగులకు దొరుకుతుంది. క్రియేటివిటీ థింకింగ్‌కు సంబంధించి మనిషిని యంత్రం అనుకరించలేదు' అంటున్నారు అగర్వాల్.

సిద్ధం కావాల్సిందే!

సరికొత్త సాంకేతికత సరికొత్త పనితీరుకు కారణం అవుతుంది.

'ఇంటెలిజెంట్ సిస్టమ్స్‌తో కలిసి పనిచేయడానికి ప్రతి ఉద్యోగి సిద్ధం కావాలి. ఆత్మవిశ్వాసంతో ఉండాలి. ఏ.ఐ. అంటే బెదిరిపోవడం కాదు, ఏ.ఐ.తో కలిసి ఆలోచించేలా మనల్ని మనం తీర్చిదిద్దుకోవాలి' అంటున్నారు సాప్ ల్యాబ్స్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ సింధు గంగాధరన్.

ఏడీపీ... ఇలా చెబుతోంది...

2026లో పని ప్రదేశాలు ఎలా ఉండబోతున్నాయి? ఉద్యోగులపై ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రభావం ఎంత? ఉద్యోగులు ఏం కోరుకుంటున్నారు... మొదలైన విషయాలపై లీడింగ్ గ్లోబల్ టెక్నాలజీ కంపెనీ 'ఏడీపీ' ఒక నివేదిక రూపొందించింది.

'కొత్త సంవత్సరంలో ఉద్యోగుల ముందు అవకాశాలతోపాటు సవాళ్లు కూడా ఉంటాయి. స్కిల్ అనేది సరికొత్త కరెన్సీగా మారనుంది. యాంత్రీకరణ అనేది ఉద్యోగుల పనితీరును మార్చబోతుంది. ప్రొడక్టివిటీకి ఉపయోగపడే, వ్యక్తిగత జీవితానికి భారం కాని పనితీరుకు ఉద్యోగులు ప్రాధాన్యత ఇస్తున్నారు' అంటున్నారు ఏడీపీ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ రాహుల్ గోయల్.

'ఉద్యోగుల సంక్షేమానికి సంబంధించి మెంటల్ హెల్త్ కౌన్సెలింగ్, ఫైనాన్షియల్ ప్లానింగ్, కేర్‌గివింగ్ రిసోర్సెస్, స్ట్రెస్‌మేనేజ్‌మెంట్ లాంటి వాటిపై నిర్మాణాత్మక కార్యక్రమాలు మరింతగా విస్తరించనున్నాయి. చాలా కంపెనీలు, చిన్న పట్టణాలలో నుంచి ప్రతిభావంతులైన ఉద్యోగులను ఎంచుకోవడానికి హబ్–అండ్–స్పోక్ అప్రోచ్‌ను అనుసరిస్తున్నాయి' అని ఏడీపీ సర్వే రిపోర్ట్ చెబుతుంది.

నైపుణ్యమే అసలు సిసలు డిగ్రీ

'ఉద్యోగానికి కాలేజీ డిగ్రీ మాత్రమే ప్రధానం' అనే నిబంధన రాబోయే రోజుల్లో మరింతగా సడలిపోనుంది. 'స్కిల్–ఫస్ట్ రెవల్యూషన్'లో డిగ్రీల కంటే నైపుణ్యానికే ప్రాధాన్యత పెరగనుంది. కంపెనీలకు సంబంధించి ఆన్–ది–జాబ్ బూట్‌క్యాంప్స్ స్టాండర్డ్ ఇన్వెస్ట్‌మెంట్స్ కానున్నాయి.

'డిగ్రీ ఆధారిత ఉద్యోగ నియామకాల కంటే, నైపుణ్యాల ఆధారిత ఉద్యోగ నియామకాల ధోరణి 2026 ఊపందుకుంటుంది.అలా అని డిగ్రీ ఉన్న వాళ్ల ప్రాధాన్యత ఏమీ తగ్గదు' అంటున్నారు అమెరికాలోని నేషనల్ యూనివర్శిటీలో వర్క్‌ఫోర్స్ అండ్ కమ్యూనిటీ ఎడ్యుకేషన్ వైస్ ప్రెసిడెంట్ క్రిస్ గ్రాహం.

Rewind 2025

'నాలోనే శిల ఉంది. నాలోనే శిల్పి ఉన్నాడు' అనుకుంటారు కొందరు. వారు తమను తాము తీర్చిదిద్దుకుంటారు. లోక ప్రసిద్ధులవుతారు. ట్రబుల్ షూటర్ షెఫాలి గొరాడియ నుంచి టాటా టెక్నాలజీస్ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ సవితా బాలచంద్రన్ వరకు... ఫోర్బ్స్ ఇండియా టాప్ సెల్ఫ్–మేడ్ ఉమెన్–2025 జాబితాలో చోటు సాధించిన మహిళల గురించి...

ఆమె... శక్తి

ఐఎంఎఫ్ చీఫ్ ఎకానమిస్ట్

గ్లోబల్ ఫైనాన్స్, మైక్రో ఎకనామిక్స్‌లో తనదైన ముద్ర వేశారు **గీతా గోపీనాథ్.** వాణిజ్యం, పెట్టుబడి, రుణం. వడ్డీరేట్లకు సంబంధించిన కీలకమైన విధాన నిర్ణయాలలో ఆమె పాత్ర ఉంది. హార్వర్డ్ యూనివర్శిటీలోని ఆర్థిక శాస్త్ర విభాగంలో తన కెరీర్ ప్రారంభించారు. చికాగో యూనివర్శిటీలోని బూత్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేసిన గీత, అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందుతున్న మార్కెట్‌లలోని సమస్యలు, ఆర్థిక సంక్షోభాలపై ఎన్నో పరిశోధన వ్యాసాలు రాశారు. 'ఐఎంఎఫ్ చీఫ్ ఎకానమిస్ట్'గా చరిత్ర సృష్టించారు. కోవిడ్ కల్లోల కాలంలో ప్రపంచ ఆర్థిక సంక్షోభానికి పరిష్కార మార్గాలు ఆలోచించడంలో ఆమె అపార అనుభవం, నైపుణ్యం ఉపయోగపడ్డాయి.

విస్తృత అనుభవం... ఆమె విజయ రహస్యం

ఆర్థికసేవల రంగంలో మూడు దశాబ్దాల అనుభవం ఉన్న **కాకు నఖతే** భారత కార్పొరేట్ రంగానికి సంబంధించి ముఖ్యమైన ఒప్పందాలలో కీలక పాత్ర పోషించారు. గతంలో జేపీ మోర్గాన్‌లో ఇండియా ఆపరేషన్స్ వైస్‌చైర్మన్‌గా పనిచేశారు. పద్దెనిమిది సంవత్సరాలకు పైగా డీఎస్పీ మెర్రిల్ లించ్‌లో వరల్డ్ మార్కెట్స్, ఈక్విటీలలో పెద్ద పదవులు నిర్వహించారు. బ్యాంక్ ఆఫ్ అమెరికా భారతీయ సీఈఓగా పని చేస్తున్నారు.

ట్రబుల్ షూటర్

సీఏలో గోల్డ్‌మెడలిస్ట్ అయిన **షెఫాలి గొరాడియా** చిన్న, పెద్ద పరిశ్రమలలో పనిచేసి చైర్‌పర్సన్ స్థాయికి ఎదిగారు. డెలాయిట్ ఇండియా తొలి మహిళగా చైర్‌పర్సన్‌గా గుర్తింపు పొందారు. 'ట్రబుల్ షూటర్'గా షెఫాలికి పేరు. 'సమస్య ఎంత క్లిష్టంగా ఉంటే, నాకు ఆసక్తి అంత ఎక్కువగా ఉంటుంది. ఒక సమస్యను పరిష్కరించినప్పుడు సరికొత్త ఉత్సాహం వస్తుంది. మరిన్ని సమస్యలను పరిష్కరించడానికి ఈ ఉత్సాహం ఉపకరిస్తుంది' అంటారు షెఫాలి.

ఆ పదవిలో తొలి మహిళ

ప్రసిద్ధ టాటా గ్రూప్‌తో **సవితా బాలచంద్రన్** ప్రయాణం రెండు దశాబ్దాలుగా కొనసాగుతోంది. బిజినెస్, ఫైనాన్స్, స్ట్రాటజీ ట్రాన్స్‌ఫర్మేషన్‌కు సంబంధించి కీలకమైన పదవుల్లో ఉన్నారు. 2000 సంవత్సరంలో టాటా మోటర్స్‌లో 'ఇన్వెస్టర్ రిలేషన్స్' యంగెస్ట్ హెడ్‌గా పలువురి దృష్టిని ఆకర్షించారు. 2020లో టాటా టెక్నాలజీస్‌లో చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్‌గా నియామకం అయ్యారు. ఈ పదవిలో నియామకం అయిన తొలి మహిళగా చరిత్ర సృష్టించారు. 2023లో ప్రారంభమైన ఇనిషియల్ పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీవో)కు హెడ్‌గా పనిచేశారు.

వేల పాటల కోకిలమ్మ

కోకిల గొంతు **సునిధి చౌహాన్** 1999 నుండి పదికి పైగా భాషలలో రెండు వేల అయిదు వందలకు పైగా పాటలు పాడారు. 'మెహబూబ్ మేరే' 'ఛాలియా' 'ఆజా నాచ్లే' 'దేసీ గర్ల్' 'షీలా కి జవానీ' వంటి బ్లాక్ బస్టర్ హిట్‌లతో సింగర్‌గా మంచి పేరు తెచ్చుకున్నారు. ఏఆర్ రెహమాన్, విశాల్–శేఖర్, సలీం సులేమాన్‌లాంటి సంగీత దిగ్గజాలతో కలిసి పనిచేశారు. సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టి రెండు దశాబ్దాలు దాటినా... తొలి రోజులనాటి ఉత్సాహం ఇప్పటికీ ఆమెలో ఉంది. అదే ఆమె విజయ రహస్యం.

తానే ఒక బ్రాండ్

మీడియా, ఫిల్మ్ కంపెనీలలో పెద్ద పదవులలో పనిచేశారు **ప్రేరణ సింగ్.** బిజినెస్ మేనేజింగ్, ఫైనాన్స్, బ్రాండింగ్, మార్కెటింగ్‌లలో పేరు తెచ్చుకున్నారు. పా(2009)తో ఆమె చలన చిత్ర యాత్ర ప్రారంభమైంది. ఆ సమయంలో రిలయన్స్ బిగ్ పిక్చర్స్ మార్కెటింగ్ అండ్ మీడియాలో వైస్ ప్రెసిడెంట్‌గా పనిచేస్తున్నారు ప్రేరణ. 'హీరామండీ' అనే షోకి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరించారు విడుదలైన మొదటి వారంలోనే అత్యధికులు వీక్షించిన భారతీయ సిరీస్‌గా నిలిచింది హీరామండీ.

అద్భుత ప్రతిభ

భారతదేశంలోని అది పెద్ద మానసిక ఆరోగ్య సంస్థ (మెంటల్ హెల్త్ ఇన్‌స్టిట్యూట్)లో అత్యున్నత పదవిని చేపట్టిన రెండవ మహిళగా, తొలి మహిళా సైకియాట్రిస్ట్‌గా ప్రత్యేకత నిలుపుకున్నారు డాక్టర్ ప్రతిమ మూర్తి. కేంద్ర నిధులతో నడిచే ఈ సంస్థకు ప్రపంచం కోవిడ్ బారిన పడిన కాలంలో డైరెక్టర్ అయ్యారు. ప్రస్తుతం అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో జాతీయ మానసిక ఆరోగ్య సర్వే రెండవ ఎడిషన్ బాధ్యతలు చూస్తున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ నుంచి నెల్సన్ మండేలా అవార్డ్ అందుకున్నారు.

ఆ రంగంలో మొదటి మహిళ

ఐఏఎస్ ఆఫీసర్ అయిన **మోనా ఖందర్** సంక్లిష్టమైన అసైన్‌మెంట్‌లపై పనిచేయడంలో ప్రసిద్ధి పొందారు. గుజరాత్‌లో సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగానికి ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన మొదటి మహిళగా ప్రత్యేకత సాధించారు. ఆ రాష్ట్రంలో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్(జీసిసి) పాలసీ 2025–30, సెమీకండక్టర్ పాలసీ 2022–2027 అమలుపై కృషి చేస్తున్నారు.

రేణుక... పెట్టు'బడి' టీచర్

మూడు దశాబ్దాల అనుభవంతో వివిధ రంగాలలో వ్యాపార సంస్థల వృద్ధిలో కీలక పాత్ర పోషించారు **రేణుకా రామనాథ్.** ఆల్టర్నేటివ్ అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ 'మల్టీపుల్ పీఇ'ని స్థాపించి ఆరు కీలక రంగాలలో 30కి పైగా కంపెనీలలో పెట్టుబడి పెట్టారు. రేణుక ప్రయాణం నల్లేరు మీద నడకేమీ కాదు. తన ఇన్వెస్టింగ్ జర్నీలో అనూహ్యమైన మార్కెట్ పరిస్థితులు, సవాళ్లను అధిగమించి అద్భుత పనితీరు కనబరిచే టీమ్‌లను వెలుగులోకి తీసుకువచ్చారు.

'మల్టిపుల్స్'కు ముందు ఐసీఐసీఐ వెంచర్(ప్రైవేట్ ఈక్విటీ ఫండ్స్)కు ఎండీ, సీఈఓగా పనిచేశారు.

ముగ్గు ముచ్చట

నల్లబెల్లి మనోజ్ఞ
మంచిర్యాల

13 చుక్కలు,
3 వరుసలు
3 వచ్చే వరకు

కాసర
లక్ష్మీసరోజారెడ్డి
జంగారెడ్డిగూడెం

15 చుక్కలు,
1 వచ్చే వరకు

జి. పద్మావతమ్మ
మదనపల్లె,
అన్నమయ్య జిల్లా

14 చుక్కలు,
2 వరుసలు
2 వచ్చే వరకు

26 చుక్కలు, 12 వరుసలు,
12 వచ్చే వరకు

అబ్బోజు గౌతమి
కొండూరు, వరంగల్ జిల్లా

ముగ్గులకు ఆహ్వానం

ముగ్గులు పంపవలసిన చిరునామా:
ముగ్గు-ముచ్చట, సాక్షి ఫ్యామిలీ,
సాక్షి టవర్స్, రోడ్ నెం.1, బంజారాహిల్స్,
హైదరాబాద్-34.
ఈ మెయిల్: muggulu.sakshi@gmail.com

బులియన్

(బంగారం 10 గ్రా.: వెండి కిలో)
డిసెంబర్ 30న ముగింపు రూ.లలో

	హైదరాబాద్	విజయవాడ	విశాఖపట్నం	రాజమండ్రి	ప్రొద్దుటూరు	చెన్నై
బంగారం (24 క్యారెట్లు)	1,40,110	1,36,600	1,36,200	1,38,200	1,38,900	1,37,450
బంగారం (22 క్యారెట్లు)	1,21,110	1,25,217	1,24,850	1,28,600	1,27,790	1,26,000
వెండి	2,45,000	2,43,170	2,58,000	2,37,300	2,40,000	2,58,000

గమనిక: గిట్టుబాటు, నిల్వ, పోటీ వంటి పలు అంశాల ప్రాతిపదికన షాపుల మధ్య పసిడి ధరల్లో కొంత వ్యత్యాసం ఉండవచ్చు.

అర్జున్‌కు కాంస్యం

- సెమీస్‌లో ఓడిన భారత ఆటగాడు
- వరల్డ్ చెస్ బ్లిట్జ్ చాంపియన్‌షిప్
- విజేత మాగ్నస్ కార్ల్‌సన్

దోహా: 'ఫిడే' వరల్డ్ చెస్ చాంపియన్‌షిప్ ర్యాపిడ్ విభాగంలో మూడో స్థానం సాధించిన భారత ఆటగాడు, తెలంగాణకు చెందిన అర్జున్ ఇరిగేశికి బ్లిట్జ్ విభాగంలోనూ కాంస్య పతకం దక్కింది. మంగళవారం జరిగిన బ్లిట్జ్ ఈవెంట్ తొలి సెమీ ఫైనల్లో అర్జున్ 0.5–2.5 తేడాతో అబ్దుసత్తొరావ్ నొదిర్‌బెక్ (ఉజ్బెకిస్తాన్) చేతిలో పరాజయం పాలయ్యాడు. దాంతో ఈ మెగా టోర్నీలో అర్జున్ రెండో కాంస్యానికి పరిమితమయ్యాడు. విశ్వనాథన్ ఆనంద్ తర్వాత ఒకే వరల్డ్ చాంపియన్‌షిప్ రెండు విభాగాల్లో (ర్యాపిడ్, బ్లిట్జ్) పతకాలు సాధించిన రెండో భారత ఆటగాడిగా అర్జున్ నిలవడం విశేషం. సత్తొరావ్‌తో జరిగిన పోరులో తొలి రెండు గేమ్‌లలో అర్జున్ వరుసగా 47 ఎత్తుల్లో, 83 ఎత్తుల్లో పరాజయంపాలయ్యాడు. తప్పనిసరిగా నెగ్గాల్సిన మూడో గేమ్ 33 ఎత్తుల తర్వాత 'డ్రా'గా ముగిసింది. దాంతో నాలుగో గేమ్ నిర్వహించాల్సిన అవసరం లేకుండానే అర్జున్ ఓటమి ఖాయమైంది. రెండో సెమీఫైనల్లో కార్ల్‌సన్ చేతిలో 1–3తో ఫాబియానో కరువానా (అమెరికా) ఓటమిపాలయ్యాడు. టోర్నీ నిబంధనల ప్రకారం సెమీస్‌లో ఓడిన అర్జున్, కరువానాలిద్దరికీ కాంస్యం అందించారు. వీరిద్దరికి చెరో 28 వేల యూరోలు (సుమారు రూ.30 లక్షలు) ప్రైజ్‌మనీగా లభించాయి. సెమీస్ టైబ్రేక్‌కు ముందు జరిగిన రెగ్యులర్ రౌండ్లలో అర్జున్ 15 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచాడు. ఆడిన 19 రౌండ్లలో 12 గెలిచి 6 డ్రా చేసుకొని ఒకటి మాత్రమే ఓడిన అర్జున్ నంబర్‌వన్‌గా ముగించాడు. అర్జున్‌తో పాటు టాప్–4లో నిలిచిన కరువానా (14), కార్ల్‌సన్ (13.5), అబ్దుసత్తొరావ్ (13) సెమీ ఫైనల్‌కు అర్హత సాధించారు.

20వ సారి ప్రపంచ చాంపియన్‌గా...

దిగ్గజ ఆటగాడు మాగ్నస్ కార్ల్‌సన్ (నార్వే) బ్లిట్జ్ చాంపియన్‌షిప్ టైటిల్‌ను సొంతం చేసుకున్నాడు. ఇప్పటికే ఈ చాంపియన్‌షిప్‌లో అతను ర్యాపిడ్ విభాగంలోనూ విజేతగా నిలిచాడు. ఫైనల్లో కార్ల్‌సన్ 2.5–1.5 తేడాతో అబ్దుసత్తొరావ్‌పై విజయం సాధించాడు. తుది పోరు తొలి గేమ్‌లో ఓడిన అనంతరం కోలుకున్న కార్ల్‌సన్ రెండో గేమ్‌ను గెలుచుకున్నాడు. మూడో గేమ్ 'డ్రా'గా ముగియగా...నాలుగో గేమ్‌లో నల్లపావులతో ఆడి విజయాన్ని సొంతం చేసుకున్నాడు. అసాధారణ కెరీర్‌లో కార్ల్‌సన్ అన్ని ఫార్మాట్‌లు కలిపి 20వ సారి ప్రపంచ చాంపియన్‌గా నిలవడం విశేషం. 2025లో మొత్తంగా కార్ల్‌సన్ 10 టోర్నీల్లో విజేతగా నిలిచాడు. మహిళల విభాగంలో బిబిసార అసాబయెవా (కజకిస్తాన్) బ్లిట్జ్ టైటిల్‌ను సొంతం చేసుకుంది. ఫైనల్లో ఆమె 2.5–1.5 తేడాతో అనా ముజిచుక్ (ఉక్రెయిన్)ను ఓడించింది. 21 ఏళ్ల బిబిసార వరల్డ్ బ్లిట్జ్‌లో విజేతగా నిలవడం ఇది మూడో సారి కావడం విశేషం.

మరిన్ని క్రీడా వార్తలు సాక్షి ప్లస్ స్పోర్ట్స్ ఈ-పేపర్‌లో

విజేత ట్రోఫీతో భారత జట్టు

భారత్ 5.. శ్రీలంక 0

ఫార్మాటే మారింది. కానీ జోరు ఏమాత్రం మారలేదు. తొలిసారి వన్డే ప్రపంచకప్ సాధించిన ఊపుమీదున్న భారత మహిళల జట్టు ఇదే ఉత్సాహంతో పొట్టి ఫార్మాట్‌లో శ్రీలంకను గట్టిదెబ్బ కొట్టింది. ఐదు మ్యాచ్‌ల టి20 సిరీస్‌ను హర్మన్‌ప్రీత్ సారథ్యంలోని భారత్ 5–0తో వైట్‌వాష్ చేసింది. ఆడినవన్నీ ఓడిన చమరి ఆటపట్టు సేన నిరాశగా వెనుదిరుగుతోంది.

- ఆఖరి టి20లో 15 పరుగులతో ఓడిన లంక
- హర్మన్‌ప్రీత్ అర్ధ సెంచరీ
- అరుంధతి మెరుపులు

తిరువనంతపురం: ఆఖరి పోరులోనూ భారత అమ్మాయిలే హోరెత్తించారు. ఫలితంగా ఐదు టి20ల సిరీస్‌ను 5–0తో హర్మన్ సేన చేజిక్కించుకుంది. మంగళవారం జరిగిన చివరి సమరంలో భారత్ 15 పరుగుల తేడాతో శ్రీలంకపై విజయం సాధించింది. ముందుగా బ్యాటింగ్‌కు దిగిన భారత జట్టు 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 175 పరుగులు చేసింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (43 బంతుల్లో 68; 9 ఫోర్లు, 1 సిక్స్) అర్ధ సెంచరీ చేసింది. హైదరాబాదీ ఆల్‌రౌండర్ అరుంధతి రెడ్డి (11 బంతుల్లో 27 నాటౌట్; 4 ఫోర్లు, 1 సిక్స్) డెత్ ఓవర్లలో దంచేసింది. ప్రత్యర్థి బౌలర్లలో కవీశా దిల్హారి, రష్మిక, చమరి తలా 2 వికెట్లు తీశారు. అనంతరం లక్ష్యఛేదనకు దిగిన శ్రీలంక అమ్మాయిల జట్టు 20 ఓవర్లలో 7 వికెట్లకు 160 పరుగులు చేసి ఓడింది. హాసిని (42 బంతుల్లో 65; 8 ఫోర్లు, 1 సిక్స్), ఇమిషా దులాని (39 బంతుల్లో 50; 8 ఫోర్లు) రాణించారు. ఈ టోర్నీలో నిలకడగా రాణించి 241 పరుగులు చేసిన షఫాలీ వర్మకు 'ప్లేయర్ ఆఫ్ ద సిరీస్' అవార్డు లభించింది.

ఆదుకున్న హర్మన్

మొదట బ్యాటింగ్‌కు దిగగానే భారత్ దెబ్బ మీద దెబ్బతో కుదేలైంది. షఫాలీ (5), తొలి మ్యాచ్ ఆడుతున్న కమలిని (12), హర్లీన్ డియోల్ (13), రిచా ఘోష్ (5), దీప్తిశర్మ (7) ఇలా ప్రధాన బ్యాటింగ్ బలగాన్ని కోల్పోయి 77/5 స్కోరు వద్ద కష్టాల్లో పడింది. ఈ దశలో హర్మన్‌ప్రీత్ కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడింది. అమన్‌జోత్ (21)తో కలిసి వికెట్ కాపాడుకుంటూనే పరుగుల వేగం పెంచింది. దీంతో 14.2 ఓవర్లో భారత్ స్కోరు 100కు చేరింది. హర్మన్ 35 బంతుల్లో ఫిఫ్టీని పూర్తిచేసుకుంది. సిక్స్, ఫోర్ కొట్టిన ఉత్సాహంలో ఉన్న అమన్‌ను రష్మిక అవుట్ చేయడంతో ఆరో వికెట్‌కు 61 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. 4 పరుగుల వ్యవధిలో 142 స్కోరు వద్ద హర్మన్ ఏడో వికెట్‌గా వెనుదిరిగింది.

హాసిని, ఇమిషా ఫిఫ్టీ-ఫిఫ్టీ

లంక లక్ష్యఛేదన ఆరంభంలోనే చమరి (2) వికెట్‌ను కోల్పోయినప్పటికీ హాసిని, ఇమిషా రాణించడంతో 11 ఓవర్ల వరకు మరో వికెట్‌ను కోల్పోలేదు. 86/1 స్కోరు వద్ద శ్రీలంక గెలిచేలా కనిపించింది. కానీ అర్ధసెంచరీ పూర్తయిన వెంటనే ఇమిషా అవుటయ్యాక లంక తిరోగమించింది. నీలాక్షిక (3), కవీశా (5), హర్షిత (8), కౌశిని (1) విఫలమయ్యారు. దీంతో శ్రీలంక లక్ష్యానికి దూరమైంది. 89వ మ్యాచ్ ఆడుతున్న ఓపెనర్ హాసిని ఎట్టకేలకు ఒక ఫిఫ్టీని ఈ మ్యాచ్ ద్వారా సాధించగలిగింది. దీప్తి, అరుంధతీ, స్నేహ, వైష్ణవి, శ్రీచరణి, అమన్‌జోత్‌లు తలా ఒక వికెట్ తీశారు.

తమిళనాడుకు చెందిన గుణాలన్ కమలిని ఈ మ్యాచ్‌తో అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేట్రం చేసింది. భారత్ తరఫున టి20 మ్యాచ్‌లు ఆడిన 90వ క్రీడాకారిణిగా కమలిని గుర్తింపు పొందింది. 17 ఏళ్ల కమలిని ఈ ఏడాది ఆరంభంలో అండర్–19 ప్రపంచ కప్ గెలిచిన జట్టులో సభ్యురాలిగా ఉంది. సీనియర్ మహిళల టి20 టోర్నీలో తమిళనాడు తరఫున టాప్‌స్కోరర్ (297 పరుగులు)గా నిలవడంతో ఆమెకు భారత జట్టులో అవకాశం లభించింది. చివరి టి20లో కమలిని, రేణుకా ఠాకూర్‌లను తుది జట్టులోకి తీసుకున్న టీమ్ మేనేజ్‌మెంట్...స్మృతి మంధానకు విశ్రాంతినిచ్చి స్నేహ రాణాను తప్పించింది.

క్లీన్‌స్వీప్ చేసిన హర్మన్‌ప్రీత్ సేన

అరుంధతి

20వ ఓవర్లో 20

హైదరాబాదీ క్రికెటర్ అరుంధతీ డెత్ ఓవర్లలో చేసిన పరుగులే మ్యాచ్ విజయంలో కీలకమయ్యాయి. హర్మన్ అవుటయ్యే సమయానికి జట్టు స్కోరు 150ని కూడా చేరుకోలేదు. ఈ దశలో స్నేహ రాణా అండతో అరుంధతి ఆఖర్లో చెలరేగింది. 19వ ఓవర్ ముగిసేసరికి భారత్ స్కోరు 155/7 కాగా... మదర వేసిన ఆఖరి ఓవర్లో అరుంధతి విరుచుకుపడింది. మొదటి 5 బంతులాడిన ఆమె వరుసగా 4, 1(వైడ్), 6, 4, 4, 1లతో 19 పరుగులు పిండుకుంది. చివరి బంతికి స్నేహ రాణా పరుగు చేయలేదు. వైడ్ సహా 20వ ఓవర్లో 20 పరుగులొచ్చాయి.

స్కోరు వివరాలు

భారత మహిళల ఇన్నింగ్స్: షఫాలీ (సి) ఇమిషా (బి) నిమషా 5; కమలిని (ఎల్బీడబ్ల్యూ) (బి) కవీశా 12; హర్లీన్ (బి) రష్మిక 13; హర్మన్‌ప్రీత్ (బి) కవీశా 68; రిచా ఘోష్ (సి) కౌశిని (బి) చమరి 5; దీప్తిశర్మ (సి) నిమషా (బి) చమరి 7; అమన్‌జోత్ (సి) కవీశా (బి) రష్మిక 21; అరుంధతీ (నాటౌట్) 27; స్నేహ రాణా (నాటౌట్) 8; ఎక్స్‌ట్రాలు 9; **మొత్తం (20 ఓవర్లలో 7 వికెట్లకు) 175. వికెట్ల పతనం:** 1–5, 2–27, 3–41, 4–64, 5–77, 6–138, 7–142. **బౌలింగ్:** మాల్కి మదర 4–0–37–0, నిమషా మీపగె 3–0–25–1, కవీశా దిల్హారి 2–0–11–2, ఇనొక 4–0–39–0, రష్మిక 4–0–42–2, చమరి 3–0–21–2.

శ్రీలంక మహిళల ఇన్నింగ్స్: హాసిని (బి) శ్రీచరణి 65; చమరి (సి) వైష్ణవి (బి) అరుంధతీ 2; ఇమిషా (సి) షఫాలీ (బి) అమన్‌జోత్ 50; నీలాక్షిక (ఎల్బీడబ్ల్యూ) (బి) దీప్తి 3; కవీశా (బి) వైష్ణవి 5; హర్షిత (సి) హర్లీన్ (బి) స్నేహ రాణా 8; కౌశిని రనౌట్ 1; రష్మిక (నాటౌట్) 14; మదర (నాటౌట్) 5; ఎక్స్‌ట్రాలు 7; **మొత్తం (20 ఓవర్లలో 7 వికెట్లకు) 160. వికెట్ల పతనం:** 1–7, 2–86, 3–100, 4–107, 5–132, 6–140, 7–140. **బౌలింగ్:** దీప్తి శర్మ 4–0–28–1, అరుంధతీ 2–0–16–1, స్నేహ రాణా 4–0–31–1, వైష్ణవి 4–0–33–1, శ్రీచరణి 4–0–31–1, అమన్‌జోత్ 2–0–17–1.

152 భారత బౌలర్ దీప్తిశర్మ తీసిన వికెట్లు. అంతర్జాతీయ టి20లో అత్యధిక వికెట్లు (152) తీసిన బౌలర్‌గా రికార్డులకెక్కింది.

సాక్షి సినిమా

నువ్వు నాకు నచ్చావ్ రెడీ

రవికిషోర్, త్రివిక్రమ్

వెంకటేష్, ఆర్తీ అగర్వాల్ జంటగా నటించిన చిత్రం 'నువ్వు నాకు నచ్చావ్'. కె. విజయ భాస్కర్ దర్శకత్వంలో శ్రీ స్రవంతి మూవీస్‌పై 'స్రవంతి' రవికిషోర్ నిర్మించిన ఈ సినిమా 2001 సెప్టెంబరు 1 విడుదలై, హిట్‌గా నిలిచింది. ఈ సినిమా జనవరి 1న రీ రిలీజ్ అవుతోంది. ఈ మూవీకి కథ, మాటలు అందించిన త్రివిక్రమ్ శ్రీనివాస్, నిర్మాత స్రవంతి రవికిషోర్ విలేకరులతో మాట్లాడారు. స్రవంతి రవికిషోర్ మాట్లాడుతూ–''ఈ చిత్రం ఇంత బాగా రావడానికి వెంకటేష్ కాంట్రిబ్యూషన్ ఎంతో ఉంది. మేము 85 రోజుల్లో చిత్రీకరించాం. ఈ సినిమా చాలా మందికి స్ట్రెస్ బస్టర్. 'ఒక్కసారి చెప్పలేవా...' అనే పాటకు సిరివెన్నెల సీతారామశాస్త్రిగారిని ఎంతో ఇబ్బంది పెట్టాం (నవ్వుతూ...)'' అని తెలిపారు. త్రివిక్రమ్ శ్రీనివాస్ మాట్లాడుతూ–''రామానాయుడు స్టూడియోలో నాయుడుగారి ఫ్యామిలీకి ఈ మూవీ ప్రివ్యూ వేశాం. వెంకటేష్‌గారి సతీమణి ఈ మూవీ గురించి మాట్లాడారు. 'గుండమ్మ కథ', 'మిస్సమ్మ' గురించి ఇప్పుడు ఎలా మాట్లాడుకుంటున్నామో.. 'నువ్వు నాకు నచ్చావ్' గురించి రానున్న తరాలు మాట్లాడుకుంటాయన్నారు. అప్పుడు నేను నమ్మలేదు కానీ ఆ మాటలే నిజం అయ్యాయి'' అన్నారు.

కొత్త ప్రపంచం

సిద్ధు జొన్నలగడ్డ

సిద్ధు జొన్నలగడ్డ హీరోగా స్వరూప్ ఆర్ఎస్‌జే దర్శకత్వంలో ఓ సినిమా తెరకెక్కనుంది. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితారఎంటర్‌టైన్‌మెంట్స్‌పై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించనున్నారు. ''ఈ సినిమాలో సిద్ధును కొత్త వినోదాత్మక అవతారంలో చూపించనున్నాం. మంచి కథ కథనాలతో ఓ కొత్త ప్రపంచాన్ని తెరపై ఆవిష్కరించనున్నారు స్వరూప్'' అని యూనిట్ తెలిపింది.

ఘంటసాల ది గ్రేట్

కృష్ణ చైతన్య, రఘు కుంచె, మృదుల, కౌసల్య, శోభారాణి

దివంగత సంగీత దర్శకుడు ఘంటసాల వెంకటేశ్వరరావు బయోపిక్‌గా రూపొందిన చిత్రం 'ఘంటసాల ది గ్రేట్'. సి.హెచ్. రామారావు రచన, దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో కృష్ణ చైతన్య ఘంటసాల పాత్రలో నటించారు. అన్యుక్త్ రామ్ పిక్చర్స్ సమర్పణలో సి.హెచ్. ఫణి నిర్మించిన ఈ సినిమా జనవరి 2న విడుదలకానుంది. ఈ క్రమంలో స్వర వాహిని, శ్రీభారతి మ్యూజిక్ అకాడమీ ఆధ్వర్యంలో 'ఘంటసాల ది గ్రేట్ స్పెషల్ మ్యూజికల్ నైట్' ఈవెంట్‌ను నిర్వహించారు. సి.హెచ్. రామారావు మాట్లాడుతూ–''ఘంటసాలగారి వ్యక్తిత్వం గురించి చెప్పాలనే ఈ సినిమా తీశాను'' అని తెలిపారు. నిర్మాత శోభా రాణి మాట్లాడుతూ–''నేను ఇప్పటి వరకు దాదాపు 76 చిత్రాల్ని రిలీజ్ చేశాను. 'ఘంటసాల ది గ్రేట్' పెద్ద విజయం సాధిస్తుందనే నమ్మకం ఉంది'' అన్నారు. అనంతరం 'ఘంటసాల ది గ్రేట్' మూవీని సెలబ్రిటీలకు ప్రత్యేకంగా ప్రదర్శించారు.

బై బై 2025

వెంకటేశ్

2025కి నేటి అర్ధరాత్రితో శుభం కార్డు పడినట్టే. ప్రపంచమంతా 2025కి బై బై చెప్పేసి.. 2026కి వెల్‌కమ్ చెప్పబోతోంది. చిత్ర పరిశ్రమ కూడా కోటి ఆశలతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలకబోతోంది. 2025లో పెద్ద, చిన్న సినిమాలు కలిపి తెలుగులో దాదాపు 250 విడుదలయ్యాయి. అయితే విజయాల శాతం తక్కువే. ఈ ఏడాదిలో రిలీజైన సినిమాలు, హిట్ అయినవి, ప్రేక్షకులను మెప్పించినవి, మెప్పించే ప్రయత్నం చేసిన చిత్రాల వివరాలేంటో ఓ లుక్కేద్దాం.

- జనవరిలో టాలీవుడ్ అంటే సంక్రాంతి సినిమాలను గురించే ప్రధానంగా చర్చించుకుంటారు. 2025 సంక్రాంతికి రామ్‌చరణ్ 'గేమ్ చేంజర్', బాలకృష్ణ 'డాకు మహారాజ్', వెంకటేశ్ 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రాలు విడుదలయ్యాయి. అనిల్ రావిపూడి దర్శకత్వం వహించిన 'సంక్రాంతికి వస్తున్నాం' బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. రూ. 300 కోట్ల గ్రాస్ కలెక్షన్స్‌ను సాధించి 2025 సంక్రాంతి బాక్సాఫీస్ విన్నర్‌గా నిలిచింది. 'గాంధీ తాత చెట్టు' చిత్రం ప్రేక్షకులను మెప్పించింది. దర్శక–నిర్మాత సుకుమార్ తనయ సుకృతి వేణి లీడ్ రోల్‌లో నటించిన సినిమా ఇది. ఈ మూవీతో సుకృతి ఉత్తమ బాలనటిగా జాతీయ అవార్డును అందుకున్నారు. అలాగే జనవరి 24నే విడుదలైన 'హత్య' సినిమా ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది.
- ఫిబ్రవరి నెలలో దాదాపు పదిహేను సినిమాలు విడుదలయ్యాయి. నాగచైతన్య 'తండేల్' సినిమాతో థియేటర్స్‌లోకి వచ్చారు. ఈ చిత్రం రూ.100 కోట్ల గ్రాస్ కలెక్షన్స్‌ను సాధించింది. బ్రహ్మానందం, రాజా గౌతమ్, వెన్నెల కిషోర్ లీడ్ రోల్స్‌లో నటించిన 'బ్రహ్మ ఆనందం' సినిమా ప్రేక్షకులను మెప్పించే ప్రయత్నం చేసింది. సందీప్ కిషన్ హీరోగా నటించిన 'మజాకా' చిత్రం ప్రేక్షకులను మెప్పించింది. విశ్వక్ సేన్ 'లైలా' చిత్రం ఆడియన్స్‌ను నిరాశపరచగా, 'బాపు', 'రామం రాఘవం' చిత్రాలు ప్రేక్షకుల మెప్పు పొందే ప్రయత్నం చేశాయి.
- మార్చిలో దాదాపు 20 సినిమాలు రిలీజ్ అయ్యాయి. 'కోర్ట్' చిత్రం బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. అలాగే 'మ్యాడ్ 2' చిత్రం ఆడియన్స్‌ను ఎంటర్‌టైన్ చేసింది. నితిన్ 'రాబిన్‌హుడ్', కిరణ్ అబ్బవరం 'దిల్ రూబా' చిత్రాలు అంచనాలను అందుకోలేకపోయాయి.
- ఏప్రిల్‌లో పదిహేడు సినిమాలు ప్రేక్షకులముందుకొచ్చాయి. సిద్ధు జొన్నలగడ్డ 'జాక్' ప్రేక్షకులను అలరించలేకపోయింది. తమన్నా 'ఓదెల 2', కల్యాణ్‌రామ్ 'అర్జున్ సన్నాఫ్ వైజయంతీ', ప్రియదర్శి 'సారంగపాణి జాతకం', ఇంద్రరామ్ 'చౌర్య పాఠం', ప్రదీప్ మాచి రాజు 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి' వంటి చిత్రాలు ప్రేక్షకులను మెప్పించే ప్రయత్నం చేశాయి.
- మే నెల ఆరంభంలో నాని 'హిట్: ది థర్డ్ కేస్' రిలీజై యాక్షన్ ఆడియన్స్‌ను అలరించింది. శ్రీవిష్ణు 'సింగిల్' సినిమా హిట్‌గా నిలిచింది. బెల్లంకొండ సాయి శ్రీనివాస్, మంచు మనోజ్, నారా రోహిత్ లీడ్ రోల్స్‌లో నటించిన 'భైరవం' ఆడియన్స్‌ను అలరించే ప్రయత్నం చేసింది. సమంత నిర్మించిన తొలి చిత్రం 'శుభం', రాజేంద్ర ప్రసాద్ 'షష్టిపూర్తి' వంటి చిత్రాలు ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించాయి.
- జూన్‌లో పదికంటే తక్కువ చిత్రాలే విడుదలయ్యాయి. నాగార్జున, ధనుష్‌ల 'కుబేర' హిట్‌గా నిలిచింది. అనంతిక సనీల్‌కుమార్ '8 వసంతాలు' సినిమా ఆడియన్స్ దృష్టిని ఆకర్షించింది. మంచు విష్ణు 'కన్నప్ప' చిత్రం హిట్ ఫిల్మ్‌గా నిలిచింది.
- జూలైలో 18 సినిమాలు ప్రేక్షకులముందుకొచ్చాయి. వాటిలో నితిన్ 'తమ్ముడు', పవన్ కల్యాణ్ 'హరి హర వీరమల్లు', విజయ్ దేవరకొండ 'కింగ్‌డమ్' వంటి సినిమాలు భారీ అంచనాల నడుమ విడుదలయి, ప్రేక్షకులను మెప్పించే ప్రయత్నం చేశాయి. 'మహావతార్ నరసింహ' అనే యానిమేషన్ ఫిల్మ్ మాత్రం బ్లాక్‌బస్టర్ అయింది.
- ఆగస్టు నెలలో దాదాపు 14 సినిమాలు రిలీజ్ అయ్యాయి. 'థ్యాంక్యూ డియర్, బకాసుర రెస్టారెంట్, పరదా, యూనివర్సిటీ, సుందరకాండ, త్రిబాణధారి బార్బరిక్' వంటి సినిమాలు ప్రేక్షకులముందుకొచ్చాయి.
- సెప్టెంబరులో కేవలం ఎనిమిది చిత్రాలు ఆడియన్స్ ముందుకొచ్చినప్పటికీ విజయాల శాతం ఎక్కువగా ఉంది. అనుష్క 'ఘాటీ', బెల్లంకొండ సాయిశ్రీనివాస్ 'కిష్కింధపురి', తేజా సజ్జా 'మిరాయ్', పవన్ కల్యాణ్ 'ఓజీ', 'లిటిల్ హార్ట్స్' సినిమాలు విజయం సొంతం చేసుకున్నాయి .
- అక్టోబరులో దాదాపు డజను సినిమాలు వెండితెర పైకి వచ్చాయి. వీటిలో అనసూయ, సాయికుమార్ 'అరి', రక్షిత్ శెట్టి 'శశివదనే', సిద్ధు జొన్నలగడ్డ 'తెలుసు కదా', కిరణ్ అబ్బవరం 'కె–ర్యాంప్', రవితేజ 'మాస్ జాతర' సినిమాలు విడుదలయ్యాయి. వీటిలో కిరణ్ అబ్బవరం 'కె–ర్యాంప్' మాత్రం హిట్‌గా నిలిచింది. 'బాహుబలి: ది ఎపిక్' మూవీ కూడా ఆడియన్స్‌ని అలరించింది.
- నవంబరులో సుమారు పాతిక చిత్రాల ప్రేక్షకులముందుకొచ్చాయి. వాటిలో సుధీర్ బాబు 'జటాధర', రష్మికా మందన్నా 'ది గర్ల్ ఫ్రెండ్', తిరువీర్ 'ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో', విక్రాంత్ రెడ్డి 'సంతాన ప్రాప్తిరస్తు, 'అల్లరి' నరేశ్ '12 ఎ రైల్వే కాలనీ', రాజ్ తరుణ్ 'పాంచ్ మినార్', ప్రియదర్శి 'ప్రేమంటే', అఖిల్ రాజ్ 'రాజు వెడ్స్ రాంబాయి', రామ్ పోతినేని 'ఆంధ్ర కింగ్ తాలూకా' వంటి సినిమాలు రిలీజ్ అయ్యాయి. 'రాజు వెడ్స్ రాంబాయి' చిత్రం సూపర్ హిట్‌గా నిలిచింది.
- 2025లో ఆఖరి నెల అయిన డిసెంబరులో దాదాపు పదిహేను సినిమాలకుపైగా వెండితెరపైకి వచ్చాయి. వాటిలో బాలకృష్ణ 'అఖండ 2:తాండవం', రోషన్ కనకాల 'మోగ్లీ', నరేశ్ అగస్త్య 'గుర్రం పాపిరెడ్డి', హెబ్బా పటేల్ 'మారియో', నవదీప్ 'దండోరా', త్రిగుణ్, అఖిల్ రాజ్ 'ఈషా', ఆది సాయికుమార్ 'శంబాల', మోహన్‌లాల్ 'వృషభ' వంటి సినిమాలు న్నాయి. వీటిలో 'అఖండ 2: తాండవం', 'గుర్రం పాపిరెడ్డి', 'దండోరా', 'ఈషా', 'శంబాల', 'వృషభ' వంటి చిత్రాలు ప్రేక్షకుల మెప్పు పొందాయి.

ధనుష్, నాగార్జున



నాగచైతన్య

నాని

మహావతార్ నరసింహ పోస్టర్

మంచు విష్ణు

తేజ సజ్జా

కోర్ట్ పోస్టర్

సుకృతి

శివాని, మౌళి

అఖిల్, తేజశ్విని

స్టాక్ మార్కెట్లు (తొలి రెండు రాత్రి 11.30 గంటలకు)

దేశీ సూచీలు

సెన్సెక్స్ ▽	నిఫ్టీ ▽
20	3
84,675	25,939

విదేశీ సూచీలు

సూచీ	ముగింపు		మార్పు
నాస్‌డాక్	23,460	▽	14
డోజోన్స్	48,325	▽	137
ఎఫ్‌టీఎస్‌ఈ 100	9,953	△	86
డాక్స్	24,726	△	375
షాంఘై	3,965	▽	1
నికాయ్	50,339	△	187

•అమెరికా •బ్రిటన్ •జర్మనీ •చైనా •జపాన్

ఫారెక్స్ రేట్లు రూ.లలో

	కరెన్సీ		కొనుగోలు	అమ్మకం
$	యూఎస్ డాలర్	ఎస్‌బీఐ	89.50	90.52
£	బ్రిటన్ పౌండ్	ఎస్‌బీఐ	120.10	123.08
€	యూరో	ఎస్‌బీఐ	104.60	107.41
¥	జపాన్ యెన్ (100)	ఎస్‌బీఐ	56.91	58.30
AU$	ఆస్ట్రేలియా డాలర్	ఎస్‌బీఐ	59.22	61.53
S$	సింగపూర్ డాలర్	థామస్‌కుక్	67.70	71.42
SAR	సౌదీ రియాల్	థామస్‌కుక్	23.07	24.57
UAE D	యూఏఈ దిర్హామ్	థామస్‌కుక్	23.61	24.87
¥	చైనా యువాన్	థామస్‌కుక్	11.97	13.79

జపాన్‌ను దాటిన భారత్

- 4వ పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరణ
- 2030 నాటికి మూడో స్థానం

న్యూఢిల్లీ: ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించింది. 4.18 ట్రిలియన్ డాలర్లతో జపాన్‌ను వెనక్కి నెట్టినట్టు కేంద్రం ప్రకటించింది. 2030 నాటికి 7.3 ట్రిలియన్ డాలర్లతో జర్మనీని అధిగమించి మూడో స్థానానికి చేరుకుంటుందని పేర్కొంది. అమెరికా ప్రపంచంలో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ కాగా, చైనా, జర్మనీ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. 2025–26 క్యూ2 జీడీపీ వృద్ధి ఆరు త్రైమాసికాల గరిష్ట స్థాయికి చేరడం.. అంతర్జాతీయంగా వాణిజ్య అనిశ్చితులు నెలకొన్న తరుణంలోనూ భారత్ బలాన్ని చాటుతున్నట్టు పేర్కొంది. ప్రైవేటు వినియోగం వృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్నట్టు తెలిపింది. అంతర్జాతీయ ఏజెన్సీలు భారత ఆర్థిక వృద్ధిపై ఆశావహ అంచనాలను ప్రకటించడాన్ని గుర్తు చేసింది. ప్రపంచ బ్యాంక్ భారత్ జీడీపీ 2026లో 6.5% వృద్ధిని నమోదు చేస్తుందనగా.. 2026లో 6.4%, 2027లో 6.5% వృద్ధి నమోదు కావొచ్చన్న మూడీస్ అంచనాలను ప్రస్తావించింది. అలాగే, ఎస్‌అండ్‌పీ (6.5 %), ఏడీబీ (7.2 %) ఐఎంఎఫ్ (6.5 %), ఓఈసీడీ (6.7 %), ఫిచ్ (7.4%) అంచనాలను గుర్తు చేసింది.

ఏఐపై అంబానీ ఫోకస్

- రిలయన్స్ ముసాయిదా మేనిఫెస్టో ఆవిష్కరణ
- ఉద్యోగుల ఉత్పాదకత పది రెట్లు పెంపు లక్ష్యం
- సమాజ శ్రేయస్సుపైనా దృష్టి



న్యూఢిల్లీ: ఆయిల్ నుంచి రిటైల్, టెలికం వరకు వివిధ రంగాల్లో విస్తృతంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న రిలయన్స్ ఇండస్ట్రీస్ రాబోయే రోజుల్లో అధునాతన తయారీ సామర్థ్యాలతో ఏఐ ఆధారిత డీప్ టెక్ దిగ్గజంగా రూపాంతరం చెందాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఆరు లక్షలకు పైగా ఉన్న ఉద్యోగుల ఉత్పాదకతను పది రెట్లు పెంచుకోవాలని, దేశ ఆర్థిక వ్యవస్థ, సమాజంపై పది రెట్లు సానుకూల ప్రభావం చూపేలా వ్యవహరించాలని నిర్దేశించుకుంది. ఈ లక్ష్య సాధనకు తోడ్పడేలా, కంపెనీ ఏఐ మేనిఫెస్టోను రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ ముకేశ్ అంబానీ మంగళవారం ఆవిష్కరించారు. 'మానవ చరిత్రలో అత్యంత ప్రభావవంతమైన సాంకేతిక పురోగతి'గా కృత్రిమ మేధను ఈ సందర్భంగా అభివర్ణించారు. దేశీయంగా డిజిటల్ పరివర్తనకు సారథ్యం వహించిన విధంగానే ఏఐ విప్లవానికి కూడా నేతృత్వం వహించాలని నిర్దేశించుకున్నట్లు చెప్పారు. భద్రత, విశ్వసనీయత, జవాబుదారీతనం హామీతో ప్రతి భారతీయునికి అతి తక్కువ వ్యయాలతో ఏఐని అందుబాటులోకి తేవాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. 'అధునాతన తయారీ సామర్థ్యాలతో ఏఐ ఆధారిత డీప్ టెక్ కంపెనీగా మారే దిశగా రిలయన్స్ ముందుకు సాగుతోంది. రిలయన్స్ ఏఐ ముసాయిదా మేనిఫెస్టోను సిద్ధం చేసుకున్నాం. కార్యాచరణ ప్రణాళిక అమలుకు ఇది గైడ్‌గా పనిచేస్తుంది' అని అంబానీ పేర్కొన్నారు.

ఐడియాలకు ఆహ్వానం..

టెలికం, రిటైల్, ఎనర్జీ, మెటీరియల్స్, లైఫ్ సైన్సెస్, ఆర్థిక సేవలు, మీడియా తదితర వ్యాపార విభాగాలతో పాటు దాతృత్వ కార్యకలాపాలవ్యాప్తంగా ఏఐని సమర్థవంతంగా వినియోగించుకునేందుకు ఉపయోగపడే ఐడియాలు ఇవ్వాలని ఉద్యోగులను అంబానీ కోరారు. జనవరి 10 నుంచి 26 వరకు కొత్త ఆలోచనలను తెలియజేయాలని సూచించారు. ఏఐ హార్డ్‌వేర్, రోబోటిక్స్‌లాంటి వాటితో సమర్థత, సుస్థిరత, సాంకేతిక స్వావలంబనను సాధించేందుకు గణనీయంగా అవకాశాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.

మేనిఫెస్టో ఇలా..

మేనిఫెస్టో మొదటి భాగంలో అంతర్గత పరివర్తన, ఏఐని టెక్నాలజీ ప్రాజెక్టుగా కాకుండా కొత్త పని విధానంగా పరిగణించే అంశాలను చేర్చారు. రెండో భాగంలో దేశీయంగా ఏఐ పరివర్తనకు తోడ్పడే విజన్‌ని పొందుపర్చారు. కొనుగోళ్ల నుంచి చెల్లింపుల వరకు, నియామకాల నుంచి రిటైర్మెంట్ల వరకు, ప్లాంటు నుంచి పోర్టు వరకు కీలకమైన విధుల్లో మానవ ప్రమేయాన్ని తగ్గించే విధంగా, నిర్ణయాల ప్రక్రియకు తోడ్పడేలా సంస్థవ్యాప్తంగా ఏఐతో పని విధానాల్లో మార్పులను తొలి భాగంలో ప్రస్తావించారు. డేటా, సమన్వయం, భద్రత, వివిధ వ్యాపారాలవ్యాప్తంగా పర్యవేక్షణ మొదలైన వాటన్నింటికీ ప్రమాణాలు నిర్దేశించేలా పన్నెండు అంచెల డిజిటల్ ఫంక్షనల్ కోర్ (డీఎఫ్‌సీ) ఉంటుంది. తమ వ్యాపారాలు, దాతృత్వ కార్యకలాపాల ద్వారా ఏఐ ఆధారిత భారతదేశ పరివర్తనకి తోడ్పడాలనే రిలయన్స్ ఆకాంక్షలను ప్రతిఫలించేలా రెండో భాగం ఉంటుంది. ఆరోగ్య సంరక్షణ, విద్య, సమ్మిళిత ఆర్థిక సర్వీసులు మొదలైన వాటిల్లో ఏఐ దన్నుతో కొత్త సొల్యూషన్స్, కొత్త మెటీరియల్స్‌ను కనుగొనేందుకు అపార అవకాశాలు ఉన్నాయని అంబానీ చెప్పారు.

హుండాయ్ ప్రైమ్ ట్యాక్సీ

- కమర్షియల్ మొబిలిటీ విభాగంలోకి ఎంట్రీ
- 2 కార్ల ఆవిష్కరణ
- ధర రూ. 5,99,900 నుంచి ప్రారంభం

న్యూఢిల్లీ: ఆటోమొబైల్ దిగ్గజం హుందాయ్ తాజాగా కమర్షియల్ మొబిలిటీ విభాగంలోకి ప్రవేశిస్తున్నట్లు ప్రకటించింది. ఇందులో భాగంగా 'ప్రైమ్ ట్యాక్సీ' శ్రేణి కార్లను ఆవిష్కరించింది. ఫ్లీట్ ఆపరేటర్లు, ట్యాక్సీ ఎంట్రప్రెన్యూర్లకు ఇవి ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొంది. ఇందులో ప్రైమ్ హెచ్‌బీ (హ్యాచ్‌బ్యాక్), ప్రైమ్ ఎస్‌డీ (సెడాన్) కార్లు ఉన్నాయి. ఇవి అందుబాటు ధరలో లభించే, సౌకర్యవంతమైన, అధిక ఆదాయార్జన అవకాశాలు కల్పించే వాహనాలుగా కంపెనీ పేర్కొంది. వీటి ధరలు వరుసగా రూ. 5,99,900, రూ. 6,89,900 నుంచి (ఎక్స్ షోరూం) ప్రారంభమవుతాయని హుందాయ్ మోటార్ ఇండియా (హెచ్‌ఎంఐఎల్) నూతన ఎండీ, సీఈవోగా బాధ్యతలు చేపట్టనున్న తరుణ్ గర్గ్ తెలిపారు. 72 నెలల వరకు చెల్లింపు కాల వ్యవధితో సరళతర రుణ సదుపాయం కూడా అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు.

వెండి మెరుపులు

కిలో రూ. 2.41 లక్షలు

న్యూఢిల్లీ: దేశీయంగా వెండి ధరలు మంగళవారం సరికొత్త రికార్డు స్థాయిని తాకాయి. ఆలిండియా సరాఫా అసోసియేషన్ ప్రకారం న్యూఢిల్లీ బులియన్ మార్కెట్లో కిలో సిల్వర్ రేటు రూ. 1,000 పెరిగి రూ. 2.41 లక్షలకు చేరింది. అయితే బంగారం ధర వరుసగా రెండో రోజున క్షీణించింది. 99.9%స్వచ్ఛత గల 10 గ్రాముల పసిడి రేటు రూ. 2,800 తగ్గి రూ. 1,39,000కు పరిమితమైంది. ఎంసీఎక్స్‌లో మార్చి వెండి కాంట్రాక్టు రూ. 9,590 పెరిగి రూ. 2,34,019 పలికింది. అటు అంతర్జాతీయంగా స్పాట్ మార్కెట్లో సిల్వర్ రేటు ఔన్సుకి (31.1 గ్రాములు) 3.72 డాలర్లు పెరిగి 75.85 డాలర్లకు చేరింది. బంగారం సైతం ఔన్సుకి 69.61 డాలర్లు పెరిగి 4,401.59 డాలర్లు పలికింది.

మార్కెట్ అక్కడక్కడే

ముంబై: జాతీయ, అంతర్జాతీయంగా ట్రేడింగ్‌ను ప్రభావితం చేసే అంశాలేవీ లేకపోవడంతో స్టాక్ మార్కెట్ మంగళవారం ఫ్లాటుగా ముగిసింది. సెన్సెక్స్ 20 పాయింట్లు కోల్పోయి 84,675 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 3 పాయింట్లు నష్టపోయి 25,939 వద్ద నిలిచింది. ఐటీ, ఎఫ్‌ఎంసీజీ, రియల్టీ ఫార్మా షేర్లలో అమ్మకాలు తలెత్తాయి. ఒక దశలో సెన్సెక్స్ 224 పాయింట్లు నిఫ్టీ 64 పాయింట్లు పతనమయ్యాయి.

- గుజరాత్ కిడ్నీ అండ్ సూపర్ స్పెషాలిటీ షేరు ఇష్యూ ధర(రూ.114)తో పోలిస్తే 6% ప్రీమియంతో రూ. 120 వద్ద లిస్టయ్యింది. ట్రేడింగ్ ప్రారంభంలో 6.50% పెరిగి రూ.123 వద్ద గరిష్టాన్ని తాకింది. చివరికి షేరు 8% నష్టపోయి రూ. 105 వద్ద స్థిరపడింది.

నింగిలో విమానాలు నేలమీదే లాభాలు

- ఏవియేషన్ నష్టాలు @ రూ. 18,000 కోట్లు
- ప్యాసింజర్ల రద్దీ తగ్గుదల, కరెన్సీ క్షీణత కారణం

బోయింగ్ 787–8

ముంబై: ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో (2025–26) దేశీ విమానయాన పరిశ్రమ నష్టాలు ముందస్తు అంచనాలకు మించి ఉండనున్నాయి. గతంలో ఇవి రూ. 9,500–10,500 కోట్లుగా ఉంటాయని పరిశ్రమ భావించినప్పటికీ, అంతకన్నా ఎక్కువగా రూ. 17,000–18,000 కోట్ల స్థాయిలో ఉండొచ్చని రేటింగ్స్ ఏజెన్సీ ఇక్రా ఒక నివేదికలో తెలిపింది. విమాన ప్రయాణికుల రద్దీ తగ్గుదలతో పాటు ఇతరత్రా అంశాలు ఇందుకు కారణమని పేర్కొంది. ఇక దేశీ విమానయాన ప్రయాణికుల ట్రాఫిక్ వృద్ధి గతంలో భావించినట్లుగా 4–6 శాతంగా కాకుండా 0–3 శాతం స్థాయికే పరిమితం కావొచ్చని అంచనాలను సవరించింది. ఎయిరిండియా విమాన దుర్ఘటన, వేల కొద్దీ ఇండిగో విమాన సేవల రద్దుతో విమాన ప్రయాణాలపై సెంటిమెంటు దెబ్బతినడం ఇందుకు కారణమని పేర్కొంది. సీమాంతర ఉద్రిక్తతలతో విమాన సేవల్లో అంతరాయాలు, పలు సర్వీసులు క్యాన్సిల్ కావడంలాంటి అంశాల వల్ల ఏప్రిల్–నవంబర్ మధ్య కాలంలో ప్యాసింజర్ల రద్దీ, ఊహించిన దానికన్నా తక్కువగా నమోదైనట్లు ఇక్రా వివరించింది.

మరిన్ని విశేషాలు..

డిసెంబర్ 3–8 మధ్య ఇండిగో కార్యకలాపాల్లో అంతరాయాల వల్ల సుమారు 4,500 ఫ్లయిట్లు రద్దయ్యాయి. ఇవి మొత్తం పరిశ్రమ వార్షిక డిపార్చర్లలో 0.4% అయినప్పటికీ, విమాన ప్రయాణాలపై ఈ ఉదంతంతో ప్రతికూల ప్రభావం పడింది. ఈ ఆర్థిక సంవత్సరం దేశీ విమానయాన సంస్థల ద్వారా అంతర్జాతీయ ప్రయాణాలు చేసే ప్యాసింజర్ల వృద్ధి 7–9 శాతానికి పరిమితం కావచ్చు. గతంలో ఇది 13–15%గా ఉంటుందని అంచనా వేశారు. దేశీయ, అంతర్జాతీయ ప్రయాణికుల వృద్ధి నెమ్మదించడంతో పాటు డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ క్షీణించడం వల్ల విదేశీ మారకంపరమైన నష్టాలు పెరగడంలాంటి అంశాల వల్ల దేశీ విమానయాన పరిశ్రమ మరింతగా నష్టపోనుంది. 2025 నవంబర్‌లో దేశీయంగా విమాన ప్రయాణికుల రద్దీ 1.54 కోట్లుగా ఉండొచ్చని అంచనా. ఇది 2024 నవంబర్‌లో నమోదైన 1.42 కోట్లతో పోలిస్తే 8.4%, ఈ ఏడాది అక్టోబర్‌లో రిజిస్టరయిన 1.40 కోట్లతో పోలిస్తే 10.1% అధికం. 2025 ఏప్రిల్–నవంబర్ మధ్య కాలంలో దేశీయంగా విమాన ప్రయాణికుల సంఖ్య వార్షికంగా 2.2 % పెరిగి 10.96 కోట్లకు చేరింది. ఈ ఏడాది అక్టోబర్‌లో దేశీ ఎయిర్‌లైన్స్ ద్వారా అంతర్జాతీయ ప్రయాణాలు చేసిన వారి సంఖ్య వార్షికంగా 8.3 % పెరిగి 29.9 లక్షలకు చేరింది.

'సాక్షి ప్లస్' ఈ-పేపర్‌లో ..
జీమెయిల్ ఐడీని మార్చుకోవచ్చు
నగరాల్లో తగ్గిన ఇళ్ల రిజిస్ట్రేషన్లు

గళం విప్పితే నిర్బంధమా?

సర్కారు తీరుపై వామపక్ష నేతల ఆగ్రహం

సాక్షి, అమరావతి: ప్రజాభిప్రాయం వెల్లడించకుండా పోలీసులతో నిర్బంధించడం ప్రభుత్వానికి తగదని వామపక్ష పార్టీల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. నెల్లూరు జిల్లా కొడవలూరు మండలం రాచర్లపాడు ఇఫ్కో కిసాన్ సెజ్‌లో ఇథనాల్ ఫ్యాక్టరీల నిర్మాణంపై మంగళవారం నిర్వహించిన ప్రజాభిప్రాయసేకరణ సభకు వెళ్తున్న వామపక్ష నాయకులు, రైతు ప్రతినిధులను అరెస్టు చేయడాన్ని వామపక్ష పార్టీల నేతలు ఓ ప్రకటనలో ఖండించారు. కిసాన్ సెజ్ పేరిట 25 ఏళ్ల కిందట రైతుల నుంచి భూమి సేకరించి, ఇప్పుడు విషపూరితం చేసే రసాయన పరిశ్రమల ఏర్పాటుకు పూనుకోవడం దారుణమన్నారు. తమ జీవనానికి, గ్రామాలకు ముప్పు కలిగించే కాలుష్యకారక పరిశ్రమలు వద్దని ప్రజలు చేస్తున్న పోరాటానికి వామపక్షాలు మద్దతుగా నిలిస్తే ప్రభుత్వం నిర్బంధ చర్యలకు పాల్పడుతోందని మండిపడ్డారు. ప్రజాభిప్రాయం వెల్లడికాకుండా అరెస్టులు, గృహ నిర్బంధాలతో గొంతు నొక్కడం ప్రభుత్వ నిరంకుశ వైఖరికి పరాకాష్ట అని పేర్కొన్నారు. కాలుష్యకారక పరిశ్రమల ఏర్పాటు యోచనను విరమించుకోవాలని వి.శ్రీనివాసరావు(సీపీఎం), జి.ఈశ్వరయ్య(సీపీఐ), పి.ప్రసాద్(సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ), జాస్తి కిషోర్‌బాబు(సీపీఐఎంఎల్), నాగభూషణం(ఎంసీపీఐయూ), బి.బంగార్రావు(సీపీఐఎంఎల్ లిబరేషన్), ఎం.రామకృష్ణ(సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ), బీఎస్ అమర్‌నాథ్(ఎస్‌యుసీఐసీ), పీవీ సుందరరామరాజు(ఫార్వర్డ్‌బ్లాక్), జానకి రాములు(రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ) నాయకులు సంయుక్తంగా డిమాండ్ చేశారు.

'గౌడ' ప్రతిపాదనపై అభ్యంతరాలు తెలపండి

సాక్షి, అమరావతి: గౌడ (గమళ్ల), కలలీ, గౌండ్ల సామాజిక వర్గాలను కలిపి గౌడ్ (గౌడ)గా పేరు మార్చి కుల ధ్రువీకరణ సర్టిఫికెట్లు జారీ చేసే విధంగా ప్రభుత్వానికి ప్రతిపాదించినట్టు రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిషన్ సభ్య కార్యదర్శి ఎస్.తనూజారాణి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల కమిషన్ కార్యాలయంలో ఈనెల 3న నిర్వహించిన సమావేశంలో గౌడ్ (గౌడ) కులస్తులు ఈ విధంగా అభ్యర్థించారని తెలిపారు. అయితే సమావేశానికి గమళ్ల, కలలీ, గౌండ్ల సామాజిక వర్గాలకు చెందిన వారు, ఆ కుల సంఘాల ప్రతినిధులు ఎవరూ హాజరు కాలేదన్నారు. ఈ నేపథ్యంలో గమళ్ల, కలలీ, గౌండ్ల కులాలలోని ఎవరికైనా పై ప్రతిపాదనపై అభ్యంతరాలు ఉంటే జనవరి 6లోగా ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల కమిషన్ కార్యాలయంలో రాతపూర్వకంగా సమర్పించాలని తనూజారాణి పేర్కొన్నారు.

పోలవరం.. హాత'నిధి'!

ప్రాజెక్టు నిధుల్లో కోత! నిధుల సద్వినియోగంలో చంద్రబాబు సర్కారు ఘోర వైఫల్యం

19 నెలల్లో ఒక్క ఇల్లూ పూర్తి చేయని బాబు సర్కారు

సాక్షి, అమరావతి: పోలవరం ప్రాజెక్టును 2026, మార్చి నాటికి పూర్తి చేయడానికి వీలుగా కేంద్రం విడుదల చేసిన నిధులను సద్వినియోగం చేసుకుని ప్రాజెక్టు పనులను పరుగులెత్తించడంలో చంద్రబాబు ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది. 2024–25 ఆర్థిక సంవత్సరంలో పోలవరం ప్రాజెక్టు కోసం అడ్వాన్సు రూపంలో రెండు విడతలుగా రూ.5,052.71 కోట్లను కేంద్ర జల్ శక్తి శాఖ విడుదల చేసింది. ఆ నిధులను కేంద్ర జల్ శక్తి శాఖ నిర్దేశించిన మేరకు ఎస్ఎన్ఏ(సింగిల్ నోడల్ ఏజెన్సీ) ఖాతాలో జమ చేసి.. పోలవరం ప్రాజెక్టు పనుల కోసమే వ్యయం చేయాలి. కానీ.. రాష్ట్ర ప్రభుత్వం వాటిని ఇతర అవసరాలకు మళ్లించింది. పోలవరం ప్రాజెక్టు అథారిటీ(పీపీఏ), కేంద్ర జల్ శక్తి శాఖ ఎత్తిచూపినప్పుడు మాత్రమే ఎస్ఎన్ఏ ఖాతాలో జమ చేస్తోంది. దీంతో.. గత ఆర్థిక సంవత్సరంలో విడుదల చేసిన రూ.5,052.71 కోట్లలో ఇప్పటిదాకా రూ.4,352.71 కోట్లను మాత్రమే వ్యయం చేసింది. మిగతా రూ.700 కోట్లను ఇప్పటికీ ఎస్ఎన్ఏ ఖాతాలో బాబు ప్రభుత్వం జమ చేయలేదు. ఈ నేపథ్యంలో కేంద్రం ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2025–26 బడ్జెట్‌లో పోలవరం ప్రాజెక్టుకు కేటాయించిన రూ.5,936 కోట్లు ఇంకా విడుదల చేయలేదు. దీంతో ఆ నిధుల్లో రూ.3,034 కోట్లు మాత్రమే విడుదల చేయాలంటూ కేంద్ర జల్ శక్తి శాఖకు పీపీఏ ప్రతిపాదనలు పంపింది. ఆర్థిక సంవత్సరం ముగియడానికి కేవలం మూడు నెలల సమయం మాత్రమే మిగిలి ఉన్న నేపథ్యంలో ఆ మేరకు నిధులు సరిపోతాయని పేర్కొంది. 41.15 మీటర్ల ఎత్తులో నీటిని నిల్వ చేసేలా పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయడానికి వీలుగా మిగతా రూ.3,610.13 కోట్లను 2026–27 ఆర్థిక సంవత్సరంలో కేటాయించాలని సూచించింది.

నాడు రిజర్వాయర్.. నేడు బ్యారేజ్

పోలవరం ప్రాజెక్టు గరిష్ట నీటి మట్టం 45.72 మీటర్లు. గరిష్ట నీటి నిల్వ 194.6 టీఎంసీలు. 2004–05లో అప్పటి వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రభుత్వం గోదావరి ట్రిబ్యునల్ అవార్డు ఆమోదించిన ప్రకారం 45.72 మీటర్ల ఎత్తులో నీటిని నిల్వ చేసి.. కుడి, ఎడమ కాలువ కింద 7.20 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీళ్లందించేలా.. కృష్ణా డెల్టాకు 80 టీఎంసీలను మళ్లించి 13.08 లక్షల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించే లక్ష్యంతో చేపట్టింది. 2019–24 మధ్య వైఎస్ జగన్ ప్రభుత్వం 45.72 మీటర్ల ఎత్తులో నీటిని నిల్వ చేసేలా పోలవరం ప్రాజెక్టు స్పిల్ వేను పూర్తి చేసింది. ఎగువ, దిగువ కాఫర్ డ్యామ్‌లు, అప్రోచ్ చానల్, స్పిల్ చానల్, పైలట్ ఛానల్, గ్యాప్–3లో కాంక్రీట్ డ్యాం, గ్యాప్–1లో డయాఫ్రం వాల్, జలవిద్యుత్ కేంద్రంలో అత్యంత కీలకమైన పనులను పూర్తి చేసింది.

చంద్రబాబు సర్కారు చారిత్రక తప్పిదం

చంద్రబాబు సర్కారు 2014–19 మధ్య గోదావరి ప్రవాహాన్ని మళ్లించేసేలా స్పిల్ వే, స్పిల్ చానల్, ఎగువ, దిగువ కాఫర్ డ్యాంలను పూర్తి చేయకుండానే.. గ్యాప్–2లో డయాఫ్రం వాల్ వేయడం ద్వారా చారిత్రక తప్పిదం చేసింది. దీంతో వరదల ఉద్ధృతికి గ్యాప్–2లో డయాఫ్రం వాల్ గోదావరి వరదల ఉద్ధృతికి దెబ్బతింది. ఇక గ్యాప్–2లో ప్రధాన డ్యాం నిర్మాణ ప్రాంతం వరద ఉద్ధృతికి కోతకు గురై ధ్వంసమైంది. వైఎస్ జగన్ ప్రభుత్వం గ్యాప్–2లో కోతకు గురైన ప్రధాన డ్యాం నిర్మాణ ప్రాంతాన్ని యథాస్థితికి తెచ్చింది. డయాఫ్రం వాల్‌కు మరమ్మతు చేయాలా? కొత్తది నిర్మించాలా? అన్నది కేంద్రం అప్పట్లో తేల్చలేదు. చంద్రబాబు చారిత్రక తప్పిదానికి పాల్పడకపోయి ఉంటే.. 2022–23 నాటికే వైఎస్ జగన్ ప్రభుత్వం పోలవరాన్ని పూర్తి చేసేదని ఆ ప్రాజెక్టు పనులను ఆది నుంచీ నిశితంగా పర్యవేక్షించిన అధికారవర్గాలు చెబుతున్నాయి. ఇక పోలవరం ప్రాజెక్టులో నీటి నిల్వ ఎత్తును 41.15 మీటర్లకే పరిమితం చేస్తూ కేంద్ర కేబినెట్ తీర్మానం చేస్తే దానికి టీడీపీ మంత్రులు అంగీకరించడం.. రాష్ట్ర ప్రభుత్వం అభ్యంతరం చెప్పకపోవడం అందరినీ విస్మయపరిచింది. దీని వల్ల డ్యాంలో నీటి నిల్వ సామర్థ్యం 115.44 టీఎంసీలకు తగ్గిపోతుంది. దీని వల్ల గోదావరికి వరద వచ్చే రోజుల్లో పోలవరం కుడి, ఎడమ కాలువల కింద 1.98 లక్షల ఎకరాలకు మాత్రమే నీళ్లందించవచ్చునని అధికారులు చెబుతున్నారు. పోలవరం రిజర్వాయర్‌ను బ్యారేజ్‌గా మార్చేసిన ఘనత చంద్రబాబు సర్కారుకే దక్కిందని సాగునీటిరంగ నిపుణులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

పోలవరంలో 41.15 మీటర్ల ఎత్తు వరకే నీటిని నిల్వ చేసేలా ప్రాజెక్టును పూర్తి చేసేందుకు రూ.12,157.53 కోట్లను మంజూరు చేయడానికి 2024 ఆగస్టు 28న కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రాజెక్టును 2026 మార్చి నాటికి పూర్తి చేయాలని నిర్దేశించింది. భారీ వరదలు వంటి విపత్తులు ఉత్పన్నమైతే ప్రాజెక్టును పూర్తి చేసే గడువును మరో ఏడాది అంటే 2027 మార్చి నాటికి పొడిగిస్తామని పేర్కొంది. ప్రాజెక్టును సకాలంలో పూర్తి చేయడానికి వీలుగా 2024–25లో రెండు విడతల్లో రూ.5,052.71 కోట్లను అడ్వాన్సుగా విడుదల చేసింది. విదేశీ నిపుణుల కమిటీతో ఎప్పటికప్పుడు ప్రాజెక్టు పనులను పర్యవేక్షించి.. సత్వరమే ప్రాజెక్టును పూర్తి చేయడానికి అవసరమైన సాంకేతిక సహకారాన్ని అందించింది. కానీ.. చంద్రబాబు ప్రభుత్వం ప్రాజెక్టు పనులను పరుగులెత్తించడంలో విఫలమైంది. ప్రధాన డ్యాం గ్యాప్–2లో డయాఫ్రం వాల్ పనులు నిర్దేశించిన లక్ష్యం మేరకు ఇప్పటికీ సాగడం లేదు. ఇక కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 19 నెలలు పూర్తయింది. కానీ.. నిర్వాసితులకు పునరావాసం కల్పించడం కోసం పునరావాస కాలనీల్లో ఒక్క ఇంటినీ పూర్తి చేసిన దాఖలాలు లేవు. కేంద్రం అడ్వాన్సుగా ఇచ్చిన నిధులను సద్వినియోగం చేసుకుని ఉంటే.. నిర్వాసితులకు పునరావాసం కల్పించే పనులు ఈ పాటికే కొలిక్కివచ్చేవని అధికారవర్గాలే చెబుతుండటం గమనార్హం.

ఇరిగేషన్‌లో అంతులేని అవినీతి

రూ.100 కోట్ల దోపిడీ జరుగుతోంది

- కోర్టు ఆదేశాలనూ పక్కన పెట్టి అక్రమంగా బిల్లులు
- అధికారులపై విచారణలను అడ్డుకుంటున్న ఎమ్మెల్యే సోమిరెడ్డి
- అవినీతి అధికారులను రిటైర్ అయినా వదిలేది లేదు
- మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి హెచ్చరిక

సాక్షి ప్రతినిధి, నెల్లూరు: నెల్లూరు ఇరిగేషన్ శాఖలో కూటమి ప్రభుత్వంలో ఎన్నడూ లేని విధంగా కనీవినీ ఎరుగని రీతిలో అవినీతి జరుగుతోందని మాజీమంత్రి, వైఎస్సార్‌సీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆరోపించారు. ఆయన మంగళవారం వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. నెల్లూరు ఇరిగేషన్ శాఖలో పనిచేస్తున్న గంగాధర్ రెడ్డి కాంట్రాక్టర్ల నుంచి 'ఫోన్‌పే' ద్వారా వసూలు చేసిన మామూళ్ల చిట్టా చూస్తే ఏ స్థాయిలో అవినీతి జరుగుతోందో అర్థమవుతుందన్నారు. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి సాగిస్తున్న అవినీతిలో గంగాధర్ రెడ్డి భాగస్వామి కావడంతో ఇరిగేషన్ పనుల్లో రూ.కోట్లు దోచుకుంటున్నారన్నారు.

కోర్టు ఆదేశాలను ధిక్కరించి.. బరితెగింపు

'నెల్లూరు ఇరిగేషన్ అధికారులు అధికార పార్టీ నేతల అండదండలతో బరితెగిస్తున్నారు. కోర్టు ఆదేశాలనూ లెక్క చేయట్లేదు. చేసిన పనులకు బిల్లులు చెల్లించాలని కోర్టు ఆదేశించినా చెల్లించకుండా, పర్సంటేజీలు వచ్చే పనులకు బిల్లులు చేస్తూ కోర్టు ధిక్కారానికి పాల్పడుతున్నారు. అధికారుల తీరుతో ఇబ్బందులు పడుతున్నామని కమాండ్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ కమిషనర్ నెల్లూరు ఇరిగేషన్ ఎస్‌ఈకి లేఖలు రాయడం ఆశ్చర్యంగా ఉంది. ఇరిగేషన్ శాఖలో కార్యాలయ మేనేజర్ గంగాధర్ రెడ్డి నుంచి కింది స్థాయి అధికారుల వరకు విచ్చలవిడిగా అవినీతికి పాల్పడుతున్నారని పలుసార్లు మీడియా వేదికగా చెబుతుంటే.. ఇరిగేషన్ అధికారులను తాను బెదిరిస్తున్నానంటూ సోమిరెడ్డి వకాల్తా పుచ్చుకుని మాట్లాడుతున్నారు. ఆయనకు ఎందుకంత ఉలికిపాటు' అని కాకాణి ప్రశ్నించారు.

ఫోన్‌పేకు ముడుపులు

'ఇరిగేషన్ శాఖ కార్యాలయ మేనేజర్ గంగాధర్ రెడ్డి, ఆయన కుమారుడి ఫోన్‌పే నంబర్లకు కాంట్రాక్టర్లు ముడుపులు చెల్లించిన చిట్టా చూస్తే కళ్లు బైర్లు కమ్మేలా ఉన్నాయి. గంగాధర్ రెడ్డి తన సమీప బంధువు నారాయణరెడ్డి బ్యాంకు ఖాతాలో రూ.లక్షల్లో డిపాజిట్లు, చలానాలు వేయించుకున్నారు. గంగాధర్ రెడ్డి అవినీతిపై అధికారులకు సాక్ష్యాలతో సహా అనేక మంది ఫిర్యాదు చేసినా ఫలితం లేదు. గంగాధర్‌పై విచారణలు జరగకుండా సోమిరెడ్డి అడ్డుకుంటున్నారు. గంగాధర్ ఒక మహిళా జాయింట్ డైరెక్టర్ స్థాయి అధికారినే మేనేజ్ చేయగలిగానని చెప్పడం విస్తుగొలుపుతోంది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇరిగేషన్‌లో విజిలెన్స్ విచారణ చేయకుండా ఉండాలంటే సోమిరెడ్డికి రూ.కోటి ఇవ్వాలని ఉద్యోగులను డిమాండ్ చేసిన వ్యక్తి గంగాధర్ రెడ్డి' అని కాకాణి ధ్వజమెత్తారు.

పనులు చేయకుండానే.. బిల్లులు స్వాహా

'మోంథా తుపాను నేపథ్యంలో కాలువల అభివృద్ధికి రూ. 93.27 కోట్లు కలెక్టర్ మంజూరు చేశారు. ఇందులో సర్వేపల్లిలో 316 పనులకు రూ.17 కోట్ల పనులు చేయకుండానే నిధులు కాజేసేందుకు సోమిరెడ్డి స్కెచ్ వేస్తున్నారు. నెల్లూరు జిల్లాలో మోంథా తుపాను పనుల్లో రూ.100 కోట్ల దోపిడీకి కూటమి నేతలు తెరలేపారు. ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్యే సోమిరెడ్డి, తమ శాఖ అధికారులందరికీ లంచాలు పంపుతున్నట్లు గంగాధర్‌రెడ్డి బాహాటంగా చెబుతున్నారు. ఇదే గంగాధర్‌రెడ్డి తమ ప్రభుత్వంలో అవినీతికి పాల్పడినట్లు తేలితే 24 గంటల్లో బదిలీ చేయించాం. మేము అధికారంలోకి వచ్చాక అవినీతి అధికారులు రిటైరైనా వదలం' అని కాకాణి హెచ్చరించారు.

పండుగలతో 'ఈవెంట్ ఎకానమీ' వృద్ధి

ఏపీ టూరిజం అథారిటీ సీఈవో ఆమ్రపాలి

సాక్షి, అమరావతి: పర్యాటక పండుగల నిర్వహణతో 'ఈవెంట్ ఎకానమీ' బలపడుతుందని ఏపీ టూరిజం అథారిటీ సీఈవో ఆమ్రపాలి మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. దేశీయంగా ఫెస్టివల్ టూరిజం మార్కెట్ వృద్ధి చెందుతున్న నేపథ్యంలో ఏపీ పర్యాటక శాఖ ఈవెంట్లు నిర్వహిస్తోందన్నారు. సాక్షిలో 'బాబు సర్కారు దోపిడీ పర్వం' కథనంపై స్పందిస్తూ గుజరాత్ రూ.6,500 కోట్ల పర్యాటక బడ్జెట్‌ను ప్రకటించగా.. 47 ప్రధాన కార్యక్రమాలతో క్యాలెండర్ రూపొందించినట్టు వివరించారు. ఈ క్రమంలో ఏపీ ప్రభుత్వం తక్కువ ఖర్చుతో ఎక్కువ ఫలితాలు సాధిస్తోందని చెప్పుకొచ్చారు. అయితే, 2025–26 బడ్జెట్‌లో ఈవెంట్ల కోసం రూ.150 కోట్లు కేటాయించగా.. పర్యాటక శాఖ కేవలం రూ.37 కోట్లు కేటాయించిందని చెప్పడం విడ్డూరంగా ఉంది. పైగా పెద్ద రాష్ట్రాలు పర్యాటక శాఖకు భారీ బడ్జెట్ కేటాయిస్తే.. ఏపీలో చంద్రబాబు సర్కార్ కనీసం బడ్జెట్‌ను కూడా ఇవ్వకుండా, ఇచ్చిన దానిలోనూ కోత పెడుతున్నట్టు స్పష్టమైంది. ఇలాంటి తరుణంలో పర్యాటక అభివృద్ధి ఎలా సాధ్యమనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

క్లుప్తంగా...

ఏపీ సెక్రటేరియట్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా రామకృష్ణ

సాక్షి, అమరావతి: ఏపీ సెక్రటేరియట్ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా జి.రామకృష్ణ ఎన్నికయ్యారు. సోమవారం జరిగిన ఎన్నికల్లో తన సమీప ప్రత్యర్థి కోట్ల రాజేష్‌పై ఆయన గెలుపొందారు. అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శితోపాటు ఏడుగురు కార్యవర్గసభ్యుల ఎన్నిక కోసం సోమవారం పోలింగ్ జరగ్గా అర్ధరాత్రి వరకూ కౌంటింగ్ జరిగింది. రామకృష్ణ ప్యానల్‌లో ఆయనతోపాటు ఉపాధ్యక్షుడు మరో ఐదుగురు కార్యవర్గ సభ్యులు గెలుపొందారు. ఉపాధ్యక్షుడిగా ఎన్ఎస్ పవన్‌కుమార్, ఇతర పదవులకు లక్ష్మణకుమారి, పి.సునీత, కేబీ రాజేంద్రప్రకాష్, రామకృష్ణ, ఈ.మధుబాబు, భాగ్యలక్ష్మి గెలుపొందారు. రాజేష్ ప్యానెల్ నుంచి పోటీ చేసిన వారిలో జనరల్ సెక్రటరీగా నాపా ప్రసాద్, అడిషనల్ సెక్రటరీగా లింగారెడ్డి గెలిచారు.

శాప్‌లో ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సర్వీసు పొడిగింపు

సాక్షి, అమరావతి: ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ (శాప్), జిల్లా క్రీడా ప్రాధికార సంస్థల్లో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సేవలను మరో ఏడాది పొడిగిస్తూ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్‌జైన్ మంగళవారం ఉత్తర్వులు ఇచ్చారు. 154 మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సర్వీసును 2026 జనవరి 3 నుంచి 2027 ఫిబ్రవరి 28 వరకు పొడిగిస్తున్నట్టు పేర్కొన్నారు.

ఐపీఎం డైరెక్టర్‌గా నీలకంఠరెడ్డి

సాక్షి, అమరావతి: ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ (ఐపీఎం) డైరెక్టర్‌గా ఏపీ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ (ఏపీశాక్స్) పీడీ నీలకంఠ రెడ్డికి ప్రభుత్వం పూర్తి అదనపు బాధ్యతలు (ఎఫ్ఏసీ) ఇచ్చింది. ఈ మేరకు మంగళవారం వైద్య శాఖ కార్యదర్శి సౌరబ్‌గౌర్ ఉత్తర్వులు ఇచ్చారు. పరిపాలన సౌలభ్యంలో భాగంగా ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కమిషనర్ వీరపాండియన్‌ను ఐపీఎం బాధ్యతల నుంచి తప్పించినట్టు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

టమాటా ప్రాసెసింగ్ యూనిట్ వ్యయం రూ.15.6 కోట్లకు పెంపు

సాక్షి, అమరావతి: కర్నూలు జిల్లా పత్తికొండ మండలం దూదేకొండ గ్రామంలో ఇంటిగ్రేటెడ్ టమాటా ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు వ్యయాన్ని పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ ఏడాది మార్చిలో రూ.11 కోట్లతో యూనిట్ ఏర్పాటుకు అనుమతిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అయితే వర్షాల కారణంగా ప్రాజెక్టు నిర్మాణం ఆలస్యమైందని ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ నివేదించిందని, యూనిట్ ఏర్పాటు వ్యయాన్ని రూ.15.60 కోట్లకు పెంచేశారు. ఈ మేరకు పరిపాలన అనుమతి మంజూరు చేస్తూ ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ ముఖ్య కార్యదర్శి చిరంజీవి చౌదరి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.

ఐచ్ఛిక సెలవులపై నిబంధనలు మినహాయించండి

ఏపీటీఎఫ్ అమరావతి

సాక్షి, అమరావతి: ఆప్షనల్ హాలిడేస్ వినియోగ నిబంధనలను పాఠశాలలకు మినహాయించాలని ఏపీటీఎఫ్ అమరావతి రాష్ట్ర అధ్యక్షుడు సీవీ ప్రసాద్ ప్రభుత్వాన్ని ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. 2026 క్యాలెండర్ సంవత్సరంలో 5 ఐచ్ఛిక సెలవులను పాఠశాలలకు పూర్తి సెలవు దినాలుగా ప్రకటించాలన్నారు. జనవరి 1వ తేదీ పూర్తి స్థాయి సెలవుదినంగా అనుమతించాలని విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పండగలు చేసుకునేలా ఆప్షనల్ హాలిడేస్ ఉండాలని ఆయన సూచించారు.

పాఠశాలలను విలీనం చేస్తే ఉద్యమిస్తాం: ఏపీ ఎస్టీయూ

సాక్షి, అమరావతి: విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందన్న నెపంతో పాఠశాలలను విలీనం చేస్తే ఉద్యమిస్తామని రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మల్లు రఘునాథరెడ్డి, ఎల్.సాయి శ్రీనివాస్ మంగళవారం ఓ ప్రకటనలో హెచ్చరించారు. ఐదుగురు విద్యార్థులున్న ప్రాథమిక పాఠశాలలను వేరే పాఠశాలలో, 30 మంది లోపు ఉండే ఆదర్శ ప్రాథమిక పాఠశాలలను సమీప ప్రాథమికోన్నత లేదా ఉన్నత పాఠశాలలో విలీనం చేయడానికి ప్రతిపాదనలు కోరడం సమంజసం కాదన్నారు. రాష్ట్రంలోని ఏ ఒక్క పాఠశాలను మూసివేయబోమని ఇచ్చిన హామీని పాలకులు జ్ఞప్తికి తెచ్చుకోవాలని హితవుపలికారు.

ఆర్‌డబ్ల్యూఎస్ ఈఎన్‌సీ ఆఫీసు మంగళగిరికి మార్పు

సాక్షి, అమరావతి: పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ పరిధిలోని గ్రామీణ మంచినీటి సరఫరా విభాగం (ఆర్‌డబ్ల్యూఎస్) ఈఎన్‌సీ కార్యాలయాన్ని మంగళగిరిలో జనసేన పార్టీ కార్యాలయానికి సమీపంలో ఉండే ప్రైవేట్ భవనానికి ప్రభుత్వం మార్చనుంది. ఈ మేరకు అనుమతి తెలుపుతూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులిచ్చింది. కాగా, చదరపు అడుగుకు రూ.30 అద్దెగా చెల్లించేందుకు అనుమతిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది. కాగా, ప్రస్తుతం ఈ కార్యాలయం విజయవాడలోని గొల్లపూడిలో ఉంది.

సచివాలయాల ఉద్యోగులపై సర్కారు కక్ష

'వాట్సాప్ గవర్నెన్స్' సేవల్ని ప్రజలు వాడకపోవడంతో ఉద్యోగులపై కత్తిగట్టిన ప్రభుత్వం

ఒకేసారి 27,820 మంది ఉద్యోగుల నుంచి వివరణ కోరాలని నిర్ణయం

సాక్షి, అమరావతి: అత్తమీద కోపం దుత్తమీద చూపిన చందంగా.. ప్రజల మీద అసహనాన్ని సచివాలయ ఉద్యోగులపై ప్రదర్శిస్తోంది చంద్రబాబు సర్కారు. 'మన మిత్ర' పేరిట ప్రవేశపెట్టిన వాట్సాప్ గవర్నెన్స్ సేవల గురించి రాష్ట్రంలోని 68 శాతం మందికి అవగాహన లేదని తేలడంతో.. అందుకు సచివాలయ ఉద్యోగులను బాధ్యుల్ని చేస్తోంది. ఈ ఏడాది జనవరి 30న ప్రారంభించిన వాట్సాప్ గవర్నెన్స్ విధానం అమల్లో ఉన్నట్టు రాష్ట్రంలో మూడింట రెండొంతుల మందికి పైగా కనీసం తెలియలేదని ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన సర్వేలో వెల్లడైంది. గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులు ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేయకపోవడం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందనే నిర్ణయానికి వచ్చిన ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 27,280 మంది గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల నుంచి వివరణ కోరాలని సచివాలయాల శాఖ డైరెక్టర్ కార్యాలయం ద్వారా ఆదేశాలు జారీ చేసింది.

20 శాతం మందికే అవగాహన

'ప్రభుత్వం నిర్వహిస్తున్న వాట్సాప్ గవర్నెన్స్ గురించి తెలుసా' అంటూ ఐవీఆర్ఎస్ విధానంలో ప్రభుత్వం 20 లక్షల మందికి ఫోన్లు చేసి సమాచారం సేకరించింది. ఏకంగా 67.99 శాతం మంది ఆ కార్యక్రమం గురించి తమకు తెలియదని చెప్పారు. ఈ విధానం ఉన్నట్టు తెలుసని కేవలం 20.54 శాతం మంది మాత్రమే చెప్పారు. ఈ గణాంకాలను ఇటీవల ప్రభుత్వమే వెల్లడించింది. డిసెంబర్ 17, 18 తేదీల్లో జరిగిన కలెక్టర్ల సందర్భంగా సర్వే వివరాలు బహిర్గతం కావడం, పత్రికల్లో కథనాలు ప్రచురితమవడంతో ఈ కార్యక్రమంపై గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులను ఇంటింటికీ పంపించి ప్రచారం చేయించాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. దీంతో సచివాలయ ఉద్యోగులు ఇకనుంచి ప్రతి శుక్రవారం ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంచుతూ ప్రచారం చేయాలని సచివాలయాల శాఖ ఇటీవల ఆదేశాలు జారీ చేసింది. కాగా.. డిసెంబర్ 26వ తేదీ మొదటి శుక్రవారం 27,280 సచివాలయాల ఉద్యోగులు ప్రచార కార్యక్రమంలో పాల్గొనలేదని సచివాలయాల శాఖ తేల్చింది. ఈ నేపథ్యంలో ఆ శాఖ డైరెక్టర్ అన్ని జిల్లాల గ్రామ, వార్డు సచివాలయాల శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి 27,280 మంది ఉద్యోగుల నుంచి వివరణ కోరాలని ఆదేశించారు.

వాట్సాప్ గవర్నెన్స్‌ను 80 శాతానికి పైగా వినియోగించని జిల్లాలు

జిల్లా పేరు	వినియోగం లేని శాతం (%)	జిల్లా పేరు	వినియోగం లేని శాతం (%)
డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ	82.5	ఏలూరు	81.4
బాపట్ల	82.5	అనకాపల్లి	80.4
కృష్ణా	82.1	తూర్పుగోదావరి	80.3
పశ్చిమగోదావరి	81.9	అల్లూరి	80.2
ఎన్టీఆర్	81.6	కాకినాడ	80.2
ఏలూరు	81.4	గుంటూరు	79.8

తెలియకపోవడానికి కారణాలివీ

2019–24 మధ్య గ్రామ, వార్డు వలంటీర్ల ఆధ్వర్యంలో సచివాలయాల ద్వారా ప్రభుత్వ సేవలు ప్రజల గడపవద్దే అందేవి. ఆ కాలంలో దాదాపు 10 కోట్లకు పైగా సేవలు ప్రజలు ఇంటినుంచే పొందారు. కూటమి పార్టీలు అధికారంలోకి రాగానే.. సీఎం చంద్రబాబు వలంటీర్ల వ్యవస్థకు మంగళం పాడేశారు. వలంటీర్ల సేవల స్థానంలో మనమిత్ర యాప్ పేరుతో వాట్సాప్ గవర్నెర్స్ సేవల్ని ప్రవేశపెట్టారు. ఈ సేవలు వినియోగించుకోవాలంటే ప్రతి ఒక్కరి వద్ద స్మార్ట్ ఫోన్లు ఉండాలి. నిరుపేదలు, సామాన్యుల వద్ద స్మార్ట్ ఫోన్లు లేవు. కొందరి వద్ద ఉన్నా వారు ఇంటర్నెట్ సేవల్ని పొందడం లేదు. ఒకవేళ ఇంటర్నెట్ డేటా వినియోగిస్తున్నా మనమిత్ర యాప్ ఉపయోగించడం, సేవలు పొందేందుకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలను తమ ఫోను ద్వారా ఆ యాప్‌లో అప్‌లోడ్ చేసే పరిజ్ఞానం కూడా చాలామందికి తెలియదు. మరోవైపు తోడు స్మార్ట్ ఫోన్లలో యాప్‌లు వినియోగిస్తే మోసాలకు గురవుతామన్న భయాందోళనలు చాలామందిలో ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో పేదలకు, సామాన్యులకు వాట్సాప్ గవర్నెన్స్ సేవలు అందుబాటులోకి రాలేదు. వాస్తవాలు ఇలా ఉంటే.. ఈ లోపాలను గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులపై మోపేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ప్రభుత్వ వైఫల్యాలను ఉద్యోగులపై చూపాలన్న పాలకుల నిర్ణయాన్ని సచివాలయాల ఉద్యోగ సంఘాల నేతలు తప్పు పడుతున్నారు.

డొల్లతనం బట్టబయలు

మన మిత్ర యాప్ వినియోగంపై రాష్ట్ర ప్రభుత్వం ఐవీఆర్ఎస్ సర్వే ద్వారా 20 లక్షల మంది అభిప్రాయాలు తీసుకుంటే కేవలం సత్యసాయి, అనంతపురం జిల్లాల్లో మాత్రమే 33 నుంచి 35 శాతం మంది అవగాహన ఉందని చెప్పడంతో అధికారులు షాక్ అయ్యారు. యాప్ వాడటం రాదని 37.42 శాతం మంది వెల్లడించగా.. 32.13 శాతం మంది యాప్ వాడితే ఎక్కడ డబ్బులు పోతాయన్న భయంతో వినియోగించడం లేదని చెప్పారు. 30.45 శాతం మంది తమకు స్మార్ట్‌ఫోన్ లేదని స్పష్టం చేశారు. వాస్తవ పరిస్థితి ఇలా ఉంటే.. తొలుత 161 సేవలు ప్రవేశపెట్టామని.. వీటిని ఇప్పుడు 700 వరకు పెంచామని ప్రతి వేదికపై సీఎం చంద్రబాబు చేసుకుంటున్న ప్రచారంలో డొల్లతనాన్ని ఈ నివేదిక బయటపెట్టింది. ఇది కాస్తా అట్టర్ ఫ్లాప్ కావడంతో సీఎం చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేశారు. యాప్ గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఏకంగా 21 శాఖలకు చెందిన 1.20 లక్షల మంది ఉద్యోగులతో ప్రచారం చేపట్టారు. అయినా ప్రయోజనం కనిపించే అవకాశం లేదని తెలిపోవడంతో.. దీనంతటికీ వార్డు, గ్రామ సచివాలయాల సిబ్బందే కారణమని చూపించేందుకు ప్రభుత్వం సిద్ధమవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

సెర్ప్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

రాష్ట్ర యూనియన్ అధ్యక్షుడు ధనంజయరెడ్డి

సాక్షి, అమరావతి: రాష్ట్రంలోని సెర్ప్ ఉద్యోగుల సమస్యలను త్వరగా పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు టి.ధనంజయరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సెర్ప్ ఉద్యోగులతో ఆయన జూమ్ సమావేశం నిర్వహించారు. అనేక యాప్‌లను సిబ్బందిపై రుద్ది.. నివేదికలు, పలు శాఖలతో సమన్వయం, వివిధ ప్రభుత్వ పథకాలు పేదలకు సమకూర్చడం వంటి పనులు చేస్తూ పని భారంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. సెర్ప్ సిబ్బందిపై పని భారం తగ్గించి అన్ని రకాల ఆర్థిక సహకారం అందించాలని కోరారు. సెర్ప్‌ను ప్రభుత్వ డిపార్టుమెంటుగా గుర్తించి, ఆవిర్భావం నుంచి పని చేస్తున్న సపోర్టింగ్, ఎంఎస్సీసీ ఉద్యోగులు 4,584 మంది సర్వీస్‌ను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో మూడేళ్లుగా సెర్ప్ ఉద్యోగులకు అన్ని సౌకర్యాలతో పేస్కేల్ అమలు చేస్తున్నారని, వారు ఉమ్మడి రాష్ట్రంలో తమతోపాటే నియమితులయ్యారని గుర్తు చేశారు. సర్వీసు కాలాన్ని కూడా 62 ఏళ్లకు పెంచాలని విజ్ఞప్తి చేశారు. తమ సమస్యలను పలుమార్లు సెర్ప్ సీఈవోకు విన్నవించినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే దశలవారీగా నిరసన కార్యక్రమాలు చేపడతామన్నారు.

సీనియర్ జర్నలిస్ట్ టీకే లక్ష్మణరావు కన్నుమూత

సాక్షి, హైదరాబాద్, సాక్షి, అమరావతి: సీనియర్ జర్నలిస్టు టీకే లక్ష్మణరావు (71) హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం కన్నుమూశారు. ఆయనకు భార్య లక్ష్మీ ప్రసన్న, కొడుకు శరత్‌చంద్ర, కూతురు సహజ ఉన్నారు. గోపన్‌పల్లిలోని జర్నలిస్ట్ కాలనీలో నివాసం ఉంటున్నారు. 1984లో లక్ష్మణ్‌రావు జర్నలిజంలోకి ప్రవేశించారు. ఉదయం దినపత్రికలో ట్రైనీ సబ్ ఎడిటర్‌గా చేరిన ఆయన ఆ తరువాత వివిధ బాధ్యతలను చేపట్టారు. విజయవాడలో కొంతకాలంపాటు ఆంధ్రభూమి పత్రికలో చీఫ్ సబ్‌ఎడిటర్‌గా పనిచేశారు. ఆ తరువాత తిరిగి ఉదయంలో చేరారు. 1995లో వార్త దినపత్రికలో న్యూస్ ఎడిటర్‌గా బాధ్యతలు చేపట్టారు. 10 సంవత్సరాల పాటు అక్కడే పని చేశారు. ఆ తరువాత కొద్ది రోజులపాటు ఆంధ్రప్రభలో విధులు నిర్వర్తించారు. 2007 నుంచి 2014లో ఉద్యోగ విరమణ చేసే వరకు ఆయన 'సాక్షి' దినపత్రికలో అసిస్టెంట్ ఎడిటర్‌గా సేవలందించారు. బుధవారం సాయంత్రం 4 గంటలకు ఫిలింనగర్‌లోని మహాప్రస్థానంలో లక్ష్మణరావు అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

లక్ష్మణరావు (ఫైల్)

'సజ్జల' సంతాపం..

లక్ష్మణ్‌రావు మృతిపై వైఎస్సార్‌సీపీ స్టేట్ కో–ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. లక్ష్మణ్‌రావు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నానని పేర్కొన్నారు. ఈ కష్ట సమయంలో వారి కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలన్నారు. లక్ష్మణ్‌రావు పలు దినపత్రికలలో సీనియర్ జర్నలిస్ట్‌గా పనిచేశారని సజ్జల రామకృష్ణారెడ్డి గుర్తు చేసుకున్నారు.

నేటి నుంచి అమల్లోకి జిల్లాల పునర్వ్యవస్థీకరణ

తుది నోటిఫికేషన్లు జారీ.. 28కి పెరిగిన జిల్లాల సంఖ్య

సాక్షి, అమరావతి : రాజకీయ ప్రయోజనాల కోసం జిల్లాలు, రెవెన్యూ డివిజన్లను అస్తవ్యస్తంగా పునర్వ్యవస్థీకరించిన చంద్రబాబు ప్రభుత్వం.. వాటికి సంబంధించిన తుది నోటిఫికేషన్లు మంగళవారం ఇచ్చింది. పునర్వ్యవస్థీకరణలో భాగంగా చేసిన మార్పులు బుధవారం నుంచి అమల్లోకి వస్తాయని తెలిపింది. ఈ మేరకు రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్ 16 వేర్వేరు జీవోలు జారీ చేశారు. ఇప్పటివరకు 26 జిల్లాలు ఉండగా మార్కాపురం, పోలవరం జిల్లాల ఏర్పాటుతో వాటి సంఖ్య 28కి చేరింది. అన్నమయ్య జిల్లా కేంద్రాన్ని రాయచోటి నుంచి మదనపల్లెకి మార్చారు. కొత్తగా అద్దరోడ్డు జంక్షన్, అద్దంకి, పీలేరు, మడకశిర, బనగానపల్లె రెవెన్యూ డివిజన్లు ఏర్పాటయ్యాయి. రాజంపేట పార్లమెంటు నియోజకవర్గ ప్రాంతాన్ని గత ప్రభుత్వం అన్నమయ్య పేరుతో జిల్లాగా ఏర్పాటు చేస్తే.. చంద్రబాబు దాన్ని రద్దు చేసి చీలికలు పేలికలు చేశారు. ఆ పార్లమెంటు నియోజకవర్గాన్ని మూడు ముక్కలు చేసి మూడు జిల్లాల్లో కలపడంతో అక్కడి ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మొదట అన్నమయ్య జిల్లాలో ఉన్న తంబళ్లపల్లె, పీలేరు, మదనపల్లె నియోజకవర్గాలు, చిత్తూరు జిల్లాలోని పుంగనూరు నియోజకవర్గంతో కలిపి మదనపల్లె జిల్లా ఏర్పాటు చేస్తున్నట్లు ప్రాథమిక నోటిఫికేషన్ ఇచ్చారు. తుది నోటిఫికేషన్ నాటికి ఆ జిల్లాలో మిగిలిన రాయచోటిని మదనపల్లె జిల్లాలోనూ, రాజంపేటను వైఎస్సార్ కడప, రైల్వేకోడూరు నియోజకవర్గాన్ని తిరుపతి జిల్లాలోనూ కలిపి దానికి రూపురేఖలు లేకుండా చేశారు.

పేరు అన్నమయ్యది.. జిల్లా మదనపల్లెది

రాజంపేట ప్రాంతాన్ని అన్నమయ్య జిల్లా నుంచి వేరు చేసి అన్నమయ్య పేరును మదనపల్లె జిల్లాకు పెట్టారు. నిజానికి ఇప్పుడు కొత్తగా ఏర్పాటు చేసిన మదనపల్లె జిల్లాకు అన్నమయ్య పేరు పెట్టినా దాంతో ఆయనకు సంబంధం లేదు. అన్నమయ్య స్వస్థలం రాజంపేట ప్రాంతంలోని తాళ్లపాక. ఆ నియోజకవర్గాన్ని వైఎస్సార్ కడప జిల్లాలో కలిపారు. కానీ ఆయన పేరును పక్కన ఏర్పాటు చేసిన కొత్త జిల్లాకు పెట్టారు. ఎన్నికల సమయంలో రాయచోటిలో నిర్వహించిన సభలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాయచోటిని జిల్లా కేంద్రంగానే కొనసాగిస్తామని, దాన్ని మార్చబోమని అక్కడి ప్రజలకు చంద్రబాబు హామీ ఇచ్చారు. ఆ హామీకి తిలోదకాలిచ్చి, ఇప్పుడు జిల్లా కేంద్రాన్ని రాయచోటి నుంచి మదనపల్లెకి మార్చేశారు.

పేరు పోలవరం.. ఊరు రంపచోడవరం

అన్నమయ్య పుట్టిన ప్రాంతంతో సంబంధం లేని ప్రాంతానికి ఆయన పేరు పెట్టినట్లే.. పోలవరంతో సంబంధం లేని ప్రాంతంతో ఒక జిల్లా ఏర్పాటు చేసి పోలవరం పేరు పెట్టారు. అల్లూరి సీతారామ రాజు జిల్లాను రెండు ముక్కలు చేసి కేవలం రంపచోడవరం నియోజకవర్గంతో పోలవరం జిల్లాను ఏర్పాటు చేశారు. అల్లూరి జిల్లాలో ఉన్నదే మూడు నియోజకవర్గాలు కాగా దాన్ని విడగొట్టి కొత్త జిల్లా ఏర్పాటు చేయడంపై ఆశ్చర్యం వ్యక్తమవుతోంది. ఒరిజినల్ పోలవరం ఏలూరు జిల్లాలో ఉండగా, రాజకీయ లబ్ధి కోసం చంద్రబాబు రంపచోడవరం కేంద్రంగా ఏర్పాటు చేసిన కొత్త జిల్లాకు పోలవరం పేరు పెట్టారు. ఈ నిర్ణయంతో పోలవరం పేరుపై గందరగోళం నెలకొనడంతోపాటు రంపచోడవరం పేరుకి ప్రాధాన్యత తగ్గిపోనుంది. ఒకే ప్రాంతాన్ని రంపచోడవరం, పోలవరంగా పిలవాల్సిన పరిస్థితి ఏర్పడనుంది.

తగ్గిన బాపట్ల ప్రాధాన్యం

బాపట్ల జిల్లాలో ఉన్న అద్దంకి నియోజకవర్గాన్ని ప్రకాశం జిల్లాలో కలిపి బాపట్ల ప్రాధాన్యాన్ని తగ్గించారు. మార్కాపురం, కనిగిరి, ఎర్రగొండపాలెం, గిద్దలూరు నియోజకవర్గాలతో మార్కాపురం జిల్లా ఏర్పాటు చేసినా అది స్థానిక ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా లేదనే వాదన వినిపిస్తోంది. 2023లో శాస్త్రీయ పద్ధతిలో పార్లమెంటు నియోజకవర్గాలను జిల్లాలుగా ఏర్పాటు చేయగా ఇప్పుడు వాటిని అస్తవ్యస్తంగా మార్చి శాస్త్రీయత లేకుండా చేశారు. చంద్రబాబు తనకు రాజకీయంగా పట్టు లేని ప్రాంతాలను దెబ్బతీసేలా పునర్విభజన చేపట్టినట్లు స్పష్టమవుతోంది. అదే సమయంలో తమ ప్రాంతాలుగా చెప్పుకునే ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, అనంతపురం తదితర జిల్లాలను మాత్రం కదల్చకపోవడం ద్వారా పునర్విభజనలో కచ్చితంగా రాజకీయ ప్రయోజనాలు ఉన్నాయని స్పష్టమవుతోంది. జిల్లాల సరిహద్దులు, రెవెన్యూ డివిజన్ల మార్పులు, మండలాల మార్పులు సైతం టీడీపీ ప్రయోజనాలకు అనుగుణంగానే జరిగినట్లు తేటతెల్లమైంది.

చంద్రబాబు పాలనలో విద్యావ్యవస్థ అస్తవ్యస్తం

గోరుముద్ద ఘోర ముద్దలా మారింది.. టోఫెల్‌కు టాటా చెప్పారు

- నాడు-నేడు, సీబీఎస్ఈ, ఐబీ మాయం
- వసతి దీవెన, ఫీజు రీయింబర్స్‌మెంట్ అటకెక్కించారు
- వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్



సాక్షి, అమరావతి: రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వం 18 నెలల్లో విద్యావ్యవస్థను పూర్తిగా అస్తవ్యస్తం చేసిందని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ ఆక్షేపించారు. మంగళవారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలు, ప్రయోగాలతో విద్యార్థులు ప్రభుత్వ స్కూళ్లను విడిచి ప్రైవేటు బాట పడుతున్నారని చెప్పారు. ఇప్పటికే 4.50 లక్షలకుపైగా విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్ని వీడారని తెలిపారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేసిన పథకాలను పక్కనపెట్టి.. సంస్కరణల పేరిట విద్యారంగాన్ని భ్రష్టుపట్టించారన్నారు. ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలు వికటించాయని చెప్పారు.

విప్లవాత్మక సంస్కరణల్ని అటకెక్కించారు

'విద్యారంగంలో విప్లవాత్మక సంస్కరణలతో గత ప్రభుత్వం అనేక పథకాలు, కార్యక్రమాలు అమలు చేసింది. నాడు–నేడు (మనబడి), సీబీఎస్ఈ సిలబస్, ఐబీ కరిక్యులమ్, టోఫెల్ శిక్షణ, ఇంగ్లిష్ మీడియం, 8వ తరగతి పిల్లలకు ట్యాబ్‌లు, వసతి దీవెన, గోరుముద్ద, వైఎస్సార్ సంపూర్ణ పోషణ వంటి అన్ని పథకాలను సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ అటకెక్కించారు. అమ్మఒడిగా పేరు మార్చి అరకొరగా అమలు చేశారు. రూ.15 వేలకు బదులు చాలాచోట్ల రూ.8 వేల వరకే జమ చేశారు. సబ్జెక్టు టీచర్లపై పూర్తిగా వేటు వేశారు. దీంతో ప్రభుత్వ స్కూళ్ల పిల్లలు ప్రైవేటు స్కూళ్లకు తరలిపోతున్నారు. విద్యారంగంలో కూటమి ప్రభుత్వ ప్రయోగాలు, నిర్ణయాలు పూర్తిగా భ్రష్టుపట్టించాయి. అయినా వాటిని సంస్కరణలుగా అభివర్ణిస్తున్నారు. ఈ చర్యల కారణంగా ఇటీవల కేంద్రం విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో మన రాష్ట్రం చిట్టచివరలో ఉంది. రాష్ట్రంలో మూడోవంతు ప్రైమరీ స్కూళ్లు సింగిల్ టీచర్ స్కూళ్లుగా మారిపోయాయి. సగానికిపైగా హైస్కూళ్లు సింగిల్ సబ్జెక్ట్ టీచర్ స్కూళ్లుగా మారిపోయాయి. స్కూల్ అసిస్టెంట్లను క్లస్టర్ టీచర్స్‌గా, ప్రైమరీ స్కూళ్లకు హెడ్మాస్టర్లుగా నియమిస్తున్నారు. సబ్జెక్ట్ టీచర్లే లేకుండా చేశారు. దీంతో గత మా ప్రభుత్వంలో తెచ్చిన హైస్కూల్ ప్లస్ కాన్సెప్ట్‌ను కావాలని ఉపాధ్యాయ సంఘాలు కోరుతున్నాయి.' అని చెప్పారు.

ఎంగిలి మెతుకుల్లా ఫీజు రీయింబర్స్‌మెంట్

'ఫీజు రీయింబర్స్‌మెంట్ 8 త్రైమాసికాలకు రూ.5,600 కోట్ల బకాయిలు ఉంటే ఎంగిలి మెతుకులు విదిల్చినట్టు రూ.700 కోట్లు ఇచ్చారు. వసతి దీవెన కింద ఇప్పటివరకూ రూ.2,200 కోట్లు చెల్లించాల్సి ఉంది. ఇవేమీ అందక పిల్లలు ఎలా ఇబ్బంది పడుతున్నారో విద్యాశాఖ మంత్రి బయటకొచ్చి విద్యార్థుల తల్లితండ్రులతో మాట్లాడితే అర్థమవుతుంది. విద్యా సంస్థల్లో ఫీజు కడితే కానీ సర్టిఫికెట్లు ఇవ్వని పరిస్థితుల్లో.. అవి చెల్లించలేక, పైచదువులకు వెళ్లలేక, ఇల్లూ వాకిలి అమ్ముకునే దుస్థితిని ఈ ప్రభుత్వం తీసుకొచ్చింది. మేం పాఠశాలలో పారిశుద్ధ్యం, ఇతర కార్యక్రమాల నిర్వహణకు యాప్‌లు పెడితే తప్పుబట్టారు. ఇప్పుడు మళ్లీ వారే.. అర్థం లేని వివరాల కోసం విద్యాశక్తి అనే యాప్ పెట్టారు. ఒక్క రోజు కూర్చోబెట్టి చాగంటి వారితో ప్రవచనాలు చెప్పిస్తే విలువలతో కూడిన విద్య వచ్చేస్తుందా. విద్యా శాఖలో మీరు చేసిన కార్యక్రమాలపై శ్వేతపత్రం విడుదల చేయాలి' అని ఆదిమూలపు సురేష్ డిమాండ్ చేశారు.

ఆ ఘటన ఎలా జరిగింది!

- ఎర్నాకుళం ఎక్స్‌ప్రెస్ రైలు అగ్ని ప్రమాదంపై దర్యాప్తు
- తగులబడిన బోగీలు విజయవాడ తరలింపు
- నేడు, రేపు విజయవాడలో రైల్వే సేఫ్టీ కమిషనర్ విచారణ
- విద్యుత్‌లైన్ పునరుద్ధరణ

యలమంచిలి రూరల్: ఎర్నాకుళం ఎక్స్‌ప్రెస్‌లో మంటలు చెలరేగిన ఘటనపై రైల్వే శాఖ అధికారులు వివిధ కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. ఝార్ఖండ్‌లోని టాటానగర్ నుంచి కేరళలోని ఎర్నాకుళం వెళ్తున్న రైలు ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత యలమంచిలి రైల్వేస్టేషన్‌కు చేరుకునేసరికి అగ్నిప్రమాదానికి గురైన విషయం విదితమే. ఘటనపై యలమంచిలి రైల్వేస్టేషన్ సూపరింటెండెంట్ ఆకుల సురేష్‌కుమార్ ఫిర్యాదు మేరకు తుని రైల్వే పోలీసులు కేసు నమోదు చేశారు. దర్యాప్తు అధికారి కాకినాడ ప్రభుత్వ రైల్వే పోలీస్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరెడ్డి, ఉన్నతాధికారులు ఘటనకు గల కారణాలపై వివిధ కోణాల్లో ఆరా తీస్తున్నారు. ప్రమాదం సంభవించిన బోగీల్లో బీడీ కాల్చిన వ్యక్తితో పాటు కోచ్‌ల్లో బెడ్ రోల్స్ అందించే వారినీ అదుపులోకి తీసుకుని విచారించారు. అగ్ని ప్రమాదానికి గురైన రెండు బోగీలను సోమవారం అర్ధరాత్రి విజయవాడకు తరలించారు. అగ్నికీలలు వ్యాపించి దగ్ధమైన బోగీలను రైల్వే ఉన్నతాధికారులు, పోలీసు అధికారులు, ఫోరెన్సిక్ బృందాలు క్షుణ్ణంగా పరిశీలించి ఆధారాలు సేకరించాయి. ఘటనపై బుధ, గురువారాల్లో దక్షిణ మధ్య రైల్వే సర్కిల్ సేఫ్టీ కమిషనర్ మాధవి విజయవాడలో విచారణ జరపనున్నారు. ప్రమాదానికి గల కారణాలు తెలిసిన వారు సికింద్రాబాద్ సరోజినీదేవి రోడ్డులో రైల్ నిలయం ఎదురుగా ఉన్న రైల్వే సేఫ్టీ కమిషనర్ అడ్రస్‌కు రాతపూర్వకంగా పంపించవచ్చని దక్షిణ మధ్య రైల్వే పీఆర్వో ఎ.శ్రీధర్ ప్రకటనలో పేర్కొన్నారు.

అరసవల్లిలో ఏడు రోజులు రథసప్తమి

సాక్షి, అమరావతి: అరసవల్లి శ్రీసూర్యనారాయణ స్వామి వారి దేవస్థానం లో రథసప్తమి కార్యక్రమాలను సిక్కోలు రథసప్తమి ఉత్సవాల పేరిట ఏడు రోజుల పాటు నిర్వహించాలని దేవదాయ శాఖ నిర్ణయించింది. ఈ మేరకు ఆ శాఖ ఎక్స్ అఫిషియో కార్యదర్శి హరిజవహర్‌లాల్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.

ద్వారకా తిరుమల ఆలయ ఈవోగా భద్రాజీ

ద్వారకా తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి వారి దేవస్థానంలో ప్రస్తుతం డిప్యూటీ ఈవోగా పనిచేస్తున్న వై. భద్రాజీని ఆలయ పూర్తి స్థాయి ఈవోగా అదనపు బాధ్యతలు అప్పగించారు. జనవరి 1 నుంచి తదుపరి ఆదేశాలు జారీ చేసే వరకు ఆయన ఆ బాధ్యతల్లో కొనసాగుతారని దేవదాయశాఖ ఎక్స్ అఫిషియో కార్యదర్శి హరిజవహర్‌లాల్ మంగళవారం వేరొక ఉత్తర్వులో పేర్కొన్నారు.

అపరాల కొనుగోలుకు ఏర్పాట్లు

మార్క్‌ఫెడ్ ఎండీ మనజీర్ జిలాని సమూన్

సాక్షి, అమరావతి: కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహకారంతో ఖరీఫ్ సీజన్‌లో పండించిన కంది, మినుము, పెసర పంట ఉత్పత్తులు కొనుగోలు చేయడానికి ఏర్పాట్లు చేసినట్టు వ్యవసాయశాఖ డైరెక్టర్, మార్క్‌ఫెడ్ ఎండీ మనజీర్ జిలాని సమూన్ తెలిపారు. ఈ సీజన్‌లో 1,16,690 టన్నుల కందులు, 903 టన్నుల పెసలు, 28,440 టన్నుల మినుములు కొనుగోలుకు కేంద్రం అనుమతి ఇచ్చిందన్నారు. కంది పంట దిగుబడి మొదలు కావడంతో జనవరి 2న తొలుత కంది పంట కొనుగోలుకు మార్క్‌ఫెడ్ ద్వారా శ్రీకారం చుడుతున్నట్టు చెప్పారు. ఇప్పటివరకు 7,175 మంది కంది రైతులు రైతు సేవా కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ చేసుకున్నారని మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.

సతీష్‌రెడ్డికి ఎడ్యుకేషన్ ఛేంజ్ మేకర్ అవార్డు

బాలాజీచెరువు (కాకినాడ సిటీ): భారత ప్రభుత్వానికి చెందిన ఐసీటీ అకాడమీ విజయవాడలో నిర్వహించిన 71వ బ్రిడ్జ్ కాన్ఫరెన్స్‌లో ఆదిత్య వర్సిటీ ప్రో చాన్సలర్ డాక్టర్ ఎన్.సతీష్‌రెడ్డి ఎడ్యుకేషన్ ఛేంజ్‌మేకర్ అవార్డుని అందుకున్నారు. సతీష్‌రెడ్డి మాట్లాడుతూ.. ఉన్నత విద్యలో అసాధారణ నాయకత్వాన్ని, విద్యా నైపుణ్యాన్ని ముందుకు తీసుకెళ్లడంలో ఆదిత్య విద్యాసంస్థలు చేస్తున్న కృషిని గుర్తించి ఐసీటీ అకాడమీ బోర్డు ఈ ప్రతిష్టాత్మక అవార్డు అందజేసిందన్నారు. దీంతో విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు మరింత ఉత్సాహంగా పని చేస్తామన్నారు. సతీష్‌రెడ్డిని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ ఎన్.శేషారెడ్డి, డైరెక్టర్ నల్లమిల్లి శృతి, కార్యదర్శి కృష్ణదీపక్‌రెడ్డి, డిగ్రీ కళాశాల డైరెక్టర్ సుగుణ, వర్సిటీ డిప్యూటీ ప్రో చాన్సలర్ ఎం.శ్రీనివాస్, వైస్ చాన్సలర్ ఎంబీ శ్రీనివాస్, ఎస్.రమశ్రీ, ఆదిరెడ్డి రమేష్, రవి తంగజన్, రిజిస్ట్రార్ డాక్టర్ జి.సురేష్ అభినందించారు.

Published and Printed by Dhananjaya Reddy Rakkasi on behalf of Jagati Publications Limited, Published at D. No. 5 - 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503, (AP) and Printed at Jagati Publications Limited, D. No. 5 - 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503, (AP).,
EDITOR: Dhananjaya Reddy Rakkasi, (Responsible for selection of news under the PRB act) Phone No : 0863-2512581 Fax No: 0863-2512584, RNI Regn No. APTEL/2008/23801.
Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

క్లిక్.. ఆర్డర్

స్మార్ట్ షాపింగ్‌లో స్టైల్‌దే అగ్రస్థానం

- విశాఖలో 434 శాతం పెరిగిన బ్యాగులు, వాలెట్ల విక్రయాలు
- ఐఫోన్ నుంచి గోల్డ్ కాయిన్ దాకా.. ఫాస్ట్ షాపింగ్
- ఆన్‌లైన్ కొనుగోళ్లలో కిరాణేతర వస్తువులదే హవా
- ఇన్‌స్టామార్ట్ సర్వేలో వెల్లడి

ఏం ఆర్డర్ చేస్తున్నారంటే?

ఇన్‌స్టామార్ట్ క్విక్ కామర్స్ యాప్.. 2025లో విశాఖ నగరవాసులు కొనుగోలు చేసిన వస్తువులకు సంబంధించి పలు ఆసక్తికర మైన గణాంకాలను వెల్లడించింది.

- ఈ ఏడాది వైజాగ్ వాసులు కిరాణా సరుకుల కంటే కిరాణేతర సామగ్రి పైనే ఎక్కువగా దృష్టి సారించారు.
- నగలు, హెయిర్ క్లిప్స్, హెయిర్ బ్యాండ్స్ వంటి వస్తువుల కొనుగోళ్ల వృద్ధి శాతం **249**
- గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది హ్యాండ్ బ్యాగులు, వాలెట్ల కొనుగోళ్ల పెరిగిన శాతం **434**
- ఎలక్ట్రానిక్స్ ఉప కరణాలు శాతం **161**
- పిల్లల ఆటవస్తువుల కొనుగోళ్ల పెరిగిన శాతం **166**
- క్రీడలు, ఫిట్‌నెస్ పరికరాల ఆర్డర్లు నమోదయిన శాతం **374**
- స్నాక్స్, చక్కెర, వాటర్ బాటిల్స్, పాల ఉత్పత్తులు, గృహోపకరణాల కొనుగోళ్లు వృద్ధి చెందిన శాతం **100**

ఫంక్షన్‌కి వెళ్లాలి.. శారీకి మ్యాచింగ్ ఇమిటేషన్ జ్యువెలరీ లేదు.. ఏం పర్లేదు.. వెంటనే ఆర్డర్ పెట్టేయ్! కొత్త హ్యాండ్ బ్యాగ్ కొనాలి.. ఆన్‌లైన్‌లో చూసేద్దాం.. జిమ్‌కు వెళ్లే సమయం లేదు.. ఇంట్లోనే ఫిట్‌నెస్ పెంచుకోవాలి.. ఇంకేం.. వెంటనే డంబెల్స్, బార్‌బెల్స్, వెయిట్ ప్లేట్స్ బుక్ చేసేద్దాం.. ఇది, అది అనే తేడా లేదు.. ఏదైనా సరే.. క్లిక్ కొట్టి ఆర్డర్ పెట్టే యడమే! పది నిమిషాల్లోనే వస్తువు ఇంటి ముందు వాలిపోతుంది. ప్రస్తుతం వైజాగ్‌లో ఎక్కడ చూసినా.. క్లిక్ ఆర్డర్.. ఇదే ట్రెండ్ నడుస్తోంది. వంద రూపాయల పర్స్ నుంచి.. లక్ష రూపాయల గోల్డ్ కాయిన్ వరకూ.. ఏం కావాలన్నా.. ఆన్‌లైన్ షాపింగ్ ఉంది కదా.. అనేదే అందరి ధీమా..!

సాక్షి, విశాఖపట్నం:

ఒకప్పుడు చాక్లెట్ కావాలంటే వీధి చివర ఉన్న షాప్‌కి వెళ్లేవాళ్లం. పెరుగు కావాలంటే డెయిరీకి, స్వీట్ల కోసం మిఠాయి దుకాణానికి వెళ్లాల్సి వచ్చేది. కానీ, ఇప్పుడు క్విక్ కామర్స్ పుణ్యమా అని, ఆర్డర్ పెట్టిన పది నిమిషాల్లోనే మనకు కావల్సిన వస్తువు ఇంటికి వచ్చేస్తోంది. అందుకే ఆన్‌లైన్ ఆర్డర్లకు రోజురోజుకూ క్రేజ్ పెరుగుతోంది. విశాఖ నగరంలోనూ క్విక్ డెలివరీ యాప్స్‌కు ఆదరణ భారీగా పెరిగిందని ప్రముఖ డెలివరీ సంస్థ ఇన్‌స్టామార్ట్ సర్వేలో వెల్లడైంది. 2025లో వైజాగ్ వాసులు ఫాస్టెస్ట్ డెలివరీ యాప్స్‌లో ఎక్కువగా ఏం ఆర్డర్ చేశారో తెలుసా.? బ్యాగ్స్, వ్యాలెట్స్..!

రూ.5.84 లక్షల షాపింగ్.. ఐఫోన్లలో టాప్

క్విక్ కామర్స్‌లో అత్యంత ఖరీదైన ఫోన్లు కూడా ఆర్డర్ చేస్తుండటం విశేషం. ఐఫోన్ 16, ఐఫోన్ 16 ప్రో ప్రీమియం కొనుగోళ్లలో దేశంలోనే వైజాగ్ నగరం అగ్రస్థానంలో నిలిచింది. 2025లో నగరానికి చెందిన ఒక వినియోగదారుడు రూ.లక్ష విలువైన 24 క్యారట్ల బంగారు నాణేన్ని కొనుగోలు చేశారు. ఈ ఏడాది ఓ వ్యక్తి ఇన్‌స్టామార్ట్‌లో ఏకంగా రూ.5.84 లక్షల విలువైన షాపింగ్ చేశారు. 2025లో ఒకే వ్యక్తి చేసిన అత్యధిక షాపింగ్ ఇదే కావడం విశేషం. మరికొంతమంది రూ.3.50 లక్షల మార్కును దాటారు. వైజాగ్ ప్రజలు ఆన్‌లైన్‌లో చేసే ప్రతి 10 ఆర్డర్లలో 7 వరకు పెరుగు ప్యాకెట్లే ఉంటున్నాయి. తర్వాత స్థానంలో ఐస్‌క్రీమ్‌లు, స్వీట్లు ఉన్నాయి. ఏడాది కాలంలో వీటి ఆర్డర్లలో 112 శాతం వృద్ధి కనిపించిందని సర్వేలో వెల్లడించింది.

సెకనుకు 4 పాల ప్యాకెట్లు

దేశవ్యాప్తంగా చూస్తే.. సగటున సెకనుకు 4 పాల ప్యాకెట్లను ఆన్‌లైన్‌లో ఆర్డర్ చేస్తుండటం గమనార్హం. ఈ గణాంకాలను బట్టి క్విక్ కామర్స్ యాప్స్ నగర జీవనాన్ని ఎంతలా ప్రభావితం చేస్తున్నాయో అర్థం చేసుకోవచ్చు. స్థానిక ఉత్పత్తుల నుంచి ప్రీమియం వస్తువుల వరకూ విస్తృత శ్రేణిలో అందించేందుకు ఈ–కామర్స్ ప్లాట్‌ఫామ్స్ పోటీపడుతున్నాయి. విశాఖ వాసులు ఇల్లు కదలకుండానే తమకు నచ్చిన వస్తువును కొనుగోలు చేస్తూ.. 'స్మార్ట్'గా మార్ట్‌ని ఇంటికి రప్పించుకుంటున్నారు.

నిమిషాల్లో డెలివరీ

ఉరుకుల పరుగుల జీవన విధానంలో అంతా ఇప్పుడు వేలికొనల పైనే నడుస్తోంది. నచ్చింది తినాలన్నా, కొనాలన్నా ఒక్క క్లిక్‌తో ఇంటికే తెప్పించుకుంటున్నారు. ఆర్డర్ పెడితే 10 నుంచి 15 రోజుల సమయం వేచి చూసే రోజులు పోయాయి. ఇప్పుడంతా ఇన్‌స్టంట్ జమానా. 15 నిమిషాల్లో డెలివరీ చేస్తామని ఒకరు, 10 నిమిషాల్లోనే తెస్తామని మరొకరు.. పోటీ పడి మరీ వినియోగదారులను ఆకర్షిస్తున్నారు. పైగా షాపుల్లో దొరకని ఆఫర్లతో వస్తువులు ఇంటికి చేరుస్తుండటంతో, శ్రమ తగ్గిందని నగరవాసులు క్విక్ కామర్స్ వైపే మొగ్గు చూపుతున్నారు.

క్లుప్తంగా...

ఉపాధి హామీ కొత్త చట్టం పై 5న అవగాహన సభలు

సాక్షి, అమరావతి : కేంద్రం తీసుకొచ్చిన కొత్త ఉపాధి హామీ చట్టంపై కూలీలకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించేందుకు వచ్చే నెల 5న రాష్ట్రంలోని అన్ని పంచాయతీల్లో ప్రత్యేక గ్రామ సభలు నిర్వహించనున్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు, కూలీలు, మేట్లు, ఇతర అన్ని వర్గాల వారూ ఈ సభల్లో పాల్గొనేలా ప్రచారం చేయాలని గ్రామీణాభివృద్ధి శాఖ ఉపాధి పథకం డైరెక్టర్ షణ్ముఖ్ కుమార్ ఆదేశించారు. గ్రామ సభల నిర్వహణకు ఒక్కో పంచాయతీకి రూ.2 వేలు చొప్పున ఉపాధి హామీ పథకం నిర్వహణ ఖర్చుల నుంచి వినియోగించుకునేందుకు అనుమతినిస్తున్నట్టు తెలిపారు.

పరిశుభ్రతతో వ్యాధులు దూరం

సాక్షి, అమరావతి: డయేరియా, విషజ్వరాల వంటి సంక్రమణ వ్యాధుల నివారణకు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత కీలకమని వైద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. ప్రజలు నివాస ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు ఆరోగ్యకరమైన జీవన విధానం అలవర్చుకోవడం ద్వారా వ్యాధులకు దూరంగా ఉండవచ్చునని మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. వేగంగా విస్తరిస్తున్న మధుమేహం, రక్తపోటు, క్యాన్సర్ వంటి వ్యాధులను అరికట్టడానికి ప్రజల జీవన విధానంలో సమగ్ర మార్పులు అవసరమని సూచించారు.

ఎఫ్‌పీవోలను వ్యాపార దిగ్గజాలుగా తీర్చి దిద్దాలి

వ్యవసాయశాఖ ప్రత్యేక కార్యదర్శి బుడితి రాజశేఖర్

సాక్షి,అమరావతి: రాష్ట్రంలోని రైతు ఉత్పత్తిదారుల సంఘాల(ఎఫ్‌పీవో)ను వ్యాపార దిగ్గజ సంస్థలుగా తీర్చిదిద్దాలని వ్యవసాయశాఖ ప్రత్యేక కార్యదర్శి బుడితి రాజశేఖర్ సూచించారు. విజయవాడలోని నాబార్డ్ ప్రధాన కార్యాలయంలో ఎఫ్‌పీవోల బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై మంగళవారం జరిగిన వర్కుషాపులో ఆయన మాట్లాడారు. రైతు ఉత్పత్తి సంస్థల బలోపేతానికి, పంట ఆధారిత సమాఖ్యలుగా మార్చేందుకు ప్రణాళికలు రూపొందించాలన్నారు. త్వరలో రాష్ట్ర స్థాయిలో రైతు ఉత్పత్తిదారుల సంఘాలతో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేయాలని సూచించారు. ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ కార్యదర్శి చిరంజీవిచౌదరి, వ్యవసాయ, ఉద్యాన, మార్కెటింగ్ శాఖల సంచాలకులు మనజీర్ జిలాని సమూన్, కె.శ్రీనివాసులు, విజయ సునీత, సెర్ప్ అదనపు సీఈవో శ్రీరాముల నాయుడు, వ్యవసాయశాఖ సంయుక్త సంచాలకుడు హరిబాబు చౌదరి పాల్గొన్నారు.

నీటి తొట్టిలో పడి చిన్నారి మృతి

కళ్యాణదుర్గం రూరల్: ఇంటిముందు ఆడుకుంటూ ఉన్న చిన్నారి సమీపంలోని నీటితొట్టిలో పడి మృతి చెందింది. ఈ ఘటన మంగళవారం అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మండల పరిధిలోని తూర్పుకోడిపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే...తూర్పుకోడిపల్లి గ్రామానికి చెందిన రామాంజి, అశ్విని దంపతులు కుమార్తె ఈక్షిత (2) మంగళవారం ఇంటి ఆవరణలో ఆడుకుంటోంది. తల్లిదండ్రులు సమీపంలోనే మాట్లాడుకుంటూ ఉన్నారు. అయితే ఆడుకుంటూ ముందుకు వెళ్లిన చిన్నారి సమీపంలోని నీటితొట్టిలో పడిపోయింది. 5 నిమిషాల తర్వాత గమనించిన తల్లిదండ్రులు చిన్నారిని తొట్టిలోంచి బయటకు తీసి హుటాహుటీన స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే చిన్నారి ఈక్షిత మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపారు.



వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో ప్రారంభమైన పనులను చంద్రబాబు ప్రభుత్వం హైజాక్ చేసి ప్రారంభోత్సవాల పేరుతో హడావిడి చేయడం.. ఆ తర్వాత వాటిని గాలికొదిలేయడం పరిపాటిగా మారింది. గొట్టిపడియ ఇన్‌టెక్ ట్యాంకు ద్వారా ప్రకాశం జిల్లాకు కృష్ణా జలాలు అందించే పథకం ఇందుకు నిదర్శనంగా నిలుస్తోంది. దశాబ్దాలుగా ఫ్లోరైడ్ రక్కసితో పోరాడుతున్న పశ్చిమ ప్రకాశం వాసులకు కృష్ణమ్మ జలాలు అందించేందుకు గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందుకు అవసరమైన నిధులు మంజూరు చేసింది. పనులు వేగవంతం చేసింది. గొట్టిపడియ వద్ద ఇన్‌టెక్ ట్యాంకు నిర్మాణానికి సంబంధించి 70 శాతం పనులు పూర్తి చేసింది. చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పథకానికి మరోసారి శంకుస్థాపన చేసింది. ఈ ఏడాది డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ షో చేశారు. ఆరు నెలలు గడుస్తున్నా ఒక్క అడుగూ ముందుకు పడలేదు.

కృష్ణమ్మ వచ్చేనా..?

- ఫ్లోరైడ్ నుంచి విముక్తి ఎప్పుడో..?
- నత్తనడకన గొట్టిపడియ డ్యాం పనులు
- పథకం పేరు మార్చి బాబు ప్రభుత్వం షో
- వైఎస్సార్ సీపీ హయాంలో ప్రారంభమైన పనులకు హడావిడి
- ఈ ఏడాది జూలై 4న డిప్యూటీ సీఎం పవన్ శంకుస్థాపన
- ఆరునెలలు దాటుతున్నా పనులు ముందుకుసాగని వైనం

మార్కాపురం/మార్కాపురం టౌన్:

ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని మార్కాపురం, కనిగిరి, గిద్దలూరు, యర్రగొండపాలెం, దర్శి, కొండపి, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కందుకూరు నియోజకవర్గాల్లోని పలు గ్రామాలకు కృష్ణా జలాలు అందించాలన్న లక్ష్యంతో గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. అందుకు సంబంధించి రూ.1,290 కోట్ల నిధులు కేటాయించింది. ఆర్థికశాఖతో పాటు జ్యుడీషియల్ కమిటీ సైతం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. వెంటనే గొట్టిపడియ వద్ద 1.95 టీఎంసీలు నిల్వ చేసేలా పనులు ప్రారంభమయ్యాయి. తొలిదశలో రూ.75 కోట్లతో గొట్టిపడియ వద్ద ఇన్‌టెక్ వెల్‌కమ్ పంప్‌హౌస్ పనులు ప్రారంభమయ్యాయి. దాదాపు 71 మీటర్ల ఎత్తున ట్యాంకు నిర్మించేందుకు చేపట్టిన పనులు 90 శాతం పూర్తయ్యాయి. 2800 కిలోమీటర్ల మేర పైపులైన్లు నిర్మించేందుకు ప్రతిపాదనలు సైతం సిద్ధమయ్యాయి. ఎన్నికలు రావడంతో పనులకు బ్రేక్ పడింది. చంద్రబాబు ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ పథకాన్ని పట్టించుకోలేదు.

పేరు మార్చి శంకుస్థాపన షో..

వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో ప్రారంభమైన పనులకు చంద్రబాబు ప్రభుత్వం పేరు మార్చింది. అధికారంలోకి వచ్చిన సంవత్సరం తర్వాత కొత్తనాటకానికి తెరతీసింది. ఈ ఏడాది జూలై 4వ తేదీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ శంకుస్థాపన చేశారు. గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖల పరిధిలోని జలజీవన్ మిషన్ (జేజేఎం) పథకం కింద కొత్తగా పనులు చేస్తున్నట్టు ప్రచారం చేశారు. పవన్ కళ్యాణ్ జూలై 4న వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేశారు. తొలి దశలో 593 గ్రామాల్లోని సుమారు లక్షన్నర గృహాలకు తాగు నీటిని అందిచాలని ప్రతిపాదనలు చేశారు. మొత్తం మీద 337 ఓవర్‌హెడ్ ట్యాంకులు కట్టాల్సి ఉండగా, ఇప్పటికి 20 ఓవర్‌హెడ్ ట్యాంకులు మాత్రమే కట్టారు. సుమారు 1800 కి.మీ. మేర పైపులైన్లను నిర్మించాల్సి ఉంది. ఈ పైపులైన్లు వేసే ప్రాంతాల్లో అటవీశాఖ, నేషనల్ హైవే, రైల్వే లైన్లు ఉన్నాయి. వాటి అనుమతి కోసం ప్రభుత్వానికి లేఖలు పంపారు. వీటిలో కొన్నిశాఖలు మాత్రమే అనుమతులిచ్చాయి. మరికొన్ని శాఖల అనుమతులు రావాల్సి ఉంది. ఇవన్నీ వచ్చిన తర్వాత పైపులైన్లు వేయాల్సి ఉంది. ఈ నేపథ్యంలో పనుల వేగంపై సందిగ్ధత నెలకొంది. రాష్ట్ర స్థాయిలో అధికారులు సమీక్ష చేస్తున్నప్పటికీ పనులు మాత్రం నత్తనడకతో పోటీపడుతున్నాయి. పశ్చిమ ప్రకాశంలో ఫిబ్రవరి నుంచి నీటి ఎద్దడి ప్రారంభమవుతుంది. ఇప్పటికే భూగర్భ జలాలు 800 నుంచి 900 అడుగుల లోతులో ఉన్నాయి. అక్టోబర్‌లో మొంథా తుఫాన్ కారణంగా కొన్ని గ్రామాల్లో మాత్రమే భూగర్భజలాలు పెరిగాయి. గత రెండు నెలల నుంచి మళ్లీ వర్షాలు లేకపోవడంతో భూ గర్భజలాలు యథాస్థితికి చేరుకున్నాయి. ప్రాజెక్టు పనులు ఎప్పుడు పూర్తవుతాయో కూడా తెలియని పరిస్థితి ఏర్పడింది. ఈ ప్రాంతంలో వచ్చే వేసవిలో ట్యాంకర్ల నీళ్లే దిక్కుకానున్నాయి. ఇంత కీలకమైన ప్రాజెక్టుపై చంద్రబాబు ప్రభుత్వం వ్యవహరిస్తున్న నిర్లక్ష్య వైఖరిపై ఈ ప్రాంత వాసులు మండి పడుతున్నారు.

త్వరలో ప్రారంభిస్తాం

గొట్టిపడియ వద్ద ఇన్‌టెక్‌వెల్ ట్యాంకు పనులతో పాటు జలజీవన్ మిషన్ కింద చేపట్టాల్సిన పనులను ఇప్పటికే ప్రారంభించాం. డ్రాయింగ్ పనులు పూర్తయ్యాయి. ఇప్పటికే వివిధ శాఖల నుంచి అనుమతులు వచ్చాయి. జాయింట్ ఇన్‌స్పెక్షన్ కూడా పూర్తవుతుంది. భూసేకరణ కూడా జరిగింది. నిధులకు ఇబ్బంది లేదు.

– శ్రీకాంత్, ఏఈ

వదలని బెట్టింగ్ భూతం!

ఐపీఎల్, ఇతర క్రికెట్ పోటీలను చూసి కొందరు ఆనందిస్తుంటే చాలా మంది బెట్టింగ్ బారిన పడి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. బెట్టింగ్ భూతం కారణంగా చాలా కుటుంబాలు ఛిన్నాభిన్నం అయ్యాయి. సామాన్యులు కోలుకోలేని అప్పుల బాధతో ప్రాణాలు తీసుకుంటున్నారు.

- క్రికెట్ ఆన్‌లైన్ బెట్టింగ్‌కు బానిసలుగా యువత, వ్యాపారులు
- విద్యార్థులకు సైతం వ్యసనం మారిన పందేలు
- బంగారంలాంటి భవిష్యత్తు సర్వ నాశనం
- చీరాల కేంద్రంగా పెద్ద ఎత్తున బుకీ ఏజెంట్ల కార్యకలాపాలు

చీరాల టౌన్:

ఆన్‌లైన్ బెట్టింగ్‌లు చీరాల్లో అధికంగా ఉన్నాయి. చివరకు ఇంజినీరింగ్, డిగ్రీ చదివే విద్యార్థులు సైతం ఇళ్లలో నుంచి తెచ్చుకున్న డబ్బులతో బెట్టింగ్‌లు పెడుతున్నారంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. బాపట్ల జిల్లా చీరాల్లో రూ.కోట్లలో బెట్టింగ్ కారణంగా చేతులు మారుతున్నాయి. ఇందుకు వేటపాలెం నుంచి ఈపూరుపాలెం వరకు పెద్ద ఎత్తున బుకీలుగా ఏజెంట్లు కథ నడుపుతున్నారు. గతంలో ఒకే చోట కూర్చొని బెట్టింగ్‌లు జరుగుతుంటే పోలీసులు నిఘా పెట్టి పట్టుకునే వారు. ప్రస్తుతం ఈ పరిస్థితి లేదు. బెట్టింగ్ బాబులు రూటు మార్చారు. ప్రస్తుతం బిగ్‌బ్యాస్, బెట్ 365 అనే ఆన్‌లైన్ యాప్‌లను డౌన్‌లోడ్ చేసి టీవీలో ఒక బంతి కంటే ముందుగానే వచ్చే సమాచారాన్ని చూస్తూ ఫోన్ల ద్వారానే బెట్టింగ్ నిర్వహిస్తున్నారు. పోలీసుల నిఘాకు అందకుండా ఇంట్లోనే ఉంటూ బుకీ ఏజెంట్లు బెట్టింగ్ రాయుళ్లతో పందేలు కాయిస్తున్నారు. సులువుగా సంపాదించుకునే ఉద్దేశంతో చిన్న, మధ్య తరగతి కుటుంబాల వారు ఈ బెట్టింగ్‌కు బానిసలై చితికిపోతున్నారు. యువకులు, బంగారు వ్యాపారులు, వస్త్ర వ్యాపారులు రూ.లక్షలు బుకీల ద్వారా పందేలు కాస్తున్నారు. కంప్యూటర్‌తో పాటు ఫోన్ ద్వారా ఎప్పటికప్పుడు బుకీల ద్వారా సమాచారం తెలుసుకుని స్థానికంగా బెట్టింగ్‌లు వేస్తున్నారు. వీరంతా బుకీలకు ఏజెంట్లుగా, చిన్న బుకీలుగా వ్యవహరిస్తున్నారు. నమ్మకంగా ఉంటూ పందేలు కాసేవారిని ఏర్పాటు చేసుకుంటున్నారు. చీరాల్లో 10 మందికి పైగా బుకీలు ఏజెంట్లున్నారు. జాండ్రపేటలో ఇద్దరు, వేటపాలెంలో ఇద్దరు, ఈపూరుపాలెంలో ఇద్దరు ఏజెంట్లు చీరాల ప్రాంతంలో జరిగే బెట్టింగ్‌లను నడుపుతున్నారు. నగదు లావాదేవీలంతా ఆన్‌లైన్‌లోనే జరుగుతున్నాయి. ఫలితాన్ని బట్టి డబ్బు అందుతుంది. ఇందుకు నమ్మకస్తులను మాత్రమే ఎంచుకుంటున్నారు బుకీ ఏజెంట్లు. నమ్మకం లేని వారి వద్ద ముందే డబ్బు డిపాజిట్ చేసుకుంటున్నారు.

గ్రామాలలో సైతం

నిన్నమొన్నటి వరకు పట్టణాలకే పరిమితమైన బెట్టింగ్ భూతం నేడు గ్రామాలకు కూడా పాకింది. అక్కడా బుకీ ఏజెంట్లు ఏర్పడ్డారు. బెట్టింగ్‌కు అలవాటు పడిన కొందరు బుకీ ఏజెంట్లు గ్రామస్తుల నుంచి డబ్బులు, స్థిరాస్తులను సైతం వాటిపై బెట్టింగ్ కాస్తున్నారు. ముఖ్యంగా కారంచేడు, ఇంకొల్లు, పర్చూరుతోపాటు చీరాల్లో కూడా పలు గ్రామాల్లో ఈ బెట్టింగ్ పెద్ద ఎత్తున జరుగుతోంది. చీరాల పట్టణంలో ముంతావారి సెంటర్, కొట్లబజారు, పేరాల సెంటర్, ఈపూరుపాలెం తదితర ప్రాంతాల్లో భారీగా బెట్టింగ్‌లు జరుగుతున్నాయి.

కుటుంబాలు నాశనం

చీరాల ప్రాంతంలో అధికంగా నివసించే చిన్న, మధ్యతరగతి కుటుంబాల వారు ఆర్థిక ఇబ్బందుల్లో చిక్కుకుని విలవిల్లాడుతున్నారు. కొందరు ప్రాణాలు తీసుకుంటే, మరికొందరు ఊరు వదిలి వెళ్లిపోతున్నారు. బెట్టింగ్‌ల కోసం చేసిన అప్పు లు వడ్డీ సహా పేరుకుపోయి అవి తిరిగి చెల్లించలేని స్థితి లో వడ్డీ వ్యాపారులు పెట్టే ఇబ్బందులు తట్టుకోలేక ఇళ్ల లోని బంగారం తాకట్టు పెడుతున్నారు. ఎన్నో కుటుంబాలు వీధిన పడుతున్నాయి. ఎక్కువగా యువకులు, విద్యార్థులు, వ్యాపారు లే బలైపోతున్నారు. గుట్టుచప్పుడు కాకుండా చాపకింద నీరు ఉన్న బెట్టింగ్ భూతాన్ని పోలీసులు ఇకనైనా నిలువరించాలని ప్రజలు కోరుతున్నారు.

మంచు కురిసే వేళలో..

గుంపుగా చేరిన గువ్వా.. దొరికేనా కడుపు నిండా బువ్వ!

చలిని 'చుట్టేసి'.. పంటలో కలుపు తీసి..

శీతాకాలం కావడంతో చలితీవ్రత రోజురోజుకూ పెరుగుతోంది. ఉదయం పది గంటలైనా మంచు తెరలు తొలగడం లేదు. తెల్లవారుజామున చలి మరింత వణికిస్తోంది. అయినా ప్రజల దైనందిన పనులు ఆగడం లేదు. చలిలోనే పొలం పనులకు వెళ్తున్న రైతులు, కూలీలు, స్కూళ్లు, కాలేజీలకు బయలుదేరిన విద్యార్థులతో గ్రామీణ రోడ్లు దర్శనమిస్తున్నాయి. ఆహారాన్వేషణకు సిద్ధమైన పక్షులు, ఇతర జీవరాశులతో ప్రకృతి రమణీయంగా గోచరిస్తోంది. అనంతపురం–నార్పల మార్గంలో కన్పించిన దృశ్యాలివీ.

– సాక్షి ఫొటోగ్రాఫర్, అనంతపురం

చదువుల వేటలో.. భవిష్యత్తు 'బాట'లో..

మంచు కురుస్తున్నా.. ఆగదీ బతుకు పయనం

● చిరంజీవి ● అల్లు అర్జున్ ● మహేశ్ బాబు ● ఎన్టీఆర్

● గోపీచంద్

● వరుణ్ తేజ్

● ప్రభాస్ ● శర్వానంద్ ● అఖిల్

2025లో ఈ హీరోలు కనిపించలేదు గురూ!

ఒకప్పుడు ఏడాదికి ఏడెనిమిది సినిమాల్లో కనిపించేవారు స్టార్ హీరోలు. ట్రెండ్ మారాక ఏడాదికి ఒక్కసారి కనిపించడమే పెద్ద విషయంగా మారిపోయింది. భారీ బడ్జెట్ పాన్ ఇండియా సినిమాల నిర్మాణానికి ఎక్కువ రోజులు పట్టడమో, అనుకున్న సమయానికి విడుదల కాకుండా వాయిదా పడటమో వంటి కారణాలతో ఈ ఏడాది కొందరు టాప్ స్టార్స్ వెండితెరపై కనిపించలేదు. కొందరు యువ హీరోలు కూడా వెండితెరకు ఎక్కలేదు. అయితే 2026లో 'నో గ్యాప్' అంటూ సిల్వర్ స్క్రీన్‌పై కనువిందు చేయనున్నారు. ఆ విశేషాల్లోకి...

టాలీవుడ్ స్టార్ హీరోల్లో ఒకరైన చిరంజీవి 2024ని మాత్రమే కాదు... 2025ని కూడా మిస్సయ్యారు. అయితే 2026లో మాత్రం 'మన శంకర వరప్రసాద్ గారు, విశ్వంభర' సినిమాలతో ప్రేక్షకులకు డబుల్ ధమాకా ఇవ్వనున్నారు. చిరంజీవి హీరోగా వచ్చిన చివరి చిత్రం 'భోళా శంకర్' 2023 ఆగస్టు 11న విడుదలైంది. ఈ చిత్రం తర్వాత ఆయన నటించిన 'విశ్వంభర' 2025 జనవరి 10న విడుదల కావాల్సి ఉండగా వాయిదా పడింది. దీంతో చిరంజీవి సినిమా విడుదలై, దాదాపు రెండున్నరేళ్లు అవుతోంది. అయితే 2026లో సంక్రాంతి బరిలో దిగుతున్నారాయన. చిరంజీవి హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వం వహించిన 'మన శంకరవరప్రసాద్‌గారు' జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. అలాగే ఈ ఏడాది వాయిదా పడిన 'విశ్వంభర' సినిమా 2026 సమ్మర్‌లో విడుదల కానుంది. ఆ రకంగా అభిమానులకు **డబుల్ ఫీస్ట్** ఇవ్వనున్నారు చిరంజీవి

2026లోనూ నో?

2024 సంక్రాంతికి ప్రేక్షకులకు 'గుంటూరు కారం' ఘాటు చూపించిన మహేశ్ బాబు 2025ని మిస్ అయ్యారు. 'గుంటూరు కారం' తర్వాత ఆయన నటిస్తున్న తాజా చిత్రం 'వారణాసి'. ఎస్.ఎస్.రాజమౌళి దర్శకత్వం వహిస్తున్నారు. భారీ మైథలాజికల్ యాక్షన్ అడ్వెంచరస్‌గా ఈ సినిమాని దుర్గా ఆర్ట్స్ పతాకంపై కేఎల్ నారాయణ నిర్మిస్తున్నారు. అంతర్జాతీయ స్థాయిలో రూపొందుతున్న ఈ చిత్రనిర్మాణానికి ఎక్కువ రోజులు పట్టడం సహజం. సో... ప్రస్తుతం చిత్రీకరణలో ఉన్న ఈ మూవీ 2026లోనూ విడుదలయ్యే అవకాశం లేదు. 2027 వేసవిలో 'వారణాసి' ప్రేక్షకుల ముందుకు వస్తుందనే అంచనా ఉంది. ఈ లెక్కన మహేశ్‌బాబు 2026లోనూ సిల్వర్ స్క్రీన్‌ని మిస్ అవుతున్నట్టే అన్నమాట.

వచ్చే ఏడాదీ లేనట్లేనా?

'పుష్ప' ఫ్రాంచైజీతో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు సొంతం చేసుకున్నారు హీరో అల్లు అర్జున్. ఆయన నటించిన 'పుష్ప 2: ది రూల్' మూవీ 2024 డిసెంబరు 5న విడుదలై బ్లాక్‌బస్టర్‌గా నిలవడంతోపాటు సరికొత్త రికార్డులను నెలకొల్పింది. అయితే 2025లో అల్లు అర్జున్ సిల్వర్ స్క్రీన్‌ని మిస్ అయ్యారు. ప్రస్తుతం ఆయన అట్లీ దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నారు. 'ఏఏ 22 అండ్ ఏ 6' అనే వర్కింగ్ టైటిల్‌తో ఈ సినిమా తెరకెక్కుతోంది. సూపర్ హీరో కాన్సెప్ట్‌తో సైన్స్ ఫిక్షన్‌గా భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతోన్న ఈ సినిమా 2026లో ప్రేక్షకుల ముందుకు వస్తుందేమో అనుకున్నారు. భారీ కథ, అంతర్జాతీయ ప్రమాణాలతో రూపొందుతున్న కారణంగా చిత్రీకరణకు ఎక్కువ టైమ్ పడుతోందట. దాంతో 2027లో ఈ చిత్రం విడుదల కానుందని తెలుస్తోంది. అంటే వరుసగా 2025, 2026ని అల్లు అర్జున్ మిస్ అయినట్లే.

వచ్చే ఏడాది పోరాట యోధుడిగా...

సీనియర్ హీరోల్లో గోపీచంద్ ఈ ఏడాది తెరపై కనిపించలేదు. ఆయన హీరోగా నటించిన 'విశ్వం' సినిమా 2024 అక్టోబరు 11న విడుదలైంది. ఆ తర్వాత ఆయన ప్రేక్షకుల ముందుకు రాలేదు. ప్రస్తుతం సంకల్ప్ రెడ్డి దర్శకత్వంలో ఓ హిస్టారికల్ యాక్షన్ డ్రామాలో నటిస్తున్నారు గోపీచంద్.

2026లో ఫుల్ మాస్

2025లో ఎన్టీఆర్ ఏ తెలుగు సినిమా చేయకపోయినా హిందీ చిత్రం 'వార్ 2'లో కనిపించి, ఫ్యాన్స్‌ని ఆ విధంగా ఆనందపరిచారు. అయితే ఎంత లేదన్నా మాతృభాషలో కనిపిస్తేనే ఫ్యాన్స్‌కి మజా వస్తుంది. ఆ కొరత ఈ ఏడాది ఉన్నప్పటికీ వచ్చే ఏడాది అసలు సిసలు ఫుల్ మాస్ కమర్షియల్ తెలుగు సినిమాలో కనిపిస్తారు ఎన్టీఆర్. ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ఈ హీరో ఓ సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి 'డ్రాగన్' అనే టైటిల్ అనుకుంటున్నారట. థాయ్‌ల్యాండ్, మయన్మార్, లావోస్ సరిహద్దుల్లోని గోల్డెన్ ట్రయాంగిల్ ప్రాంతం చుట్టూ ఈ కథ తిరుగుతుందని, అక్కడ జరిగే అక్రమ కార్యకలాపాలను హీరో పాత్ర ఎదుర్కొంటుందనే అంశంతో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారనే వార్త ప్రచారంలో ఉంది. ఈ విషయంపై అధికారిక సమాచారం అందాల్సి ఉంది. వచ్చే ఏడాది జూన్‌లో ఈ చిత్రం విడుదల కానుంది.

ఏడో శతాబ్దం నేపథ్యంలో ఇప్పటివరకు ఎవరూ టచ్ చేయని ఒక చారిత్రక ఘట్టంతో ఈ చిత్రం రూపొందుతోందట.

ఇంకా ఈ ఏడాది సిల్వర్ స్క్రీన్‌ని మిస్ అయిన సీనియర్ హీరోలు మరికొందరు ఉన్నారు. పైన పేర్కొన్నవారే కాదు.. మరికొందరు యువ హీరోలు కూడా 2025ని మిస్ అయిన వారి జాబితాలో ఉన్నారు. వారిలో కొందరయినా 2026లో వెండితెరపై వెలుగుతారని కోరుకుందాం.

● నిఖిల్

వచ్చే ఏడాది డబుల్ ధమాకా

రెండు భాగాలుగా రూపొందిన 'బాహుబలి' సినిమా అప్పుడు ప్రభాస్ వెండితెరపై రెండు మూడేళ్ల గ్యాప్‌లో కనిపించారు. అయితే ఆ గ్యాప్ విలువైనదనే చెప్పాలి. ప్రభాస్‌ని పాన్ ఇండియన్ స్టార్‌గా నిలబెట్టిన చిత్రం 'బాహుబలి'. కానీ ఇకపై తమ అభిమాన హీరో సిల్వర్ స్క్రీన్‌పై గ్యాప్ లేకుండా కనిపించాలని అభిమానులు ఆశించారు. గత ఏడాది 'కల్కి 2898 ఏడీ'లో హీరోగా కనిపించారు ప్రభాస్. అనుకోకుండా 2025లో గ్యాప్ వచ్చింది. కానీ 'కన్నప్ప'లో చేసిన అతిథి పాత్ర కొంతవరకూ అభిమానులను సంతృప్తిపరిచింది. ఇక ప్రభాస్ నటించిన 'ది రాజా సాబ్' 2026 జనవరి 9న విడుదలవుతోంది. అలాగే ప్రస్తుతం హను రాఘవపూడి దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా రూపొందుతున్న 'ఫౌజీ' చిత్రం కూడా వచ్చే ఏడాదే విడుదల కానుంది. సో... అభిమానులకు డబుల్ ధమాకా అన్నమాట.

యువ హీరోలకు సైతం గ్యాప్

● అడివి శేష్

కొందరు యువ హీరోలు సైతం 2025ని మిస్సయ్యారు. శర్వానంద్ నటించిన 'మనమే' చిత్రం 2024 జూన్ 7న రిలీజైంది. ఆ సినిమా తర్వాత ఆయన నటించిన 'నారీ నారీ నడుమ మురారి, బైకర్' చిత్రాలు 2025లో విడుదల కావాల్సి ఉన్నా వాయిదా పడ్డాయి. ఈ రెండు సినిమాలూ 2026లో ప్రేక్షకుల ముందుకు రానున్నాయి. వాటిలో 'నారీ నారీ నడుమ మురారి' చిత్రం జనవరి 14న విడుదలవుతోంది. వరుణ్ తేజ్ కూడా ఆడియన్స్‌ని పలకరించి ఏడాదికి పైనే అయింది. ఆయన హీరోగా నటించిన 'మట్కా' మూవీ 2024 నవంబరు 14న రిలీజైంది. మేర్లపాక గాంధీ దర్శకత్వంలో వరుణ్ తేజ్ చేస్తున్న సినిమా 2026 లో విడుదలకానుంది. అడివి శేష్‌కి కూడా 2025లో గ్యాప్ వచ్చింది. ఆయన నటిస్తున్న 'డెకాయిట్', 'జీ 2' చిత్రాలు 2026లో రిలీజ్ కానున్నాయి. ఇక అక్కినేని అఖిల్ ఆడియన్స్ ముందుకొచ్చి రెండున్నరేళ్లకు పైనే అయింది. ఆయన నటించిన 'ఏజెంట్' మూవీ 2023 ఏప్రిల్ 28న విడుదలైంది. ఆ తర్వాత అఖిల్ హీరోగా నటిస్తున్న చిత్రం 'లెనిన్'. ఈ సినిమా 2026లో రిలీజ్ కానుంది. మరో యువ హీరో సాయి దుర్గా తేజ్ కూడా ఆడియన్స్‌ని పలకరించి రెండున్నరేళ్లకు పైనే అవుతోంది. 'విరూపాక్ష', 'బ్రో' (2023) వంటి సినిమాల తర్వాత ఆయన నటిస్తున్న తాజా చిత్రం 'ఎస్‌వైజీ' (సంబరాల ఏటిగట్టు). ఈ చిత్రం 2026లో విడుదలకానుంది. అదే విధంగా నిఖిల్ సిద్ధార్థ్ సినిమా విడుదలై ఏడాదికి పైనే అయ్యింది. నిఖిల్ నటించిన 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో' 2024 నవంబరు 8న రిలీజైంది. ఆయన హీరోగా నటిస్తున్న తాజా పాన్ ఇండియా చిత్రం 'స్వయంభు'. ఈ సినిమా 2026లో ఆడియన్స్ ముందుకు రానుంది.

– డేరంగుల జగన్ మోహన్

ఏందమ్మా నీకీ హైరానా..!

● తరుణ్ భాస్కర్, ఈషా రెబ్బా

''**సి**న్నదానా ఏందమ్మా నీకీ హైరానా..సిన్నదైనా సిగ్గేదో ఉందా లోలోనా..?' అంటూ మొదలవుతుంది 'ఓం శాంతి శాంతి శాంతిః' చిత్రంలోని 'సిన్నారి కోన' పాట. తరుణ్ భాస్కర్, ఈషా రెబ్బా హీరో హీరోయిన్లుగా నటించిన సినిమా ఇది. ఏఆర్ సజీవ్ డైరెక్షన్‌లో సృజన్ యరబోలు, ఆదిత్య పిట్టీ, వివేక్ కృష్ణ, అనుప్ చంద్రశేఖరన్, సాధిక్ షేక్, నవీన్ సనివరపు నిర్మించిన ఈ చిత్రం జనవరి 23న థియేటర్స్‌లో రిలీజ్ కానుంది. తాజాగా ఈ సినిమాలోని 'సిన్నారి కోన' పాట లిరికల్ వీడియోను రిలీజ్ చేశారు మేకర్స్. ''సిన్నారి కోన ..సిన్నారి కోన సిన్నంగ నవ్వే జాన' అంటూ సాగే ఈ పాటకు భరద్వాజ్ గాలి లిరిక్స్ అందించగా, జయ కృష్ణ, అనన్య భట్, ఎం.జి. నరసింహలు పాడారు. బ్రహ్మానందం, బ్రహ్మాజీ, సురభి ప్రభావతి, గోపరాజు విజయ్, శివన్నారాయణ, బిందు చంద్రమౌళి, ధీరజ్ ఆత్రేయ, అన్షిలు ఇతర కీలక పాత్రల్లో నటించిన ఈ సినిమాకు జై క్రిష్ మ్యూజిక్ డైరెక్టర్. సహ–నిర్మాతలు: కిషోర్ జాలాది, బాల సౌమిత్రి.

అది నీవే అని తీర్పు..!

ప్రముఖ తమిళ హీరో విజయ్ హీరోగా నటించిన సినిమా 'జన నాయగన్'. పూజాహెగ్డే హీరోయిన్‌గా నటించిన ఈ చిత్రంలో మమితాబైజు, బాబీ డియోల్, గౌతమ్ వాసుదేవ్ మీనన్, ప్రకాష్ రాజ్ లు ఇతర ప్రధాన పాత్రల్లో నటించారు. హెచ్.వినోద్ దర్శకత్వంలో కేవీఎన్ ప్రొడక్షన్స్ నిర్మించిన ఈ చిత్రం సంక్రాంతి జనవరి 9న థియేటర్స్‌లో రిలీజ్ కానుంది. తెలుగులో 'జన నాయకుడు' టైటిల్‌తో రిలీజ్ అవుతుంది. తాజాగా ఈ సినిమా తెలుగు వెర్షన్ నుంచి 'ఒక పేరే అలరారు..' అనే పాట లిరికల్ వీడియోను మేకర్స్ రిలీజ్ చేశారు. 'ఒక పేరే అలరారు.. అరిచారో చేలరేగు..అది నీవే జన నాయక, మది కోరే పెనుమార్పు అది నీవే అని తీర్పు..జయహో రా..జనసేవక' అంటూ ఈ పాట సాగుతుంది. ఈ పాటకు శ్రీనివాస మౌళి సాహిత్యం అందించగా, విశాల్ మిశ్రా ఆలపించారు. ప్రియమణి, నరైన్ ఇతర లీడ్ రోల్స్‌లో నటించిన ఈ సినిమాకు అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్ డైరెక్టర్.

మహాశక్తి షూటింగ్ పూర్తి

● నయన తార

న్యూ ఇయర్ సెలబ్రేషన్స్‌కు ఒక రోజు ముందే కేక్ కట్ చేశారు నయనతార. ఎక్కడంటే..'మూకుతి అమ్మన్ 2' సినిమా సెట్స్‌లో. నయనతార ప్రధాన పాత్రలో నటించిన డివైన్ ఫిల్మ్ 'మూకుతి అమ్మన్ 2'. సుందర్. సి దర్శకత్వంలో ఐవీ ఎంటర్‌టైన్‌మెంట్‌సంస్థతో కలిసి ఇషారి కె.గణేష్ ఈ సినిమాను నిర్మించారు. కాగా, ఈ సినిమా షూటింగ్ పూర్తయింది. ఈ సందర్భంగా సెట్స్‌లో కేక్ కట్ చేసి, యూనిట్ సభ్యులు సెలబ్రేట్ చేసుకున్నారు. ఈ చిత్రంలో దునియా విజయ్, రేజీనా, యోగిబాబు, ఊర్వశీ, అభినయ ఇతర కీలక పాత్రల్లో నటించారు. ఈ సినిమా తెలుగులో 'మహాశక్తి' టైటిల్‌తో విడుదల కానుంది. ఇక నయనతార ప్రధాన పాత్రధారిగా నటించిన 'మూకుతి అమ్మన్' ('అమ్మోరు తల్లి' అనేది ఈ సినిమా తెలుగు టైటిల్) సినిమా 2020లో డైరెక్ట్‌గా ఓటీటీలో విడుదలై, వీక్షకుల మెప్పుపొందింది. ఈ సినిమాకు ఆర్‌జే బాలాజీ దర్శకత్వం వహించారు.

బీజీ బ్లాక్‌బస్టర్స్

● బండ్ల గణేష్

నటుడిగా కెరీర్‌ను మొదలుపెట్టిన బండ్ల గణేష్ ఆ తర్వాత 'పరమేశ్వర ఆర్ట్ ప్రొడక్షన్స్' అనే నిర్మాణ సంస్థను స్థాపించారు. ఈ సంస్థలో 'గబ్బర్‌సింగ్', 'బాద్ షా', 'ఇద్దరమ్మాయిలతో..', 'టెంపర్' వంటి సక్సెస్ ఫుల్ సినిమాలు నిర్మించారాయన. తాజాగా బండ్లగణేష్ బ్లాక్‌బస్టర్స్ (బీజీ బ్లాక్‌బస్టర్స్) అనే ఓ కొత్త ప్రొడక్షన్ హౌస్‌ను స్టార్ట్ చేశారు బండ్లగణేష్. ఈ కొత్త బ్యానర్‌లో ఆల్రెడీ ఓ సినిమా ఖరారైంది. త్వరలోనే అధికారిక ప్రకటన రానుంది.

బిజినెస్ రీల్

దీపా జ్యువెలర్స్ ఐపీవో బాట

సెబీకి ప్రాస్పెక్టస్ దాఖలు

న్యూఢిల్లీ: బంగారు ఆభరణాల తయారీ హైదరాబాద్ కంపెనీ దీపా జ్యువెలర్స్ పబ్లిక్ ఇష్యూ బాట పట్టింది. ఇందుకు అనుమతించమంటూ క్యాపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి ముసాయిదా ప్రాస్పెక్టస్ దాఖలు చేసింది. ఐపీవోలో భాగంగా రూ. 250 కోట్ల విలువైన ఈక్విటీని తాజాగా జారీ చేయనుంది. వీటికి జతగా మరో 1,18,48,340 షేర్లను కంపెనీ ప్రమోటర్లు ఆశిష్ అగర్వాల్, సీమా అగర్వాల్ విక్రయానికి ఉంచనున్నారు. ఈక్విటీ జారీ నిధుల్లో రూ. 215 కోట్లు దీర్ఘకాలిక వర్కింగ్ క్యాపిటల్, సాధారణ కార్పొరేట్ అవసరాలకు వెచ్చించనుంది. 2016లో ఏర్పాటైన కంపెనీ హాల్‌మార్క్‌డ్ గోల్డ్ జ్యువెలరీ బీటూబీ డిజైనర్, ప్రాసెసర్, సరఫరాదారుగా కార్యకలాపాలు నిర్వహిస్తోంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌సహా కర్ణాటక, తమిళనాడు, కేరళలో కార్యకలాపాలు విస్తరించింది.

సంగీతా 'స్క్రూ లూజ్ ఆఫర్'

మునుపెన్నడూ లేని, మళ్లీ రాని డీల్!

బెంగళూరు: ప్రముఖ మల్టీ బ్రాండ్ సంగీతా గ్యాడ్జెట్ 'స్క్రూ లూజ్ ఆఫర్'ను ప్రవేశపెట్టింది. ఈ స్క్రూ లూజ్ ఆఫర్ ద్వారా మొబైల్ ఫోన్ దొంగతనం, ప్రమాదవశాత్తూ జరిగే ఫిజికల్ నష్టం లేదా వాటర్ డ్యామేజ్ వంటి అన్ని పరిస్థితుల్లో సంపూర్ణ రక్షణ లభిస్తుంది. ఫోన్ పడిపోయినా, స్క్రీన్ పగిలినా, నీటిలో పడినా ఎలాంటి ప్రశ్నలు లేకుండా సేవలు అందించనున్నట్లు సంస్థ వెల్లడించింది. అంతేకాకుండా, కస్టమర్ల ఇళ్లలో ఉపయోగించే పాత గృహోపకరణాల కోసం 365 రోజుల పాటు అపరిమిత సర్వీస్ సదుపాయంను కూడా సంగీతా అందిస్తోంది.

డెలాయిట్ ఇండియా, గూగుల్ క్లౌడ్ జట్టు

భారత్‌లో ఏఐ ఆధారిత సైబర్‌సెక్యూరిటీ సొల్యూషన్స్ సేవలు

న్యూఢిల్లీ: భారత్‌లో ఏఐ ఆధారిత సైబర్‌సెక్యూరిటీ సొల్యూషన్స్‌ను అందించే దిశగా గూగుల్ క్లౌడ్‌తో తమ భాగస్వామ్యాన్ని విస్తరించినట్లు డెలాయిట్ ఇండియా వెల్లడించింది. వ్యాపార సంస్థలు, ప్రభుత్వ సంస్థలు అంతర్గతంగా భారీ స్థాయి సెక్యూరిటీ ఆపరేషన్స్ సెంటర్స్‌ను ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం లేకుండానే డిజిటల్ కార్యకలాపాలను సురక్షితంగా నిర్వహించుకునేందుకు కావాల్సిన సేవలు అందించేందుకు ఇది తోడ్పడుతుందని తెలిపింది.

కోడిగుడ్లు (హోల్‌సేల్-నెక్ / 100కు రూ.లలో)

31-12-2025

విశాఖ	660-00
చిత్తూరు	703-00
ఈస్ట్, వెస్ట్ గోదావరి	620-00
విజయవాడ	660-00
రిటైల్ ధర (డజను)	90.00
హైదరాబాద్	630-00
వరంగల్	632-00
రిటైల్ ధర	6.90

నిఫ్టీ 50

టాప్ 5 గెయినర్స్ (రూపాయల్లో)

Symbol	LTP	(%)Change
BAJAJ-AUTO	9,298.00	2.32
HINDALCO	883.3	2.12
SHRIRAMFIN	974.55	1.99
TATASTEEL	175.68	1.96
M&M	3,660.00	1.89

నిఫ్టీ 50

టాప్ 5 లూజర్స్ (రూపాయల్లో)

Symbol	LTP	(%)Change
ETERNAL	276.6	-2.21
EICHERMOT	7,132.50	-1.92
TATACONSUM	1,173.80	-1.79
MAXHEALTH	1,046.60	-1.64
INDIGO	5,008.00	-1.52

స్టాక్ మార్కెట్ డేటా

	టర్నోవర్ (రూ. కోట్లలో)
బీఎస్ఈ	6,827
ఎన్ఎస్ఈ	1,41,795
ఎన్ఎస్ఈ(డెరివేటివ్స్)	3,73,332
ఎఫ్ఐఐ	+ 1,357
డీఐఐ	- 588

ముడిచమురు... (బ్యారెల్)

	రాత్రి 11.30కు	క్రితం ముగింపు
నైమెక్స్ లైట్ స్వీట్	58.06	$ 58.08
బ్రెంట్	61.39	$ 61.49

బ్యాంకుల ఆరోగ్యం ఎంతో మెరుగు

- దశాబ్దాల కనిష్టానికి ఎన్‌పీఏలు
- బ్యాలన్స్ షీటులు పటిష్టం
- రుణాలు, డిపాజిట్లలో వృద్ధి
- ఆర్‌బీఐ నివేదిక వెల్లడి



ముంబై: బ్యాంకుల పనితీరు గత ఆర్థిక సంవత్సరంలో (2024–25) ఎంతో మెరుగుపడినట్టు ఆర్‌బీఐ నివేదిక ఒకటి వెల్లడించింది. ముఖ్యంగా వసూలు కాని నిరర్థక ఆస్తులు (రుణాలు) 2025 మార్చి చివరికి దశాబ్దాల కనిష్ట స్థాయి అయిన 2.2 శాతానికి తగ్గుముఖం పట్టినట్టు తెలిపింది. బలమైన బ్యాలన్స్ షీటు, స్థిరమైన లాభదాయకత, మెరుగుపడిన ఆస్తుల నాణ్యతతో బ్యాంకింగ్ రంగం 2024–25లో బలంగా నిలిచినట్టు పేర్కొంది. రుణాలు, డిపాజిట్లు డబుల్ డిజిట్ స్థాయిలో పెరిగాయని, మూలధన, మిగులు నిల్వలు నియంత్రణ పరిమితులకు ఎగువనే ఉన్నట్టు వెల్లడించింది. దీనికి వివేకవంతమైన నియంత్రణలు కలసి స్థిరమైన రుణ వితరణకు అనుకూల పరిస్థితులు నెలకొన్నట్టు తెలిపింది. అన్ని వాణిజ్య బ్యాంకుల లాభం గత ఆర్థిక సంవత్సరంలో 14.8 శాతం పుంజుకుని రూ.4.01 లక్షల కోట్లకు చేరుకుంది. 2023–24లో లాభం ఏకంగా 32.8 శాతం వృద్ధి చెంది రూ.3.5 లక్షల కోట్లకు చేరడాన్ని ఈ నివేదిక గుర్తు చేసింది. 2023–24తో పోల్చితే గత ఆర్థిక సంవత్సరంలో లాభాల వృద్ధి జోరు తగ్గనప్పటికీ, మెరుగైన పనితీరు నమోదైనట్టు తెలిపింది. ఆస్తులపై రాబడి (ఆర్‌వోఏ) 1.4 శాతంగా, మూలధనంపై రాబడి (ఆర్‌వో) 13.5 శాతంగా ఉన్నట్టు పేర్కొంది. పట్టణ సహకార బ్యాంకుల్లోనూ గత ఆర్థిక సంవత్సరంలో రికార్డు స్థాయి వృద్ధి నమోదైనట్టు తెలిపింది. వాటి ఆస్తుల నాణ్యత వరుసగా నాలుగో ఏడాదీ మెరుగుపడినట్టు వెల్లడించింది. బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలు రుణాల్లో డబుల్ డిజిట్ వృద్ధిని నమోదు చేశాయని, నిధుల నిల్వలు సమృద్ధిగా ఉన్నట్టు ఈ నివేదిక తెలిపింది. ఆస్తుల నాణ్యత సైతం మెరుగుపడినట్టు పేర్కొంది.

తగ్గిన మోసాలు..

2024–25లో బ్యాంకులు నివేదించిన సమాచారం ఆధారంగా మొత్తం మీద ఆర్థిక మోసాలు తగ్గినట్టు ఈ నివేదిక వెల్లడించింది. కార్డులు/ఇంటర్నెట్ మోసాలు మొత్తం మోసాల్లో 66.8 శాతంగా ఉన్నాయి. ఇక గత ఆర్థిక సంవత్సరం మొత్తం మోసాల కేసుల్లో 59.3 శాతం ప్రైవేటు రంగ బ్యాంకుల్లోనే నమోదయ్యాయి. మోసాల విలువ పరంగా చూస్తే 70.7 శాతం ప్రభుత్వరంగ బ్యాంకుల్లో నమోదైనట్టు ఈ నివేదిక వెల్లడించింది.

తప్పుడు మార్గాల్లో ఉత్పత్తులు విక్రయించొద్దు..

కస్టమర్లను తప్పుదోవ పట్టించి ఆర్థిక ఉత్పత్తులను విక్రయించడాన్ని నిరోధించేందుకు ఆర్‌బీఐ పూర్తి స్థాయి నిబంధనలను విడుదల చేయనున్నట్టు ఈ నివేదిక తెలిపింది. తన నియంత్రణలోని ఆర్థిక సంస్థలు (బ్యాంక్‌లు, ఎన్‌బీఎఫ్‌సీలు) ఆర్థిక ఉత్పత్తులు, సేవలను ఏదో రకంగా విక్రయించే చర్యలు అటు కస్టమర్లకు, ఇటు ఆర్థిక రంగానికి చేటు చేస్తాయని అభిప్రాయం వ్యక్తం చేసింది. రుణ వసూలు ఏజెంట్లకు సంబంధించిన మార్గదర్శకాలను సమీక్షించి, ఈ దిశగా సామరస్యపూర్వక నిబంధలు విడుదల చేయనున్నట్టు తెలిపింది. డిజిటల్, సైబర్ మోసాల నిరోధానికి చర్యలు తీసుకుంటున్నట్టు పేర్కొంది. బ్యాంక్‌లు, ఎన్‌బీఎఫ్‌సీలు బలమైన అంతర్గత నియంత్రణలను ఏర్పాటు చేసుకోవాలని, అన్ని స్థాయిల్లో ఫిర్యాదుల పరిష్కార అధికారులు ఉండేలా చూసుకోవాలని సూచించింది. ఆర్థిక ఆవిష్కరణలు, ప్రజా విశ్వాసం పెరుగుదల మధ్య సమతుల్యం, సుస్థిర అభివృద్ధి అన్నవి ఆర్‌బీఐ విధానాల్లో ఇక ముందూ ప్రముఖంగా కొనసాగుతాయని పేర్కొంది.

జీమెయిల్ ఐడీని మార్చుకోవచ్చు

దశలవారీగా కొత్త ఫీచర్ అందిస్తున్న గూగుల్

న్యూఢిల్లీ: ప్రస్తుతం ఉపయోగిస్తున్న జీమెయిల్ అకౌంట్‌లోని డేటాను కోల్పోకుండానే, ప్రైమరీ ఖాతాకి కొత్త ఐడీని క్రియేట్ చేసుకునే వీలు కలిస్తూ టెక్ దిగ్గజం గూగుల్ కొత్త ఫీచర్‌ని ప్రవేశపెట్టింది. దీన్ని దశలవారీగా అందుబాటులోకి తెస్తోంది. ఈ ఫీచరు కారణంగా యూజరు కొత్త జీమెయిల్ ఐడీకి మారినా, పాత ఖాతాలో సేవ్ చేసుకున్న ఫొటోలు, మెసేజీలు, ఈమెయిల్స్ లాంటి డేటాపై ఎలాంటి ప్రతికూల ప్రభావం ఉండదని అధికారిక సపోర్ట్ పేజీలో పేర్కొంది. యూజర్లు తమ పాత లేదా కొత్త ఈమెయిల్ అడ్రెస్‌తో జీమెయిల్, మ్యాప్స్, యూట్యూబ్, డ్రైవ్‌లాంటి గూగుల్ సర్వీసులకు సైన్ ఇన్ చేయొచ్చని వివరించింది. ఇలా ఒకసారి కొత్త జీమెయిల్ ఐడీని క్రియేట్ చేసుకున్నాక మళ్లీ 12 నెలల వరకు మరో కొత్త ఐడీని క్రియేట్ చేసుకోవడానికి ఉండదు. పాత అడ్రెస్‌ని ఎప్పుడైనా ఉపయోగించుకోవచ్చు. పర్సనల్ ఇన్ఫర్మేషన్ కేటగిరీ కింద గూగుల్ అకౌంట్ సెటింగ్స్‌లోని ఈమెయిల్ సెక్షన్‌లో ఈ ఫీచరు లభ్యతను యూజర్లు చెక్ చేసుకోవచ్చు. డేటా భద్రతకు గ్యారంటీ ఉన్నప్పటికీ, కొన్ని యాప్ సెట్టింగ్‌లు మారిపోయే అవకాశం ఉన్నందున మార్పులు, చేర్పులను చేపట్టడానికి ముందు యూజర్లు తమ సమాచారాన్ని బ్యాకప్ తీసుకోవాలంటూ గూగుల్ సూచించింది.

ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ నుంచి 'గజ' క్రెడిట్ కార్డు

ముంబై: సంపన్న కస్టమర్ల కోసం ప్రైవేట్ రంగ ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ తాజాగా గజ పేరిట ప్రీమియం మెటల్ కార్డును ప్రవేశపెట్టింది. ప్రైవేట్ బ్యాంకింగ్ కస్టమర్ల కోసం ఉద్దేశించిన ఈ కార్డుపై జాయినింగ్, వార్షిక ఫీజు రూ. 12,500గా (జీఎస్‌టీ అదనం) ఉంటుంది. 12,500 ఇన్విటేషన్ రివార్డు పాయింట్లతో ఇది లభిస్తుంది. 1 రివార్డు పాయింటు రూ. 1కి సమానంగా ఉంటుంది. వీటిని ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ యాప్ ద్వారా ట్రావెల్ బుకింగ్స్‌పై వీటిని రిడీమ్ చేసుకోవచ్చు. వార్షికంగా రూ. 10 లక్షలు ఖర్చు చేస్తే వార్షిక ఫీజు నుంచి మినహాయింపు ఉంటుంది. జీరో ఫారెక్స్ మార్కప్, గ్లోబల్ ఏటీఎంలలో వడ్డీరహితంగా నగదు లభ్యత, రూ. 50,000 వరకు విలువ చేసే ట్రిప్ క్యాన్సిలేషన్ కవరేజీ మొదలైన ప్రత్యేకతలు ఇందులో ఉంటాయి. ప్రీమియం మెటల్ క్రెడిట్ కార్డుల త్రయం 'అశ్వ–మయూర–గజ'లో భాగంగా ఇది ఉంటుందని బ్యాంకు పేర్కొంది.

న్యూజిలాండ్ ఎఫ్‌టీఏతో ఎగుమతులకు దన్ను

- వ్యవసాయ రంగంలో పెట్టుబడులకు ఊతం
- పరిశ్రమవర్గాల అంచనా

న్యూఢిల్లీ: భారత్, న్యూజిలాండ్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంతో ఎగుమతుల మార్కెట్లపరంగా వైవిధ్యం పెరుగుతుందని పరిశ్రమ వర్గాలు అంచనా వేస్తున్నాయి. అలాగే వ్యవసాయం తదితర రంగాల్లో పెట్టుబడులు పెరిగేందుకు కూడా ఇది ఉపయోగపడుతుందని పేర్కొన్నాయి. ఎఫ్‌టీఏపై డిసెంబర్ 22న చర్చలు ముగియగా, వచ్చే ఏడాదిలో ఒప్పందంపై సంతకాలు జరిగే అవకాశం ఉంది. దీని ప్రకారం భారత్‌లోకి న్యూజిలాండ్ నుంచి వచ్చే 15 ఏళ్లలో 20 బిలియన్ డాలర్ల పెట్టుబడులు రానుండగా, ఇరు దేశాల ద్వైపాక్షిక వాణిజ్యం వచ్చే అయిదేళ్లలో 5 బిలియన్ డాలర్లకు పెరగనుంది. ఈ ఒప్పందంతో రెడీమేడ్ దుస్తులు, ఫ్యాషన్ దుస్తులు మొదలైన వాటి ఎగుమతులు పెరిగేందుకు మరింతగా ఊతం లభిస్తుందని అపారెల్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్ సెక్రటరీ జనరల్ మిథిలేశ్వర్ ఠాకూర్ తెలిపారు. భారత్ నుంచి అన్ని ఎగుమతులపై టారిఫ్‌లను తొలగించడం వల్ల న్యూజిలాండ్ మార్కెట్లో మిగతా ఉత్పత్తులతో దీటుగా మన ఉత్పత్తులు పోటీపడేందుకు వీలవుతుందని ఎగుమతి సంస్థల సమాఖ్య ఎఫ్ఐఈవో ప్రెసిడెంట్ ఎస్‌సీ రాల్హన్ తెలిపారు. ఇక వ్యవసాయం, డెయిరీ, మౌలిక సదుపాయాల రంగాల్లో న్యూజిలాండ్ 20 బిలియన్ డాలర్లు ఇన్వెస్ట్ చేయనుండటం దేశీయంగా సాగు రంగం ఉత్పాదకత పెరగడానికి తోడ్పడుతుందని అంతర్జాతీయ వాణిజ్య నిపుణులు, హై–టెక్ గేర్స్ చైర్మన్ దీప్ కపూరియా చెప్పారు. ఇరు దేశాల మధ్య ఆర్థిక బంధాలు పూర్తి స్థాయిలో బలోపేతం కావడానికి ఎఫ్‌టీఏ దోహదపడుతుందని జీటీఆర్ఐ పేర్కొంది.

ఈ-టైలర్స్, ఆన్‌లైన్ వనరుల నుంచి డేటా సేకరణ

కొత్త రిటైల్ ద్రవ్యోల్బణ గణాంకాల సిరీస్‌పై కేంద్రం కసరత్తు

న్యూఢిల్లీ: కొత్త రిటైల్ ద్రవ్యోల్బణ గణాంకాల సిరీస్ విశ్వసనీయంగా, కచ్చితత్వంతో ఉండేలా చూసేందుకు కేంద్రం తగు చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా ఈ–కామర్స్ ప్లాట్‌ఫామ్‌లతో పాటు ఆన్‌లైన్ వనరుల నుంచి కూడా ధరల డేటాను సేకరించే అంశాన్ని పరిశీలిస్తోంది. ప్రస్తుత సిరీస్ కింద భౌతిక ఔట్‌లెట్స్ నుంచి ఏ విధంగానైతే డేటాను సేకరిస్తున్నారో అదే విధంగా కొత్త సిరీస్‌లో 25 లక్షల మంది పైగా జనాభా ఉండే 12 నగరాలను ఎంపిక చేసి, ఆయా ప్రాంతాల్లో ఈ–కామర్స్ ధరల తీరు తెన్నుల డేటాను సేకరించనున్నట్లు కేంద్ర గణాంకాలు, పథకాల అమలు శాఖ (ఎంవోఎస్‌పీఐ) తెలిపింది. రైలు చార్జీలు, ఇంధన ధరలు, పోస్టల్ టారిఫ్‌ల సమాచారం కోసం ఆయా శాఖలతో కలిసి పని చేయనున్నట్లు పేర్కొంది.

చెక్కుల తక్షణ క్లియరెన్స్ రెండో దశ వాయిదా

ముంబై: చెక్కుల చెల్లింపులను వేగవంతం చేసే రెండో దశ అమలును ఆర్‌బీఐ వాయిదా వేసింది. చెక్కుల తక్షణ క్లియరెన్స్‌కు వీలుగా బ్యాంక్‌లు తమ కార్యకలాపాలను మరింత క్రమబద్ధీకరించుకునేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు ఆర్‌బీఐ ప్రకటించింది. తదుపరి నోటీస్ జారీ చేసే వరకు ఇది కొనసాగుతుందని పేర్కొంది. వాస్తవానికి అయితే జనవరి 3 నుంచి రెండో దశను బ్యాంక్‌లు అమలు చేయాల్సి ఉంది. వేగంగా చెక్కుల చెల్లింపులకు (క్లియరెన్స్) సంబంధించి మొదటి దశ అక్టోబర్ 4 నుంచి అమల్లో రావడం గమనార్హం. అయితే మొదటి దశ అమలులో కొన్ని సమస్యలు ఎదురుకావడంతో రెండో దశను వాయిదా వేసినట్టు తెలుస్తోంది. మొదటి దశకు ముందు చెక్కుల చెల్లింపులు పూర్తయ్యేందుకు రెండు రోజుల వరకు సమయం పట్టేది. ఇప్పుడు మొదటి దశలో భాగంగా గంటల్లోనే చెల్లింపులు పూర్తవుతున్నాయి. మొదటి దశలో భాగంగా చెక్కుల సమర్పణ సమయాన్ని ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటలకు ఆర్‌బీఐ తాజాగా సవరించింది. ఇప్పటి వరకు ఇది ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఉంది. చెక్కుల ధ్రువీకరణ సమయాన్ని సైతం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 7 గంటలకు సవరించింది.

చిన్న సంస్థల రుణాలు రూ. 46 లక్షల కోట్లు

క్రిఫ్ హై మార్క్–సిడ్బి నివేదిక

న్యూఢిల్లీ: చిన్న వ్యాపార సంస్థలకు రుణాలు రెండేళ్లలో 16 శాతం వృద్ధితో రూ. 46 లక్షల కోట్లకు చేరాయి. సెప్టెంబర్ 30 నాటికి క్రియాశీలక రుణ ఖాతాలు 11.8 సాతం పెరిగి 7.3 కోట్లకు చేరాయి. క్రిఫ్ హై మార్క్–సిడ్బి నివేదికలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. చిన్న, మధ్య తరహా సంస్థలకు (ఎంఎస్ఎంఈ) ప్రభుత్వ విధానాలు, పలు రుణ పథకాలు దన్నుగా ఉంటున్నాయని రిపోర్ట్ పేర్కొంది. దీని ప్రకారం వివిధ విభాగాలవ్యాప్తంగా రుణాల పోర్ట్‌ఫోలియో నాణ్యత మెరుగుపడింది. 91 నుంచి 180 రోజుల వరకు బాకీపడిన రుణాల పరిమాణం సెప్టెంబర్ 2023లో 1.7 శాతంగా ఉండగా తాజా సెప్టెంబర్‌లో 1.4 శాతానికి నెమ్మదించింది. రుణగ్రహీతల్లో తక్కువ రిస్కు, అతి తక్కువ రిస్కులున్న వారి సంఖ్య గత రెండేళ్లలో క్రమంగా పెరిగింది. మెరుగైన అండర్‌రైటింగ్ విధానాలు, డిజిటల్ డేటా విస్తృత వినియోగంలాంటి అంశాలు ఇందుకు దోహదపడ్డాయి. సోల్ ప్రొప్రైటర్ల వాటా మొత్తం రుణాల్లో 80 శాతంగా, రుణగ్రహీతల్లో 90 శాతంగా ఉంది. ప్రాపర్టీపై రుణాల దన్నుతో ఈ సెగ్మెంట్ వార్షికంగా 20 శాతం మేర పెరిగింది. 2025 సెప్టెంబర్ నాటికి రుణాల్లో దాదాపు 57 శాతం వాటా నిర్వహణ మూలధనానికి తీసుకున్న రుణాలది ఉంది. సోల్ ప్రొప్రైటర్ల విషయం తీసుకుంటే ప్రాపర్టీపై రుణాలు తీసుకున్న వారు అత్యధికంగా ఉండగా, తర్వాత స్థానాల్లో బిజినెస్ లోన్స్, వాణిజ్య వాహన రుణాలు తీసుకున్న వారు ఉన్నారు. అన్‌సెక్యూర్డ్ రుణాలు 31 శాతం పెరిగాయి.

ట్రాక్టర్ల అమ్మకాలు మరింత పెరుగుతాయ్..!

- 2025–26లో అమ్మకాల వృద్ధి 15–17%
- ప్రధాన చోదకంగా జీఎస్‌టీ ధరల తగ్గింపు
- ఇక్రా రేటింగ్ అంచనాలు

ముంబై: ప్రస్తుత సంవత్సరం(2025–26)లో ట్రాక్టర్ల హోల్‌సేల్ అమ్మకాల అంచనాలను 15–17% శాతానికి పెంచుతున్నట్లు ఇక్రా రేటింగ్ సంస్థ తెలిపింది. ఇంతకు ముందు 8–10% వృద్ధిని అంచనా వేసింది. జీఎస్‌టీ సంస్కరణలతో రైతులకు ట్రాక్టర్ల ధరలు మరింత అందుబాటులోకి రావడం, గ్రామీణ డిమాండ్ మెరుగుపడటం వంటి అంశాలు ఇందుకు ఉపకరించొచ్చని రేటింగ్ సంస్థ తెలిపింది. గత కొన్ని నెలలుగా ట్రాక్టర్ల అమ్మకాలు విపరీతంగా పెరిగిన నేపథ్యంలో అంచనాలను సవరించడానికి ప్రధాన కారణమని పేర్కొంది. వార్షిక ప్రతిపాదికన ఈ నవంబర్‌లో ట్రాక్టర్ల టోకు విక్రయాలు 30.1%, ఏప్రిల్–నవంబర్‌లో 19.2% వృద్ధి నమోదైనట్లు వివరించింది. ఇక్రా అవుట్‌లుక్‌లో మరిన్ని అంశాలు.....

- ప్రభుత్వ విధానాల మద్దతు, అనుకూల వ్యవసాయ పరిస్థితులు, నియంత్రణ(రెగ్యులేటరీ) మార్పుల ప్రభావంతో ట్రాక్టర్ రంగం పుంజుకుని, వృద్ధి పథంలోకి ప్రయాణించింది. రుతుపవనాలు సానుకూలంగా ఉండటం, అధిక సాగు విస్తీర్ణం, ఆకర్షణీయ పంట దిగుబడులతో రైతుల ఆదాయం మెరుగుపడడంతో గ్రామీణ డిమాండ్ ఊపందుకుంది.
- ముఖ్యంగా ట్రాక్టర్లపై జీఎస్టీని 5 శాతానికి తగ్గించడంతో రైతులకు కొనుగోలు సామర్థ్యం పెరిగింది. హార్స్‌పవర్, విడిభాగాలను పరిగణలోకి తీసుకుంటే ఒక్కో ట్రాక్టర్‌పై రూ.40 వేల నుంచి రూ.1 లక్ష వరకు ఆదా అయ్యింది. దీంతో రైతుల కొత్త ట్రాక్టర్లు కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు.
- వచ్చే ఏడాది(2026) ఏప్రిల్ 1 నుంచి కఠిన ఉద్గార నిబంధనలు అమల్లోకి రానున్నాయి. ఈ కొత్త నిబంధనలు అమల్లోకి రాకముందే.., రైతులు, డీలర్లు ప్రస్తుతం అమల్లో ఉన్న ఉద్గార ప్రమాణాలు కలిగిన ట్రాక్టర్లను ముందస్తు కొనుగోలు చేసే అవకాశం ఉంది.

సంస్థాగత సంస్కరణలకు ప్రాముఖ్యం

- ద్రవ్య స్థిరీకరణకు ప్రాధాన్యం
- బడ్జెట్‌లో వీటిపై దృష్టి పెట్టాలి
- సీఐఐ సూచనలు

న్యూఢిల్లీ: రానున్న బడ్జెట్‌లో కేంద్ర సర్కారు సంస్థాగత సంస్కరణలు, ద్రవ్య స్థిరీకరణపై దృష్టి సారించాలని భారతీయ పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) కోరింది. ''భారత్ అధిక వృద్ధి, తక్కువ ద్రవ్యోల్బణం, మెరుగైన ఆర్థిక సూచికలతో అరుదైన కలయికను సాధించింది. వచ్చే కేంద్ర బడ్జెట్లో క్రమశిక్షణతో కూడిన ద్రవ్య నిర్వహణ, లోతైన సంస్థాగత సంస్కరణల ద్వారా ఈ ధోరణిని కొనసాగించే చర్యలు చేపట్టాలి. పన్నుల ఎగవేతను గుర్తించేందుకు అత్యాధునిక టెక్నాలజీ టూల్స్‌ను వినియోగించుకోవాలి. దేశ అభివృద్ధి అవసరాలకు నిధులు సమకూర్చుకునేందుకు జీడీపీలో పన్నుల నిష్పత్తిని ప్రస్తుతమున్న 17.5 శాతం నుంచి పెంచుకోవాలి'' సీఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీ సూచించారు. అధిక విలువ లావాదేవీలతో పన్ను రిటర్నులను అనుసంధానం చేయాలని, అత్యాధునిక అనలైటిక్స్ సాయంతో పన్ను ఎగవేతలను ఎప్పటికప్పుడు గుర్తించాలని సీఐఐ పేర్కొంది. 3–5 ఏళ్ల కాలానికి ఆదాయం, వ్యయాలు, రుణాలకు సంబంధించి కార్యాచరణ రూపొందించుకోవాలని కోరింది. కేంద్రం, రాష్ట్రాల స్థాయిలో ప్రభుత్వ మూలధన వ్యయాల నాణ్యతను పరిశీలించేందుకు వీలుగా ద్రవ్య పనితీరు సూచికను ఏర్పాటు చేయాలని సూచించింది. ప్రాధాన్యం కాని రంగాల్లో ప్రభుత్వ సంస్థల ప్రైవేటీకరణకు సంబంధించి మూడేళ్ల పైప్‌లైన్‌ను ప్రకటించాలని పేర్కొంది. ఈ లోపు ప్రభుత్వరంగ సంస్థల్లో వాటాలను క్రమంగా 51 శాతానికి తగ్గించుకోవాలని సూచించింది. అంతిమంగా ప్రభుత్వ వాటా 26–33 శాతానికి పరిమితం కావాలని పేర్కొంది. విద్య, ఆరోగ్యం, నైపుణ్యాలు, వాతావరణ మార్పులకు బడ్జెట్‌లో ప్రాధాన్యం ఇవ్వాలని కోరింది.



నగరాల్లో తగ్గిన ఇళ్ల రిజిస్ట్రేషన్లు

- ఈ ఏడాది 5.45 లక్షల యూనిట్లే
- స్క్వేర్ యార్డ్స్ నివేదిక వెల్లడి



న్యూఢిల్లీ: హైదరాబాద్ సహా దేశవ్యాప్తంగా తొమ్మిది నగరాల్లో ఇళ్ల రిజిస్ట్రేషన్లలో జోరు తగ్గింది. ఈ ఏడాదిలో డిసెంబర్ 25 నాటికి 5.45 లక్షల యూనిట్ల రిజిస్ట్రేషన్లు నమోదైనట్టు రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ 'స్క్వేర్‌యార్డ్స్' తెలిపింది. క్రితం ఏడాది 5.77 లక్షల యూనిట్ల రిజిస్ట్రేషన్లతో పోల్చి చూస్తే 5 శాతం తగ్గినట్టు వెల్లడించింది. కానీ, ప్రాపర్టీ రిజిస్ట్రేషన్ల విలువ 11 శాతం పెరిగి 4.46 లక్షల కోట్లకు చేరినట్టు పేర్కొంది. 2024లో టాప్–9 నగరాల్లో ప్రాపర్టీ రిజిస్ట్రేషన్ల విలువ 4.03 లక్షల కోట్లుగానే ఉంది. ఈ మేరకు ఒక నివేదికను స్క్వేర్‌యార్డ్స్ విడుదల చేసింది. హైదరాబాద్, పుణె, థానే, ముంబై, నవీ ముంబై, బెంగళూరు, నోయిడా, గ్రేటర్ నోయిడా, ఘజియాబాద్‌లో ప్రాపర్టీ రిజిస్ట్రేషన్ల గణాంకాల ఆధారంగా వివరాలను వెల్లడించింది. మొదటిసారి రిజిస్ట్రేషన్‌తోపాటు, సెకండరీ సేల్ (అప్పటికే వినియోగించిన ఇళ్ల విక్రయించడం) గణాంకాలు కూడా ఇందులో కలిసే ఉన్నాయి.

లగ్జరీ, ప్రీమియం ఇళ్ల హవా..

''ఖర్చు పెట్టేందుకు వీలుగా అధిక ఆదాయం కలిగిన ధనవంతుల సంఖ్య వేగంగా పెరుగుతోంది. దీంతో 2025 ప్రాపర్టీ రిజిస్ట్రేషన్లలో ప్రీమియం, లగ్జరీ ఇళ్లు ఎక్కువగా ఉన్నాయి''అని స్క్వేర్‌యార్డ్స్ వ్యవస్థాపకుడు, సీఈవో తనుజ్ షోరి పేర్కొన్నారు. గత మూడు నుంచి ఐదేళ్ల కాలంలో పలు మార్కెట్లలో ఇళ్ల ధరలు స్థిరంగా పెరుగుతూ రావడంతో కొనుగోలు శక్తిని ప్రభావితం చేస్తోందన్నారు.

''డిమాండ్ బలంగా ఉంది. 2026లో లగ్జరీ విభాగంలో వృద్ధి అన్నది మోస్తరు స్థాయికి పరిమితం కావొచ్చు. మార్కెట్ నిదానించడం కాకుండా స్థిరీకరణకు గురి కావొచ్చు''అని పేర్కొన్నారు. అయితే 2026లోనూ ఇళ్ల మార్కెట్లో స్థిరమైన పురోగతి నెలకొంటుందని, మధ్యాదాయ మార్కెట్లో డిమాండ్ క్రమంగా సర్దుబాటుకు గురి కావొచ్చని స్క్వేర్‌యార్డ్స్ నివేదిక తెలిపింది.

త్రిబెకా డెవలపర్స్ గ్రూప్ సీఈవో రజత్ ఖండేల్‌వాల్ ఈ నివేదికపై స్పందిస్తూ.. కొత్తగా ప్రారంభమైన ప్రాజెక్టుల పట్ల కొనుగోలుదారులు ఆసక్తి చూపిస్తున్నట్టు చెప్పారు. ప్రీమియం, పెద్ద ఇళ్లకు డిమాండ్ నిలకడగా ఉన్నట్టు ఆల్ఫా కార్ప్ డెవలప్‌మెంట్ లిమిటెడ్ సీఎఫ్‌వో సంతోష్ అగర్వాల్ వెల్లడించారు.

నంబర్‌వన్ ర్యాంక్‌లోనే దీప్తి శర్మ

అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) తాజా మహిళల టి20 బౌలర్ల ర్యాంకింగ్స్‌లో తన అగ్రస్థానాన్ని నిలబెట్టుకుంది. శ్రీలంకతో స్వదేశంలో జరుగుతున్న టి20 సిరీస్‌లో సమష్టిగా చెలరేగడంతో భారత ప్లేయర్ల ర్యాంకింగ్‌లు మెరుగయ్యాయి. 738 రేటింగ్ పాయింట్లతో దీప్తి నంబర్‌వన్‌గా కొనసాగుతుండగా, భారత పేసర్ రేణుకా సింగ్ ఏకంగా ఎనిమిది స్థానాలు మెరుగుపర్చుకుంది. 705 పాయింట్లతో రేణుక...ఎంలాబా (దక్షిణాఫ్రికా)తో కలిసి సంయుక్తంగా ఆరో స్థానంలో నిలిచింది. టి20 ఆల్‌రౌండర్ల ర్యాంకింగ్స్‌లో వెస్టిండీస్ క్రీడాకారిణి హేలీ మాథ్యూస్ (505 ర్యాంకింగ్ పాయింట్లు) తన టాప్ ర్యాంక్‌ను నిలబెట్టుకుంది. బ్యాటర్ల ర్యాంకింగ్స్‌లో షఫాలీ వర్మ నాలుగు స్థానాలు మెరుగుపర్చుకుంది. ఇప్పటి వరకు పదో స్థానంలో ఉన్న ఆమె 736 రేటింగ్ పాయింట్లతో ఆరో స్థానానికి చేరుకుంది. ఒక స్థానం కోల్పోయిన జెమీమా రోడ్రిగ్స్ పదో ర్యాంక్‌కు పరిమితం అయింది.

గుగులోత్ సౌమ్య 'హ్యాట్రిక్'

ఈస్ట్ బెంగాల్ రికార్డు విజయం

- 9–0 గోల్స్ తేడాతో సెసా అకాడమీపై గెలుపు
- భారత మహిళల ఫుట్‌బాల్ లీగ్

కోల్‌కతా: భారత మహిళల ఫుట్‌బాల్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్న తెలంగాణ ప్లేయర్ గుగులోత్ సౌమ్య... భారత మహిళల లీగ్ (ఐడబ్ల్యూఎల్)లో 'హ్యాట్రిక్'తో విజృంభించింది. లీగ్‌లో ఈస్ట్ బెంగాల్ జట్టు తరఫున ఆడుతున్న గుగులోత్ సౌమ్య... మ్యాచ్ ఆరంభం నుంచి చివరి వరకు తన ఆటతీరుతో కట్టిపడేసింది. సౌమ్యతో పాటు ఫాజిలా కూడా హ్యాట్రిక్ గోల్స్ కొట్టడంతో... భారత మహిళల లీగ్‌లో ఈస్ట్ బెంగాల్ జట్టు రికార్డు విజయం ఖాతాలో వేసుకుంది. లీగ్‌లో భాగంగా మంగళవారం జరిగిన నాలుగో రౌండ్ మ్యాచ్‌లో ఈస్ట్ బెంగాల్ జట్టు 9–0 గోల్స్ తేడాతో... సెసా ఫుట్‌బాల్ అకాడమీపై విజయం సాధించింది. సౌమ్య (6వ, 54వ, 86వ నిమిషాల్లో) మూడు గోల్స్‌తో దుమ్ము రేపగా... ఫాజిలా ఇక్వాపుట్ (9వ, 22వ, 25వ, 72వ నిమిషాల్లో) నాలుగు గోల్స్‌తో సత్తా చాటింది. సులాజన రౌల్ (18వ నిమిషంలో), రెస్టీ నాన్‌జిరి (40వ నిమిషంలో) చెరో గోల్ చేశారు. డిఫెండింగ్ చాంపియన్ ఈస్ట్ బెంగాల్ జట్టు తమ స్థాయిని ప్రదర్శిస్తూ ప్రత్యర్థికి ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా చెలరేగింది. ఆడిన మూడు మ్యాచ్‌ల్లోనూ విజయాలు సాధించిన ఈస్ట్ బెంగాల్ ఫుట్‌బాల్ క్లబ్ 9 పాయింట్లతో... పట్టిక రెండో స్థానంలో ఉంది. నీతా ఫుట్‌బాల్ అకాడమీ 4 మ్యాచ్‌లాడి మూడు విజయాలు ఒక 'డ్రా'తో 10 పాయింట్లతో 'టాప్'లో ఉంది. తదుపరి మ్యాచ్‌లో శుక్రవారం నీతా ఫుట్‌బాల్ అకాడమీతో ఈస్ట్ బెంగాల్ జట్టు అమీతుమీ తేల్చుకోనుంది.

మ్యాచ్ ఆరంభమైన ఆరో నిమిషంలోనే సుష్మిత చక్కటి అవకాశాన్ని కల్పించుకొని ప్రత్యర్థి పోస్ట్‌పై దాడి చేయగా... ప్రత్యర్థి గోల్‌కీపర్ దాన్ని అడ్డుకుంది. అయితే బాక్స్ సమీపంలో బంతిని అందుకున్న తెలంగాణ స్ట్రయికర్ సౌమ్య... గోల్‌కీపర్‌ను బోల్తా కొట్టిస్తూ చక్కటి గోల్‌తో ఈస్ట్ బెంగాల్ ఖాతా తెరిచింది. మరో మూడు నిమిషాల తర్వాత సుష్మిత డీప్ నుంచి ఇచ్చిన పాస్‌ను చక్కగా అందుకున్న షాజిలా మరో గోల్‌తో జట్టు స్కోరును రెట్టింపు చేసింది. ఇక అక్కడి నుంచి ఈస్ట్ బెంగాల్ పదేపదే దాడులతో రెచ్చిపోగా... వాటిని అడ్డుకోవడంలో సెసా జట్టు విఫలమైంది. ఈ క్రమంలో మూడు నిమిషాల వ్యవధిలో మరో రెండు గోల్స్ కొట్టిన ఫాజిలా 'హ్యాట్రిక్ పూర్తి చేసుకోగా... సులాజన రౌల్, రెస్టీ చెరో గోల్ సాధించారు. దీంతో హాఫ్ టైమ్ ముగిసే సరికి ఈస్ట్ బెంగాల్ జట్టు 6–0తో స్పష్టమైన ఆధిక్యం సాధించింది. ద్వితీయార్ధంలో సౌమ్య చెలరేగి మరో రెండు గోల్స్ బాదగా... ఫాజిలా మరో గోల్ చేసింది. దీంతో ఈస్ట్‌బెంగాల్ జట్టు భారీ విజయం ఖాతాలో వేసుకుంది. ఈ క్రమంలో ఈస్ట్‌బెంగాల్ జట్టు తరఫున ఆల్‌టైమ్ టాప్ గోల్ స్కోరర్ (11)గా సౌమ్య నిలిచింది.

వేలానికి బ్రాడ్‌మన్ 'బ్యాగీ గ్రీన్'

సిడ్నీ: క్రికెట్ దిగ్గజం డాన్ బ్రాడ్‌మన్‌కు చెందిన మరో 'బ్యాగీ గ్రీన్' క్యాప్ అభిమానుల కోసం వేలానికి అందుబాటులోకి వచ్చింది. 1947–48 సీజన్‌లో ఆస్ట్రేలియా గడ్డపై భారత్‌తో జరిగిన ఐదు టెస్టుల సిరీస్‌లో బ్రాడ్‌మన్ ఈ క్యాప్ ధరించాడు. ఈ సిరీస్‌లో 6 ఇన్నింగ్స్‌లలో కలిపి 178.75 సగటుతో బ్రాడ్‌మన్ 715 పరుగులు (ఇందులో ఒక డబుల్ సెంచరీ, 3 సెంచరీలు, ఒక అర్ధ సెంచరీ ఉన్నాయి) సాధించాడు. బ్రాడ్‌మన్ తన కెరీర్‌లో భారత్‌తో ఆడిన ఏకైక సిరీస్ ఇదే కాగా...స్వాతంత్ర్యం లభించిన తర్వాత భారత క్రికెట్ జట్టు తొలి విదేశీ పర్యటన ఇదే కావడం విశేషం. ఈతరంలో ఆస్ట్రేలియా క్రికెటర్లకు ఒక సారి అరంగేట్ర సమయంలో బ్యాగీ గ్రీన్ ఇస్తే కెరీర్ చివరి వరకు దానినే వాడటం ఆనవాయితీగా వస్తోంది. అయితే నాటి రోజుల్లో ప్రతీ సిరీస్‌కు ఆస్ట్రేలియా ఆటగాళ్లకు కొత్త బ్యాగీ గ్రీన్ క్యాప్‌ను అందించేవారు. అందువల్లే బ్రాడ్‌మన్‌కు చెందిన పలు క్యాప్‌లు వేర్వేరు మ్యూజియంలలో ఉండగా, ఇతర క్యాప్‌లు, జ్ఞాపికలను పలువురు ప్రైవేట్ వ్యక్తులు వేలం ద్వారా సొంతం చేసుకున్నారు. 1947–48 సిరీస్‌లో భాగంగా బ్రిస్బేన్‌లో జరిగిన తొలి టెస్టులో భారత జట్టుకు శ్రీరంగ వాసుదేవ్ సోహానీ ప్రాతినిధ్యం వహించాడు. సిరీస్ ముగిసిన అనంతరం వాసుదేవ్‌కు బ్రాడ్‌మన్ తన క్యాప్‌ను కానుకగా అందించాడు. గత 78 ఏళ్లుగా ఈ క్యాప్ వాసుదేవ్ కుటుంబం వద్దే ఉంది. ఇప్పుడు దీనిని ప్రముఖ ఆక్షనర్ లీ హేమ్స్ వేలం వేస్తున్నాడు. జనవరి 26 వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుంది. దీనికి భారీ మొత్తం పలికే అవకాశం ఉంది. గత ఏడాది ఇదే సిరీస్‌లో బ్రాడ్‌మన్ ధరించిన మరో క్యాప్‌ను వేలం వేస్తే దానికి రూ.2.63 కోట్లు లభించాయి.

డబ్ల్యూపీఎల్‌కు పెర్రీ, సదర్లాండ్ దూరం

సయాలీ సత్‌గరే, అలానా కింగ్‌లకు అవకాశం

సయాలీ సత్‌గరే

ముంబై: ఉమెన్ ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) డిఫెండింగ్ చాంపియన్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) టోర్నీ ఆరంభానికి ముందే తమ కీలక ప్లేయర్ సేవలను కోల్పోయింది. వ్యక్తిగత కారణాలతో ఈ సీజన్ డబ్ల్యూపీఎల్‌నుంచి తప్పుకుంటున్నట్లు ఆస్ట్రేలియా స్టార్ ఆల్‌రౌండర్ ఎలైస్ పెర్రీ ప్రకటించింది. గత మూడు సీజన్లుగా ఆర్‌సీబీతోనే ఉన్న పెర్రీని ఈ ఏడాది రూ.2 కోట్లతో జట్టు అట్టి పెట్టుకుంది. 2024లో జట్టు టైటిల్ గెలవడంలో కీలక పాత్ర పోషించిన ఆమె...లీగ్ చరిత్రలో అత్యధిక పరుగులు చేసిన ప్లేయర్ల జాబితాలో రెండో స్థానంలో ఉంది. పెర్రీ స్థానంలో భారత యువ క్రీడాకారిణి సయాలీ సత్‌గరేను ఆర్‌సీబీ జట్టులోకి తీసుకుంది. గతంలో గుజరాత్ జెయింట్స్ తరఫున రెండు సీజన్లలో కలిపి 4 మ్యాచ్‌లు ఆడిన సయాలీని ఆమె కనీస ధర రూ.30 లక్షలకు ఆర్‌సీబీ ఎంచుకుంది. ఢిల్లీ క్యాపిటల్స్ ప్లేయర్, ఆస్ట్రేలియాకే చెందిన అనాబెల్ సదర్లాండ్ కూడా వ్యక్తిగత కారణాలతోనే లీగ్‌కు దూరమైంది. ఒక ఏడాది గుజరాత్ జట్టు తరఫున ఆడిన సదర్లాండ్ గత రెండు సీజన్లుగా ఢిల్లీతోనే ఉంది. ఈ ఏడాది రూ.2.20 కోట్లకు ఆమెను ఢిల్లీ కొనసాగించింది. సదర్లాండ్ స్థానంలో ఆస్ట్రేలియా లెగ్‌స్పిన్నర్ అలానా కింగ్‌ను క్యాపిటల్స్ తీసుకుంది. కింగ్ గత ఏడాది యూపీ వారియర్స్ తరఫున ఒకే ఒక డబ్ల్యూపీఎల్ మ్యాచ్ ఆడింది. మరో వైపు యూపీ వారియర్స్ జట్టు సభ్యురాలు తారా నోరిస్ కూడా లీగ్‌కు దూరమైంది. టి20 వరల్డ్ కప్ క్వాలిఫయర్స్‌లో తన జట్టు అమెరికా తరఫున బరిలోకి దిగేందుకు నోరిస్ ఈ నిర్ణయం తీసుకుంది. నోరిస్ స్థానంలో ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ చార్లీ నాట్‌ను వారియర్స్ జట్టులోకి ఎంచుకుంది. నాట్ గతంలో ఎప్పుడూ డబ్ల్యూపీఎల్ ఆడలేదు.

హ్యారీ బ్రూక్ సారథ్యంలో...

- టి20 ప్రపంచకప్‌నకు ఇంగ్లండ్ జట్టు ప్రకటన
- స్టార్ పేసర్ ఆర్చర్‌కు చోటు
- తొలిసారి టి20 జట్టుకు ఎంపికైన జోష్ టంగ్

లండన్: గాయం కారణంగా 'యాషెస్' సిరీస్ చివరి రెండు టెస్టులకు దూరమైన ఇంగ్లండ్ స్టార్ పేసర్ జోఫ్రా ఆర్చర్ వచ్చే ఏడాది ఆరంభంలో జరుగనున్న టి20 ప్రపంచకప్ కోసం ఇంగ్లండ్ ప్రకటించిన జట్టులో చోటు దక్కించుకున్నాడు. 15 మందితో కూడిన ఈ జట్టుకు హ్యారీ బ్రూక్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. టెస్టుల్లో నిలకడైన ప్రదర్శన కనబరుస్తున్న పేసర్ జోష్ టంగ్ తొలి సారి పరిమిత ఓవర్ల జట్టులో చోటు దక్కించుకున్నాడు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 7 నుంచి భారత్, శ్రీలంక వేదికగా టి20 వరల్డ్‌కప్ జరగనుండగా... బంగ్లాదేశ్, ఇటలీ, నేపాల్, వెస్టిండీస్‌తో కలిసి గ్రూప్ 'సి' నుంచి ఇంగ్లండ్ బరిలోకి దిగనుంది. మెగా టోర్నీలో భాగంగా ఫిబ్రవరి 8న నేపాల్‌తో ఇంగ్లండ్ తొలి మ్యాచ్ ఆడనుంది. ఉపఖండ పిచ్‌లపై అవగాహన పెంచుకునేందుకు వరల్డ్‌కప్ కంటే ముందు ఇంగ్లండ్ జట్టు శ్రీలంకలో పర్యటించనుంది. ఈ టూర్‌లో లంకతో మూడు వన్డేలు, మూడు టి20 మ్యాచ్‌లు ఆడనుంది. ఈ సిరీస్‌ల కోసం కూడా మంగళవారమే ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు (ఈసీబీ) వేర్వేరుగా జట్లను ప్రకటించింది. ఆర్చర్‌ను కేవలం వరల్డ్‌కప్‌నకు మాత్రమే ఎంపిక చేయగా... బ్రైడన్ కార్స్‌ను కేవలం లంకతో సిరీస్‌లకే పరిమితం చేశారు. 'వరల్డ్‌కప్ కోసం ప్రకటించిన ప్రొవిజినల్ జట్టులో ఆర్చర్ ఉన్నాడు. అంతకుముందు లంకతో జరిగే సిరీస్‌లలో అతడు ఆడడు. ప్రస్తుతం అతడు వైద్యుల పర్యవేక్షణలో ఉన్నాడు. ప్రపంచకప్ వరకు కోలుకుంటాడని భావిస్తున్నాం' అని ఈసీబీ ఒక ప్రకటనలో తెలిపింది. ఇటీవల ఐపీఎల్ వేలంలో భారీ ధర దక్కించుకున్న లియామ్ లివింగ్‌స్టోన్‌కు ఇంగ్లండ్ ప్రపంచకప్ జట్టులో చోటు దక్కలేదు.

టి20 ప్రపంచకప్‌నకు ఇంగ్లండ్ జట్టు: హ్యారీ బ్రూక్ (కెప్టెన్), రేహన్ అహ్మద్, జోఫ్రా ఆర్చర్, టామ్ బాంటన్, జాకబ్ బెథెల్, జోస్ బట్లర్, సామ్ కరన్, లియామ్ డాసన్, బెన్ డకెట్, విల్ జాక్స్, జేమీ ఓవర్టన్, ఆదిల్ రషీద్, ఫిల్ సాల్ట్, జోష్ టంగ్, ల్యూక్ వుడ్.

రోజుకు 40 డాలర్లేనా!

భత్యంపై పాకిస్తాన్ హాకీ ప్లేయర్ల అసంతృప్తి

లాహోర్: అంతర్జాతీయ హాకీ సమాఖ్య (ఎఫ్‌ఐహెచ్) ప్రొ లీగ్ తొలి దశ మ్యాచ్‌లకు గాను ఇచ్చిన మ్యాచ్ ఫీజుపై పాకిస్తాన్ హాకీ ప్లేయర్లు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఎఫ్‌ఐహెచ్ ప్రొ లీగ్ తొలి దశ మ్యాచ్‌ల్లో భాగంగా... ఈ నెల అర్జెంటీనాలో పాకిస్తాన్ జట్టు నాలుగు మ్యాచ్‌లు ఆడింది. వాటికి సంబంధించిన రోజూవారీ భత్యాలు తాజాగా అందించారు. అయితే ముందు చెప్పిన దాంట్లో మూడో వంతు ఫీజులు కూడా ఇవ్వకపోవడంపై జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఆటగాళ్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలాగే కొనసాగితే ఫిబ్రవరిలో ఆస్ట్రేలియాతో జరగనున్న ఎఫ్‌ఐహెచ్ ప్రొ లీగ్ మ్యాచ్‌ల్లో ఆడబోమని వెల్లడించారు. 'అర్జెంటీనాలో జరిగిన ప్రొ లీగ్ సందర్భంగా రోజుకు 30,000 రూపాయలు ఇస్తామని ముందు చెప్పారు. కానీ దానికి బదులు రోజుకు 11,000 చొప్పున ఇచ్చారు. ఇది చాలా అవమానకరం. అంటే డాలర్ల రూపంలో చూసుకుంటే రోజుకు 110 డాలర్లు ఇస్తామని చెప్పి 40 డాలర్లు కూడా ఇవ్వలేదు. చెప్పిన దానికి ఇచ్చిన దానికి చాలా తేడా ఉంది' అని ఒక ఆటగాడు పేర్కొన్నాడు. 'ఆటగాళ్లకు 30,000 రూపాయలు రోజూవారీ భత్యం చెల్లించాలనేది పాకిస్తాన్ హాకీ సమాఖ్య విధానం. కానీ ప్రొ లీగ్ రెండు దశలకు జట్టు మొత్తం ఖర్చులను పాకిస్తాన్ స్పోర్ట్స్ బోర్డు నిధులు సమకూరుస్తున్నందున ఈ విషయంలో మేము ఏమీ చేయలేం' అని ఎఫ్‌ఐహెచ్ కార్యదర్శి రాణా ముజాహిద్ పేర్కొన్నాడు. కాగా అర్జెంటీనా అంచె పోటీల్లో ఆడిన నాలుగు మ్యాచ్‌ల్లోనూ పాకిస్తాన్ జట్టు పరాజయం పాలైంది.

అజహర్ మహమూద్‌పై వేటు!

టెస్టు కోచ్ బాధ్యతల నుంచి తొలగించనున్న పాక్

లాహోర్: ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ)లో మెరుగైన ఫలితాలు సాధించాలని ఆశిస్తున్న పాకిస్తాన్ జట్టు... కాంట్రాక్టు ముగియడానికి మూడు నెలల ముందే అజహర్ మహమూద్‌ను టెస్టు హెడ్ కోచ్ నుంచి తప్పించనున్నట్లు సమాచారం. గత రెండేళ్లుగా జాతీయ జట్టుకు వివిధ రూపాల్లో సేవలు అందిస్తున్న అజహర్ స్థానంలో కొత్త కోచ్‌ను నియమించేందుకు పాకిస్తాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) ప్రయత్నాలు ప్రారంభించింది. డబ్ల్యూటీసీ 2025–27లో భాగంగా రెండు మ్యాచ్‌లు ఆడిన పాకిస్తాన్ ఒక దాంట్లో గెలిచి మరో దాంట్లో ఓడి 50 పాయింట్ల శాతంతో పట్టికలో ఐదో స్థానంలో కొనసాగుతోంది. గతేడాది టెస్టు ఫార్మాట్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన అజహర్ కాంట్రాక్టు వచ్చే ఏడాది మార్చి వరకు ఉంది. అయితే అంతకుముందే అతడిని తొలగించేందుకు సిద్ధమైంది. 'మార్చితో అజహర్ మహమూద్ కాంట్రాక్ట్ ముగియనుంది. ఆ తర్వాత పాకిస్తాన్ జట్టు టెస్టు సిరీస్‌లు ఆడనుంది. అయితే మ్యాచ్‌ల ఆరంభానికి ముందే కొత్త కోచ్‌ను నియమించేందుకు బోర్డు ప్రయత్నాలు చేస్తోంది' అని ఓ అధికారి తెలిపారు. ప్రధాన కోచ్‌తో పాటు మొత్తం శిక్షణ బృందం కోసం పీసీబీ ప్రయత్నాలు చేస్తోంది. వచ్చే ఏడాది పాకిస్తాన్ జట్టు... బంగ్లాదేశ్, వెస్టిండీస్, ఇంగ్లండ్‌లో పర్యటించనుంది. జట్టు ఎంపిక విషయంలో పొరపొచ్చాలు రావడంతో ఆస్ట్రేలియా మాజీ పేసర్ జాసెన్ గిలెస్పీ గతేడాది టెస్టు హెడ్ కోచ్ బాధ్యతల నుంచి అర్ధాంతరంగా తప్పుకోగా... మొదట ఆఖిబ్ జావేద్, ఆ తర్వాత అజహర్ మహమూద్ ఆ బాధ్యతలు చేపట్టారు. మరోవైపు మహిళల జట్టు కోసం కూడా కొత్త కోచింగ్ సిబ్బంది కోసం పాకిస్తాన్ బోర్డు ప్రయత్నాలు ప్రారంభించింది.

ముందుగా వ్యవస్థను మార్చండి!

- క్రీడా పరిపాలకుల్లో అంతా అర్హతలేనివారే
- సమన్వయ జాతీయ మండలి అవసరం
- క్రీడాశాఖకు బింద్రా నేతృత్వంలోని టాస్క్‌ఫోర్స్ నివేదిక

అభినవ్ బింద్రా

న్యూఢిల్లీ: క్రీడల్లో విజేతల్ని చూడాలంటే ఇప్పుడున్న క్రీడా వ్యవస్థని సమూలంగా మార్చాల్సిన ఆవశ్యకత ఉందని కేంద్ర ప్రభుత్వం నియమించిన టాస్క్‌ఫోర్స్ సూచించింది. మాజీ ఒలింపిక్ చాంపియన్ అభినవ్ బింద్రా నేతృత్వంలోని తొమ్మిది మంది సభ్యుల టాస్క్‌ఫోర్స్ మంగళవారం క్రీడాశాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయకు తుది నివేదికను సమర్పించింది. 170 పేజీల నివేదికలో పలు కీలకమైన సిఫార్సులతో పాటు వేళ్లూనుకుపోయిన వ్యవస్థీకృత లోటుపాట్లను టాస్క్‌ఫోర్స్ ఎండగట్టింది. రాష్ట్ర క్రీడా సంఘాలు, జాతీయ క్రీడా సమాఖ్య (ఎన్‌ఎస్‌ఎఫ్)లన్నీ సంస్థాగత లోపాలతో మునిగిపోయాయని, క్రీడా పరిపాలకుల్లో సరైన అథ్లెట్లే లేరని టాస్క్‌ఫోర్స్ ఎత్తి చూపింది. ఉన్నా ఒకరిద్దరిలో అర్హతలు, సమర్థత లేనివారేనని గుర్తించింది. ప్రస్తుత క్రీడా వ్యవస్థపై టాస్క్‌ఫోర్స్ లోతుగా అధ్యయనం చేసింది. ఏదో అరకొరగా, ఒకరిద్దరితో తమ భేటీని ముగించలేదని... అథ్లెట్లు, ప్రభుత్వ అధికారులు, 'సాయ్' వర్గాలు, రాష్ట్ర, కేంద్ర క్రీడా సంఘాలు, సమాఖ్యలకు చెందిన ప్రతినిధులు, నిపుణులు, అంతర్జాతీయ సంస్థలతోనూ టాస్క్‌ఫోర్స్ చర్చించింది. అంతర్జాతీయ స్థాయిలో టాస్క్‌ఫోర్స్ ప్యానెల్ అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ (ఐఓసీ) మాజీ అధ్యక్షుడు థామస్ బాచ్ (మాజీ ఒలింపిక్ ఫెన్సింగ్ చాంపియన్), ప్రస్తుత అధ్యక్షుడు కిర్‌స్టీ కొవెంట్రీ (మాజీ ఒలింపిక్ చాంపియన్), ప్రపంచ అథ్లెటిక్స్ (డబ్ల్యూఏ) చీఫ్ సెబాస్టియన్ కొ (మాజీ ఒలింపిక్ మిడిల్‌డిస్టెన్స్ రన్నింగ్ చాంపియన్)లతో చర్చించింది.

- ➤ రాష్ట్ర సంఘాలు, జాతీయ సమాఖ్యలు, స్పోర్ట్స్ అథారిటీ (సాయ్) మధ్య ఉన్న అంతరాలను పరిష్కరించడానికి, ముఖ్యంగా క్రీడా శిక్షణకు, క్రీడా పరిపాలన నియంత్రణకు జాతీయ స్థాయిలో సమన్వయ మండలి అవసరమని బింద్రా కమిటీ సూచించింది. ఇందుకోసం కేంద్ర క్రీడామంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 'జాతీయ క్రీడా శిక్షణ–సమర్థ నిర్వహణ మండలి (ఎన్‌సీఎస్‌ఈసీబీ) ఏర్పాటు చేయాలని అందులో పేర్కొంది.
- ➤ ప్రస్తుత క్రీడా పాలనలో గుణాత్మక మార్పు రావాలని, సుప్తావస్థని రూపుమాపేలా కొన్ని కఠినమైన నిర్ణయాలు, నిర్మాణాత్మక సిఫార్సుల్ని బింద్రా టాస్క్‌ఫోర్స్ సూచించింది.
- ➤ 'సాయ్'కి గానీ, రాష్ట్ర క్రీడాశాఖల్లో గానీ నిబద్ధత, సమర్థత కలిగిన కార్యాలయ సిబ్బందే లేదు. సాధారణ అధికారులు లేదంటే కాంట్రాక్టు సిబ్బందితో ఆయా పోస్టుల్ని భర్తీ చేస్తున్నారు. ఇది తూతూ మంత్రంగా పనులు చక్కబెడుతోంది. తద్వారా పాలక వ్యవస్థనే నీరుగారుస్తోంది.
- ➤ క్రీడా పాలనలో అథ్లెట్లకు సరైన మార్గ నిర్దేశనమే లేదు. ఉదాహరణకు జాతీయ క్రీడా పాలసీ ప్రకారం క్రీడా సమాఖ్య కార్యవర్గాల్లో అథ్లెట్లను తప్పనిసరి చేసినప్పటికీ ఆయా అథ్లెట్లు కార్యనిర్వహణలో రాణించేలా ఎలాంటి శిక్షణ వ్యవస్థ లేదు.
- ➤ దేశంలో ఇప్పటికీ క్రీడాకారుల వృద్ధి కోసం దీర్ఘకాలిక అభివృద్ధి మండలిలాంటిది ఏదీ లేదు. ఇదే ఉంటే విద్య, అథ్లెట్ కెరీర్‌కు సంబంధించి సంయుక్త ప్రణాళిక, కెరీర్ ఓరియంటేషన్ కార్యక్రమం సరైన మార్గంలో సాగేది.

రాంచీ రాయల్స్ ఘనవిజయం

హైడ్

రాంచీ: మహిళల హాకీ ఇండియా లీగ్ (డబ్ల్యూహెచ్‌ఐఎల్)లో రాంచీ రాయల్స్ తొలి విజయం నమోదు చేసుకుంది. లీగ్ ఆరంభ పోరులో ఎస్‌జీ పైపర్స్ చేతిలో పరాజయం పాలైన రాంచీ రాయల్స్... మంగళవారం జరిగిన రెండో మ్యాచ్‌లో 5–0 గోల్స్ తేడాతో ష్రాచి బెంగాల్ టైగర్స్‌పై గెలుపొందింది. రాంచీ రాయల్స్ తరఫున లూసినా వాన్ డెర్ హైడ్ (33వ, 57వ నిమిషాల్లో) డబుల్ గోల్స్‌తో విజృంభించగా... హన్నా కాటర్ (10వ నిమిషంలో), బ్యూటీ డుంగ్‌డుంగ్ (14వ నిమిషంలో), సంగీత కుమారి (44వ నిమిషంలో) ఒక్కో గోల్ సాధించారు. గత మ్యాచ్‌లో అనూహ్య పరాజయం ఎదుర్కొన్న రాంచీ రాయల్స్ ఈ మ్యాచ్ ఆరంభం నుంచే ప్రత్యర్థిపై పూర్తి ఆధిపత్యం కనబర్చింది. తొలి రెండు క్వార్టర్స్‌లో 17 సార్లు ప్రత్యర్థి సర్కిల్‌లోకి చొచ్చుకొని పోయి ఒత్తిడి పెంచింది. ఆట ఐదో నిమిషంలో వచ్చిన పెనాల్టీ కార్నర్ అవకాశాన్ని వినియోగించుకోలేకపోయిన రాంచీ రాయల్స్... పదో నిమిషంలో కాటర్ గోల్‌తో ఖాతా తెరిచింది. సాక్షి రాణా అందించిన పాస్‌ను కాటర్ సమర్థవంతంగా గోల్ పోస్ట్‌లోకి నెట్టింది. 14వ నిమిషంలో వచ్చిన పెనాల్టీ కార్నర్ అవకాశాన్ని రాంచీ రాయల్స్ గోల్‌గా మలిచింది. నేహ కొట్టిన బంతిని ప్రత్యర్థి వికెట్ కీపర్ అడ్డుకోగా... అక్కడే ఉన్న బ్యూటీ డుంగ్‌డుంగ్ బంతిని తిరిగి గోల్‌పోస్ట్‌లోకి పంపింది. దీంతో తొలి క్వార్టర్‌లోనే రెండు గోల్స్ సాధించిన రాంచీ రాయల్స్ చివరి వరకు అదే జోరు కొనసాగించింది. లీగ్‌లో భాగంగా నేడు జరగనున్న మ్యాచ్‌లో ఎస్‌జీ పైపర్స్‌తో సూర్మా హాకీ క్లబ్ తలపడనుంది.

హిమాచల్ ప్రదేశ్‌లోని మనాలీలోని నెహ్రూ కుండ్ వద్ద సోమవారం వాహనాల బారులు. వీరంతా నూతన సంవత్సర వేడుకల కోసం వచ్చారు

ఎముకలు కొరికే చలి, దట్టమైన మంచులో మంగళవారం ఉదయం ప్రయాగ్‌రాజ్‌లో గంగా నది ఒడ్డున తన గొర్రెలతో ఓ కాపరి

జమ్మూకశ్మీర్‌లోని గుల్మార్గ్‌లో మంచుతో నిండిన స్కై రిసార్టు వద్ద మంగళవారం దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన పర్యాటకుల సందడి

ఉద్యమంలా సంస్కరణలు

అప్పుడే దీర్ఘకాలిక వృద్ధి

న్యూఢిల్లీ: అన్ని రంగాల్లోనూ ఉద్యమ స్ఫూర్తితో భారీ స్థాయిలో సంస్కరణలను చేపట్టాల్సిన అవసరం ఎంతో ఉందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ''అప్పుడే దీర్ఘకాలిక వృద్ధి సాధ్యపడుతుంది. '2047 కల్లా వికసిత భారత్'స్వప్నమూ నెరవేరుతుంది'' అని స్పష్టం చేశారు. 2026–27 కేంద్ర బడ్జెట్ నేపథ్యంలో మంగళవారం ఆయన పలువురు ప్రముఖ ఆర్థికవేత్తలు, ఆర్థిక రంగ నిపుణులతో నీతీ ఆయోగ్‌లో భేటీ అయ్యా రు. 'వికసిత్ భారత్‌కు అజెండా: ఆత్మనిర్భరత, నిర్మాణపరమైన మార్పు'అంశంపై వారితో లోతుగా చర్చించారు. అన్ని రంగాల్లోనూ ప్రపంచస్థాయి సామర్థ్యంతో కూడిన సదుపాయాలను ఏర్పరచాలని, వాటిని అంతర్జాతీయంగా అనుసంధానించాలని ఈ సందర్భంగా ప్రధాని సూచించారు. భారత విధాన రూపకల్పనలు, బడ్జెట్లు 2047 విజన్‌ను సాకారం చేసే దిశగానే ఉండాలని ఉద్బోధించారు. గ్లోబల్ వర్క్‌ఫోర్స్‌కు, అంతర్జాతీయ మార్కెట్లకు భారత్ ఇకముందు కూడా అతి కీలక మార్కెట్‌గా కొనసాగేలా చూడాలన్నారు. ''2047 నాటికి వికసిత భారత్ అన్నది ప్రభుత్వ విధానం స్థాయిని ఎన్నడో దాటేసింది. ప్రజలందరి ఆకాంక్షగా రూపుదిద్దుకుంది''అంటూ మోదీ ఈ సందర్భంగా హర్షం వెలిబుచ్చారు. 2025లో తెరపైకి వచ్చిన అసంఖ్యాకమైన సంస్కరణలు వచ్చే కొన్నేళ్లలో భారత వృద్ధి రేటును మరింత వేగవంతం చేస్తాయని ఆర్థికవేత్తలు స్పష్టం చేశారు. అన్ని రంగాల్లోనూ ఉత్పాదకతను పెంపొందించేందుకు ఏఐ కీలక పనిముట్టు కానుందంటూ భవిష్యద్దర్శనం చేశారు. భారత డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (డీపీఐ) అత్యుత్తమమంటూ ప్రశంసించారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, మాజీ సీఈఏ శంకర్ ఆచార్యతో పాటు అశోక్ కె భట్టాచార్య, ఎన్‌ఆర్ భానుమూర్తి, పలు శాఖల ఉన్నతాధికారులు తదితరులు కూడా భేటీలో పాల్గొన్నారు

భారత్‌పైనే ప్రపంచపు ఆశలు

న్యూఢిల్లీ: గత కొన్నేళ్లుగా భారత్ అత్యాధునిక సంస్కరణలను చేపట్టిన తీరు, వాటి అమల్లో చూపుతున్న వేగం ప్రపంచమంతటా ప్రశంసలు అందుకుంటోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. సోషల్ నెట్‌వర్కింగ్ వేదిక లింక్డ్‌ఇన్‌లో మంగళవారం ఆయన ఈ మేరకు పోస్టు చేశారు. నవకల్పనల స్ఫూర్తి కారణంగా మన దేశాన్ని ప్రపంచమంతా గౌరవిస్తోందని చెప్పారు. ''రిఫార్మ్ (సంస్కరణల) ఎక్స్‌ప్రెస్‌పై భారత్ శరవేగంగా దూసుకుపోతోంది. అత్యంత వైవిధ్యంతో కూడిన మన జనాభాయే దానికి ఇంజన్. అపార నైపుణ్యమున్న దేశ యువత, వారి తపన మన తరగని ఆస్తి''అన్నారు. ''సంస్కరణల ఏడాదిగా 2025 భారత్‌కు ఎప్పటికీ గుర్తుండిపోతుంది. ఈ ఏడాది పలు సంస్థలను ఆధునీకరించుకున్నాం. పాలనను సరళతరం చేశాం. దీర్ఘకాలిక, సమ్మిళిత వృద్ధి పునాదులను బలోపేతం చేసుకున్నాం. పౌరులు మరింత గౌరవంగా జీవించేలా, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు వినూత్నంగా యోచించేలా, సంస్థలు మరింత స్పష్టత, విశ్వాసాలతో దూసుకెళ్లేలా సంస్కరణల ద్వారా అండదండలు అందించాం. జీఎస్టీ శ్లాబుల తగ్గింపు, దేశీయ బీమా కంపెనీల్లో 100 శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు అనుమతులు, కార్మిక చట్టాల సరళీకరణ, గ్రామీణ ఉపాధి హామీ వంటివి ఇందుకు ప్రబల తార్కాణాలు''అని ప్రధాని వివరించారు.

రాజకీయ లబ్ధికోసం వాళ్లను ఎగదోస్తోంది

- బెంగాల్‌లోకి బంగ్లాదేశ్ చొరబాట్లను ప్రోత్సహిస్తున్నారు
- హింసను రాజేయడంలో లెఫ్ట్ పార్టీలను టీఎంసీ మించిపోయింది
- మమతా బెనర్జీ సర్కార్‌పై అమిత్ షా ఆరోపణాస్త్రాలు



కోల్‌కతా: మరో ఆరునెలల్లోపు శాసనసభ ఎన్నికలు జరగనున్న పశ్చిమబెంగాల్‌లో అధికార తృణమూల్‌కాంగ్రెస్‌పై, టీఎంసీ చీఫ్ మమతా బెనర్జీపై బీజేపీ అగ్రనేత అమిత్ షా విమర్శనాస్త్రాలు సంధించారు. మంగళవారం కోల్‌కతాలో మీడియా సమావేశంలో అమిత్ షా ప్రసంగించారు. ''రాబోయే ఎన్నికల్లో రాజకీయ లబ్ధే పరమావధిగా మమతా బెనర్జీ ప్రభుత్వం పశ్చిమబెంగాల్‌లోకి బంగ్లాదేశీయుల చొరబాట్లను ప్రోత్సహిస్తోంది. దీంతో బెంగాల్‌లో జనాభా, ఓటర్ల సంఖ్యలో పెను మార్పులు సంభవిస్తున్నాయి. ఇది అత్యంత ప్రమాదకర పరిణామం. గత 15 ఏళ్లుగా తృణమూల్ కాంగ్రెస్ ఏలుబడిలో రాష్ట్రంలో భయాందోళనలు, అవినీతి, అస్తవ్యస్థపాలనే రాజ్యమేలింది. దేశభద్రతను దృష్టిలో ఉంచుకుని ఈసారి బీజేపీకి అధికారం అప్పచెప్పండి. అధికారంలోకి వచ్చాక బంగ్లాదేశ్ సరిహద్దు వెంట అత్యంత భద్రతతో కూడిన సరిహద్దు వ్యవస్థను ఏర్పాటుచేస్తాం. మనుషుల సంగతి పక్కనపెట్టండి కనీసం పక్షులు కూడా అటు వైపు నుంచి ఇటు వైపు రాకుండా అడ్డుకుంటాం. ఇప్పటికే బెంగాల్‌లో తిష్టవేసిన అసంఖ్యాక బంగ్లాదేశీయులందరినీ గుర్తించి వెనక్కి పంపేస్తాం. చొర బాటుదారుల కారణంగా బెంగాల్ ప్రజల్లో అభద్రతాభావం గూడుకట్టుకుపోయింది. దేశం నుంచి చొరబాటుదారులను తరిమేయడమే బీజేపీ ఎన్ని కల ప్రధానాశం''అని అమిత్ షా స్పష్టంచేశారు.

కనీసం కంచె వేసేందుకు స్థలం ఇవ్వలేదు

''చొరబాట్లను ఆపకుండా వేడుకచూస్తున్నారిన బీఎస్‌ఎఫ్ బలగాలపై మమత నిందలేస్తున్నారు. మమతకుసూటి ప్రశ్న వేస్తున్నా. సరిహద్దు కంచె వేసేందుకు కేంద్రానికి స్థలం ఇవ్వని ఏకై క రాష్ట్ర ప్రభుత్వం మీది కాదా? కంచె లేకనే చొరబాట్లకు బెంగాల్ స్వర్గధామంగా తయారైంది. బెంగాల్ బోర్డర్ అనేది జాతీయ భద్రతా సమస్యగా పరిణమించింది. బీజేపీ పాలిత అస్సాం, త్రిపుర, రాజస్థాన్, గుజరాత్, పంజాబ్, కశ్మీర్‌లలో ఎందుకీ సరిహద్దు కంచె సమస్య రావట్లేదు?. బెంగాల్–బంగ్లాదేశ్ సరిహద్దు వెంట భూభాగాలను ఇస్తే కంచె నిర్మించేందుకు మోదీ సర్కార్ సదా సిద్ధంగా ఉంది. ఇది తెల్సి కూడా మమత సర్కార్ కనీసం కంచె వేసేంత స్థలం కూడా కేటాయించలేదు. రాష్ట్రంలో హింసను సృష్టించడం, ప్రేరేపించడంలో వామపక్ష పార్టీలను తృణమూల్ కాంగ్రెస్ మించిపోయింది. వీటితో విసిగిపోయిన బెంగాల్ ఓటర్లు ఐక్యమవుతున్నారు. వాళ్ల ఐక్యతే బీజేపీకి ఈసారి ఎన్నికల్లో బ్రహ్మరథం పడుతుంది. మూడింట రెండొంతుల మెజారిటీతో మేం అధికారంలోకి వస్తాం'' అని షా ధీమా వ్యక్తంచేశారు.

దీటుగా స్పందించిన మమత

షా ఆరోపణలపై మమతా బెనర్జీ దీటుగా బదులిచ్చారు. బాంకురా జిల్లాలోని బర్జోరాలో ప్రజాకార్యక్రమంలో ప్రసంగిస్తూ అమిత్‌షా పై విమర్శలు గుప్పించారు. ''ఈరోజు బెంగాల్‌కు దుశ్శాసనుడు వచ్చాడు. రాష్ట్రంలో ఎన్నికలు వచ్చినప్పుడల్లా ఇలా దుర్యోధన, దుశ్శాసనులు వచ్చేస్తారు. ''బెంగాల్‌లోనే చొరబాట్లు జరుగుతున్నాయా? కశ్మీర్‌లో ఆగిపోయాయా?. పహల్గాంలో జరిగిందేంటి?. చొరబాటుకాదా?. బెంగాల్‌కాకుండా చొరబాటుదారులు దేశంలో మరెక్కడా లేరా?. అలాంటప్పుడు ఢిల్లీలో ఎర్రకోట వద్ద కారుబాంబు ఘటన ఎలా జరిగింది?. దేశరాజధానిలో పేలుడుకు బాధ్యతగా మీరు రాజీనామా చేయాల్సిందే. బొంగావ్, పత్రపోలేలో మేమే కదా భూములిచ్చింది. ఘోజాబంగా, ఛాంగ్రబంధాలో భూములు మేం కాకపోతే ఎవరిచ్చారు? మేం భూములే ఇవ్వకపోతే తారకేశ్వర్– బిష్ణుపూర్ రైల్వేలైన్ ఎలా పూర్తయింది? మేం భూములు ఇవ్వకపోతే బొగ్గు తవ్వకం కోసం ఈసీఎల్‌కు భూములెక్కడివి?. మేం అతిథ్య రాజకీయాలు చేస్తున్నాంగనుకే మీరు(అమిత్‌షా) హాయిగా కోల్‌కతాకు వచ్చి వెళ్తున్నారు. మేమే అనుమతించకపోతే ఒక్క అడుగు కూడా పెట్టలేరు. హోటల్ గదికే పరిమితమయ్యేవారు. దమ్ముంటే మూడింట రెండొంతుల మెజారిటీ సవా ల్‌కు బద్ధులై ఉండండి. అసలు బీజేపీ రాష్ట్రంలో 50 చోట్ల కూడా గెలవబోదు''అని మమత వ్యాఖ్యానించారు.

తీవ్రవాద గ్రూపులతో సంబంధాలున్న 11 మంది అరెస్టు

గౌహతి: బంగ్లాదేశ్ కేంద్రంగా పనిచేస్తున్న ఛాందసవాద గ్రూపులతో సంబంధాలున్నారనే ఆరోపణలతో అస్సాం, త్రిపురలో 11 మందిని పోలీసులు అరెస్టు చేశారు. కేంద్ర సంస్థలు అందించిన నిఘా సమాచారం ఆధారంగా స్పెషల్ టాస్క్ ఫోర్స్ (ఎస్‌టీఎఫ్) అరెస్టు చేసిందని గౌహతి పోలీస్ కమిషనర్ పార్థ సారథి మహంత మంగళవారం తెలిపారు. పది మందిని అస్సాంలో, ఒకరిని త్రిపురలో అరెస్టు చేసినట్లు వెల్లడించారు. ఈశాన్య ప్రాంతాలను అస్థిరపరచడమే వారి ప్రధాన లక్ష్యమని, ఈ ప్రాంతంలో ముస్లిం ఆధిపత్యం కోసం పనిచేస్తున్నారని పేర్కొన్నారు. అరెస్టయిన వారు ఇమామ్ మహముదర్ కఫిలా (ఐఎంకే) మాడ్యూల్ సభ్యులని ఆయన చెప్పారు. ఇది మనదేశంలో నిషేధించిన సంస్థ జమాత్ ఉల్ ముజాహిదీన్ బంగ్లాదేశ్‌కు సంబంధించినదని తెలిపారు. ఆగస్టు 2024లో బంగ్లాదేశ్‌లో ప్రభుత్వం మారిన తరువాత.. ఇది నాయకత్వాన్ని విస్తరించడానికి, క్రియాశీలకం చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలిసిందన్నారు.సోషల్ మీడియా వేదికగా దీని కార్యకలాపాలు సమన్వయం చేసుకుంటున్నారని, యువతను తీవ్రవాదంవైపు ఆకర్షించి నియమించుకుంటున్నారని, ఆర్థిక బలోపేతానికి కృషి చేస్తున్నారని తెలిపారు.

ధన్‌ఖడ్‌కు ఇంకా ఇల్లు కేటాయించలేదు

న్యూఢిల్లీ: పదవికి రాజీనామా చేసి ఐదు నెలలైనా మాజీ ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్‌కు ఇంకా అధికారిక నివాసం కేటాయించలేదు. ఈ విషయాన్ని ఆయన సన్నిహితులు వెల్లడించారు. అనారోగ్య కారణాలను పేర్కొంటూ ధన్‌ఖడ్ ఈ ఏడాది పార్లమెంట్ వర్షాకాల సమావేశాల మొదటి రోజైన జూలై 21న ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఆ తరువాత సెప్టెంబర్‌లో ఆయన ఉపరాష్ట్రపతి అధికారిక నివాసమైన వైస్ ప్రెసిడెంట్స్ ఎన్‌కేవ్‌ను ఖాళీ చేశారు. దక్షిణ ఢిల్లీలోని ఛతర్‌పూర్ ప్రాంతంలో... ఐఎన్‌ఎల్‌డీ నాయకుడు అభయ్ చౌతాలాకు చెందిన ఫామ్‌హౌస్‌కు మారారు. మాజీ ఉపరాష్ట్రపతులకు కేటాయించే అధికారిక నివాసాన్ని ఇవ్వాలంటూ గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ కార్యదర్శికి దన్‌ఖడ్ ఆగస్టు 22న లేఖ రాశారు. కానీ ఇప్పటివరకు ఆయనకు నివాసాన్ని కేటాయించలేదు.

కేరళ లిటరేచర్ ఫెస్టివల్‌కు సునీత

న్యూఢిల్లీ: నాసా మాజీ వ్యోమగామి సునీతా విలియమ్స్ త్వరలో భారత్‌కు రానున్నారు. జనవరి 22 నుంచి ప్రారంభం కానున్న కేరళ లిటరేచర్ ఫెస్టివల్(కేఎల్‌ఎఫ్)–2026 తొమ్మిదవ ఎడిషన్‌లో ఆమె పాల్గొననున్నారు. గతేడాది 300రోజులకు పైగా అంతరిక్షంలో గడిపిన 60 ఏళ్ల విలియమ్స్.. అంతరిక్షంలో ఎక్కువ సమయం గడిపిన మహిళగా రికార్డు సృష్టించారు. ఆ స్ఫూర్తిని కొనసాగిస్తూ ఆమె అంతరిక్ష పరిశోధనలు, సైన్స్, అన్వేషణ, నాయకత్వం వంటి అంశాలపై మాట్లాడతారని నిర్వాహకులు భావిస్తున్నారు. సైన్స్, పరిశోధనలు, ఆవిష్కరణ ల్లో మానవ స్ఫూర్తిని చర్చించడానికి కేరళ సాహిత్యోత్సవం ముందుంటుందని, సునీతా విలియమ్స్ భాగస్వామ్యం ఉత్సవానికి మరింత స్ఫూర్తినిస్తుందని కేఎల్‌ఎఫ్ చీఫ్ పెసిలిటేటర్, డీసీ బుక్స్ మేనేజింగ్ డైరెక్టర్ రవి డీసీ అన్నారు. కేఎల్‌ఎఫ్–2026 ప్రపంచవ్యాప్తంగా 500 మందికి పైగా స్పీకర్లకు ఆతిథ్యం ఇవ్వనుంది. ఈ ఎడిషన్‌కు జర్మనీ అతిథి దేశంగా ఉండనుంది.

భారత్-పాక్ యుద్ధాన్ని నేనే ఆపా..

అయినా క్రెడిట్ ఇవ్వలేదు: ట్రంప్ ● పునరావృతం చేసిన ట్రంప్

న్యూయార్క్: భారత్–పాక్ యుద్ధాన్ని ఆపింది తానేనని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పునరుద్ఘాటించారు. ఇప్పటివరకు తాను ఎనిమిది యుద్ధాలు ఆపానని, తనను ఎవ్వరూ గుర్తించలేదని తెలిపారు. ఫ్లోరిడాలోని మార్–ఎ–లాగోలో ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో భేటీ అయ్యారు. అంతకుముందు ట్రంప్ తన దౌత్య విజయాల గురించి చెప్పుకొచ్చారు. అర్మేనియా, అజర్ బైజాన్ మధ్య యుద్ధాన్ని కూడా తానే ఆపానని, సుంకాలతో బెదిరించడంతో ఆయా దేశాలు దిగొచ్చాయన్నారు. దీనిపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కూడా ఆశ్చర్యపోయారని చెప్పారు. 'నేను పదేళ్లుగా పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్న యుద్ధాన్ని మీరు పరిష్కరించారంటే నమ్మలేకపోతున్నా'అని పుతిన్ అన్నారని, అక్షరాలా ఒకే రోజులో తాను ఆ యుద్ధాన్ని పరిష్కరించానని తెలిపారు. అమెరికా మధ్యవర్తిత్వం వల్లే భారత్, పాక్‌లు కాల్పుల విరమణకు అంగీకరించాయంటూ మే 10న సోషల్ మీడియాలో ప్రకటించిన ట్రంప్.. ఈ విషయాన్ని ఇప్పటివరకు 70 సార్లు పునరావృతం చేశారు. భారత్ దీన్ని నిరంతరం తిరస్కరిస్తూనే ఉంది. రెండు దేశాల సైనికాధిపతుల మధ్య చర్చల ద్వారానే ఈ వివాదం పరిష్కారమైందని పదేపదే స్పష్టం చేసింది.

ఏంజెల్‌ను పొట్టనబెట్టుకున్న వారికి మరణ శిక్ష

కుటుంబం డిమాండ్

అగర్తలా: ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్‌లో జరిగిన విద్వేష దాడిలో త్రిపురకు చెందిన ఏంజెల్ చక్మా అనే విద్యార్థి ప్రాణాలు కోల్పోవడం తెల్సిందే. చక్మా ప్రాణాలు తీసిన వారికి మరణ శిక్ష విధించాలని అతడి కుటుంబీకులు డిమాండ్ చేస్తున్నారు. త్రిపురలోని ఉనాకొటి జిల్లా మచ్‌మారాకు చెందిన ఏంజెల్ డెహ్రాడూన్‌లో ఎంబీఏ ఫైనలియర్ చదువుకుంటున్నాడు. ఏంజెల్ ఈ సెలవుల్లో ఇంటికి వచ్చి, నేపాల్‌లో మంచుకురిసే వేళ పర్యటనకు వెళ్లాలనుకున్నాడని అతడి మేనమామ మొమెన్ చక్మా చెప్పారు. అందుకని, ప్రత్యేకంగా షూస్ కొన్నామని, ఈలోగా తిరిగి రాని లోకాలకు వెళ్లాడని గద్గద స్వరంతో చెప్పారు. అతడి చివరి కోరిక తీర్చేందుకు ఆ షూస్ తీసుకుని, నేపాల్ వెళతామన్నారు. అతడు తిరిగి రాకపోవచ్చు కానీ, తమ ప్రియమైన కుటుంబీకుడిని చంపిన వారిని మరణ శిక్ష, కనీసం జీవిత కారాగార శిక్ష పడేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు.

రెక్కలు విప్పుకుని దూసుకెళ్లిన ధ్రువ్

- అందుబాటులోకి బహుళార్థ పౌర హెలికాప్టర్
- అత్యాధునిక సాంకేతికతతో సిద్ధం
- పూర్తిగా దేశీయంగా తయారీ

బెంగళూరు: పూర్తి దేశీయంగా తయారైన అత్యాధునిక, బహుళార్థ పౌర హెలికాప్టర్ ధ్రువ్ (ఎన్ జీ) రెక్కలు విప్పుకుని. మంగళవారం తొలిసారి విజయవంతంగా నింగిలోకి ఎగిరింది. విక్రయాల నిమిత్తం పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చింది. దీన్ని దేశీయ ఏరోస్పేస్ తయారీ రంగంలో కీలక మైలురాయిగా రక్షణ రంగ నిపుణులు అభివర్ణిస్తున్నారు. పౌర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు ఈ హెలికాప్టర్ తొలి ప్రయాణానికి జెండా ఊపారు. రక్షణ రంగంలో మన దేశ ఉత్పాదక సామర్థ్యానికి ఇది అద్దం పట్టిందంటూ ప్రస్తుతించారు.

ఎన్ని ప్రత్యేకతలో...!

- ధ్రువ్ ను హిందూస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్) రూపొందించింది.
- ప్రపంచ స్థాయి ప్రమాణాలతో కూడిన గ్లాస్ కాక్ పిట్ దీని ప్రత్యేకత.
- 5.5 టన్నుల బరువుతో, తేలిక రకం శక్తి 1హెచ్1సీ రకం ఇంజన్లతో కూడుకుని ఉంటుంది.
- గంటకు 285 కి. మి. గరిష్ట వేగంతో దూసుకెళ్లగలదు.
- ఆగకుండా 630 కి. మి. దాకా వెళ్తుంది.
- అవసర సందర్భాల్లో 3 గంటల 40 నిమిషాల పాటు గాల్లోనే ఉండగలదు.
- 1,000 కిలోల దాకా బరువును అలవోకగా మోసుకెళ్తుంది.
- 6,000 మీటర్ల ఎత్తుతో కూడిన అత్యంత ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో కూడా ఎంతో సమర్థంగా పని చేస్తుంది.
- పోలీసు భద్రతా దళాల వినియోగంతో పాటు విపత్తుల వేల రక్షణ చర్యల్లో కూడా ఇది ఎంతో ఉపయుక్తం.
- 7.3 క్యూబిక్ మీటర్ల విశాలమైన క్యాబిన్ దీని సొంతం. వీఐపీ, వీవీఐపీల రవాణాకు చాలా అనువుగా ఉంటుంది. గరిష్టంగా 14 మందిని కూడా మోసుకెళ్లగలగడం దీని మరో ప్రత్యేకత.
- ఎయిర్ అంబులెన్స్ గా కూడా చక్కగా ఉపయోగపడగలదు. ఇందులో 4 స్ట్రెచర్లు సులువుగా ఇముడుతాయి.
- దీని తయారీలో 65 శాతానికి పైగా దేశీయ పరికరాలే వాడారు.
- వచ్చే పదేళ్లలో కనీసం 1,000 నుంచి 1,500కు పైగా హెలికాప్టర్ల తయారీయ లక్ష్యం.

ఉత్తరాఖండ్‌లో లోయలో పడిన బస్సు ఏడుగురు మృతి, 12 మందికి గాయాలు

డెహ్రాడూన్: ఉత్తరాఖండ్‌లోని అల్మోరాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. జిల్లాలోని శిలాపానీ ప్రాంతంలో ఒక బస్సు లోయలో పడటంతో ఏడుగురు మృతి చెందారు. 12 మంది గాయపడ్డారు. ప్రమాద సమాచారం అందుకున్న పోలీసులు, ఎస్డీఆర్‌ఎఫ్ బృందాలు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించాయి. అల్మోరాలోని ద్వారహాట్ నుంచి నైనిటాల్‌లోని రామ్‌నగర్‌కు వెళ్తున్న బస్సుపై డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో ప్రమాదం జరిగింది. ప్రమాద సమయంలో బస్సులో 18 మంది ప్రయాణికులున్నారు. ఆరుగురు అక్కడికక్కడే మరణించగా, మరొకరు ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందారు. డ్రైవర్ సహా 12 మంది గాయపడ్డారు. వారిని ఆస్పత్రికి తరలించారు. ప్రమాదంపై ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి విచారం వ్యక్తం చేశారు.

ప్రధాని మోదీతో కాంగ్రెస్ నేత అధీర్ భేటీ

న్యూఢిల్లీ: కాంగ్రెస్ నేత అధిర్ రంజన్ చౌదరి మంగళవారం ప్రధాని మోదీతో సమావేశమయ్యారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో బెంగాలీ మాట్లాడే వారిపై జరుగుతున్న దాడులు, పశ్చిమబెంగాల్‌లోని వెనుకబడిన మతువా వర్గ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయనకు వివరించారు. బెంగాలీలపై దాడులను నిలువరించే విషయంలో జోక్యం చేసుకోవాలని మోదీని కోరారు. లేకుంటే రాష్ట్రంలో ఉద్రిక్తతలు, హింసాత్మక ఘటనలు తలెత్తే ప్రమాదముందన్నారు. ఇందుకు సంబంధించి ఒక లేఖను ప్రధానికి అధిర్ అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. బెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న వేళ ప్రధాని మోదీతో భేటీపై మీడియా ప్రశ్నించగా.. తమ సమావేశానికి రాజకీయంగా ఎటువంటి ప్రాధాన్యత లేదన్నారు. ఢిల్లీకి కొన్ని రోజుల క్రితమే వచ్చానని, అనుకోకుండా ప్రధానిని కలిశానని చెప్పారు.

పుతిన్ నివాసంపై డ్రోన్ దాడి !

అబద్ధమని కొట్టిపారేసిన ఉక్రెయిన్

మాస్కో: ఓవైపు అమెరికా మధ్యవర్తిత్వంలో యుద్ధం ముగింపు కోసం చర్చలు జరుపుతుంటే మరోవైపు ఏకంగా తమ అధ్యక్షుని గ్రామీణ నివాసంపై ఉక్రెయిన్ డజన్లకొద్దీ డ్రోన్లతో విరుచుకుపడిందని రష్యా ప్రకటించింది. డ్రోన్ దాడి వార్తలను ఉక్రెయిన్ వెనువెంటనే ఖండించింది. ''ఆదివారం అర్ధరాత్రి దాటాక నోవ్గొరోడ్ ఓబ్లాస్ట్ పరిధిలోని డోల్జియే బోరోడీ గ్రామంలోని రష్యా అధ్యక్షునికి అధికారిక నివాసంపై 91 డ్రోన్లతో ఉక్రెయిన్ విరుచుకుపడింది. వెనువెంటనే గగనతల రక్షణవ్యవస్థ వాటినన్నింటినీ నేలకూల్చింది'' అని రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్ చెప్పారు. రష్యా ప్రకటనను ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఖండించారు. ''శాంతి చర్చలకు భంగంకల్గించేందుకే రష్యా ఇలాంటి అబద్ధాలు వల్లెవేస్తోంది. దాడి సంబంధించిన బలమైన ఆధారాలను ఒక్కదాన్ని కూడా రష్యా బయటపెట్టలేదు'' అని జెలెన్‌స్కీ చెప్పారు.

గాజాలో మానవతా సంస్థల కార్యకలాపాలను ఆపేస్తాం

జెరుసలేం: గాజాలో పనిచేసే డాక్టర్స్ విత్‌ౌడ్ బోర్డర్స్ తదితర రెండు డజన్లకు పైగా మానవతా సంస్థల కార్యకలాపాలను వచ్చే ఏడాది ఆరంభం నుంచి నిలిపివేస్తామని ఇజ్రాయెల్ ప్రభుత్వం మంగళవారం ప్రకటించింది. తాము విధించిన నిబంధనలను ఇవి పాటించడం లేదని ఆరోపించింది. సిబ్బంది నియామకం, నిధుల సేకరణ, కార్యకలాపాల వివరాల గురించిన సమాచారం తమకు ఈ సంస్థలు అందించడం లేదని తెలిపింది. గాజాలో పనిచేసే అతిపెద్ద ఆరోగ్య సంస్థల్లో ఒకటైన డాక్టర్స్ విత్‌ౌట్ బోర్డర్స్..సిబ్బంది వివరాలను ఇవ్వకుండా, హమాస్ తదితర మిలిటెంట్ సంస్థలకు సహకరిస్తోందని విమర్శించింది. గాజాలో పనిచేసే ప్రభుత్వేతర సంస్థల్లో 15 శాతం అంటే, సుమారు 25 సంస్థల అనుమతులను పునరుద్ధరించబోమని స్పష్టం చేసింది.

ప్రియాంకా గాంధీ కుమారుడి నిశ్చితార్థం

న్యూఢిల్లీ: కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంకా గాంధీ, వ్యాపారవేత్త రాబర్ట్ వాద్రా దంపతుల కుమారుడు రైహన్ వాద్రా(25) పెళ్లి కుదిరింది. స్నేహితురాలు అవివా బేగ్‌ను వివాహమాడనున్నారు. ఇటీవల ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో రైహన్, అవివాల నిశ్చితార్థ వేడుక జరిగిందని ఆ కుటుంబాల సన్నిహితులు వెల్లడించారు. ఇద్దరూ తమ కుటుంబాలు, స్నేహితులతో కలిసి ప్రస్తుతం రాజస్తాన్‌లోని సవాయ్ మాధోపూర్‌లో పర్యటిస్తున్నారన్నారు. వీరిలో ప్రియాంక సోదరుడు, కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ కూడా ఉన్నారు. రెండు కుటుంబాలకు ఎప్పటి నుంచో సన్నిహిత సంబంధాలున్నాయని తెలిపారు. రైహన్, అవివాలు కొన్నేళ్లుగా కలిసుంటున్నారని తెలిపారు. ప్రియాంకా గాంధీ, రాబర్ట్ వాద్రాలకు కుమారుడు రైహన్, కుమార్తె మిరాయా(23)ఉన్నారు. రైహన్ తన సోషల్ మీడియా ఖాతాల్లో ఆర్టిస్ట్, ఫొటోగ్రాఫర్‌గా పేర్కొన్నారు. వయనాడ్‌లో లోక్‌సభ ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో ప్రియాంక వెంట రైహన్, మిరాయా కూడా పాల్గొనడం తెల్సిందే.

తైవాన్ లక్ష్యంగా కొనసాగిన చైనా సైనిక విన్యాసాలు

రెండో రోజు పీఎల్‌ఏ ఆర్టిలరీ లైవ్ ఫైరింగ్ ● యుద్ధ నౌకలు, ఫైటర్ జెట్లతో దిగ్బంధనం

హాంకాంగ్: చైనా పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ(పీఎల్‌ఏ) మంగళవారం రెండో రోజు కూడా తైవాన్ జలసంధిలో భారీ సైనిక విన్యాసాలను కొనసాగించింది. తైవాన్ తమ భూభాగమేనని, ఎప్పటికైనా కలిపేసుకుంటామని చైనా కమ్యూనిస్ట్ ప్రభుత్వం ఎప్పటి నుంచో చెబుతోంది. ఈ నేపథ్యంలోనే సోమవారం నుంచి జస్టిస్ మిషన్ 2025 పేరుతో విన్యాసాలకు తెరతీసింది. తైవాన్‌కు బయటి నుంచి అందే ఎలాంటి మద్దతునైనా అడ్డుకునే సత్తా తమకుందని చూపేందుకు స్వయం పాలిత దీవిని దిగ్బంధనం చేసి, లైవ్ ఫైర్ డ్రిల్స్ సాగిస్తోంది. ఇందులో పీఎల్‌ఏ సదరన్ థియేటర్ కమాండ్‌లోని డెస్ట్రాయర్లు, ఫ్రిగేట్లు, యుద్ధ విమానాలు, బాంబర్లు పాల్గొంటున్నాయి. తైవాన్ ఉత్తరం వైపు మొదలుకొని దక్షిణ వైపు సముద్ర జలాలతోపాటు గగనతలంపైనా దిగ్బంధనం కొనసాగిస్తున్నాయి. తైవాన్ ఉత్తర ప్రాంతంపై లాంగ్ రేంజ్ క్షిపణులను ప్రయోగించం ద్వారా ఆశించిన ఫలితాలను రాబట్టినట్లు సదరన్ కమాండ్ తెలిపింది. కాగా, సోమవారం ఉదయం 6 నుంచి మంగళవారం ఉదయం 6 గంటల వరకు తమ దీవికి సమీపంలో చైనాకు చెందిన ఫైటర్ జెట్లు, బాంబర్లు కలిపి 130 విమానాలు, 14 మిలటరీ ఓడలు, 8 ఇతర షిప్పులు కనిపించాయని తైవాన్ తెలిపింది. చైనాకు చెందిన కనీసం 90 విమానాలు జలసంధిలోని తైవాన్ గగనతల రక్షణ జోన్‌లోకి ప్రవేశించాయని పేర్కొంది. చైనా బెలూన్ కూడా సంచరించిందని తెలిపింది. చైనాలోని పుజియాన్ ప్రావిన్స్ నుంచి లాంగ్ రేంజ్ ఆర్టిలరీ విభాగం తమ ఉత్తర ప్రాంతంపై కాల్పులు జరిపిందని వివరించింది. తమ తీరానికి 44 కిలో మీటర్ల దూరం వరకు వీటి ప్రభావం కనిపించిందని వెల్లడించింది.

యెమెన్ నౌకాశ్రయంపై సౌదీ దాడి

● వేర్పాటువాదులకు మద్దతివ్వరాదంటూ యూఏఈకి హెచ్చరిక

దుబాయ్: యెమెన్‌లోని తీర ప్రాంత నగరం ముకల్లాపై మంగళవారం సౌదీ అరేబియా బాంబుల వర్షం కురిపించింది. యెమెన్‌లోని వేర్పాటువాదుల కోసం యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్(యూఏఈ) పంపిన ఆయుధ నౌకలపై దాడి చేసినట్లు సౌదీ తెలిపింది. యూఏఈ చర్యలు అత్యంత ప్రమాదకరమైనవంటూ వ్యాఖ్యానించింది. యూఏఈ మద్దతు కలిగిన సదరన్ ట్రాన్సిషనల్ కౌన్సిల్‌కు చెందిన వేర్పాటువాదులు ఇటీవలి కాలంలో యెమెన్‌లో పలు ప్రాంతాలను ఆక్రమించుకుంటున్నారు. దీనిపై సౌదీ, దాని మిత్ర దేశాలు గుర్రుగా ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే సౌదీ అరేబియా దాడికి దిగింది. యూఏఈ తీర నగరం పుజైరాహ్ నుంచి వచ్చిన ఆయుధాలతో ముకల్లాకు వచ్చిన రెండు నౌకల నుంచి పెద్ద మొత్తంలో ఆయుధాలను, మిలటరీ వాహనాలను కిందికి దించుతున్న సమయంలోనే మిత్ర కూటమి విమానాలు బాంబులతో దాడి జరిపాయని సౌదీ తెలిపింది. అదే సమయంలో, 24 గంటల్లోగా యెమెన్ నుంచి బలగాలను ఉపసంహరించుకోవాలని యూఏఈకి తీవ్ర హెచ్చరికలు చేసింది. ఈ పరిణామంపై యూఏఈ స్పందించింది. సహనం, వివేకంతో వ్యవహరించాలంటూ సౌదీకి హితవు పలికింది. యెమెన్ నుంచి బలగాలను వెనక్కి తీసుకోవాలన్న డిమాండ్‌పై మాత్రం ఆ దేశం స్పందించలేదు. యెమెన్‌లోని తమ బలగాలకు అవసరమైన వాహనాలను మాత్రమే ఆ నౌకల్లో పంపామని, ఆయుధాలు లేవని యూఏఈ అంటోంది.

నేడు అయోధ్యలో ప్రాణ ప్రతిష్ట ద్వాదశి

అయోధ్య: అయోధ్య రామాలయంలో బుధవారం ప్రాణ ప్రతిష్ట ద్వాదశి కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రధాన యజ్ఞకర్త హోదాలో పాల్గొని రామ్‌లల్లాకు పూజలు చేయనున్నారు. అనంతరం ఆలయ సముదాయంలో ఉన్న అన్నపూర్ణ ఆలయంపై ధ్వజ ప్రతిష్టాపన చేయనున్నారు. సీఎం యోగి ఈ కార్యక్రమాల్లో పాలుపంచుకోనున్నారు. ప్రధాన కార్యక్రమాలు బుధ, గురువారాల్లో జరుగుతాయి. ప్రాణ ప్రతిష్ట ద్వాదశి మాత్రం శుక్రవారం వరకు కొనసాగనుంది. ప్రత్యేక క్రతువులు శుక్రవారమే మొదలయ్యాయి. ఈ కార్యక్రమాల్లో కనీసం ఆరు లక్షల మంది భక్తులు పాల్గొంటారని అంచనా.

'ఎస్ఐఆర్'ప్రక్రియలో ఏఐ ఉపయోగం

బంకురా: ఓటర్ల జాబితా సవరణలో కృత్రిమ మేధ(ఏఐ)ను ఉపయోగిస్తూ ఎన్నికల సంఘం పెద్ద కుంభకోణానికి పాల్పడుతోందని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆరోపించారు. నిజమైన ఓటర్ల పేరు ఒక్కటి తొలగించినా.. తృణమూల్ కాంగ్రెస్ ఢిల్లీలోని ఎన్నికల సంఘ కార్యాలయాన్ని ముట్టడిస్తుందని హెచ్చరించారు. మంగళవారం బంకురా జిల్లాలో జరిగిన ఒక ర్యాలీలో ఆమె మాట్లాడారు. ఎస్ఐఆర్ పేరుతో రాష్ట్రప్రజలను వేధింపులకు గురి చేస్తున్నారని, ఇప్పటివరకు 60 మంది మరణించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి వేధింపులను రాష్ట్రప్రజలు సహించబోరని, బీజేపీని అధికారంలోకి రానీయరని ఆమె స్పష్టం చేశారు. ఎస్ఐఆర్ ప్రక్రియకోసం బీజేపీ తమ పార్టీ సభ్యులను ఉపయోగిస్తోందని, ఇప్పటివరకు వారు ఏఐని ఉపయోగించి 54 లక్షల పేర్లను తొలగించారని, అందుకు ఈఆర్‌ఓలను బాధ్యులను చేశారని ఆరోపించారు.

జీ రామ్ జీ వద్దు..ఉపాధి హామీయే కావాలి

చండీగఢ్: కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన వీబీ–జీ రామ్ జీ చట్టానికి వ్యతిరేకంగా పంజాబ్ అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం చేసింది. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిరుపేదలు, రోజు కూలీల పొట్టగొట్టేందుకే మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం(ఎంజీఎన్‌ఆర్‌ఈజీఏ)ను ఉద్దేశపూర్వకంగా రద్దు చేసిందని ఆ తీర్మానంలో పేర్కొంది. వెంటనే ఉపాధి హామీ పథకాన్ని యథాతథంగా అమలు చేయాలని కేంద్రాన్ని కోరాలని ప్రభుత్వానికి సిఫారసు చేసింది. పంజాబ్‌లోని ఆప్ ప్రభుత్వం వీబీ–జీ రామ్ జీ వ్యతిరేక చర్చ కోసమే మంగళవారం ప్రత్యేకంగా అసెంబ్లీని సమావేశపర్చింది.

డ్రగ్స్ బోటు అనుమానం.. అమెరికా 30వ దాడి

వాషింగ్టన్: పసిఫిక్ సముద్ర జలాల్లో మాదకద్రవ్యాలను సరఫరా చేస్తున్నదనే అనుమానంతో మరో బోటుపై దాడి జరిపినట్లు అమెరికా మిలటరీ ప్రకటించింది. ఈ బోటు నార్కో ట్రాఫికింగ్‌కు పాల్పడుతోందని యూఎస్ సదరన్ కమాండ్ సోషల్ మీడియాలో ఆరోపించింది. ఓ వీడియోను విడుదల చేసింది. ఇందుకు సంబంధించిన ఆధారాలను మాత్రం పేర్కొనలేదు. సముద్ర జలాల్లో ముందుకు సాగుతున్న ఓ బోటులో రెండు పేలుళ్లు సంభవించినట్లు అందులో కనిపిస్తోంది. కాగా, సెప్టెంబర్ నుంచి అమెరికా ప్రభుత్వం డ్రగ్స్ బోట్లనే పేరుతో చేపట్టిన దాడుల్లో ఇది 30వది. ఈ దాడుల్లో ఇప్పటి వరకు కనీసం 107 మంది ప్రాణాలు కోల్పోయారు. అమెరికా మిలటరీ సోమవారం వెనిజులాలోని ఓ నౌకాశ్రయంపై దాడి జరిపినట్లు అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. అక్కడి బోట్లలో డ్రగ్స్ నింపి ఉన్నాయని ఆయన ఆరోపించారు.

కులతత్వం వల్ల కలిగే దుష్పరిణామం?

సివిల్స్, గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

సోషియాలజీ

సామాజిక అసమానతలు, సామాజిక వెలి, కులతత్వం, మతతత్వం, బాల కార్మిక వ్యవస్థ, అంగవైకల్యం, వృద్ధులు

1. 'సామాజిక వెలి' అనే పదాన్ని మొదటిసారి ఉపయోగించిన వ్యక్తి?
ఎ) హట్టన్ బి) రెనీ లీనియర్
సి) ఎం.ఎన్. శ్రీనివాస్ డి) హెర్బర్ట్ రిస్లే
2. సామాజిక అసమానతలకు ప్రధాన కారణాలు ఏ రకమైనవి?
ఎ) రాజకీయ పరమైనవి
బి) సాంస్కృతిక పరమైనవి
సి) ఆర్థిక పరమైనవి డి) పైవన్నీ
3. 'సామాజిక వెలి' అనే పదాన్ని మొదటగా ఏ దేశ పరిస్థితులను ఉదహరించడానికి ఉపయోగించారు?
ఎ) అమెరికా బి) ఈజిప్ట్
సి) ఫ్రాన్స్ డి) ఇండియా
4. కింది వాటిలో సామాజిక వెలి దుష్ఫలితం ఏది?
ఎ) వివక్ష బి) వలసలు
సి) నిరుద్యోగం డి) పైవన్నీ
5. కింది వాటిలో సామాజిక స్తరీకరణ (Social Stratification) రూపం ఏది?
ఎ) కులం బి) బానిసత్వం
సి) వర్గం డి) పైవన్నీ
6. సామాజిక అసమానతలను రూపుమాపడానికి ఏం చేయాలి?
ఎ) విద్యను పెంపొందించాలి
బి) ఆర్థిక సమానత్వం సాధించాలి
సి) అభివృద్ధి కార్యక్రమాల్లో వివక్ష లేకుండా చూడాలి
డి) పైవన్నీ
7. కులతత్వం బాగా పెరగడానికి కారణం?
ఎ) ఓటు బ్యాంకు రాజకీయాలు
బి) సమాచార సాంకేతికత
సి) ఆర్థిక అసమానత్వం
డి) పైవన్నీ
8. జతపరచండి.
గ్రూప్ – ఎ
a. క్యాస్ట్ ఇన్ మోడ్రన్ ఇండియా
b. క్యాస్ట్ అండ్ రేస్ ఇన్ ఇండియా
c. క్యాస్ట్ ఇన్ ఇండియా
d. ద హిందూ క్యాస్ట్ సిస్టమ్
గ్రూప్ – బి
i. ఎం.ఎన్. శ్రీనివాస్
ii. జి.ఎస్. ఘుర్యే
iii. జె.హెచ్. హట్టన్
iv. హెరాల్డ్
ఎ) a-i, b-ii, c-iii, d-iv
బి) a-i, b-iii, c-ii, d-iv
సి) a-ii, b-iii, c-i, d-iv
డి) a-iv, b-i, c-iii, d-ii
9. కింది వాటిలో కులతత్వం వల్ల కలిగే దుష్పరిణామం ఏది?
ఎ) జాతీయ భావాలకు భంగం కలగడం
బి) ప్రజాస్వామ్యం నిర్వీర్యం చెందడం
సి) సామాజిక అవ్యవస్థత
డి) పైవన్నీ
10. కింది వాటిలో కులతత్వ నిర్మూలనకు దోహదపడే అంశం ఏది?
ఎ) విద్యా వ్యాప్తి
బి) కులాంతర వివాహాలు
సి) సాంస్కృతిక- ఆర్థిక సమానత్వం
డి) పైవన్నీ
11. రిజర్వేషన్లు కల్పించాలని ఒక సామాజిక వర్గం చేసిన ఆందోళనల్లో భాగంగా రైలును తగులబెట్టిన ఘటన ఎక్కడ జరిగింది?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) తెలంగాణ
సి) హరియాణా డి) రాజస్థాన్
12. 2016 జనవరిలో హరియాణా ముఖ్యమంత్రి మనోహర్‌లాల్ కట్టర్ 'ఖాప్ పంచాయతీ'లను నిర్మూలించడం సాధ్యం కాదు అని పేర్కొన్నారు. ఈ 'ఖాప్ పంచాయతీ'లకు సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
ఎ) ఇవి కుల పంచాయతీలు
బి) ఇవి చట్ట వ్యతిరేకమైనవి
సి) పరువు హత్యలకు కారణం అవుతున్నాయి
డి) పైవన్నీ
13. కింది వాటిలో కులతత్వానికి కారణం ఏది?
ఎ) కుల ప్రతిష్టల భావన
బి) అంతర్వివాహ నియమం
సి) నగరీకరణ, సోషల్ నెట్‌వర్కింగ్ సైట్లు
డి) పైవన్నీ
14. జతపరచండి.
a. ఆర్టికల్ – 14
b. ఆర్టికల్ – 17
c. ఆర్టికల్ – 46
i. చట్టం ముందు అందరూ సమానులే
ii. అస్పృశ్యత నివారణ
iii. బలహీన వర్గాల అభివృద్ధికి చర్యలు
ఎ) a-i, b-ii, c-iii
బి) a-iii, b-ii, c-i
సి) a-ii, b-i, c-iii
డి) a-i, b-iii, c-ii
15. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల (అత్యాచారాల నిరోధక) చట్టం–1989కు కేంద్ర ప్రభుత్వం సవరణలు చేసింది. దీని ప్రకారం వారి హక్కులకు భంగం కలిగిస్తే గరిష్టంగా ఎంత కాలం శిక్ష పడుతుంది?
ఎ) 10 ఏళ్లు బి) 15 ఏళ్లు
సి) 20 ఏళ్లు డి) 5 ఏళ్లు
16. కులం అనే పదం 'కాస్టా' అనే ఏ భాషా పదం నుంచి ఆవిర్భవించింది?
ఎ) ఇంగ్లిష్ బి) పోర్చుగీసు
సి) స్పానిష్, పోర్చుగీసు
డి) పైవేవీ కావు
17. 1992 డిసెంబర్ 6న బాబ్రీ మసీదును కూల్చివేసినప్పుడు దేశ ప్రధాని ఎవరు?
ఎ) పి.వి. నరసింహారావు
బి) అటల్ బిహారీ వాజ్‌పేయ్
సి) ఐ.కె. గుజ్రాల్
డి) చంద్రశేఖర్
18. కింది వాటిలో మతతత్వానికి కారణం ఏమిటి?
ఎ) మత ఛాందస వాదం
బి) బ్రిటిష్ పరిపాలన విధానాలు
సి) దేశ విభజన పరిస్థితులు
డి) పైవన్నీ
19. సంఘటనలు – విచారణ కమిటీలకు సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
ఎ) బాబ్రీ మసీదు విధ్వంసం – జస్టిస్ లిబర్‌హన్ కమిషన్
బి) బొంబాయి అల్లర్లు(1992) – జస్టిస్ శ్రీకృష్ణ కమిషన్
సి) గోద్రా అల్లర్ల(2002)పై మొదటిసారి వేసిన కమిషన్ – కె.జి. షా కమిషన్
డి) పైవన్నీ
20. గోద్రా అల్లర్లు– 2002పై విచారణ కోసం రెండోసారి నియమించిన కమిషన్ ఏది?
ఎ) కె.జి. షా కమిషన్
బి) నానావతి కమిషన్
సి) శ్రీకృష్ణ కమిషన్
డి) ఏదీకాదు
21. కింది వాటిలో మత ఉద్రిక్తతలకు నివారణోపాయం ఏది?
ఎ) లౌకిక దృక్పథాలను అభివృద్ధి పరచడం
బి) మత రాజకీయ సంస్థలపై నిషేధం విధించడం
సి) ఆర్థిక పరిస్థితులను మెరుగు పరచడం
డి) పైవన్నీ
22. 'మతం మత్తు లాంటిది' అని వ్యాఖ్యానించిన వారు?
ఎ) మార్క్స్ బి) ఎం.ఎన్. శ్రీనివాస్
సి) హెగెల్ డి) లెనిన్
23. భారత రాజ్యాంగం ప్రకారం అల్పసంఖ్యాక వర్గాలకు రక్షణ కల్పించే ప్రకరణలు ఏవి?
ఎ) ప్రకరణలు 29, 30
బి) ప్రకరణలు 14, 18
సి) ప్రకరణలు 23, 24
డి) ప్రకరణలు 25, 28
24. పార్లమెంటు చేసిన చట్టం ప్రకారం బాల నేరస్థులుగా పరిగణించడానికి కనీస వయసు ఎంత?
ఎ) 18 ఏళ్లు బి) 16 ఏళ్లు
సి) 20 ఏళ్లు డి) 21 ఏళ్లు
25. కింది వాటిలో స్త్రీలపై జరుగుతున్న దాడులకు కారణం ఏది?
ఎ) వరకట్న దాహం బి) పాశ్చాత్యీకరణ
సి) పోర్నోగ్రఫీ డి) పైవన్నీ

26. కింది వాటిలో ఏ దశాబ్దాన్ని ఐక్యరాజ్యసమితి 'మహిళా దశాబ్దం'గా ప్రకటించింది?
ఎ) 1975–1985 బి) 2005–2015
సి) 1955–1965 డి) 1965–1975
27. కింద పేర్కొన్న ఏ కేసులో సుప్రీంకోర్టు మహిళలకు పని ప్రదేశంలో లైంగిక వేధింపుల నుంచి రక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు మార్గదర్శకాలు జారీ చేసింది?
ఎ) విశాఖ వర్సెస్ రాజస్థాన్
బి) షాబానో వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా
సి) అరుణారాయ్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా
డి) మాడిసన్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా
28. జతపరచండి.

గ్రూప్–ఎ	గ్రూప్–బి
a) వరకట్న నిషేధ చట్టం	i) 2013
b) సమాన వేతన చట్టం	ii) 2005
c) గృహ హింస నిరోధక చట్టం	iii) 1976
d) నిర్భయ చట్టం	iv) 1961

ఎ) a-i, b-ii, c-iii, d-iv,
బి) a-iv, b-iii, c-i, d-ii
సి) a-iv, b-i, c-ii, d-iii
డి) a-iv, b-iii, c-ii, d-i
29. 1992లో ఏర్పాటు చేసిన జాతీయ మహిళా కమిషన్ మొదటి అధ్యక్షురాలు ఎవరు?
ఎ) జయంతీ పట్నాయక్
బి) మోహిని గిరి
సి) పూర్ణిమా అద్వానీ
డి) లలిత కుమార మంగళం
30. జతపరచండి.
గ్రూప్– ఎ
a. అస్పృశ్యత నివారణ
b. సమాన పనికి సమాన వేతనం
c. స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు
d. మహిళల అక్రమ రవాణా నివారించడం
గ్రూప్– బి
i. అధికరణ–17
ii. అధికరణ– 39 (డి)
iii. అధికరణ– 243 (డి)
iv. అధికరణ –23
ఎ) a-i, b-ii, c-iii, d-iv
బి) a-iv, b-iii, c-ii, d-i
సి) a-ii, b-i, c-iv, d-iii
డి) a-iv, b-i, c-iii, d-ii
31. 'ఇందిరాగాంధీ జాతీయ వృద్ధాప్య పింఛన్ల పథకం'ను ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 1975 బి) 1985
సి) 1995 డి) 2005
32. 'ది అన్–టచబుల్స్' గ్రంథ రచయిత? *(సీడీపీవో–2013)*
ఎ) ఎం.ఎన్. శ్రీనివాస్
బి) డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్
సి) ఘుర్యే డి) గాంధీ
33. అస్పృశ్యులను మొదటిసారిగా 'హరిజనులు' అని సంబోధించింది ఎవరు? *(సీడీపీవో–2013)*
ఎ) లాల్ బహదూర్ శాస్త్రి
బి) డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్
సి) విద్యాసాగర్ డి) గాంధీ
34. కులతత్వం అంటే ఏమిటి? *(సివిల్స్–1993)*
ఎ) స్వీయ కులం పట్ల పక్షపాతం
బి) సొంత కులం పట్ల పక్షపాతం– ఇతర కులాల పట్ల విరోధం
సి) ప్రతి కులం పట్ల పక్షపాతం
డి) కొన్ని కులాల పట్ల పక్షపాతం
35. ప్రపంచ వికలాంగుల సంక్షేమ దినోత్సవం ఎప్పుడు?
ఎ) డిసెంబర్–3 బి) నవంబర్–3
సి) అక్టోబర్–3 డి) జనవరి–3
36. భారత్‌లో వికలాంగులు 2001లో 2.19 కోట్లు ఉండగా 2011లో ఆ సంఖ్య 2.68 కోట్లకు పెరిగింది. వీరిలో ఎక్కువ శాతం ఎవరు ఉన్నారు?
ఎ) చాలన వైకల్యం బి) వినికిడి సమస్య
సి) దృష్టి సమస్య డి) బుద్ధి మాంద్యం
37. కింది వాటిలో సరైన వాక్యం ఏది?
ఎ) కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో వికలాంగులకు 3 శాతం రిజర్వేషన్లు కల్పించారు.
బి) అధికరణ–42 వికలాంగుల సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలుపుతుంది.
సి) తెలంగాణ రాష్ట్రంలో 'ఆసరా' పథకం కింద వికలాంగులకు ప్రతి నెలా రూ.1500 ఆర్థిక సహాయం అందిస్తున్నారు
డి) పైవన్నీ
38. చట్టం, రూపొందించిన సంవత్సరానికి సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
ఎ) ది పర్సన్ విత్ డిసేబిలిటీస్ యాక్ట్–1995
బి) ది నేషనల్ ట్రస్టు యాక్ట్–1999
సి) మానసిక ఆరోగ్య చట్టం–1987 (Mental Health Act)
డి) పైవన్నీ
39. కింది వాటిలో సరైంది ఏది?
ఎ) పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ది ఫిజికల్లీ హ్యాండీక్యాప్డ్ – న్యూఢిల్లీ
బి) నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ విజువల్లీ హ్యాండీకాప్డ్– డెహ్రాడూన్
సి) నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఆర్థోపెడికల్లీ హ్యాండీకాప్డ్ – కోల్‌కతా
డి) పైవన్నీ
40. బాల కార్మిక వ్యవస్థ (నిషేధ, నియంత్రణ) చట్టం ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది?
ఎ) 1984 బి) 1985
సి) 1986 డి) 1987
41. భారత రాజ్యాంగంలో బాల కార్మిక వ్యవస్థను ప్రత్యక్షంగా నిషేధిస్తున్న ఆర్టికల్ ఏది?
ఎ) ఆర్టికల్–14 బి) ఆర్టికల్–24
సి) ఆర్టికల్ –25 డి) ఆర్టికల్–41
42. తెలంగాణలో వికలాంగులు ఏ జిల్లాలో అధికంగా ఉన్నారు?
ఎ) ఆదిలాబాద్ బి) నిజామాబాద్
సి) కరీంనగర్ డి) రంగారెడ్డి
43. వేదకాలంలో స్త్రీ అంతస్తు ఏ విధంగా ఉండేది? *(ఏపీపీఎస్సీ–2002)*
ఎ) చాలా తక్కువ స్థాయి
బి) కొంత వరకు ఉన్నత స్థాయి
సి) పురుషుల కంటే ఉన్నత స్థాయి
డి) సరిపోల్చలేని స్థాయి
44. జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్‌ను ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?
ఎ) 2007 బి) 2008
సి) 2009 డి) 2010

సమాధానాలు

1) బి	2) డి	3) సి	4) డి	5) డి
6) డి	7) డి	8) ఎ	9) డి	10) డి
11) ఎ	12) డి	13) డి	14) ఎ	15) ఎ
16) సి	17) ఎ	18) డి	19) డి	20) బి
21) డి	22) ఎ	23) ఎ	24) బి	25) డి
26) ఎ	27) ఎ	28) డి	29) ఎ	30) ఎ
31) సి	32) బి	33) డి	34) బి	35) ఎ
36) ఎ	37) డి	38) డి	39) డి	40) సి
41) బి	42) ఎ	43) సి	44) ఎ	

గమనంలో ఉన్న వాహన చక్రాల చలనం?

యాంత్రిక శాస్త్రం

1. కింద పేర్కొన్న ఏ సూత్రంపై ఆధారపడి రాకెట్ పనిచేస్తుంది?
ఎ) శక్తి నిత్యత్వ నియమం
బి) బెర్నౌలీ నియమం
సి) అవగాడ్రో సిద్ధాంతం
డి) ద్రవ్యవేగ నిత్యత్వ నియమం
2. గుర్రపుస్వారీ చేసేవారు గుర్రం హఠాత్తుగా ముందుకు కదిలితే పడిపోయే ప్రమాదం ఉంది. దీనికి కారణమేమిటి?
ఎ) జడత్వ భ్రామకం
బి) ద్రవ్యరాశి నిత్యత్వ నియమం
సి) నిశ్చల జడత్వం
డి) న్యూటన్ మూడో గమన నియమం
3. క్రికెట్ ఆటగాడు బంతిని క్యాచ్ పట్టుకోవడానికి ముందు చేతులు వెనుకకు లాగుతాడు. ఎందుకంటే ..?
ఎ) బంతి నిశ్చల స్థితికి వస్తుంది
బి) బంతి త్వరణం చెందుతుంది
సి) బంతి ఎక్కువ బలాన్ని కలుగజేస్తుంది
డి) బంతి తక్కువ బలాన్ని కలుగజేస్తుంది
4. మీగడను వేరుచేసే యంత్రంలో ఎలాంటి బలం పనిచేస్తుంది?
ఎ) అపకేంద్ర బలం బి) అభికేంద్ర బలం
సి) కేంద్రక బలం కానిది
డి) బాహ్య బలం
5. లిఫ్టులో ఉన్న వ్యక్తిపై పనిచేసే బలం కింది ఏ సందర్భంలో ఎక్కువ?
ఎ) లిఫ్ట్ త్వరణంతో కిందికి వస్తున్నప్పుడు
బి) లిఫ్ట్ త్వరణంతో పైకి వెళుతున్నప్పుడు
సి) లిఫ్ట్ సమవేగంతో కిందికి వస్తున్నప్పుడు
డి) లిఫ్ట్ సమవేగంతో పైకి వెళుతున్నప్పుడు
6. లిఫ్ట్‌లో ఉన్న వ్యక్తి దృశ్య భారం నిజ భారం కంటే ఏ సందర్భంలో తక్కువ?
ఎ) లిఫ్ట్ త్వరణంతో పైకి వెళుతున్నప్పుడు
బి) లిఫ్ట్ త్వరణంతో కిందికి వస్తున్నప్పుడు
సి) లిఫ్ట్ సమవేగంతో పైకి వెళుతున్నప్పుడు
డి) లిఫ్ట్ సమవేగంతో కిందికి వస్తున్నప్పుడు
7. మజ్జిగ చిలికినప్పుడు వెన్న వేరుపడటానికి కారణమేమిటి?
ఎ) అపకేంద్ర బలం బి) గురుత్వ బలం
సి) ఘర్షణ బలం డి) అయస్కాంత బలం
8. బస్సు మలుపు తిరిగేటప్పుడు అందులో ప్రయాణించే వ్యక్తి ఒక వైపు వంగుతాడు. దీనికి కారణం ఏమిటి?
ఎ) గమన జడత్వం బి) దిశా జడత్వం
సి) వేగ జడత్వం డి) స్థిర జడత్వం
9. కింది వాటిలో అపకేంద్ర బలంపై ఆధారపడి పనిచేసేది ఏది?
ఎ) కప్పీ బి) వాషింగ్ మెషిన్
సి) స్క్రూడ్రైవర్ డి) సామాన్యలోలకం
10. ధనస్సులో సంధించిన బాణం ఏ శక్తిని కలిగి ఉంటుంది?
ఎ) గతిజ శక్తి బి) స్థితిజ శక్తి
సి) ఘర్షణ శక్తి డి) గురుత్వ శక్తి
11. విరామంలో ఉన్న వస్తువు కింది వాటిలో దేన్ని కలిగి ఉంటుంది?
ఎ) జడత్వం బి) బలం
సి) వేగం డి) ద్రవ్యవేగం
12. గాలిలో ప్రయాణిస్తున్న విమానానికి ఉండే శక్తి ఏది?
ఎ) స్థితిజ శక్తి బి) గతిజ శక్తి
సి) ఎ, బి డి) ఏ శక్తి ఉండదు
13. పడవపై నుంచి ఒక వ్యక్తి ఒడ్డు పైకి దూకినప్పుడు పడవ వెనక్కి జరుగుతుంది. దీన్ని ఏ సూత్రం ఆధారంగా వివరించవచ్చు?
ఎ) న్యూటన్ మొదటి గమన నియమం
బి) న్యూటన్ రెండో గమన నియమం
సి) న్యూటన్ మూడో గమన నియమం
డి) న్యూటన్ గురుత్వాకర్షణ నియమం
14. ఒక వస్తువు భారం విషయంలో కింది వాటిలో సరైంది ఏది?
ఎ) భూతలంపై ఎక్కడైనా సమానం
బి) ధ్రువాల వద్ద గరిష్ఠం
సి) భూమధ్యరేఖ వద్ద గరిష్ఠం
డి) చదునైన భూమిపై కంటే గుట్టలపై ఎక్కువ
15. ఒక వస్తువును భూమిపై నుంచి చంద్రుడి పైకి తీసుకువెళితే ..?
ఎ) దాని ద్రవ్యరాశి మారుతుంది, భారం స్థిరంగా ఉంటుంది
బి) ద్రవ్యరాశి, భారం.. రెండూ మార్పు చెందుతాయి
సి) ద్రవ్యరాశి స్థిరం, భారం మార్పు చెందుతుంది
డి) ద్రవ్యరాశి, భారం రెండూ స్థిరంగా ఉంటాయి
16. గమన నియమాలను ప్రతిపాదించింది ఎవరు?
ఎ) జాన్ డాల్టన్ బి) న్యూటన్
సి) ఫారడే డి) ఐన్‌స్టీన్
17. న్యూటన్ ప్రతిపాదించిన గమన నియమాల్లో దేనికి అధిక ప్రాధాన్యం ఉంది?
ఎ) మొదటి నియమం
బి) రెండో నియమం
సి) మూడో నియమం
డి) అన్నింటికీ సమాన ప్రాధాన్యం ఉంది
18. కింది వారిలో యాంత్రిక శాస్త్ర పరిశోధనలతో సంబంధం లేని శాస్త్రవేత్త?
ఎ) న్యూటన్ బి) గెలీలియో
సి) అరిస్టాటిల్ డి) మేడమ్ క్యూరీ

టెట్/డీఎస్సీ- ప్రత్యేకం

భౌతిక శాస్త్రం

19. కొండను ఎక్కుతున్న వ్యక్తి ముందుకు వంగుతాడు. కారణమేమిటి?
ఎ) పడిపోకుండా ఉండటానికి
బి) వేగం పెంచుకోవడానికి
సి) అలసటను తగ్గించడానికి
డి) స్థిరత్వం పెంచడానికి
20. రాకెట్, జెట్ విమానాలు పనిచేయడంలో ఇమిడి ఉన్న న్యూటన్ గమన నియమం ఏది?
ఎ) మొదటి నియమం
బి) రెండో నియమం
సి) మూడో నియమం
డి) పైవన్నీ
21. వస్తువు ఏ భౌతిక రాశిపై జడత్వం ఆధారపడి ఉంటుంది?
ఎ) ద్రవ్యరాశి బి) ఆకారం
సి) రంగు డి) వైశాల్యం
22. ప్రచోదనానికి ప్రమాణం?
ఎ) న్యూటన్–మీటర్
బి) న్యూటన్–సెకన్
సి) న్యూటన్/మీటర్
డి) న్యూటన్/సెకన్
23. 60 కిలోల ద్రవ్యరాశి ఉన్న ఒక వ్యక్తి లిఫ్ట్‌లో ప్రయాణిస్తున్నప్పుడు ఆ లిఫ్ట్ తీగలు తెగితే వ్యక్తి భారం?
ఎ) 60 కిలోలు బి) 0 కిలోలు
సి) 680 కిలోలు డి) 609.0 కిలోలు
24. కొబ్బరి చెట్టుపై ఉన్న కోతికి తుపాకీతో గురిపెట్టి ట్రిగ్గరు నొక్కే సమయంలో.. ఆ కోతి కిందకు జారడం ప్రారంభిస్తే బుల్లెట్?
ఎ) కోతిని తాకుతుంది
బి) కోతి పైభాగం నుంచి తాకకుండా వెళుతుంది
సి) కోతి కింది భాగం నుంచి తాకకుండా వెళుతుంది
డి) చెప్పలేం
25. వంపు మార్గంలో వాహనం సురక్షితంగా ప్రయాణించాలంటే దాని గరిమనాభి స్థానం ఏ భాగంలో ఉండాలి?
ఎ) పైన బి) మధ్య
సి) కింద డి) వెనక
26. అంతర్గత బలాల మధ్య మార్పు దేనిలో కలుగుతుంది?
ఎ) బాంబు విస్ఫోటం
బి) వాహన గమనం
సి) గ్రహాల చలనం
డి) పైవన్నీ
27. బలానికి అంతర్జాతీయ ప్రమాణం ఏది?
ఎ) జౌల్ బి) ఎర్గ్
సి) ఆంపియర్ డి) న్యూటన్
28. పరావలయ మార్గంలో ప్రయాణిస్తున్న బాంబు మార్గమధ్యంలో విస్ఫోటం చెందితే దాని ద్రవ్యరాశి కేంద్రం ప్రయాణించే మార్గం?
ఎ) వక్ర మార్గం బి) రుజు మార్గం
సి) పరావలయ మార్గం
డి) దీర్ఘవృత్తాకార మార్గం
29. భ్రమణ చలనంలో ఉన్న వస్తువుకు ఉండే నిజమైన బలం?
ఎ) అభికేంద్ర బలం బి) అపకేంద్ర బలం
సి) విరూపకార బలం
డి) బాహ్య బలం
30. భూమి చుట్టూ నిర్దిష్ట కక్ష్యలో పరిభ్రమిస్తున్న కృత్రిమ ఉపగ్రహం నియంత్రణ కోల్పోయినప్పుడు ఏ మార్గంలో ప్రయాణిస్తుంది?
ఎ) వృత్తాకార మార్గానికి కోణీయంగా అవతలి వైపు
బి) వృత్తాకార మార్గానికి లంబంగా
సి) వృత్తాకార మార్గానికి సమాంతరంగా
డి) వృత్తాకార మార్గానికి 60° కోణీయంగా అవతలి వైపు
31. వంపు మార్గంపై ప్రయాణిస్తున్న వాహనానికి కావాల్సిన అభికేంద్ర బలం ఎక్కడి నుంచి లభిస్తుంది?
ఎ) ఇంజన్ బి) బ్రేకులు
సి) చక్రాలు, రోడ్డు ఉపరితలానికి మధ్య ఉండే ఘర్షణ బలాల వల్ల
డి) స్టీరింగ్
32. వాషింగ్ మెషిన్ పనిచేయడంలో ఉండే బలం ఏది?
ఎ) అపకేంద్ర బలం బి) అభికేంద్ర బలం
సి) ఘర్షణ బలం డి) పైవన్నీ
33. భూమి చుట్టూ పరిభ్రమిస్తున్న కృత్రిమ ఉపగ్రహానికి కావాల్సిన అభికేంద్ర బలం ఎక్కడి నుంచి లభిస్తుంది?
ఎ) సౌరపలకలు బి) భూమి
సి) సూర్యుడు
డి) భూమి, కృత్రిమ ఉపగ్రహం మధ్య ఉండే విశ్వగురుత్వాకర్షణ బలం
34. నిలువు వృత్తంలో చలిస్తున్న జెట్ విమాన వేగం వృత్తం ఏ స్థానం వద్ద గరిష్ఠంగా ఉంటుంది?
ఎ) ఉన్నతం బి) నిమ్నతం
సి) వృత్త కేంద్రం
డి) వేగం అన్ని స్థానాల్లో సమానం
35. భూమి ఉత్తర ధ్రువం నుంచి దక్షిణ ధ్రువానికి చేసిన రంధ్రంలో జారవిడిచిన వస్తువు ఎక్కడికి చేరుతుంది?
ఎ) ఉత్తర ధ్రువం బి) దక్షిణ ధ్రువం
సి) భూ కేంద్రం
డి) రెండు ధ్రువాల మధ్య సరళ హరాత్మక చలనం చేస్తుంది
36. గమనంలో ఉన్న వాహన చక్రాల చలనం?
ఎ) సరళ హరాత్మక బి) రేఖీయ
సి) భ్రమణ డి) బి, సి
37. పుటాకారంలో ఉన్న రోడ్డుపై ఒక బంతి చేసే చలనం?
ఎ) రేఖీయ బి) కోణీయ
సి) సరళ హరాత్మక డి) పైవన్నీ
38. ఉపగ్రహం తక్కువ వ్యాసార్ధం ఉన్న కక్ష్యలో నుంచి ఎక్కువ వ్యాసార్ధం ఉన్న కక్ష్యలోకి ప్రవేశించినప్పుడు దాని రేఖీయ వేగం?
ఎ) పెరుగుతుంది బి) తగ్గుతుంది
సి) మారదు డి) శూన్యం
39. కింది వాటిలో శక్తికి ప్రమాణం ఏది?
ఎ) ఎర్గ్ బి) జౌల్
సి) ఎలక్ట్రాన్–ఓల్ట్ డి) పైవన్నీ
40. కదులుతున్న రైలులో ప్రయాణికుడి శక్తి?
ఎ) గతిజ శక్తి బి) స్థితిజ శక్తి
సి) యాంత్రిక శక్తి డి) ఉష్ణ శక్తి
41. రిజర్వాయర్‌లోని నీటికి ఉండే శక్తి ఏమిటి?
ఎ) గతిజ శక్తి బి) స్థితిజ శక్తి
సి) యాంత్రిక శక్తి డి) రసాయన శక్తి
42. యాంత్రిక శక్తిని విద్యుత్ శక్తిగా మార్చేది?
ఎ) ట్రాన్స్‌ఫార్మర్ బి) బ్యాటరీ
సి) సైకిల్ డైనమో డి) విద్యుత్ మోటారు
43. కదులుతున్న రైలు నుంచి ఒక వస్తువును బయటకు జారవిడిచినప్పుడు అది ప్రయాణించే మార్గం?
ఎ) సరళ రేఖ బి) వృత్తాకారం
సి) దీర్ఘవృత్తాకారం డి) పరావలయం
44. విద్యుత్‌తో పనిచేసే యంత్ర సామర్థ్యానికి కొలమానం?
ఎ) ఎర్గ్ బి) వాట్
సి) కెలోరీ డి) ఆంపియర్
45. తిరుగుతున్న సీలింగ్ ఫ్యాన్ రెక్కలకు ఉండే శక్తి?
ఎ) గతిజ శక్తి బి) భ్రమణ శక్తి
సి) స్థితిజ శక్తి డి) బి, సి
46. గుర్రాలు బండిని లాగుతున్నప్పుడు శక్తి రూపాంతరం?
ఎ) కండర శక్తి గతిజ శక్తిగా మారుతుంది
బి) గతిజ శక్తి కండర శక్తిగా మారుతుంది
సి) కండర శక్తి స్థితిజ శక్తిగా మారుతుంది
డి) స్థితిజ శక్తి గతిజ శక్తిగా మారుతుంది
47. కింది దిశలో కదులుతున్న లిఫ్ట్‌లో ఉన్న ఒక వ్యక్తి తన చేతిలోని బంతిని జారవిడిస్తే.. అది?
ఎ) కిందికి పడుతుంది
బి) పైకి కదులుతుంది
సి) లిఫ్ట్ మధ్య బిందువు వద్ద ఆగుతుంది
డి) సరళ హరాత్మకంగా చలిస్తుంది
48. లిఫ్ట్‌ను కనుగొన్న శాస్త్రవేత్త?
ఎ) జాన్సన్ బి) ఓటీస్
సి) న్యూటన్ డి) ఫారడే
49. పై దిశలో కదులుతున్న లిఫ్ట్‌లో వేలాడదీసిన లఘులోలకం ఆవర్తన కాలం?
ఎ) పెరుగుతుంది బి) తగ్గుతుంది
సి) మారదు డి) శూన్యం
50. ఒక వ్యక్తి భూమిపై మీటరు ఎత్తుకు ఎగరగలడు. అదే వ్యక్తి చంద్రునిపై ఎగరగలిగే ఎత్తు ఎంత?
ఎ) 1 మీ. బి) 1/6 మీ.
సి) 6 మీ. డి) 10 మీ.

సమాధానాలు

1) డి;	2) సి;	3) సి;	4) ఎ;	5) బి;
6) బి;	7) ఎ;	8) బి;	9) బి;	10) బి;
11) ఎ;	12) సి;	13) సి;	14) బి;	15) సి;
16) బి;	17) బి;	18) డి;	19) డి;	20) సి;
21) ఎ;	22) బి;	23) బి;	24) ఎ;	25) సి;
26) ఎ;	27) డి;	28) సి;	29) ఎ;	30) ఎ;
31) సి;	32) ఎ;	33) డి;	34) బి;	35) డి;
36) డి;	37) సి;	38) బి;	39) డి;	40) సి;
41) బి;	42) సి;	43) డి;	44) బి;	45) డి;
46) ఎ;	47) ఎ;	48) బి;	49) బి;	50) సి.

‘హైదరాబాద్ ఫర్ హైదరాబాదీస్’ నినాదం ఇచ్చినవారు?

తెలంగాణ భావన చారిత్రక నేపథ్యం

ముల్కీ ఉద్యమం - పరిణామాలు

1. ముల్కీ సమస్యల వల్ల హత్యకు గురైన ప్రధాని మహ్మద్ గవాన్(బీజాపూర్)కు సంబంధించి కింది వాటిలో ఏది నిజం?
   1) బీదర్‌లో అతి ప్రసిద్ధి చెందిన విద్యా భవనం(మదర్సా) నిర్మించాడు
   2) ఖ్వాజా మహ్మద్ గిలానీ రాజు వద్ద ప్రధానిగా పనిచేశాడు
   3) మహ్మద్‌షా-3 మరణానంతరం గోల్ గుంబజ్ నిర్మించాడు
   ఎ) 1 మాత్రమే బి) 1, 2 మాత్రమే
   సి) 1, 3 మాత్రమే డి) 2, 3 మాత్రమే
2. ‘ముల్కీ’ నిబంధనలు రద్దు చేసిన అంశంలో కింది వాటిలో వాస్తవమైంది?
   1) 1973లో రద్దు చేశారు
   2) ప్రెసిడెన్షియల్ ఆర్డర్ (1975) ద్వారా రద్దు చేశారు
   3) 1985లో 610 జీవో ద్వారా రద్దు చేశారు
   ఎ) 1 మాత్రమే బి) 2 మాత్రమే
   సి) 3, 4 మాత్రమే డి) 1, 2 మాత్రమే
3. 1969 తెలంగాణ ఉద్యమంలో జరిగిన వివిధ సంఘటనలను క్రమ పద్ధతిలో అమర్చండి?
   1) పన్నుల సత్యాగ్రహ ఉద్యమం(వరంగల్)
   2) స్త్రీల సత్యాగ్రహం(అబిడ్స్)
   3) కాసు బ్రహ్మానంద రెడ్డి నేతృత్వంలో అఖిలపక్ష సమావేశం
   4) కుమార్ లలిత్ కమిటీ
   ఎ) 1, 2, 3, 4 బి) 4, 3, 2, 1
   సి) 3, 4, 1, 2 డి) 3, 4, 2, 1
4. ‘హైదరాబాద్‌లోని ఉద్యోగాలు హైదరాబాదీలకే’ అనే నినాదం ఎప్పుడు వచ్చింది?
   ఎ) 1888 బి) 1919 సి) 1935 డి) 1948
5. కుమార్ లలిత్ కమిటీకి సంబంధించి అవాస్తవమైంది?
   1) అతను డిప్యూటీ కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్
   2) తెలంగాణకు చెందిన రూ. 34.10 కోట్ల మిగులు ధనాన్ని ఆంధ్రకు తరలించినట్లుగా పేర్కొన్నారు
   3) తెలంగాణకు చెందిన 283 మిలియన్ రూపాయలు తరలించారు.
   ఎ) 1 మాత్రమే బి) 2 మాత్రమే
   సి) 3 మాత్రమే డి) 2, 3 మాత్రమే
6. 1969 ఉద్యమం నేపథ్యంలో నిరాహార దీక్షలు చేసిందెవరు?
   1) కృష్ణ 2) రవీంద్రనాథ్
   3) అనురాధ 4) పట్టాభిరామయ్య

   ఎ) 2 మాత్రమే బి) 2,3 మాత్రమే
   సి) 1, 2, 3 మాత్రమే డి) పైవారందరూ
7. కింది వాటిలో అవాస్తవమైంది ఏది?
   1) 1901లో ప్రధానిగా కిషన్ పర్షాద్ నియామకం
   2) నిజాం రాజ్యంలో ఆర్థికశాఖ కార్యదర్శిగా ఆంగ్లేయుడైన కాసన్‌వాకర్ నియామకం
   3) పద్మజానాయుడు ముల్కీల ఉద్యమంలో పాల్గొనలేదు
   ఎ) 1 మాత్రమే బి) 2 మాత్రమే
   సి) 1, 2 మాత్రమే డి) 3 మాత్రమే
8. ‘మా ఉద్యోగాలన్నీ అపహరించి మీ వారికి అప్పగించావు, నీ కుట్రలన్నీ అమలైతే ఇక చిరుద్యోగాలే మాకు గతి’ అనే కవిత ముల్కీ ఉద్యమ గీతంగా ప్రసిద్ధి. దీన్ని ఉర్దూ భాషలో ఎవరిని ఉద్దేశించి రాశారు?
   ఎ) మీర్ ఉస్మాన్ ఆలీఖాన్
   బి) ఖాదీర్ మొహినుద్దీన్
   సి) కాసన్ వాకర్
   డి) జయంతీనాథ్ చౌదరి
9. 1919లో ఉస్మాన్ అలీఖాన్ జారీ చేసిన ఫర్మానా ప్రకారం అవాస్తవమైంది?
   1) నిజాం రాష్ట్రంలో జన్మించిన ప్రతీ వారు ముల్కీలు
   2) భర్త ముల్కీ అయితే అతని భార్య కూడా ముల్కీనే
   3) భార్య ముల్కీ అయితే ఆమె భర్త కూడా ముల్కీనే
   ఎ) 1 మాత్రమే బి) 2 మాత్రమే
   సి) 1, 2 మాత్రమే డి) 3 మాత్రమే
10. నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ 1933లో ముల్కీల ఉద్యోగాల రక్షణ కోసం ఫర్మానా జారీ చేశారు. దీన్ని బట్టి వాస్తవమైంది?
   1) విద్యావంతులైన ముల్కీలతోనే ఉద్యోగాలు భర్తీ చేయటం
   2) కమిషనర్ (కొత్వాల్) రాజా బహదూర్ వెంకట్రామారెడ్డి మద్దతు

గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

తెలంగాణ ఉద్యమం, రాష్ట్ర ఆవిర్భావం

   3) నిజాంకు కృతజ్ఞతగా హైదరాబాద్‌లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేశారు
   4) మీర్ అక్బర్ అలీఖాన్, అబుల్ హసన్ సయ్యద్ మొదలైన నాయకులు నిజాంను వ్యతిరేకించారు
   ఎ) 1 మాత్రమే బి) 1, 3 మాత్రమే
   సి) 2, 4 మాత్రమే డి) 1, 2, 3 మాత్రమే
11. ‘ది నిజాం సబ్జెక్ట్ లీగ్’ లేదా ‘ముల్కీలీగ్’ లేదా జమీయత్ రిఫాయామే నిజాం ఏర్పడిన సంవత్సరం?
   ఎ) 1919 బి) 1933 సి) 1935 డి) 1940
12. ‘హైదరాబాద్ ఫర్ హైదరాబాదీస్’ అని నినాదం ఇచ్చినవారు?
   ఎ) నవాబ్ నిజామత్ జంగ్
   బి) సాదర్ బహదూర్ యార్ జంగ్
   సి) సాదర్ యార్ జంగ్
   డి) పై వారందరూ
13. ‘నిజాం ప్రజల సంఘం (1935)’ ఒత్తిడి మేరకు నిజాం రాజు వేసిన కమిటీ?
   ఎ) అయ్యంగార్ కమిటీ బి) కిషన్ పర్షాద్
   సి) పద్మజానాయుడు డి) బి, సి
14. 1888లో నిజాం మహబూబ్ అలీఖాన్ రూపొందించిన నిబంధనల్లో లేనిది?
   1) ముల్కీ అనే పదం ఉపయోగించలేదు
   2) కనీసం 12 ఏళ్ల రాజ్యంలో నివసించిన వారు స్థానికులు
   3) నాన్ ముల్కీలు నిజాం రాజ్యంలో ఉద్యోగాలు పొందాలంటే ప్రధానమంత్రిచే ప్రత్యేక అనుమతి తీసుకోవాలి
   ఎ) 1 మాత్రమే బి) 2 మాత్రమే
   సి) 2, 3 మాత్రమే డి) పైవన్నీ
15. ఏ నిజాం రాజు ‘ఉద్యోగుల సాధారణ జాబితా’ విడుదల చేశారు?
   ఎ) నిజాం అలీఖాన్
   బి) అఫ్జల్ ఉద్దౌలా
   సి) మహబూబ్ అలీఖాన్
   డి) మీర్ ఉస్మాన్ అలీఖాన్
16. ఉద్యోగుల సాధారణ జాబితాలో లేని అంశం?
   1) నిజాం రాజ్యంలో గెజిట్ ఉద్యోగులు 680 మంది
   2) 76 శాతం నాన్ ముల్కీలు ఉద్యోగులుగా ఉన్నారు
   3) ముల్కీలు కేవలం 233 మంది మాత్రమే ఉన్నారు
   ఎ) 1 మాత్రమే బి) 2 మాత్రమే
   సి) 1, 3 మాత్రమే డి) 2, 3 మాత్రమే
17. ‘యంగ్ మెన్స్ ఇంప్రూవ్‌మెంట్ సొసైటీ’ స్థాపించిన సంవత్సరం?
   ఎ) 1879 బి) 1897 సి) 1888 డి) 1898
18. కిందివాటిని జతపర్చండి.
   1) సికింద్రాబాద్ — *i*) సోషల్ క్లబ్ (హిందూ)
   2) హైదరాబాద్ — *ii*) ఆల్బర్ట్ రీడింగ్ రూం
   3) చాదర్‌ఘాట్ — *iii*) మాల్యాల సభ
   4) రెసిడెన్సీ బజార్ — *iv*) హైదరాబాద్ యువకుల సంఘం
   ఎ) 1-*i*, 2-*ii*, 3-*iii*, 4-*iv*
   బి) 1-*ii*, 2-*iii*, 3-*i*, 4-*iv*
   సి) 1-*ii*, 2-*i*, 3-*iii*, 4-*iv*
   డి) 1-*ii*, 2-*iv*, 3-*iii*, 4-*i*
19. మౌల్వీ మహ్మద్ ముర్తజా ఏ సంఘం ఉపాధ్యక్షులు?
   ఎ) మాల్యాల సభ
   బి) థియోసోఫికల్ సమాజం
   సి) హైదరాబాద్ యువకుల సంఘం
   డి) హిందూ సోషల్ క్లబ్
20. ‘జీవరక్ష జ్ఞాన ప్రచారక మండలి’ స్థాపకులెవరు?
   ఎ) సేఠ్ లాల్‌జీ మేఘ్‌జీ
   బి) కిషన్ జీ
   సి) నారాయణ్ గుణాజీ వేలింకర్
   డి) రామస్వామి అయ్యర్
21. ‘హైదరాబాద్ రాష్ట్ర సంస్కరణల సంఘం’ స్థాపనలో లేనివారు?
   ఎ) వామన్ నాయక్ బి) అసగ్ర్ హుస్సేన్
   సి) రాఘవేంద్ర శర్మ
   డి) రాయ్‌బాల్ ముకుంద్
22. హైదరాబాద్ రాజ్యంలో స్వదేశీ లీగ్ ఉద్యమ నాయకులు కానివారు?
   ఎ) శ్రీవజ బి) కాశీనాథ్ వైద్య
   సి) పద్మజానాయుడు డి) శ్రీహమాన్
23. ‘నీలగిరి’ (1922) పత్రికకు సంబంధించి అవాస్తమైంది?
   ఎ) ఇది తొలి రాజకీయ పత్రిక
   బి) రామ నర్సింహారావు సంపాదకత్వంలో వెలువడింది
   సి) రాజకీయాల గురించి వ్యంగ్యంగా వివరించేది
   డి) ఈ పత్రిక నల్గొండ జిల్లా కేంద్రం నుంచి ప్రారంభమైంది
24. తెలంగాణలో ప్రప్రథమంగా ఆంగ్ల, తెలుగు పత్రికలు ప్రచురణలు చేసింది?
   ఎ) సురవరం ప్రతాపరెడ్డి
   బి) రామానుజాచార్యులు
   సి) బి.ఎస్.శర్మ డి) రాజగోపాల్
25. కిందివాటిలో సాయంకాల పత్రిక ఏది?
   ఎ) గారిసన్ బి) దక్కన్ కేసరి
   సి) శోభ డి) హైదరాబాద్ బులెటిన్
26. తెలుగు ‘మీజాన్’ పత్రిక సంపాదకులు?
   ఎ) సురవరం ప్రతాపరెడ్డి
   బి) అడవి బాపిరాజు
   సి) మందుముల నర్సింహారావు
   డి) రామానుజాచార్యులు
27. సరికానిది జత?
   ఎ) రయ్యత్ పత్రిక – నర్సింగ్‌రావు
   బి) ఇమ్రోజ్ – షోయబ్ ఉల్లాఖాన్
   సి) గారిసన్ – వీరభద్రశర్మ
   డి) పయాం – అబ్దుల్ గఫార్
28. ‘తెలుగు తల్లి’ పత్రిక ప్రచురించినవారు?
   ఎ) రాచముళ్ల సత్యవతి
   బి) అప్పయ్యశాస్త్రి సి) పి.యస్. శర్మ
   డి) బి.ఎస్. శర్మ
29. దేవులపల్లి రామానుజారావు సంపాదకత్వంలో వెలువబడిన ‘శోభ’ పత్రిక ముఖ్య కేంద్రం?
   ఎ) నిజామాబాద్ బి) వరంగల్
   సి) హైదరాబాద్ డి) నల్లగొండ
30. ‘చార్మినార్ గాసిప్’ శీర్షికతో ఏ పత్రికలో వ్యాసాలు వచ్చేవి?
   ఎ) హైదరాబాద్ బులెటిన్
   బి) దక్కన్ కేసరి సి) శోభ డి) గారిసన్
31. 1969 ఫిబ్రవరి 4న జీవో 36కు వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో రిట్ దాఖలు చేసినవారు?
   ఎ) ఎ.వి. నర్సింహారావు
   బి) పి.వి. నర్సింహారావు
   సి) కొండా మాధవరెడ్డి
   డి) కాసాని వెంకటరత్నం
32. ‘పంచసూత్ర’ ప్రణాళిక (1972 నవంబర్ 27) లోని ముఖ్యాంశం?
   1) హైదరాబాద్ – సికింద్రాబాద్‌లో సమ్మిళిత పోలీస్ దళం
   2) మిగులు ధనం లెక్కలు తీయడానికి ఉన్నతాధికార సంఘం
   3) తెలంగాణ ప్రాంతంలోని ఉద్యోగాలు స్థానికులకే
   ఎ) 1 మాత్రమే బి) 2 మాత్రమే
   సి) 1, 2 మాత్రమే డి) 2, 3 మాత్రమే
33. తెలంగాణలో ఎంతమంది స్థానికేతరులు ఉద్యోగాలు పొందారో తొలిసారి గణాంకాలతో తేల్చిన కమిటీ?
   ఎ) కుమార్ లలిత్
   బి) జస్టిస్ భార్గవ
   సి) జయ భరత్ రెడ్డి
   డి) సుందరేశన్
34. హైదరాబాద్(నిజాం) రాజ్య విస్తీర్ణం ఎంత?
   ఎ) 82,698 చ.మైళ్లు
   బి) 68,982 చ.మైళ్లు
   సి) 74,698 చ.మైళ్లు
   డి) 89,682 చ.మైళ్లు
35. ‘నిజాం సబ్జెక్ట్స్ లీగ్’ అనే సంస్థను నెలకొల్పినవారు?
   ఎ) బూర్గుల రామకృష్ణారావు
   బి) కె.ఎం. వెల్లోడి
   సి) గోవింద్ వల్లభ్‌పంత్
   డి) నవాబ్ సాదర్‌యార్ జంగ్
36. ‘సాలార్‌జంగ్-1 నిజాం రాజ్య వ్యవస్థను పునరుజ్జీవింప చేశాడు’ అని వ్యాఖ్యానించిన వారు?
   ఎ) లార్డ్ కానింగ్
   బి) రాణి విక్టోరియా
   సి) విలియం డిగ్బీ
   డి) కాసన్ వాకర్
37. ఆది హిందువుల చేతి వృత్తుల నైపుణ్యం ప్రదర్శించడానికి ‘హైదరాబాద్‌లో చేతి వృత్తుల ప్రదర్శన’ను ఎప్పుడు నిర్వహించారు?
   ఎ) 1920 బి) 1925
   సి) 1928 డి) 1934

సమాధానాలు

1) ఎ	2) ఎ	3) డి	4) ఎ	5) సి
6) డి	7) డి	8) సి	9) డి	10) డి
11) సి	12) ఎ	13) ఎ	14) ఎ	15) సి
16) బి	17) ఎ	18) బి	19) సి	20) ఎ
21) డి	22) బి	23) సి	24) బి	25) ఎ
26) బి	27) సి	28) ఎ	29) బి	30) సి
31) ఎ	32) ఎ	33) సి	34) ఎ	35) ఎ
36) సి	37) బి			

Financial statements includes?

BANK EXAMS

BANKING AWARENESS

1. Banks obtain photograph at the time of opening of the account with a view to:
   a) Avoid benami accounts
   b) Verify the identity of the customer
   c) Verify with police records
   d) a & b e) a to c
2. Banks are required to submit CTR (Cash Transaction Report) to ___ within ___ of succeeding month.
   a) FIU, 30 days b) FIU, 15 days
   c) FIU, 7 days d) RBI, 7 days
   e) RBI, 15 days
3. Premium payable on deposit insurance on every Rs.100 per annum is
   a) 10 paise b) 5 paise
   c) 25 paise d) 50 paise
   e) None
4. Which of the following can't be a nominee?
   a) Illiterate Person
   b) Minor c) NRI
   d) HUF e) None
5. In case of dishonor of cheques on financial grounds, the holder is required to issue notice to the drawer within ___ days to claim remedy under section 138 of NI Act
   a) 7 Days b) 30 Days
   c) One Year d) Three Years
   e) None
6. National Payment Corporation of India (NPCI) has set up payment network to enable the member banks to issue Domestic Payment Cards with a brand ___
   a) Visa Card b) Master Card
   c) Prepaid Card d) RuPay
   e) Travel Card
7. Permanent Account Number (PAN) is mandatory for
   a) Bank transactions (cash) of Rs. 50000/- & above
   b) Purchase and sale of shares/ debentures/bonds of Rs. 50000/- & above
   c) Purchase and sale of immovable property where the value of the property is Rs. 5 lakh & above
   d) a & c e) All
8. High Debt Service Coverage Ratio (DSCR) indicates
   a) Unable to meet the installment obligations
   b) Able to meet payment of installments comfortably
   c) Liquidity problem
   d) a & c e) None
9. Which of the following statement is not true with regard to Capital Gains Deposit Scheme?
   a) Income Tax Assess who are eligible for exemption under section 54 of the IT Act are alone can open account with Banks
   b) Accounts can be opened under Savings, Fixed and Term Deposits
   c) Cheque book can be issued to eligible accounts.
   d) No lien or deposit loan is allowed against such deposits
   e) None
10. Which of the following statement is not correct with regard to Tax Saver Scheme of Banks?
   a) Tax exemption is available for the deposit amount under section 80C of IT Act
   b) Period of deposit is allowed up to 5 Years
   c) TDS is applicable, if interest payment is above Rs.10000/- in a financial year
   d) Maximum amount of deposit allowed is Rs. 5 lakhs
   e) c & d
11. Financial statements includes
   a) Balance Sheet b) P & L
   c) Cash & Funds Flow
   d) a & b e) a, b & c
12. Banks are permitted to take over borrowal accounts from other Banks & Financial institutions provided
   a) Account should be Standard Asset with positive net worth
   b) Copy of the borrowal account for preceding 12 months is to be obtained
   c) P & C report is to be obtained from other bank before disbursement
   d) Branch to take approval from next sanctioning authority
   e) All of the above
13. RBI extending incentives to Banks for the following services
   a) Adjudication of Mutilated Bank Notes
   b) Exchange of Soiled Notes
   c) Distribution of Coins over the counter
   d) Establishment of Coin vending Machines
   e) All of the above
14. Which agency is enabling the transfer of subsidies directly to beneficiary accounts through Aadhaar Enabled Payment Bridge (APB)?
   a) RBI b) SEBI c) IDRBT
   d) NPCI e) SBI
15. Call Money Market interest are linked to
   a) Bank Rate b) Repo Rate
   c) Reverse Repo Rate
   d) Market forces e) None
16. Transaction Password relates to
   a) Core Banking
   b) ATM operations
   c) Internet Banking
   d) Tele banking e) None
17. Nomination in respect of the following is to be witnessed by two persons.
   a) All deposit accounts
   b) Deposit accounts where the nominee is a minor
   c) Physically challenged accounts
   d) Thumb impression accounts (illiterate) e) None
18. When the contents of the Negotiable Instrument are modified by the drawer, it is treated as
   a) Forgery b) Fraud
   c) Material alteration
   d) suppression of facts
   e) None
19. Prepayment charges are exempted for
   a) Housing Loans
   b) Education Loans
   c) Agr. Loans d) Corporate Loans
   e) a, b & c
20. IFSC code consists of ___ Digits.
   a) 9 b) 10 c) 11 d) 15
   e) None
21. One Bank account per family is mandatory to avail
   a) Credit facility from bank
   b) Direct Benefit Transfer benefit (subsidy)
   c) Interest subvention – Housing Loan
   d) either a or b e) none
22. What is the time limit to furnish the requested information under Right to Information Act (RTI) and what is the penalty for non-compliance of the said norm?
   a) 30 days & Rs. 100 per day
   b) 60 days & Rs. 100 per day
   c) 30 days & Rs. 250 per day maximum of Rs. 25000/-
   d) 60 days & Rs. 250 per day
   e) None
23. The documents to be insisted from a NRI for opening an account is
   a) Copies of Passport and VISA
   b) Local and Overseas addresses
   c) Compliance of KYC norms
   d) Latest Passport size photographs
   e) All of the above
24. Minimum and Maximum period of Certificate of Deposits
   a) 15 days & 1 year
   b) 30 days & 1 year
   c) 7 days & 1 year
   d) 7 days & no limit e) None
25. Loans not exempted from Base Rate Purview?
   a) Consortium Advance
   b) Loans against deposits
   c) Export Credit
   d) Loans to staff members
   e) None
26. Visually challenged persons are allowed to avail the following banking facilities?
   a) Cheque Book b) Debit Card
   c) ATM Card d) Locker e) All
27. Housing Loan up to ___ is treated as Priority Sector.
   a) 10 lakh b) 15 lakh
   c) 25 lakh in Metro with population above 10 lakh to 15 lakh in other centers
   d) 25 lakh at all places
   e) None
28. Nominee can exercise his right
   a) During the tenure of deposit
   b) On maturity of deposit
   c) Any time since he will be treated as joint depositor
   d) He has no right on deposit since it is in the name of the depositor
   e) On the death of the depositor
29. Balances under Cash Reserve Ratio (CRR) earn interest @___
   a) 3% p.a.
   b) Applicable SB Interest Rate
   c) 5% p.a. d) No interest
   e) None
30. Banks are allowed to accept deposits under Capital Gains Scheme in ___
   a) Savings b) Fixed
   c) Current d) a & b
   e) Any scheme
31. During March 2015, a Reserve Bank of India (RBI) committee had recommended introduction of PSLCs to enable banks "to meet their PSL requirements even while leveraging their comparative advantage in lending". What does the PSLC stands for?
   a) Priority Sector Lending Certificates
   b) Priority sector Loan Certificates
   c) Primary and Secondary Sector Certificates
   d) Public Sector Lending Certificates
   e) None of the above
32. Zero Coupon Bonds refers to
   a) Bond issued at face value
   b) Bond issued with face value & interest
   c) Bond issued at discount from its face value with interest
   d) Bond issued at discount from its face value without interest
   e) None
33. ATMs that are owned and managed by non-banking entities are called as ___
   a) Onsite ATM b) Offsite ATM
   c) Third Party ATM
   d) Red label ATM
   e) White label ATM
34. For transfer of funds through NEFT (National Electronic Fund Transfer) and minimum and maximum amount that can be transferred are
   a) Rs.1,000 and maximum Rs. 5 lakhs.
   b) Rs. 1000 and maximum no limit
   c) Rs. 5,000 and maximum 1 lakh
   d) No minimum & maximum amount e) None
35. Cash kept in the currency chest is owned by
   a) Currency Chest Branch Bank
   b) Central Government
   c) Reserve Bank of India
   d) State Bank of India
   e) None of the above
36. Bank can't proceed against the borrower under SARFAESI Act where
   a) Security is agri land
   b) Liability is less than 1 lakh
   c) Liability is less than 20% of the principal
   d) Pledge of movables
   e) All of the above
37. The minimum capital required to start a new private sector bank is?
   a) Rs. 100 crore b) Rs.200 crore
   c) Rs. 300 crore d) Rs.400 crore
   e) Rs. 500 crore
38. RBI injects liquidity through
   a) Increase Bank Rate
   b) Reduction of Repo Rate
   c) Reduction of Reverse Repo
   d) Increase CRR
   e) Increase SLR
39. A customer requested to include his wife and daughter as nominees after one year of opening of the account. Will it be accepted?
   a) It can be accepted since the nominees are the family members of the depositor
   b) Cannot be considered since the request is not received at the time of opening of account
   c) Can be considered with 50% share each
   d) Nomination should be made only in favor of single name. Hence can't be considered
   e) None of the above

KEY

1) d;	2) b;	3) a;	4) d;
5) b;	6) d;	7) e;	8) b;
9) c;	10) d;	11) e;	12) e;
13) e;	14) d;	15) d;	16) c;
17) d;	18) c;	19) e;	20) c;
21) b;	22) a;	23) e;	24) c;
25) a;	26) b;	27) c;	28) e;
29) d;	30) d;	31) a;	32) d;
33) e;	34) c;	35) c;	36) b;
37) e;	38) b;	39) d;	